శ్రీ సుదర్శనాయ హేతిరాజాయ నమః

5-4
117

# శ్రీ సుదర్శన శతకము

(వ్యాఖ్యానము)



జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్

శ్రీ లక్ష్మీ హయవదన పరబ్రహ్మణే నమః
శ్రీ సుదర్శనాయ హేతిరాజాయ నమః



శ్రీమత్ కూరనారాయణ యతీంద్ర విరచిత

# శ్రీ సుదర్శన శతకము

(వ్యాఖ్యానము)




వ్యాఖ్యానము

ఎన్.వి.ఎల్.ఎన్.రామానుజాచార్యులు



ప్రచురణ:

జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్

2

శ్రీసుదర్శన శతకము (వ్యాఖ్యానము)

© జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్

ముద్రణ : 2011

ప్రతులకు :

జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్,
సీతానగరం-522 501,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.
ఫోన్ : 08645 272353

శ్రీరామానుజవాణి
11-49-136,
శివాలయం వీధి,
విజయవాడ - 1
ఫోన్: 0866 2420 820

జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్,
గగన్‌మహల్‌కాలనీ,
దోమల్‌గూడ, హైదరాబాద్.
ఫోన్ : 040 23224426

DTP : పరిశోధనాలయం,

ముద్రణ : శ్రీమాన్ ప్రింటర్స్& ప్రాసెసర్స్, సీతానగరం.

శ్రీరస్తు
శ్రీమతే రామానుజాయ నమః

# మంగళాశాసనములు

శ్రీమతేనారాయణాయ నమః

శాన్తాకారుడు విశ్వశరీరకుడుఅయిన భగవానుడు మనసౌకర్యముకొఱకై ఎన్నోరూపాలు ధరిస్తాడు. కర్మవల్ల పరాధీనమై మనం శరీరాలెత్తితే కేవలం స్వేచ్ఛచేతనే జీవులు ఉజ్జీవించడానికి ఆయన స్వీకరిస్తాడు. అలాధరించిన అసాధారణ దివ్యమంగళ విగ్రహాన్ని సర్వాంగసుందరముగా సర్వులకు ఆశ్రయముగా సర్వాభరణ భూషితముగా సర్వాయుధోపేతముగా ప్రకటింప చేస్తాడాయన. కనుకనే శ్రీమద్భాగవతము అతనికి శుభాశ్రయమని పేరుపెట్టినది. శుభాశ్రయుడైన అతనికి ఒక అసాధారణ దివ్యనామమును ఉపనిషత్తు నిరూపించినది.

సర్వత్ర సర్వదావ్యాపించి రక్షించువాడుగనుక అతడు శ్రీమన్నారాయణుడు. అతని అసాధారణగుర్తులు శంఖచక్రములు. శంఖమును శ్రీపాంచజన్యమంటారు. చక్రమును శ్రీసుదర్శనమంటారు. భగవానుని నిత్యసన్నిధానము ననుభవించు ఆయుధములు ఆభరణములన్నియు కూడ స్వయంప్రకాశకములగు అజడములని అవన్ని పరమచైతన్యముకలిగి ఉంటాయని ఆ భగవానుని సదా రక్షించుకుంటూ ఉంటాయని ప్రసిద్ధి. అతని మనసెరిగి ప్రవర్తించడమే వానిస్వరూపము. స్వామికిగలిగిన ఆనందానికి అతనికంటె మిక్కిలి ఆనందించే స్వభావంగలవట. ఇవిరెండేగాదు. ఇలాంటి ఆయుధాలు ఆభరణాలు ఎన్నో.

భగవత్కార్యాన్ని భగవానుని సంకల్పం ఎరిగిచేసే యోగ్యత వీటికి ఉండడంవల్ల ఆయన తనభారంఅంతా వాటికేఅప్పగించి నిర్భరుడై శ్రీదేవితో విహరిస్తూ ఉంటాడట. ఈస్వభావాన్ని శ్రీఆండాళ్, ఆళ్వార్లు బాగాఅనుభవిస్తారు.

సృష్టినారంభించాలనుకొన్నాడు పరమాత్మ. ఎలాజరుగుతుందో అని అతడు బెంగ పడలేదుగాని అతనిపరివారానికంతకు ఎంతోబెంగట. అతనికార్యం సరిగా ఫలవంత మవ్వాలని ఎదురుచూస్తూ ఉండగనే అతని నాభినుండి పద్మమావిర్భవించి అందుండి చతుర్ముఖబ్రహ్మ ఆవిర్భవించినాడట. అతడు సృష్టినంతటినిచేసే యోగ్యతగల మొదటికుమారుడు. గృహ యజమాని

తనఆనందాన్ని ప్రకటించక గంభీరంగాఉన్నట్లు నారాయణుడు గంభీరంగాఉన్నా యజమానివద్ద కార్యాలుచూసే దాసవర్గమంతా పొంగిపోతూ ఉత్సవాలు చేసుకున్నట్లు చేతదాల్చిన శంఖచక్రములే మొదటఆనందించి మెఱయుట ధ్వనించుట చేసినవట. అంతేగాక ఆ బిడ్డడికి కాపలాగ ఇటునటుచేరి రక్షిస్తున్నాయని అనుభవిస్తారు. ఇదివాటి ప్రాముఖ్యాన్ని తెలిపే సన్నివేశము.

శ్రీపిళ్ళైలోకాచార్యస్వామివారు తమ అర్చరాదిరహస్యములో ఏ ముక్తుడైన నూతనముగా పరమపదములోచేరితే భగవానునిపైగల ప్రేమాధిక్యంవల్ల అది దుష్టులకు స్థానం కాకపోయినా ఆ ముక్తుడు ఏమిచేస్తాడోనని శంఖం భీకరంగా ధ్వనించ నారంభిస్తుందట. చక్రం కాంతులీనుతూ చకచక మెఱయ నారంభిస్తుందట. నిప్పులుకురిపిస్తూ ఉంటుందట. స్వామి ఇతడు మనవాడేనంటూ వానిని శాన్తపరచు నట. ఇది వాని రక్షణదీక్ష. ఈరెంటిలోకూడ శ్రీపాంచజన్యమునకు స్వామిని వదలవలె నంటే భయం. అంచేత యెప్పుడూ స్వామి శ్రీహస్తాన్ని వదలనే వదలదు.

కాని శ్రీసుదర్శనునికి స్వామియందుప్రేమ అధికముగనుక శత్రువులున్నారని తెలిస్తే చాలు వారెక్కడుంటే అక్కడకు బయలుదేరివెళ్ళి నశింపచేస్తాడు. శెత్తార్ తిరలళియ చెన్రు శెఱుచ్చెయ్యుమ్ అని శ్రీ ఆండాళ్ అన్నట్లు ఈరకంగ శత్రునిరసనం చేయడంలో శ్రీ సుదర్శనుని దీక్ష గొప్పది, కనుకనే అతనిని సుదర్శనాళ్వాన్ అని సంభావిస్తారు.

భగవంతునకు శత్రువులెవరూ ఉండరు. **సమోహం సర్వభూతేషు నమే ద్వేష్యోస్తి న ప్రియః** నాకెవ్వరూ ద్వేష్యులులేరు. ప్రియులు లేరు. నేను అందరియందూ సమాన ఆదరణ గలిగినవాడినిసుమా అంటాడు భగవద్గీతలో. ఇక భగవద్భక్తులకు శత్రువులే అతనికి శత్రువులు. శ్రీ సుదర్శనాళ్వార్లుకూడ నిర్మూలించేది వారినే కనుక మనం ప్రార్థించేది భక్తశత్రువులను నివారించమని, భక్తులకార్యములకు విఘ్నములను కలిగించు దుష్టశక్తులను నిర్మూలించమని కద! మనం చేసే భగవత్కార్యాలకు ఆధారమైన అతని పరికరమైన ఈశరీరమునకు, మనస్సుకు వచ్చే ఆపదలు తొలగించమని మనం ప్రార్థించవచ్చు.

సాధారణంగా వీటికై భగవానుని ప్రార్థిస్తారు. భగవానుడు ఆకృత్యాన్ని శ్రీసుదర్శనుని ద్వారానే చేయిస్తాడు. మనం శ్రీసుదర్శనాళ్వారుద్వారా దేనిని ప్రార్థిస్తే ఇతడే స్వామితో ఒప్పించి త్వరగ మనలను రక్షింపచేయును. ఆ సుదర్శనుని

అనుగ్రహాన్ని పొందటకు ప్రసన్నుని గావించుకొనుటకు మనపూర్వాచార్యులచే కూర్చబడ్డ స్తోత్రరాజమే శ్రీసుదర్శనశతకం. దాని ఆవిర్భావాన్నిగురించి రెండుమూడు రకాల ఇతిహాసాలున్నా వాటిజోలికి మనం పోనవసరంలేదు. ఎవరివల్ల ఏసందర్భమున ఈస్తోత్రం చేయబడి నదో తెలికోవడంవల్ల దీనియందు ఆర్తి కలుగుతుందనడంలో సందేహం లేదు.

అయితే అదే ప్రధానంగాదు. దానివల్ల కలుగవలసిన ప్రయోజనాలను పొందుట ఆర్తులకు పొందించుటముఖ్యం. మంత్రశాస్త్రానుసారము సంప్రదాయానుసారము శ్రీపాంచరాత్రాది ఆగమాలనుండి కూర్చబడి బీజాక్షరముల సంపుటీ కరణముతో నిండియున్న ఈస్తోత్రము అత్యద్భుతమైన శక్తిగలిగినది. దీనినిపారాయణచేసి లాభాన్ని ఎన్నోరకాలుగ పొందినవారు ఎందరోఉన్నారు. కామ్యంగా క్షుద్రకోరికలు తీరడం కోసమనిగాక మనభక్తి పెరుగుటకు ఆటంకములగువిఘ్నములు తొలగించుటకై ఈస్తోత్రముయొక్క శక్తి అమోఘం, అపరిచ్ఛిన్నం.

ఇట్టి ఈ స్తోత్రాన్ని శబ్దముమాత్రమే తెలిసి చదివినా తప్పక పనిచేస్తుంది. కాని అర్థంకూడ తెలిస్తే మరింత విశ్వాసంకలిగే అవకాశమున్నదని మరింతబాగా దీని ఉపయోగం పొందవచ్చనే ఉదారభావంతో దానికి పూర్వాచార్యులు అనుగ్రహించిన సంస్కృతవ్యాఖ్యను ఉ.వే.శ్రీమాన్ ఈ. వీరరాఘవాచార్య స్వామివారు, ఉ.వే.శ్రీమాన్. కొమాండూరి తిరువేంగళాచార్యస్వామి తెనిగించి భక్తలోకానికి అందించిరి. అందు లోపించిన కొన్నింటిని తిరిగి నెల్లూరు వాస్తవ్యులు ఉ.వే.శ్రీమాన్ కిడాంబి శ్రీనివాస రామానుజాచార్యస్వామివారు పూరించి ఈస్తోత్రమును సమగ్రముగ తీర్చి దిద్దిరి. ఈగ్రంథము వెలుగుటకు ముఖ్యకారణముగా ఉ.వే.శ్రీమాన్ ఎన్‌విఎల్‌ఎన్ రామానుజాచార్యస్వామివారు అమరుట ఎంతయో ముదావహము.

పూర్వాచార్యులయొక్క కృషి మనకొఱకే నిరామయముగా నిర్విఘ్నముగా మన జీవితములను భగవత్కైంకర్య రూపముగా తీర్చిదిద్దుకొనుటకే గనుక వారి కృషిని సఫలపరచు బాధ్యత భక్తకోటిది. ఈగ్రంథము వారికి సాధనరాజమై విరాజిల్లుగాక అని అనేక మంగళాశాసనములను చేయుచున్నాము.

శ్రీరస్తు
శ్రీమతే రామానుజాయ నమః
శ్రీసుదర్శనాయ హేతిరాజాయ నమః

# పుష్పాంజలి

**స్ఫురత్సహస్రార శిఖాతితీవ్రం సుదర్శనం భాస్కరకోటితుల్యమ్।**
**సురద్విషాం ప్రాణవినాశి విష్ణోః చక్రం సదాఽహం శరణం ప్రపద్యే॥**

"సుదర్శన శతకమ్"అను ఈ స్తోత్రమును అనుగ్రహించినవారు శ్రీమత్పరమ హంస పరివ్రాజకాచార్యులు శ్రీకూరనారాయణ యతీంద్రులు. వీరు శ్రీరంగమునందలి శ్రీరంగనారాయణజీయర్ మఠపరంపరలోనివారు. మంత్రశాస్త్రము లనేకములు వీరికి కరతలామలకములు. వీరు నంజీయర్ సమకాలికులని కొందరు, కూరత్తాళ్వాన్ శిష్యులని కొందరు సంభావించుచున్నారు. శ్రీకూరత్తాళ్వాన్ తిరుమాలిరుం శోలైమలై యందు వేంచేసియుండగా ఈ మహామాంత్రికులు వచ్చి వారిని ఆశ్రయించినట్లును, భక్తులమైన మాకు మీ మంత్రశక్తివలన ఏమి ప్రయోజనము?అని ఆళ్వాన్ ప్రశ్నింపగా అవసరమైనచో ఉపయోగపడునుగదా!అని వీరు విన్నవించినట్లును ఐతిహ్యము. ఈ విధముగా కూరత్తాళ్వానులను ఆశ్రయించుటచేతనే కూరనారాయణులు అని వీరికి తిరునామము వచ్చినట్లు చెప్పుదురు.

ఒకప్పుడు కావేరీనదీలో శ్రీరంగనాథునకు తెప్ప ఉత్సవము జరుగుచుండగా ప్రవాహము అతిశయించుటచేత తెప్పను ఒడ్డుకు చేర్చుట అసాధ్యమైనదట. ఆ సమయమున కూరనారాయణమునీంద్రులు తమ మంత్రశక్తిని ఉపయోగించి ప్రవాహవేగమును తగ్గించి తెప్పను సురక్షితముగా ఒడ్డుకు చేర్పించినారట. అది మొదలు తెప్పఉత్సవము కావేరిలోగాక తెప్పక్కుళమునందు జరుగుచున్నదట.

ఇట్లే ఒక దుర్మాంత్రికుడు తిరుమాలిరుంశోలైమలైయందు అంజన ప్రభావముచే అదృశ్యుడై సన్నిధిలోనేయుండి బల్యన్నమును తినుచు పెరుమాళ్ళయొక్క కళలను అపకర్షించుచుండగా వీరు గుర్తించి బల్యన్నమును ఆవతోకలపి వేయుడని కైంకర్యపరులతో చెప్పినట్లును అట్లే వారును ఆవకలపిన బల్యన్నమును వేయగా మాంత్రికుడు యథాపూర్వముగా దానిని తినుటచేత ఆ ఆవఘాటుకు కన్నీళ్ళు స్రవించి అంజనము తొలగినట్లును; అందువలన అతని

అదృశ్యశక్తిపోయి బయలుపడినట్లును దానితో అతనిని గుర్తించి తగురీతిని శిక్షింపచేసినట్లును చెప్పుదురు. వీరినిగూర్చిన ఇట్టి ఐతిహ్యములు అనేకములు కలవు.

దుర్మాంత్రికుల బెడదలను వారించుటకై శ్రీరంగమున శ్రీసుదర్శన నారసింహ మూర్తి విగ్రహము ప్రతిష్ఠింపబడియున్నది. ఈ మూర్తిని ప్రతిష్ఠించినవారు శ్రీకూర నారాయణయతీంద్రులుఅని కొందరి తలంపు. కానీ ఈ అంశమును విచారించి నిర్ణ యింపవలసి యున్నది. శ్రీసుదర్శనశతకము ఈస్వామిని స్తుతించుచు వ్రాయబడి నది. ఇది మయూరుని సూర్యశతకమును పోలియున్నది.

శ్రీరంగనాథుడు "అరయర్" లు కావించు దివ్యప్రబంధ మనోజ్ఞగాన మునకు మురియుచుండును. "అరయర్‌ల"గానమునకును శ్రీరంగనాథుని ఆనందాతిశయము నకును పరాకాష్ఠ అధ్యయనోత్సవములు. ఇవి ముక్కోటియేకాదశికి ముందు పదిదిన ములు వెనుక పదిదినములు జరుగును. ఈసందర్భమున "ఏషహ్యేవానన్దయాతి" అను శ్రుత్యర్థమును సార్థకము గావింప నానావిధ దివ్యాలంకారశోభితుడై దేవేరులతోను, ఆళ్వారులతోను కలసి ఆస్థానమండపమున వేంచేసియుండు అళగియమణవాళన్ (శ్రీరంగనాథుడు) దివ్యమంగళవిగ్రహ సౌందర్యాతిశయమును సేవించియు పరమ పదమునందలి సామగానమును మరపించు "అరయర్" ల దివ్యప్రబంధగానమును వినియు ధన్యులగుటకు నేటికిని వేలసంఖ్యలో భక్తులు శ్రీరంగయాత్రగావించుచుందురు.

ఇట్టి "అరయర్" స్వాములలో ఒక పెద్దలకు చికిత్సకు సాధ్యముగాని వ్యాధి ఏర్పడి శ్రీరంగనాథుని కైంకర్యమునందు అన్వయింపలేక వారు బాధపడుచుండిరట. అప్పుడు కూరత్తాళ్వాన్ దేవిమార్లు ఆణ్డాళ్ళమ్మగారు మీ మంత్రశక్తిచే "అరయర్" స్వామిని రోగవిముక్తులనుగావింపరాదా! అని కోరగా వారి ఆదేశానుసారము కూర నారాయణముని మంత్రబీజాక్షరఘటితమైన ఈ స్తోత్రమును రచించి శ్రీసుదర్శన భగవానుని స్తుతించిరనియు, శ్రీసుదర్శనభగవానుని అనుగ్రహ విశేషమువలన "అరయర్" స్వామి రోగవిముక్తులై యథాపూర్వముగా శ్రీరంగనాథుని కైంకర్యమునందు అన్వయించిరనియు పెద్దలు చెప్పుదురు. కానీ- కొందరు నంజీయర్ ఆదేశానుసారము "అరయర్"స్వామి రోగవిముక్తినికోరి ఈస్తోత్రమును వీరు రచించినట్లు చెప్పుచున్నారు.

ఈస్తోత్రము శీఘ్రఫలప్రదము. సకలదురిత నిరాసకము. ఐహికాముష్మిక సర్వార్థ సాధకము. భూతప్రేతపిశాచాది బాధానివారకమై యొప్పుచున్నది. కావుననే పెద్దలు ఈ స్తోత్రమును అనుదినము పారాయణ చేయుచుందురు.

శ్రీమహావిష్ణువుయొక్క దక్షిణహస్తమున వెలుగొందు చక్రాయుధమునకు సుదర్శనమని పేరు. ఇది శత్రువులకు దుర్దర్శనమైనదైనను ఆశ్రితులకు సుదర్శనము. ఇది శ్రీహరికి ఆయుధము, ఆభరణమునై యలరారుచున్నది. సుదర్శనము శ్రీమహావిష్ణువునకు అసాధారణ చిహ్నము. దీని మహిమను-

**కాశీవిప్లోష చైద్యక్షపణ ధరణిజధ్వంస సూర్యాపిధాన**
**గ్రాహద్వేధాత్వ మాలిత్రుటన ముఖకథావస్తు సత్కీర్తిగాథాః**

అను సుదర్శనశతక శ్లోకము బాగుగా వర్ణించుచున్నది. మంత్రశాస్త్రముల యందును అహిర్బుధ్న్యసంహితవంటి పాంచరాత్ర సంహితలయందును, పురాణేతిహాసముల యందును విస్తృతముగా శ్రీసుదర్శనభగవానుని మహిమను మనము దర్శింపవచ్చును.

విజితులు విజేతల అసాధారణచిహ్నములను ధరించుట లోకపరిపాటి. అంజలిబంధమువలె ఇదియు విధేయతాసూచకము. శ్రీకృష్ణభగవానుడు యుద్ధమునకు (ప్రాగ్జ్యోతిషపురముపై) పోవునపుడు "నా ముద్రితాః ప్రవేష్టవ్యాః యావదాగమనం మమ" అని తదీయతాసూచకమైన చక్రముద్రను ధరింపనివారు ద్వారకలోనికి ప్రవేశింప రాదని కట్టడిచేసెను. చక్రముద్రను ధరింపనివారు తనవారుకారనిగదా! భగవానుని ఆశయము. కావుననే శ్రీవైష్ణవ సంప్రదాయమునందు భగవదసాధారణచిహ్నములైన శంకచక్రలాంఛనములను బాహుమూలములయందు ధరించు ఆచారము ఏర్పడి యున్నది. బాహుమూలములు పౌరుషమునకు మూలస్థానములు. అచట ధరించినచో అంతకుమించిన విధేయతాసూచకము మరియొకటియుండదుగదా!.

శ్రీసుదర్శనశతకమును నిర్ణయసాగర్‌ప్రెస్, బాంబేవారు 1891లో కావ్యమాల 8వ భాగమునందు వ్యాఖ్యానముతో ముద్రించినారు. అంతకుముందే స్తోత్రరత్నావళి యందు ఇది ముద్రితమైనది. నిర్ణయసాగర్‌ప్రెస్,బాంబేవారు వ్యాఖ్యానకారుని పేర్కొన లేదు. వారి పేరు తెలియరాలేదని వ్రాసినారు. వారికి ఆసవ్యాఖ్యానప్రతి జయపురము నందలి బుద్ధివివర్ధినీ సంపాదకులైన

శ్రీలక్ష్మీనారాయణస్వామివారి కుమారులు శ్యామ సుందర పండితులయొద్ద లభించినదట. ఈవ్యాఖ్యానము చివర రచయితపేరు తెలుపు శ్లోకముగాని, వాక్యముగాని లేదు. 1936వ సం॥న గంగావిష్ణు కృష్ణదాసుగారు తమ లక్ష్మీవేంకటేశ్వరా స్టీం ప్రెస్‌ద్వారా ఈస్తోత్రమును సవ్యాఖ్యానముగా ముద్రించినారు. అందు చివర "చక్రాహ్వాయ ధరః శ్రీమాన్ మాధవార్యో హరేమ్ముదా!

పూర్వాచార్యకృతగ్రంథ భాష్యం ప్రాచీశకత్ భువి॥ ఇతి శ్రీత్రయ్యన్త యుగళీ మార్గ ప్రవర్తక శ్రీసుదర్శనమాధవాచార్య విరచితం శ్రీసుదర్శనశతక భాష్యం సమాప్తమ్'' అని యుండుటచే వ్యాఖ్యానకారులు శ్రీసుదర్శనమాధవాచార్యులని స్పష్టమగుచున్నది.

ఇట్లే శ్రీసుదర్శనశతక ప్రారంభమునందు అనుసంధించు "రంగేశ విజ్ఞప్తికర" అను శ్లోకము ఇందు వ్యాఖ్యానారంభమున చూపట్టుచున్నది. ఇది వ్యాఖ్యాతృ విరచితమై యుండవచ్చును. కానీ ఇట్టి తనియన్ శ్లోకములు సాధారణముగా నుతింపబడు పెద్దల సమకాలముననే ఏర్పడుచుండును. ఈ సుదర్శనమాధవాచార్యులు శ్రీకూర నారాయణ మునీంద్రులకు సమకాలికులా! కానిచో గురుపరంపరలో వచ్చిన ఈ శ్లోకమును వారు గ్రహించియుందురు.

కీర్తిశేషులు ఉ.వే.శ్రీమాన్ అద్దంకి తిరుమల వేంకటాచార్యస్వామివారు (చోళంగిపురం) సిద్ధార్థ కుంభధవళ సప్తమీ గురువారం వ్రాసికొనిన వ్రాతప్రతియందు చివరి శ్లోకము- చక్రాహ్వాయ ధరః శ్రీమాన్ మాధవార్యో కరోన్ముదా!

పూర్వాచార్యకృతగ్రంథ భాష్యం తస్మై నమో నమః॥ అని యున్నది. దీనినిబట్టి ఈ శ్లోకము తరువాతివారు వ్రాసినట్లు తోచుచున్నది. పూర్వాచార్యకృతగ్రంథ భాష్యం అనునది అస్పష్టార్థము.

1956వ సం॥న పరమపదవాసులు జగదాచార్య సింహాసనాధీశులు ఉ.వే. శ్రీమాన్ కాంచీ ప్రతివాదిభయంకరం అణ్ణంగరాచార్యస్వామివారు తమ విద్వత్ప్రహర్షిణి అను తమిళవ్యాఖ్యానముతో ముద్రించినారు. అప్పటికే అది నాల్గవ "ముద్రణ మట. తొలుత అమృతలహరీ" పత్రికద్వారా ప్రకటితమై తరువాత ప్రత్యేకముగా వెలువడినది.

1931 సం॥నుండి ఉ.వే.శ్రీమాన్ ఇయ్యుణ్ణి వీరరాఘవాచార్యులుగారి ఆంధ్రటీకాతాత్పర్యములతోను సంస్కృతవ్యాఖ్యానముతోను శ్రీవైష్ణవపత్రికయందు ఈస్తోత్రము క్రమశః వెలువడినది. సుమారు 60 శ్లోకములు వరకు శ్రీవీరరాఘవాచార్యులుగారును, ఆపైన ఉ.వే.శ్రీమాన్ కొమాండూరి తిరువేంగళాచార్యులుగారు పత్రికాధిపతులపేర ఆంధ్రటీకా తాత్పర్యములను వ్రాసిరి. ఇందును సంస్కృతవ్యాఖ్యాత పేరు గుర్తింపబడలేదు.

ఇష్టప్రాపకము అనిష్ట నివారకమునైన ఈ స్తోత్రమును సంస్కృతాంధ్ర వ్యాఖ్యలతో ముద్రించుట ఎంతయో ముదావహము. అర్థజ్ఞానముతో ఈ స్తోత్రమును పారాయణమొనర్చి యెల్లరు అభీష్టసిద్ధినందుదురుగాక!

నెల్లూరు.
6-5-1989.

ఇట్లు
భాగవత విధేయః
కిడాంబి శ్రీనివాస రామానుజాచార్య

# విన్నపము

ఎన్.వి.ఎల్.ఎన్.రామానుజాచార్యులు
కార్యదర్శి, ఉభయవేదాన్తసభా
నరసాపురం. 534 275.

శ్రీమతేవాప్తకామాయ  కల్యాణగుణసిన్ధవే।
బంధవే సర్వలోకానాం  కేశవాయ నమోనమః ॥

శ్రీమత్పరమహంసపరివ్రాజకులైన శ్రీశ్రీశ్రీ కూరనారాయణయతీంద్రులు అనుగ్రహించిన ఈసుదర్శనశతకము ఆస్తిక జనులకు నిత్యపారాయణ గ్రంథమై విరాజిల్లుచున్నది. శ్రియఃపతియొక్క సంకల్పరూపజ్ఞానమే సుదర్శనము. కావుననే సుదర్శనమునకు విష్ణుసంకల్పవృక్షమని పేరు. శ్రీమహాలక్ష్మియొక్క క్రియాశక్తియే సుదర్శనమని పెద్దల అభిప్రాయము. ఇట్టి సుదర్శనమూర్తియొక్క వైభవము వాచామగోచరము. శ్రీసుదర్శన విషయకమైన స్తోత్రములు అనేకములుగలవు. వానిలో తలమానికమైనది ఈ సుదర్శనశతకము. ఇది బీజాక్షరసంయుక్తమగుటచే కామ్యముగా పారాయణము చేయువారికి శీఘ్రఫలప్రదము. ప్రపన్నులకు భగవత్ ప్రీతికరము. సుదర్శన భగవానునివలెనే ఈ స్తోత్రమును మిక్కిలి గంభీరమైనది.

ఈ సుదర్శనశతకమును అనుగ్రహించిన మహనీయులు శ్రీకూరనారాయణ జీయర్స్వామివారు. వీరు భగవద్రామానుజులవారి శ్రీపాదములను ఆశ్రయించిన వారిలో అగ్రేసరులు కూరేశమిశ్రులను నామాన్తరముగల కూరత్తాళ్వాన్ శిష్యులే ఈ కూరనారాయణజీయర్. వీరు శ్రీరంగమున శ్రీరంగనారాయణజీయర్ మఠమునకు అధిపతులని, కూరత్తాళ్వాన్ శ్రీపాదములను ఆశ్రయించి సకల శాస్త్రములను అధిగమించిరనియు చెప్పుదురు.

కానీ– కోయిలొళుగు అను తమిళగ్రంథమునందు వీరునంజీయర్ సమకాలికులుగా చెప్పబడినది. అట్లే కోయిల్కన్దాడై నాయన్ అనువారు అనుగ్రహించిన పెరియతిరుముడియడైవు అను గ్రంథమున వీరు శ్రీపరాశరభట్టరువారి శ్రీపాదములను ఆశ్రయించినట్లును వీరి తిరునామము నలన్తికళ్ నారణజీయర్ అనియు కలదు. చూడుడు– " నలన్తికళ్నారణజీయర్ తిరునక్షత్రం–మార్గశిమాసం (ధనుర్మాసం జ్యేష్ఠా నక్షత్రం. అవతారస్థలం శ్రీరంగం. తండ్రిగారు ఎంబార్. పూర్వాశ్రమంలో కుమారులు అళకియనైనార్. ఆచార్యులు పెరియభట్టర్. తిరువారాధనం శ్రీహయగ్రీవులు.

వీరు సుదర్శనోపాసకులు. వీరి తిరునామములు నలన్తికళ్ నారణజీయర్, కూరనారాయణజీయర్, శ్రీరంగనారాయణజీయర్. కులం వడమాళ్. కుడివట్టమణి, భారద్వాజగోత్రమ్. నివాసం శ్రీరంగం.వీరు అనుగ్రహించిన గ్రంథములు. ఉపనిషత్ భాష్యం (కూరనారాయణ భాష్యం) ,స్తోత్ర (రత్న) వ్యాఖ్యానమ్, సుదర్శనశతకమ్.

వీరు శ్రీరంగమున పార్థసారథి సన్నిధి, గరుడాళ్వార్లసన్నిధి, కావేరీతీరమున నృసింహస్వామి సన్నిధి, ప్రాకారములో హయగ్రీవులసన్నిధి, నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ గావించినారు. సుదర్శనాళ్వారుల సన్నిధిని పునర్నిర్మించిరి.

వీరి శిష్యులు- తిరుక్కురుగైప్పిరాన్ జీయర్, చేమజ్జీయర్, సున్దరపాణ్డియ దేవన్. వీరు పెరుమాళ్ళకు (శ్రీరంగనాథులకు) అంతరంగ బహిరంగ కైంకర్యములను అనేకములను గావించిరి. వీరి తనియన్:-

**శ్రీపరాశరభట్టార్య శిష్యం శ్రీరంగపాలకమ్।**
**నారాయణమునిం వన్దే జ్ఞానాదిగుణసాగరమ్॥"**

దీనినిబట్టి ఈశావాస్య తైత్తిరీయోపనిషద్ భాష్యములను అనుగ్రహించిన శ్రీకూరనారాయణ జీయర్స్వామియే ఈ సుదర్శనశతకమును అనుగ్రహించినట్లు భావింపవలసియున్నది. కానీ శ్రీమద్వేదాన్తదేశికులతరువాత కాలమున అహోబిల మఠాధీశులైన శ్రీవత్సాంక నారాయణముని ఈశావాస్యోపనిషద్భాష్యమును, ఈ కూర నారాయణజీయర్ తరువాత మూడవతరమువారైన నలన్తికళ్నారణజీయర్ అని ప్రసిద్ధులైన శ్రీరంగరాజజీయర్ తైత్తిరీయోపనిషద్భాష్యమును అనుగ్రహించినట్లు పెద్దల అభిప్రాయము. ఈ తీరునుబట్టి చూడగా ఈశావాస్య భాష్యకర్తలు తైత్తిరీయో పనిషద్ భాష్యకర్తలు శ్రీసుదర్శనశతక కారులు వేరువేరు వ్యక్తులుగా భావింపవలసి యున్నది.

ఈ స్తోత్రకర్తలు ఎవరైనను స్తోత్రముమాత్రము మిక్కిలి ప్రభావము గలదనుట నిశ్చయము. ఐహిక ఫలములను పొందగోరు పలువురు బీజాక్షరసంపుట మైన ఈ స్తోత్రమును పారాయణచేసి తమతమ అభీష్టములను పొందుటను ప్రత్యక్షముగా చూచుచున్నారము. ప్రపన్నులు విష్ణుసహస్రనామ ముతోపాటు ఈస్తోత్రమును భవద్ కైంకర్యముగా పారాయణచేయుచున్నారు.

గతములో ఈ సుదర్శనశతకమును శ్రీమాన్ ఇయ్యుణ్ణి వీరరాఘవా చార్యులుగారు (పెంటపాడు) శ్రీవైష్ణవ పత్రికలో ఆంధ్రవ్యాఖ్యతో అందించిరి. దానినే వారి మనుమలు శ్రీమాన్ ఇయ్యుణ్ణి వీరరాఘవాచార్యులుగారు (ముంబై) శ్రీమత్పరమ హంస

పరివ్రాజకాచార్య **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో** దాసుని (ఉ.వే.శ్రీమాన్ ఎన్.వి.ఎల్.ఎన్. రామానుజాచార్య స్వామివారి) సంపాదకత్వంలో పుస్తక రూపమున ప్రకటించిరి.) ఆ ప్రతులు లభ్యముకాక పోవుటచే మన ఉభయవేదాన్తసభ వారు 2003వ సం॥న తిరిగి ముద్రించిరి. నేడు ఆప్రతులుకూడ లభించుటలేదు.

ఆ కొరత తీర్చుటకై దీనిని తిరిగి ముద్రింపవలెనను తలంపుకలిగినది. ఇంతలో *శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య* **శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి జీయర్ శతాబ్ది ఉత్సవములు** ప్రారంభమైనవి. ఆ ఉత్సవ కైంకర్యముగా శతగ్రంథముద్రణలో భాగముగా ఈ సుదర్శనశతకమును సమర్పించు భాగ్యము లభించినందులకు ఎంతయో సంతోషించుచున్నాము.

ఈ స్తోత్రమునకు మంగళాశాసనమును కృపచేసిన *శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య* **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజజీయర్ స్వామివారి** సన్నిధిలో సాష్టాంగ ప్రణామములను సమర్పించుకొనుచున్నాడను.

అట్లే దీనిని పరిష్కరించి పుష్పాంజలిని కృపచేసిన ఉభయవేదాన్తవాచస్పతి వాచస్పతి పరమపదవాసులు ఉ.వే.శ్రీమాన్ కె ఎస్ రామానుజాచార్యస్వామివారి శ్రీపాదముల యందు ప్రణామశతములను అర్పించుకొనుచున్నాడను.

ఈస్తోత్రమును ప్రకటించుటలో తమ సహకారమును అందించిన **శ్రీమాన్ పురాణం వేంకటాచార్యులు (శ్రీరామానుజవాణి) గారికి** కృతజ్ఞతాపూర్వక అభినందనలను తెలియపరచుకొను చున్నాడను.

ముందుగా సుదర్శన శతకము మూలమును ఇచ్చితిమి. ఇందు వీలైనంత వరకు అనగా ఛందోభంగము కానంత వరకు పదములను విడదీసి పారాయణము చేసికొనుటకు అనువుగా అందించుట జరిగినది. అట్లే సుదర్శనవిషయకమైన మరికొన్ని స్తోత్రములను అందించుచున్నాము. వీనిని సదాచార్యులద్వారా ఉపదేశమును పొంది పారాయణచేసి సర్వేశ్వరుని దివ్యానుగ్రహమునకు పాత్రులకాగలరని ఆశించుచున్నాను.

నరసాపురం.
08-08-2008.

ఇట్లు,
**భాగవత విధేయుడు**
న. రామానుజాచార్యు

# శ్రీసుదర్శన శతకమ్

రంగేశ విజ్ఞప్తికరామయస్య చకార చక్రేశనుతిం నివృత్తయే।
సమాశ్రయేఽహం వరపూరణీం యః తం కూరనారాయణనామినం మునిమ్॥

**జ్వాలావర్ణనమ్.**

సౌదర్శన్యుజ్జిహానా దిశి విదిశి తిరస్కృత్య సావిత్రమర్చిః
బాహ్యాబాహ్యాంధకార క్షతజగదగదంకార భూమ్నా స్వధామ్నా।
దోఃఖర్జూ దూరగర్జత్ విబుధరిపువధూ కంఠ వైకల్యకల్యా
జ్వాలా జాజ్వల్యమానా వితరతు భవతాం వీప్సయాఽభీప్సితాని॥ 1

ప్రత్యుద్యాతం మయూఖైః నభసి దినకృతః ప్రాప్తసేవం ప్రభాభిః
భూమౌ సౌమేరవీభిః దివివరివసితం దీప్తిభి ర్దేవధామ్నామ్।
భూయస్యై భూతయే వ స్స్ఫురతు సకలదిగ్భ్రాన్త సాంద్రస్ఫులిఙ్గం
చాక్రం జాగ్రత్ప్రతాపం త్రిభువనవిజయవ్యగ్ర ముగ్రం మహస్తత్॥ 2

పూర్ణేపూర్ణై స్సుధానాం సుమహతి లసతః సోమబింబాలవాలే
బాహాశాఖావరుద్ధ క్షితిగగన దివః చక్రరాజద్రుమస్య।
జ్యోతిశ్ఛద్మాప్రవాళః ప్రకటిత సుమనః సంపదుత్తంసలక్ష్మీం
పుష్ణన్ ఆశాముఖేషు ప్రదిశతు భవతాం సప్రకర్షం ప్రహర్షమ్॥ 3

ఆరాదారాత్ సహస్రాత్ విసరతి విమతక్షేపదక్షాత్ యదక్షాత్
నాభేః భాస్వత్ సనాభేః నిజవిభవ పరిచ్ఛిన్న భూమేశ్చ నేమేః।
ఆమ్నాయై రేకకంఠైః స్తుతమహిమమహో మాధవీయస్య హేతేః
తద్వో దిక్షే్వధమానం చతసృషు చతురః పుష్యతాత్ పూరుషార్థాన్॥ 4

శ్యామం ధామ ప్రసృత్యా క్వచన భగవతః క్వాపి బభ్రుప్రకృత్యా
శుభ్రం శేషస్య భాసా క్వచన మణిరుచా క్వాపి తస్యైవ రక్తమ్।
నీలం శ్రీనేత్రకాన్త్యా క్వచిదపి మిథునస్యాదిమస్యేవ చిత్రాం
వ్యాతన్వానం వితానశ్రియ ముపచినుతాత్ శర్మవశ్చక్రభానమ్॥ 5

శంసంత్యున్మేష ముచ్చోషిత పరమహసో భాస్వతః కైటభారేః
ఇన్ధే సంధ్యేవ నక్తంచర విలయకరీ యా జగద్వందనీయా।
బన్ధూకచ్ఛాయ బన్ధుచ్ఛవిఘటిత ఘనచ్ఛేద మేదస్వినీ సా
రాథాంగీ రశ్మిభంగీ ప్రణుదతు భవతాం ప్రత్యహోత్థాన మేనః॥ 6

సామ్యం ధూమ్యా ప్రవృద్ధ్యా ప్రకటయతి నభః తారకా జాలకాని
స్ఫాలింగీం యాన్తి కాన్తిం దిశతి యదుదయే మేరురంగారశఙ్కామ్।
అగ్నిః మగ్నార్చిరైక్యం భజతి దిననిశావల్లభౌ దుర్లభాభౌ
జ్వాలావర్తావివ స్తః ప్రహరణపతిజం ధామ వ స్తద్ధినోతు॥ 7

దృష్టేఽ ధివ్యోమచక్రే వికచ నవజపా సన్నికాశే సకాశం
స్వర్భాను ర్భాను రేష స్ఫుటమితి కలయన్ ఆగతో వేగతోఽ స్య।
నిష్టప్తోయైః నివృత్తో విధుమివ సహసా స్రష్టు మద్యాపి నేష్టే
ఘర్మాంశుం తే ఘటన్తా మహితవిహతయే భానవో భాస్వరా వః॥ 8

దేవం హేమాద్రితుఙ్గం పృథుభుజశిఖరం బిభ్రతీం మధ్యదేశే
నాభి ద్వీపాభిరామాం అరవిపినవతీం శేషశీర్షాసనస్థామ్।
నేమిం పర్యాయభూమిం దినకరకిరణాదృష్టసీమః పరీత్య
ప్రీత్యై వః చక్రవాలాచల ఇవ విలసన్ అస్తు దివ్యాస్త్రరశ్మిః॥ 9

ఏకం లోకస్యచక్షుః ద్వివిధ మపనుదత్కర్మ నమ్రత్రినేత్రం
దాత్రర్థానాం చతుర్ణాం గమయదరిగణం పంచతాం షడ్గుణాఢ్యమ్।
సప్తార్చిశ్శోధితాష్టాపద నవకిరణ శ్రేణిరజ్య ద్దశాశం
పర్యస్యా ద్వ శ్శతాంగావయవ పరిబృఢ జ్యోతిరీతీ స్సహస్రమ్॥ 10

ఉచ్చణ్డే యచ్ఛిఖణ్డే నిబిడయతి నభఃక్రోడ మర్కోఽ టతి ద్యామ్
అభ్యస్య ప్రౌఢతాప గ్లపిత వపు రపో బిభ్రతీ రభ్రపంక్తీః।
ధత్తే శుష్యత్సుధోత్సో విధురపమధునః క్షౌద్రకోశస్య సామ్యం
రక్షన్త్వస్త్రప్రభో స్తే రచిత సుచరిత వృష్టయో ఘృష్టయో వః॥ 11

పద్మౌఘో దీర్ఘికామ్బు స్వవనిధరతటే గైరికామ్బుప్రపాతః
సిందూరం కుంజరాణాం దిశిదిశి గగనే సాంధ్యమేఘప్రబంధః।
పారావారే ప్రవాళో వనభువి చ తథా ప్రేక్ష్యమాణః ప్రముగ్ధైః
సాధిష్ఠం వః ప్రమోదం జనయతు దనుజద్వేషిణ స్త్వైషరాశిః॥ 12

భానో భానో త్వదీయా స్ఫురతి కుముదినీమిత్ర తే కుత్ర తేజః
తారా స్తారాదధీరోఽ స్యనల న భవతః స్వైరమైరంమదార్చిః।
శంసన్తీత్థం నభస్థా యదుదయ సమయే చక్రరాజాంశవ స్తే
యుష్మాకం ప్రౌఢతాప ప్రభవ భవగదాపక్రమాయ క్రమన్తామ్॥ 13

జగ్ధ్వా కర్ణేషు దూర్వాంకుర మరిసుదృశా మక్షిషు స్వర్వధూనాం
పీత్వా చాంభ శ్చరన్త్యః సవృషమనుగతా వల్లవేనాదిమేన।
గావో వః చక్రభర్తుః పరమమృతరసం ప్రశ్రితానాం దుహానాః
ఋద్ధిం స్వాలోకలుప్త త్రిభువనతమసః సానుబన్ధాం దదన్తామ్॥ 14

సేనాం సేనాం మఘోనో మహతిరణముఖేఽ లమ్భయం లమ్భయన్తీః
ఉత్సేకోష్ణాలుదోష్ణాం ప్రథమదివిషదా మావలీర్యాఽ వలీఢే।
విశ్వం విశ్వంభరాఢ్యం రథపదధిపతే ర్లీలయా పాలయన్తీ
వృద్ధి స్సా దీధితీనాం వృజిన మనుజనుః మార్జయత్వార్జితం వః॥ 15

తప్తా స్వేనోష్మణేవ ప్రతిభటవపుషా మస్త్రధారాం ధయన్తీ
ప్రాప్తేవ క్షీబభావం ప్రతిదిశమసకృత్ తన్వతీ ఘూర్ణితాని।
వంశాస్థిస్ఫోటశబ్దం ప్రకటయతి పటూన్ యావహన్త్యట్టహాసాన్
భా స్సా వ స్స్యన్దనాంగ ప్రభుసముదయినీ స్పన్దతాం చిన్తితాయ॥ 16

దేవై రాసేవ్యమానో దనుజభటభుజాదణ్డ దర్పోష్మతప్తైః
ఆశారోధోఽ తిలంఘీ లురదుడుపటలీ లక్ష్యడిండీరపిణ్డః।
రింగ జ్జ్వాలాతరంగ త్రుటిత రిపుతరువ్రాత పాతోగ్రమార్గః
చాక్రో వ శ్శోచిరోఘ శ్శమయతు దురితాపహ్నవం దావవహ్నిమ్॥ 17

భ్రామ్యన్తీ సంశ్రితానాం భ్రమశమనకరీ చ్ఛన్నసూర్యప్రకాశా
సూర్యాలోకానురూపా రిపుహృదయ తమస్కారిణీ నిస్తమస్కా।
ధారాసంపాతినీ చ ప్రకటితదహనా దీప్తిరస్త్రేశితు ర్వః
చిత్రా భద్రాయ విద్రావిత విమతజనా జాయతా మాయతాయ॥ 18

నిన్యే వన్యేవ కాశీ దవశిఖిజటిలజ్యోతిషా యేన దాహం
కృత్యా వృత్యా విలిల్యే శలభసులభయా యత్ర చిత్ర ప్రభావే।
రుద్రో ప్యద్రేర్దుహిత్రాసహ గహనగుహాం యద్భయాద్ అభ్యయాసీత్
దిశ్యాత్ విశ్వార్చితో వః సశుభ మనిభృతం శౌరిహేతిప్రతాపః॥ 19

ఉద్యన్బింబాదుదారాన్ నయనజలహిమం మార్జయన్ నిర్జరీణాం
అజ్ఞానధ్వాన్త మూర్ఛాకరజని రజనీభంజన వ్యంజితాధ్వా।
న్యక్కుర్వాణో గ్రహాణాం స్ఫురణ మపహరన్ అర్చిషః పావకీయాః
చక్రేశార్కప్రకాశో దిశతు దశదిశో వ్యశ్నువానం యశో వః॥ 20

వర్గస్య స్వర్గధామ్నామపి దనుజనుషాం విగ్రహం నిగ్రహీతుం
దాతుం సద్యోబలానాం శ్రియ మతిశయినీం పత్రభంగానువృత్త్యా।
యోక్తుం దేదీప్యతే యా యుగపదపి పురో భూతిమయ్యా ప్రకృత్యా
సా వో నుద్యా దవిద్యాం ద్యుతిరమృతరస స్యందినీ స్యాన్దనాంగీ॥ 21

దాహం దాహం సపత్నాన్ సమరభువి లసత్ భస్మనా వర్త్మనా యాన్
క్రవ్యాద ప్రేతభూతా ద్యభిలషితవపుషా ప్రీతకాపాలికేన।
కంకాలైః కాలధౌతం గిరిమివ కురుతే యః స్వకీర్తే ర్విహర్తుం
ఘృష్టి స్సాన్ద్రఘృష్టికం వః సకల ముపనయ త్వాయుధాగ్రేసరస్య॥ 22

దగ్ధానాం దానవానాం సభసితనిచయైః అస్థిభి స్సర్వశుభ్రాం
పృథ్వీం కృత్వాపి భూయో నవరుధిరఝరీకౌతుకం కౌణపేభ్యః।
కుర్వాణం బాష్పపూరైః కుచతట ఘుసృణక్షాలనైః తద్వధూనాం
పాపం పాపచ్యమానం శమయతు భవతాం అస్త్రరాజస్య తేజః॥ 23

మా గా న్మోషం లలాటానల ఇతి మదనద్వేషిణా ధ్యాయతేవ
స్రష్టా ప్రోన్నిద్ర వాసామ్బుజదల పటలప్లోష ముత్పశ్యతేవ।
వజ్రాగ్ని ర్మాస్మనాశం వ్రజదితి చకితేనేవ శక్రేణ బద్ధైః
స్తోత్రైః అస్త్రేశ్వరస్య ద్యతు దురితశతం ద్యోతమానా ద్యుతిర్వః॥ 24

ఇతి జ్వాలావర్ణనమ్.

**అథ నేమివర్ణనమ్**

శస్త్రాస్త్రం శాత్రవాణాం శలభకులమివ జ్వాలయా లేలిహానా
ఘోషైః స్వైః క్షోభయన్తీ విఘటిత భగవద్యోగనిద్రాన్ సముద్రాన్।
వ్యాఘోరః ప్రౌఢచార త్రుటిత పటురటత్ కీకసక్షుణ్ణ దైత్యా
నేమి స్సౌదర్శనీ వః శ్రియ మతిశయినీం దాశతాత్ ఆశతాబ్దమ్॥ 25

ధారాచక్రస్య తారాగణ కపిశఘృణి ద్యోతిత ద్యుప్రచారా
పారావారామ్బుపూర క్వథన పిశునితోత్తాల పాతాలయాత్రా।
గోత్రాద్రి స్ఫోటశబ్ద ప్రకటిత వసుధామణ్డలీ చణ్డయానా
పన్థానం వః ప్రదిశ్యాత్ ప్రశమనకుశలా పాప్మనా మాత్మనీనమ్॥ 26

యాత్రా యా త్రాతలోకా ప్రకటిత వరుణత్రాసముద్రే సముద్రే
సత్త్వా సత్త్వాసహోష్మాకృత సగరుదగ స్పన్దదానా దదానా।
హానిం హా నిన్దితానాం జగతి పరిషదాం దానవీనాం నవీనాం
చక్రే చక్రేశనేమిః శమముపహరతాత్ సప్రభావ ప్రభా వః॥ 27

యత్రామిత్రాన్ దిధక్షౌ ప్రవిశతి బలినో ధామ నిస్సీమధామ్ని
గ్రస్తాపస్తాపశీర్ణైః ప్రగుణితసికతో మౌక్తికైః శౌక్తికేయైః।
రాశి ర్వారామపారాం ప్రకటయతి పునః వైరిదారాశ్రుపూరైః
వృద్ధిం నిర్యాతి నిర్యాపయతు స దురితా న్యస్త్రరాజప్రధి ర్వః॥ 28

కక్ష్యాతౌల్యేన కద్రూతనయఫణమణీన్ కల్యదీపస్య యుంజన్
పాతాలాన్తః ప్రపాతీ నిఖిలమపి తమస్స్వేన ధామ్నా నిగీర్య।
దైతేయప్రేయసీనాం వమతి హృదిహత ప్రేయసాం భూయసా యః
చక్రాగ్రీయాగ్రదేశో దహతు విలసితం భూయసాం అంహసాం వః 29

కృష్ణాంభోదస్య భూషా కృతనయన నయవ్యాహతి ర్భార్గవస్య
ప్రాప్తా మావేదయన్తీ ప్రతిభటసుదృశా ముద్భటాం బాష్పవృష్టిమ్।
నిష్టప్తాష్టాపదశ్రీః సమ మమరచమూగర్జితై రుజ్జిహానా
కీర్తిం వః కేతకీభిః ప్రథయతు సదృశీం చంచలా చక్రధారా॥ 30

వప్రాణాం భేదనీం యః పరిణతి మఖిలశ్లాఘనీయాం దధానః
క్షుణ్ణాం నక్షత్రమాలాం దిశిదిశి వికిరన్ విద్యుతా తుల్యకక్ష్యః।
నిర్యాణేనోత్కటేన ప్రకటయతి నవం దానవారిప్రకర్షం
చక్రాధీశస్య భద్రో వశయతు భవతాం సప్రథి శ్చిత్తవృత్తిమ్॥ 31

నాకౌకశ్శత్రుజత్రు త్రుటన విఘటిత స్కన్ధనీరన్ధ్ర నిర్యత్-
నవ్యక్రవ్యాస్ర హవ్యగ్రసన రసలసజ్జ్వాల జిహ్వాలవహ్నిమ్।
యం దృష్ట్వా సాంయుగీనం పునరపి విదధత్యాశిషో వీర్యవృద్ధ్యై
గీర్వాణా నిర్వృణానా వితరతు స జయం విష్ణుహేతి ప్రథి ర్వః॥ 32

ధన్వాధ్వన్యస్య ధారాసలిలమివ ధనం దుర్గతస్యేవ దృష్టిః
జాత్యన్ధస్యేవ పంగోః పదవిహృతిరివ ప్రీణనీప్రేమభాజామ్।
పత్యుర్మాయాః క్రియాయాం ప్రకటపరిణతి ర్విశ్వరక్షాక్షమాయాం
మాయామాయామినీం వః త్రుటయతు మహతీనేమి రస్త్రేశ్వరస్య॥ 33

త్రాణం యా విష్టపానాం వితరతి చ యయా కల్పతే కామపూర్తిః
న స్థాతుం యత్ పురస్తాత్ ప్రభవతి కలయాఽప్యోషధీనామధీశః।
ఉన్మేషో యాతి యస్యా న సమయనియతిం సా శ్రియం వః ప్రదేయాత్
న్యక్కృత్య ద్యోతమానా త్రిపురహరదృశం నేమి రస్త్రేశ్వరస్య॥ 34

నక్షత్రక్షోదభూతి ప్రకరవికిరణ శ్వేతితాశావకాశా
జీర్ణైః పర్ణైరివ ద్యాం జలధరపటలైః చూర్ణితై రూర్ణువానా।
ఆజావాజానవాజా నతరిపుజనతారణ్య మావర్తమానా
నేమిర్వాత్యేవ చాక్రీ ప్రణుదతు భవతాం సంహతం పాపతూలమ్॥ 35

క్షిప్త్వా నేపథ్యశాటీమివ జలదఘటాం జిష్ణుకోదణ్డచిత్రాం
తారాపుంజం ప్రసూనాంజలిమివ విపులే వ్యోమరంగే వికీర్య।
నిర్వేదగ్లాని చిన్తాప్రభృతి పరవశానన్తరా దానవేన్ద్రాన్
నృత్యన్ నానాలయాఢ్యం నటఇవ తనుతాం శర్మ చక్రప్రధి ర్వః॥ 36

దౌర్గత్యప్రౌఢతాప ప్రతిభటవిభవా విత్తధారా స్సృజన్తీ
గర్జన్తీ చీత్క్రియాభిః జ్వలదనలశిఖోద్దామ సౌదామనీకా।
అవ్యాత్ క్రవ్యాత్ వధూటీనయనజలభరైః దిక్షు నవ్యానవ్యాన్
పుష్యన్తీ సిన్ధుపూరాన్ రథచరణపతేః నేమికాదమ్బినీ వః॥ 37

సన్దోహం దానవానాం అజసమజమివాలభ్య జాజ్జ్వల్యమానే
వహ్నౌ వహ్నాయ జుహ్వత్త్రిదశపరిషదే స్వస్వభాగప్రదాయీ।
స్తోత్రైః బ్రహ్మాదిగీతైః ముఖరపరిసరం శ్లాఘ్య శస్త్రప్రయోగం
ప్రాప్త స్సంగ్రామసత్రం ప్రథిరసురరిపోః ప్రార్థితం ప్రస్నుతాం వః॥ 38

ఇతి నేమివర్ణనమ్

**అథ అరవర్ణనమ్**

ఉత్పాతాలాతకల్పా న్యసురపరిషదాం ఆహవ ప్రార్థినీనాం
అధ్వానధ్వావబోధ క్షపణచణ తమఃక్షేప దీపోపమాని।
త్రైలోక్యాగారభారోద్వహన సహమణిస్తమ్భ సమ్పత్సఖాని
త్రాయన్తాం అన్తిమాయాం విపది సపది వోఽరాణి సౌదర్శనాని॥ 39

జ్వాలాజాల ప్రవాళస్తబకిత శిరసో నాభిమావాలయన్త్యః
సిక్తా రక్తామ్బుపూరైః శకలితవపుషాం శాత్రవానీకినీనామ్।
చక్రాక్రీడప్రరూఢా భుజగశయ భుజోపఘ్న నిఘ్నప్రచారాః
పుష్ప్యన్త్యః కీర్తిపుష్పా ణ్యరకనకలతాః ప్రీతయే వః ప్రథన్తామ్॥ 40

జ్వాలాజాలాబ్ధిముద్రం క్షితివలయమివా బిభ్రతీ నేమిచక్రం
నాగేంద్రస్యేవ నాభేః ఫణపరిషదివ ప్రౌఢరత్న ప్రకాశా।

దత్తాం వో దివ్యహేతేః మతి మరవితతిః ఖ్యాత సాహస్రసంఖ్యా
సంఖ్యావత్సంఘ చిత్తశ్రవణహర గుణస్యంది సందర్భగర్భామ్॥ 41

బ్రహ్మేశోపక్రమాణాం బహువిధవిమతక్షోద సమ్మోదితానాం
సేవాయై దేవతానాం దనుజకులరిపోః పిణ్డికాద్యంగభాజామ్।
తత్తద్ధామాంతసీమా విభజనవిధయే మానదణ్డాయమానా
భూమానం భూయసాం వో దిశతు దశశతీ భాస్వరాణా మరాణామ్॥ 42

జ్వాలాకల్లోలమాలా నిబిడపరిసరాం నేమివేలాం దధానే
పూర్వేణాక్రాన్తమధ్యే భవనమయహవిర్భోజినా పూరుషేణ।
ప్రస్ఫూర్జత్ ప్రాజ్యరత్నే రథపథజలధా వేధమానైః స్ఫులింగైః
భద్రం వో విద్రుమాణాంశ్రియ మరవితతిః విస్తృణానా విధత్తామ్॥ 43

నాసీర స్వైరభగ్న ప్రతిభటరుధిరాసార ధారావసేకాన్
ఏకాన్తస్మేర పద్మప్రకర సహచర చ్ఛాయయా ప్రాప్యనాభ్యా।
ముక్తానీ వాంకురాణి స్ఫురదనలశిఖా దర్శిత ప్రాక్ప్రవాలాని
అవ్యాఘాతేన భవ్యం ప్రదదతు భవతాం దివ్యహేతే రరాణి॥ 44

దావోల్కామణ్డలీవ ద్రుమగణగహనే బాడబస్యేవ వహ్నేః
జ్వాలావృద్ధి ర్మహాబ్ధౌ ప్రవయసి తమసి ప్రాతరర్కప్రభేవ।
చక్రే యా దానవానాం హయకరటిఘటా సఙ్కటే జాఘటీతి
ప్రాజ్యం సా వః ప్రదేయాత్ పద మరపరిషత్ పద్మనాభాయుధస్య॥ 45

తాపాత్ దైత్యప్రతాపాతప సముపచితాత్ త్రాయమాణాం త్రిలోకీం
లోలైః జ్వాలాకలాపైః ప్రకటయదభితః చీనపట్టాంచలాని।
ఛత్రాకారం శలాకాఇవ కనకకృతాః శౌరి దోర్దణ్డలగ్నం
భూయాసు ర్భూషయన్త్యో రథచరణ మరస్ఫూర్తయః కీర్తయే వః॥ 46

నాభీశాలానిఖాతాం నహనసముచితాం వైరిలక్ష్మీవశానాం
సంయద్వారీహృతానాం సమనువిదధతీ కాఞ్చనాలానపఙ్క్తిమ్।
రాజ్యాచ ప్రాజ్యదైత్యవ్రజ విజయమహోత్తమ్భితానాం భుజానాం
తుల్యా చక్రారమాలా తులయతు భవతాం తూలవచ్ఛత్రులోకమ్॥ 47

ఆనేమే శ్చక్రవాలాత్త్విషఇవ వితతాః పిణ్డికాచణ్డదీప్తేః
దీప్తాదీపా ఇవారాత్ గహనరణతమీగాహినః పూరుషస్య।
శాణే రోషాణితానాం రథచరణమయే శత్రుశౌణ్డీర్యహేమ్నాం
రేఖాః ప్రత్యగ్రలగ్నా ఇవ భువన మరశ్రేణయః ప్రీణయన్తు॥ 48

దీప్తైః అర్చిప్రరోహైః దలవతి విధృతే బాహునాలేన విష్ణోః
ఉద్యత్ ప్రద్యోతనాభం ప్రథయతి పురుషం కర్ణికావర్ణికాయామ్।
చూడాలం వేదమౌలిం కలయతి కమలే చక్రనామ్నోపలక్ష్యే
లక్ష్మీం స్ఫారా మరాణి ప్రతివిదధతు వః కేసరశ్రీకరాణి॥ 49

ధాతుస్యందైః అమందైః కలుషితవపుషో నిర్ఝరామ్భః ప్రపాతాన్
అర్చిష్మత్యా స్వమూర్త్యా రథచరణగిరేః నేమినాభీతటస్య।
వ్యాకుర్వాణారపఙ్క్తిః వితరతు విభుతా విస్తృతిం విత్తకోటీ-
కోటీరచ్ఛత్రపీఠీ కటకకరిఘటా చామరస్రగ్విణీం వః॥ 50

ఇతి అరవర్ణనమ్

**అథ నాభివర్ణనమ్**

ఐక్యేన ద్వాదశానాం అశిశిరమహసాం దర్శయన్తీ ప్రవృత్తిం
దత్తేః స్వర్లోకలక్ష్మ్యాః తిలకఇవ ముఖే పద్మరాగద్రవేణ।
దేయాత్ దైతేయ దర్పక్షతికరణ రణప్రీణితాంభోజనాభిః
నాభి ర్నాభిత్వ ముర్వ్యాః సురపతివిభవస్పర్శి సౌదర్శనీ వః॥ 51

శస్త్రశ్యామే శతాంగక్షితిభృతి తరళైః ఉత్తరంగే తురంగైః
త్వఙ్గన్మాతంగనక్రే కుపితభట ముఖచ్ఛాయ ముగ్ధప్రవాళే।
అస్తోకం ప్రాశ్నువానా ప్రతిభటజలధౌ పాటవం బాడబస్య
శ్రేయో వ స్సంవిధత్తాం శ్రితదురితహరా శ్రీధరాస్త్రస్యనాభిః॥ 52

జ్వాలాచూడాల కాలానలచలన సమాడమ్బరా సామ్పరాయం
యాసావాసాద్య మాద్యత్ సురభట సుభుజాస్ఫోట కోలాహలాఢ్యమ్।
దైత్యారణ్యం దహన్తీ విరచయతి యశోభూతి శుభ్రాం ధరిత్రీం
సా వః చక్రస్య నక్రస్యద మృదిత గజత్రాయిణీ నాభి రవ్యాత్॥ 53.

విన్దన్తీ సాన్ద్యమర్చిః విదలితవపుషః ప్రత్యనీకస్య రక్తైః
స్ఫాయన్ నక్షత్రరాశిః దిశిదిశి కణశః కీకసైః కీర్యమాణైః।
నాకౌకః పక్ష్మలాక్షీ నవమద హసితచ్ఛాయయా చంద్రపాదాన్
రాథాంగీ విస్తృణానా రచయతు కుశలం పిణ్డికా యామినీ వః॥ 54

నిస్సీమం నిస్సృతాయా భుజధరణిధరాఘాటతః కైటభారేః
ఆశాకూలంకషర్ధే రహిత బలమహామ్భోధి మాసాదయన్త్యాః।
చక్రజ్వాలాపగాయాః చలదరలహరీమాలికా దన్తురాయాః
బిభ్రత్యావర్తభావం భ్రమయతు భువనే పిణ్డికా వః ప్రశస్తిమ్॥ 55

పాణౌ కృత్వాఽఽహవాగ్రే ప్రతిభటవిజయోపార్జితాం వీరలక్ష్మీం
ఆనీతాయా స్తతోఽస్యాః స్వసవిధ మసురద్వేషిణా పూరుషేణ।
ప్రాసాదం వాసహేతోః విరచిత మరుణై రశ్మిభి స్సూచయన్తీ
నాభి ర్వో నిర్మిమీతాం రథచరణపతేః నిర్వృతిం నిర్విఘాతామ్॥ 56

డిణ్డీరాపాణ్డుగండైః అరియువతిముఖైః పిణ్డికా కృష్ణహేతేః
ఉచ్ఛణ్డాశ్రుప్రవర్షైః ఉపరతతిలకైః ఉక్తశౌణ్డీర్యచర్యా।
ద్విత్రగ్రామాధిపత్య ద్రుహిణమదమషీ దూషితాక్ష క్షమాభృత్
సేవాహేవాకపాకం శమయతు భవతాం కర్మశర్మ ప్రతీపమ్॥ 57

పర్యాప్తామున్నతిం యా ప్రథయతి కమలం యా తిరోభావ్యభాతి
స్రష్టుః సృష్టేర్ద్వీయః కువలయమహితం యా బిభర్తి స్వరూపమ్।
భూమ్నా స్వేనాన్తరిక్షం కబలయతి చ యా సా విచిత్రా విధత్తాం
దైతేయారాతినాభిః ద్రవిణపతిపదద్వేషిణీం సమ్పదం వః॥ 58

వాణీవాంగైః శ్చతుర్భిః సదసి సుమనసాం ద్యోతమానస్వరూపా
బాహ్వాన్తస్థా మురారేః అభిమత మఖిలం శ్రీరివ స్పర్శయన్తీ।
దుర్గేవోగ్రాకృతి ర్యా త్రిభువన జననక్షేమసంహార ధుర్యా
మర్యాదాలంఘనం వః క్షపయతు మహతీ హేతివర్యస్య నాభిః॥ 59

స్రగ్భి స్స్నాతనజాభిః మధుర మధురసస్యన్ద సన్దోహినీభిః
పాటీరైః ప్రౌఢచంద్రాతపచయ సుషమాలోపనైః లేపనైశ్చ।
ధూపైః కాలాగరూణామపి సురసుదృశో విస్ర మర్చాసు యస్యాః
గన్ధం రున్ధన్తి సా వ శ్చిర మసురభిదో నాభిరవ్యా దభవ్యాత్॥ 60

అంహః సంహత్య దగ్ధ్వా ప్రతిజనిజనితం ప్రౌఢసంసారవన్యా
దూరాధ్వన్యాన్ అధన్యాన్ మహతి వినతిభిః ధామని స్థాపయన్తీ।
విశ్రాన్తిం శాశ్వతీం యా నయతి రమయతాం చక్రరాజస్య నాభిః
సంయన్మే ముహ్యమాన త్రిదశరిపుదశా సాక్షిణీ సాఽక్షిణీ వః॥ 61

ఇతి నాభి వర్ణనమ్

**అథ అక్షవర్ణనమ్**

శ్రుత్వా యన్నామశబ్దం శ్రుతిపథకటుకం దేవనక్రీడనేషు
స్వర్వైరి స్వైరవత్యో భయవివశధియః కాతరన్యస్తసారాః।
మన్దాక్షం యాన్త్యమన్దం ప్రతియువతిముఖైః దర్శితోత్త్రాసదర్పైః
అక్షం సౌదర్శనం తత్ క్షపయతు భవతా మేధమానాం ధనాయామ్॥ 62

వ్యస్తస్కన్ధం విశీర్ణ ప్రసవపరికరం ప్రత్తపత్త్రోపమర్దం
సంయత్ వర్షాసు తర్షాతుర ఖగపరిషత్ పీత రక్తోదకాసు।
అక్షం రక్షస్తరూణాం అశనివదశనైః ప్రాపతన్మూర్ధ్ని మూర్ధ్ని
స్తాత్ అస్త్రాధీశితు ర్వః స్తబకితయశసే ద్వేషిణాం ప్లోషణాయ॥ 63

దీక్షాం సంగ్రామసత్రే మహతి కృతవతో దీప్తిభి స్సంహతాభిః
జిహ్వాలే సప్తజిహ్వే దనుజకుల హవిః జుహ్వతో నేమిజుహ్వా।
వైకుణ్ఠాస్త్రస్యకుణ్డం మహదివ విలసత్ పిణ్డికా వేదిమధ్యే
దిశ్యాత్ దివ్యర్ధిదేశ్యం పదమిహ భవతాం అక్షతోన్మేష మక్షమ్॥ 64

తుఙ్గాత్ దోరద్రిశృఙ్గాత్ దనుజవిజయినః స్పష్టదానోద్యమానాం
శత్రు స్తమ్బేరమాణాం శిరసి నిపతతః స్రస్త ముక్తాస్థిపుంజే।
రక్తైః అభ్యక్తమూర్తేః విదలనగలితైః వ్యక్తవీరాయితర్ధేః
హర్యక్షస్యారిభఙ్గం జనయతు జగతా మీడితం క్రీడితం వః॥ 65

ఉన్మీలత్పద్మరాగం కటకమివ ధృతం బాహునా యన్మురారేః
దీప్తాన్ రశ్మీన్ దధానం నయనమివ యదుత్తారకం విష్టపస్య।
చక్రేశార్కస్య యద్వా పరిధి రభిదధత్ దైత్యహత్యామివ ద్రాక్
అక్షం పక్షే పతిత్వా పరిఘటయతు వః తద్ద్రఢిష్ఠాం ప్రతిష్ఠామ్॥ 66

క్రీడత్ ప్రాక్క్రోడ దంష్ట్రాహతి దలిత హిరణ్యాక్ష వక్షఃకవాట-
-ప్రాదుర్భూత ప్రభూత క్షతజ సముదితారుణ్య ముద్రం సముద్రమ్।
ఉన్మీలత్ కింశుకాభైః ఉపహసదమితై రంశుభిః సంశయఘ్నం
అక్షం చక్రస్య దత్తాం అఘశతశమనం దాశుషీం శేముషీం వః॥ 67

పద్మోల్లాసప్రదం యజ్జనయతి జగతీ మేధమానప్రబోధాం
యస్య చ్ఛాయా సమానా లసతి పరిసరే రోహిణీ తారకాగ్ర్యా।
నానాహేత్యున్నతత్వం ప్రకటయతి చ యత్ ప్రాప్త కృష్ణప్రయాణం
త్రేధాభిన్నస్య ధామ్నః సముదయఇవ తత్ పాతు వ శ్చాక్రమక్షమ్॥ 68

శోచిర్భిః పద్మరాగ ద్రవసమసుషమైః శోభమానావకాశం
ప్రత్యగ్రాశోకరాగ ప్రతిభటవపుషా భూషితం పూరుషేణ।
అన్తః స్వచ్ఛన్దమగ్నోత్థిత భృగుతనయం క్షత్రియాణాం హతానాం
ఆరబ్ధం శోణితౌఘైః సర ఇవ భవతో దివ్యహేత్యక్షమవ్యాత్॥ 69

మత్తానాం ఇంద్రియాణాం కృతవిషయ మహాకానన క్రీడనానాం
సృష్టం చక్రేశ్వరేణ గ్రహణధిషణయా వారివత్ వారణానామ్।
గంభీరం యంత్రగర్తం కమపి కృతధియో మన్వతే యత్ ప్రదేయాత్
అస్థూలాం సంవిదం వః త్రిజగదభిమత స్థూలలక్ష్యం తదక్షమ్॥ 70

ప్రాణాదీన్ సన్నియమ్య ప్రణిహితమనసాం యోగినా మంతరంగే
తుంగం సంకోచ్య రూపం విరచిత దహరాకాశ కృచ్ఛ్రాసికేన।
ప్రాప్తం యత్ పూరుషేణ స్వమహిమ సదృశం ధామ కామప్రదం వః
భూయాత్ తద్ భూర్భువస్స్వః త్రయవరివసితం పుష్కరాక్షాయుధాక్షమ్॥ 71

విద్వాన్ వీధ్రేణ ధామ్నా చరణనఖభువా బద్ధవాసస్యమధ్యే
చక్రాధ్యక్షస్య బిభ్రత్ పరిహసిత జపాపుష్పకోశాన్ ప్రకాశాన్।
శుభ్రై రభ్రై రదభ్రైః శరది తత ఇతో వ్యోమ విభ్రాజమానం
ప్రాత స్త్వాదిత్య రోచిస్తతమివ భవతః పాతు రాథాఙ్గమక్షమ్॥ 72

శ్రీవాణీ వాఙ్మృడాన్యో విదధతి భజనం శక్తయో యస్య దిక్షు
ప్రాహ వ్యూహం యదాద్యం ప్రథమమపిగుణం భారతీ పాంచరాత్రీ।
ఘోరాం శాన్తాం చ మూర్తిం ప్రథయతి పురుషః ప్రాక్తనః ప్రార్థనాభిః
భక్తానాం యస్య మధ్యే దిశతు తదనఘాం అక్షమధ్యక్షతాం వః॥ 73

రక్షః పక్షేణ రక్షత్ క్షతమమరగణం లక్ష్యవైలక్ష్యమాజౌ
లక్ష్మీ మక్షీయమాణాం వలమథనభుజే వజ్రశిక్షానపేక్షే।
నిక్షిప్య క్షిప్ర మధ్యక్షయతి జగతి యద్దక్షతాం దివ్యహేతేః
అక్షామాం అక్షమాం తత్ క్షపయతు భవతాం అక్షజిల్లక్షమక్షమ్॥ 74

అథ పుంవర్ణనమ్

జ్యోతిశ్చూడాలమౌళిః త్రినయనవదనః షోడశోత్తుంగబాహుః
ప్రత్యాలీఢేన తిష్ఠన్ ప్రణవశశధరాధార షట్కోణవర్తీ।
నిస్సీమేన స్వధామ్నా నిఖిలమపి జగత్ క్షేమవ న్నిర్మిమాణః
భూయాత్ సౌదర్శనో వః ప్రతిభటపరుషః పూరుషః పౌరుషాయ॥ 75

వాణీ పౌరాణికీ యం ప్రథయతి మహితం ప్రేక్షణం కైటభారేః
శక్తిర్యస్యైష దంష్ట్రా నఖ పరశుముఖ వ్యాపినీ తద్విభూత్యామ్।
కర్తుం యత్ తత్త్వబోధో న నిశితమతిభిః నారదాద్యైశ్చ శక్యో
దైవీం వో మానుషీం చ క్షిపతు సవిపదం దుస్తరా మన్త్రరాజః॥ 76

రూఢ స్తారాలవాలే రుచిరదలచయ శ్యామలైః శస్త్రజాలైః
జ్వాలాభి స్సప్రవాళః ప్రకటితకుసుమో బద్ధసంఘైః స్ఫులింగైః।
ప్రాప్తానాం పాదమూలం ప్రకృతిమధురయా చ్ఛాయయా తాపహృద్వః
దత్తా_ముద్ధోఃప్రకాణ్డః ఫలమభిలషితం విష్ణుసంకల్పవృక్షః॥ 77

ధామ్నా మైరంమదానాం నిచయమివ చిరస్థాయినాం ద్వాదశానాం
మార్తణ్డానాం సమూఢం మహ ఇవ బహుళాం రత్నభాసామివర్ధిమ్।
అర్చిస్సంఘాత మేకీకృతమివ శిఖినాం బాడబాగ్రేసరాణామ్
శఙ్కన్తే యస్యరూపం స భవతు భవతాం తేజసే చక్రరాజః॥ 78

ఉగ్రం పశ్యాక్షముద్యత్ భ్రుకుటి సమకుటం కుణ్డలి స్పష్టదంష్ట్రం
చణ్డాస్త్రైః బాహుదణ్డైః లసదనలసమ క్షౌమలక్ష్మోరుకాణ్డమ్।
ప్రత్యాలీఢస్థపాదం ప్రథయతు భవతాం పాలనవ్యగ్ర మగ్రే
చక్రేశోఽకాలకాలేరిత భటవికటాటోపలోపాయ రూపమ్॥ 79

చక్రం కున్తం కృపాణం పరశుహుతవహౌ అంకుశం దణ్డశక్తీ
శంఖం కోదణ్డపాశౌ హలముసలగదా వజ్రశూలాంశ్చ హేతీన్।
దోర్భిః సవ్యాపసవ్యైః దధదతులబల స్తమ్భితారాతిదర్పైః
వ్యూహస్తేజోఽభిమానీ నరకవిజయినో జృమ్భతాం సంపదే వః॥ 80

పీతం కేశే రిపోరప్యసృజి రథపదే సంశ్రితేఽప్యుత్కటాక్షం
చన్ద్రాధఃకారి యన్త్రే వపుషిచ దళనే మణ్డలేచ స్వరాఙ్కమ్।
హస్తే వక్త్రేచ హేతి స్తబకితమసమం లోచనే మోచనే చ
స్తాత్ అస్తోకాయ ధామ్నే సురవరపరిషత్ సేవితం దైవతం వః॥ 81

చిత్రాకారైః స్వచారైః మితసకల జగత్ జాగరూకప్రతాపః
మంత్రం తంత్రానురూపం మనసి కలయతో మానయన్నాత్మగుహ్యాన్।
పంచాంగస్ఫూర్తి నిర్వర్తిత రిపువిజయో ధామ షణ్ణాం గుణానాం
లక్ష్మీం రాజాసనస్థో వితరతు భవతాం పూరుష శ్చక్రవర్తీ॥ 82

అక్షావృత్తాభ్రమాలా న్యరవివర లురచ్చన్ద్రచణ్డద్యుతీని
జ్వాలాజాలావలీఢ స్ఫుటదుడుపటలీపాణ్డు దిఙ్మణ్డలాని।
చక్రాన్తాక్రాన్త చక్రాచలచలిత మహీచక్రవాలార్త శేషాణి
అస్త్రగ్రామాగ్రిమస్య ప్రదదతు భవతాం ప్రార్థితం ప్రస్థితాని॥ 83

శూలం త్యక్తాత్మశీలం సృణిరణుక ఘృణిః పట్టిశః స్పష్టసాదః
శక్తిశ్శాలీనశక్తిః కులిశమకుశలం కుణ్ఠధారఃకుఠారః।
దండః చండత్వశూన్యో భవతి తనుధనుః యత్పురస్తాత్ స వ స్తాత్
గ్రస్తాఽశేషాస్త్రగర్వో రథచరణపతిః కర్మణే శార్మణాయ॥ 84

క్షుణ్ణాజానేయబృన్దం క్షుభితరథగణం సన్నసాన్నాహ్యయూథం
క్ష్వేళాసంరంభ హేలాకలకల విగళత్ పూర్వగీర్వాణగర్వమ్।
కుర్వాణ స్సామ్పరాయం రథచరణపతిః స్థేయసీం వః ప్రశస్తిం
దుగ్ధాం దుగ్ధాబ్ధిభాసం భయవివశ శునాసీర నాసీరవర్తీ॥ 85

ద్రుహ్యద్దోశ్శాలి మాలిప్రహరణ రభసోత్తానితే వైనతేయే
విద్రాతి ద్రాక్ ప్రయుక్తః ప్రధనభువి పరావర్తమానేన భర్త్రా।
నిర్జిత్య ప్రత్యనీకం నిరవధిక చరద్ధాస్తికాఽఽశ్వీయరథ్యం
పథ్యం విశ్వస్య దాశ్వాన్ ప్రథయతు భవతో హేతి రింద్రానుజస్య॥ 86

నన్దిన్యానందశూన్యే గళతి గణపతౌ వ్యాకులే బాహులేయే
చండే చాకిత్యకుంఠే ప్రమథపరిషది ప్రాప్తవత్యాం ప్రమాథమ్।
ఉచ్ఛిద్యాజౌ బలిష్ఠం బలిజభుజవనం యో దదావాదిభిక్షోః
భిక్షాం తత్ ప్రాణరూపాం స భవదకుశలం కృష్ణహేతిః క్షిణోతు॥ 87

రక్తౌఘాభ్యక్త ముక్తాఫలలులిత లసత్ వీచివృద్ధౌ మహాబ్ధౌ
సంధ్యా సంబద్ధ తారాజలధర శబలాకాశనీకాశ కాన్తౌ।
గంభీరారంభ మంభశ్చర మసురకులం వేదవిఘ్నం వినిఘ్నన్
నిర్విఘ్నం వః ప్రసూతాం వ్యపగతవిపదం సంపదం చక్రరాజః॥ 88

కాశీవిప్లోష చైద్యక్షపణ ధరణిజధ్వంస సూర్యాపిధాన
గ్రాహద్వేధాత్వ మాలిత్రుటనముఖ కథావస్తు సత్కీర్తిగాథాః।
గీయన్తే కిన్నరీభిః కనకగిరిగుహాగేహినీభి ర్యదీయాః
దేయాత్ దైతేయవైరీ స సకలభువనశ్లాఘనీయాం శ్రియం వః॥ 89

నానావర్ణాన్ వివృణ్వన్ విరచిత భువనానుగ్రహాన్ విగ్రహాన్యః
చక్రేష్వష్టాసు మృష్టాఽసురవరతరుణీ కంఠకస్తూరికేషు।
ఆతారాత్ వర్ణమాలావధిషు వసతి యః పూరుషో వ స్స వధ్యాత్
వృద్ధ్యై ఉద్ధూతసత్త్వైః ఉపహిత మబహిర్ధ్యాన్త మధ్యాన్తవర్తీ॥ 90

ద్వాత్రింశత్ షోడశాష్ట ప్రభృతి పృథుభుజస్ఫూర్తిభి ర్మూర్తిభేదైః
కాలాద్యే చక్రషట్కే ప్రకటితవిభవః పంచకృత్యానురూపమ్।
అర్థానా మర్థితానాం అహరహరఖిలం నిర్విలంబైః విలంబైః
కుర్వాణో భక్తవర్గం కుశలిన మవతాత్ ఆయుధగ్రామణీ ర్వః॥ 91

కోణై ర్వర్ణైః సరోజైరపి కపిశగుణైః షడ్భిరుద్భిన్నశోభే
శ్రీవాణీ పూర్వికాభిః దధతి విలసతః శక్తిభిః కేశవాదీన్।
తారాన్తే భూపురాదౌ రథచరణగదా శార్ఙ్గఖడ్గాంకితాశే
యంత్రే తంత్రోదితే వః స్ఫురతు కృతపదం లక్ష్మ లక్ష్మీసఖస్య॥ 92

దంష్ట్రాకాన్త్యా కడారే కపటకిటితనోః కైటభారే రథస్తాత్
ఊర్ధ్వం హాస్యేన విద్ధే నరహరివపుషో మండలే వాసవీయే।
ప్రాక్ ప్రత్యక్ సాన్ద్రసాంద్ర చ్ఛవిభరభరితే వ్యోమ్ని విద్యోతమానః
దైతేయోత్పాతశంసీ రవిరివ రహయ త్వస్త్రరాజో రుజం వః॥ 93

కోణే క్వాఽపి స్థితోఽపి త్రిభువనవితతః చంద్రధామాపి రూక్షః
రుక్మచ్ఛాయోఽపి కృష్ణాకృతి రనలమయోఽప్యాశ్రితత్రాణకారీ।
ధారాసారోఽపి దీప్తో దినకరరుచిరోఽప్యుల్లస త్తారకశ్రీః
చక్రేశః చిత్రభూమా వితరతు విమతత్రాసనం శాసనం వః॥ 94

శుక్ల శ్శక్ర స్తవ స్తే సహ దహన కలాం కాల తేఽయం న కాలః
కిం వో రక్షాంసి రక్షా తవ ఫలతి పతే యాదసాం పాదసేవా।
వాయో హృద్యోఽసిభర్తుః త్యజ ధనద మదం సేవ్యతాం త్ర్యంబకేతి
ప్రాహుః యద్యంత్రపాలాః సదనుజవిజయీ హంతు తంద్రాలుతాం వః॥ 95

గాయత్ర్యర్ణారచక్రే ప్రథమమనుసఖ స్మేరపత్రారవిందే
బింబం వహ్నే స్త్రికోణం వహతి జయిజయా దృష్టశక్తౌ నిషణ్ణా।

శోకం వోఽ శోకమూలే పదసవిధ లసత్ భీమ భీమాక్షభీమా
పుంసో దివ్యాస్త్రధామా పురుషహరిమయీ మూర్తిరస్త్వత్వపూర్వా॥ 96

పాశ్చాత్యాఽశోకపుష్ప ప్రకరనిపతితైః ప్రాప్తరాగం పరాగైః
సంధ్యారోచిస్సగంధైః స్వపదశశధరం ప్రేక్ష్య తారానుషక్తమ్।
పద్మా నాబద్ధకోశానివ సురనివహైః అంజలీన్ కల్ప్యమానాన్
చక్రాధీశోఽభినందన్ ప్రదిశతు సదృశీ ముత్తమశ్లోకతాం వః॥ 97

రక్తాశోకస్య వేదస్య చ నిహితపదం ప్రాప్తశాఖస్యమూలే
చక్రై రస్త్రై స్తదాద్యైరపి మహిత చతుః ద్విశ్చతు ర్బాహుదండమ్।
ఆసీనం భాసమానం స్థితమపి భయత స్త్రాయతాం తత్త్వమేకం
పశ్చాత్ పూర్వత్రభాగే స్ఫుటతరహరితా మానుషం జానుషాద్వః॥ 98

ప్రాణే దత్తప్రయాణే ముషితదిశిదృశి త్యక్తసారేశరీరే
మత్యాం వ్యామోహవత్యాం సతమసి మనసి వ్యాహతే వ్యాహృతే చ।
చక్రాన్తర్వర్తి మృత్యుప్రతిభయ ముభయాకార చిత్రం పవిత్రం
తేజః తత్ తిష్ఠతాం వః త్రిదశకులధనం త్రీక్షణం తీక్ష్ణదంష్ట్రమ్॥ 99

యస్మిన్ విన్యస్య భారం విజయిని జగతాం జంగమస్థావరాణాం
లక్ష్మీనారాయణాఖ్యం మిథున మనుభవ త్యత్యుదారాన్ విహారాన్ ।
ఆరోగ్యం భూతిమాయుః కృతమిహ బహునా యద్యదాస్థాపదం వః
తత్తత్ సద్య స్సమస్తం దిశతు సపురుషో దివ్యహేత్యక్షవర్తీ ॥ 100

పద్యానాం తత్త్వవిద్యా ద్యుమణి గిరిశ వీధ్యంగ సంఖ్యాధరాణాం
అర్చి ష్వంగేషు నేమ్యాదిషుచ పరమతః పుంసి షడ్వింశతేశ్చ ।
సంఖ్యైః సౌదర్శనం యః పఠతి కృత మిదం కూరనారాయణేన
స్తోత్రం నిర్విష్ట భోగో భజతి స పరమాం చక్రసాయుజ్యలక్ష్మీమ్ ॥ 101

ఇతి పుంస వర్ణనమ్

ఇతి శ్రీమత్ కూరనారాయణ యతీంద్ర విరచితం శ్రీసుదర్శనశతకం సమాప్తమ్.

జై శ్రీమన్నారాయణ!



# శ్రీ సుదర్శన శతకమ్

# సవ్యాఖ్యానమ్



**రంగేశవిజ్ఞప్తి కరామయస్య చకార చక్రేశనుతిం నివృత్తయే।**

**సమాశ్రయేఽ హం వరపూరణీం యః తం కూరనారాయణ నామకం మునిమ్॥**

సౌదర్శ న్యుజ్జిహానా దిశివిదిశి తిరస్కృత్య సావిత్ర మర్చిః
బాహ్యాఽ బాహ్యాంధకార క్షత జగ దగదంకారభూమ్నా స్వధామ్నా,
దోఃఖర్జూ దూరగర్జత్ విబుధరిపువధూ కంఠ వైకల్య కల్యా
జ్వాలా జాజ్వల్యమానా వితరతు భవతాం వీప్సయాఽ భీప్సితాని. 1

టీకా :-

బాహ్యాఽ బాహ్యాంధకార క్షత జగ దగదంకారభూమ్నా

బాహ్యా = వెలుపలను;

అబాహ్యా = అంతరంగ మందుగల;

అంధకార = అంధకారముచేత, (బాహ్యాంధకార మనగా లోకమందు అంతటను వ్యాపించి యుండు చీకటి (లేక), భోగ్యములుకాని చందన పుష్పాదులను అజ్ఞానముచే భోగ్యములని భ్రమించుట. అబాహ్యాంధకార మనగా అజ్ఞానము, అన్యథాజ్ఞానము, విపరీతజ్ఞానము మొదలగునవి. (లేక) జ్ఞానశక్త్యాది కల్యాణగుణ విశిష్టుడును సకలజగ దంతర్యామియునగు శ్రియఃపతిని నిర్గుణుడని భ్రాంతి పడుట. );

క్షత = కొట్టబడిన;

జగత్ = లోకమునకు;

అగదంకార = వైద్యునియొక్క;

భూమ్నా = సామర్థ్యమువంటి సామర్థ్యము కలిగినట్టి;

స్వధామ్నా = తన తేజస్సు చేత, (వైద్యుడు తన సామర్థ్యముచే

రోగములను పోగొట్టుచు లోకోపకారము చేయునట్లు సుదర్శన జ్వాల తన తేజస్సుచే లోక మందు వ్యాపించిన చీకటిని పోట్టుటయే గాక, జనుల హృదయములయందలి అజ్ఞానమునుగూడ పోగొట్టి లోకోపకారము చేయుచున్నదని భావము);

సావిత్రం = సూర్యసంబంధమైన;

అర్చిః = తేజస్సును;

తిరస్కృత్య = కప్పిపుచ్చి, (వెలవెలబోవునట్లు చేసి యని యర్థము);

దిశి = దిక్కులయందును;

విదిశి = విదిక్కులయందును, (పదునాల్గు లోకముల యందు);

ఉజ్జిహానా = ఉదయించు చున్నట్టియు;

దోఃఖర్జూ దూరగర్జత్ విబుధరిపువధూ కంఠ వైకల్య కల్యా

దోః = భుజ సంబంధమైన;

ఖర్జూ = తీటచేత;(దురదచేత)

దూర = అత్యంతము;

గర్జత్ = సింహ నాదము చేయుచున్న;

విబుధరిపు = 47 దేవతాశత్రువులైన రాక్షసుల యొక్క;

వధూ = స్త్రీల;

కంఠ = కంఠములకు,

వైకల్య = వికలత్వమును (మంగళసూత్రాదులు లేక పోవుటను)

కల్యా = చేయుచున్నట్టియు, (భుజముల (దురదచేత) తీటతో యుద్ధమునకు సిద్ధపడిన రాక్షసులను సంహరించి వారి భార్యలను విధవలనుగా జేయు చున్నట్టిదని అర్థము)

| | | |
|---|---|---|
| **జాజ్వల్య మానా** | = | నిరాఘాటముగా మండుచున్నట్టి , |
| **సౌదర్శనీ** | = | సుదర్శన సంబంధమైన, |
| **జ్వాలా** | = | తేజస్సు, |
| **భవతాం** | = | మీయొక్క, |
| **అభీప్సితాని** | = | కోరికలను, |
| **వీప్సయా** | = | మాటిమాటికిని, |
| **వితరతు** | = | ఇచ్చుగాక. ఆశ్రితుల కష్టములను పోగొట్టి ఇష్టములను ప్రసాదించుగాక! అని భావము. |

**తాత్పర్యము :-**

సుదర్శనజ్వాల సూర్యకాంతినిమించిన తనతేజస్సుచే అంధకారమును బోగొట్టుచున్నది. జనులను జ్ఞానవంతులనుగా జేయుచున్నది. దుర్మార్గులగు దానవులను జంపుచున్నది. అట్టి సుదర్శనజ్వాల తనను ఆశ్రయించినవారి యభీష్టములను ఎల్లపుడు ప్రసాదించుగాక!.

## వ్యాఖ్యాన ప్రారంభః

**జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిమ్।**
**ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే ॥**

**విశుద్ధవిజ్ఞాన ఘనస్వరూపం విజ్ఞానవిశ్రాణన బద్ధదీక్షమ్।**
**దయానిధిం దేహభృతాం శరణ్యం దేవం హయగ్రీవ మహం ప్రపద్యే॥**

**వ్యాఖ్యా :-**

సౌదర్శనీతి॥ బాహ్యాఽబాహ్యాంధకారక్షత జగదగదంకార భూమ్నా॥ బాహ్యాశ్చాబాహ్యాశ్చ బాహ్యాబాహ్యాః। తౌచ తావంధకారౌచ బాహ్యాబాహ్యాంధకారౌ। బాహ్యాంధకారః అభోగ్యేషు భోగ్య విషయ స్రక్చందనాదిషు భోగ్యతాభ్రాంతిః। తత్కథం?

సంసార సర్పదష్టానాం భోగ్యా స్స్రక్చందనాదయః ।
మోహే చ మధురాయంతే నిసర్గా న్నింబసన్నిభాః ॥

ఇత్యుక్తత్వాత్ జ్ఞానశక్త్యాది కళ్యాణగుణగణ విభూషితే, సకలజగదంతర్యామి త్వేన అబాహ్యావిషయే, శ్రీరంగనాయకే నిర్గుణ

త్వాదిభ్రాంతి రబాహ్యాంధకారః। అథవా, విశ్వవిశృంఖల విజృంభమాణ తమః పటలం బాహ్యాంధ కారః। అజ్ఞానాఽన్యథాజ్ఞాన విపరీతజ్ఞానాది రబాహ్యాంధకారః। ద్వంద్వాంతే శ్రూయమాణోఽంధకారశబ్దః ప్రత్యేక మభిసంబధ్యతే। తాభ్యాం క్షతం పీడితం। బాహ్యాఽబాహ్యాంధకార రూపేణవ్యాధినా బాధిత మిత్యర్థః। తాదృశస్య జగతః విశ్వస్య। అగదంకార శ్చికిత్సకః। భూమా, బాహుళ్యం। యస్య తత్తేన। అథవా, చికిత్సకస్య భూమేవ భూమా బాహుళ్యమివ బాహుళ్యం యస్య తత్తేన । స్వధామ్నా నిరర్గళ వినిర్గళ త్స్వకీయ తేజఃపుంజేన। సావిత్రం సవితృసంబంధి। అర్చి స్తేజ । స్తిరస్కృత్య ఆచ్ఛాద్య। మషీకృతే త్యర్థః । దిశివిదిశి సర్వాసు దిక్షు । చతుర్దశ భువనే ష్విత్యర్థః । ఉజ్జిహానా ఉదయమానా। దోఃఖఃర్జూ దూరగర్జ ద్విబుధరిపు వధూకంఠ వైకల్యకల్యా, దోషాం భుజానాం। ఖర్జూః కండూ స్తయా దూర మత్యర్థం। గర్జంతః సింహనాదం కుర్వంతః। తేచ తే విబుధరిపవః । త్రిదశకంటకా। స్తేషాం వధ్వో మహిష్య। స్తాసాం కంఠా గ్రీవా। స్తేషాం- వైకల్యం, మంగళసూత్రాదిరాహిత్యం। తస్మిన్ కల్యా సజ్జా। సన్నద్ధా ।ప్రచండ భుజదండ కండూ గండూషితతయా, ప్రళయసమయ జలధర ఘోర ఘోషాటోప కృతాట్టహాస గర్జన తర్జనాదికరణ చతుర నిర్జరరిపు వధూ వైధవ్యవిధాన సన్నద్ధేత్యర్థః । అతఏవ, జాజ్వల్యమానా, అప్రతిహతవృత్త్యా ప్రకాశమానా। సౌదర్శనీ- సుదర్శనసంబంధినీ జ్వాలా। భవతా మభీప్సితాని -అభీష్టార్థాన్। వీప్సయా-పౌనఃపున్యేన । వితరతు-విదద్యాత్ ।
అనేనాశ్రితానాం ఇష్టానిష్ట ప్రాపణ పరిహరణ నిపుణేత్యుక్తమ్.

ప్రత్యుద్యాతం మయూఖై ర్నభసి దినకృతః ప్రాప్తసేవం ప్రభాభిః
భూమౌ సౌమేరవీథి ర్దివి వరివసితం దీప్తిభి ర్దేవధామ్నామ్ ।
భూయస్త్యై భూతయేవ స్ఫురతు సకలదిగ్భ్రాంత సాంద్రస్ఫులింగం
చాక్రం జాగ్రత్ప్రతాపం త్రిభువన విజయ వ్యగ్రముగ్రం మహస్తత్ ॥ 2

టీకా :-

| | |
|---|---|
| దివి | = స్వర్గమందు, |
| **దేవధామ్నాం** | = దేవతాసౌధములయొక్క, |
| **దీప్తిభిః** | = కాంతుల చేత, |

వరివసితం = కూడుకొనినదియు, దేవతలయొక్క బంగారు మేడల కాంతులతో కూడుకొన్నట్టిదిఅని అర్థము.
నభసి = ఆకాశమునందు;
దినకృతః = సూర్యుని యొక్క
మయూఖైః = కిరణములచేత;
ప్రత్యుద్యాతం = ఎదుర్కొని పూజింపబడి నదియు; సూర్యకిరణ కాంతులచే గౌరవింపబడినదని యర్థము,
భూమౌ = భూమి యందు,
సౌమేరవీభిః = మేరుపర్వతసంబంధములగు,
ప్రభాభిః = కాంతులచేత,
ప్రాప్తసేవం = పొందబడిన పరిచర్యకలదియు, మేరుగిరి కాంతులతో మేళవించునది అని భావము, ఇందువలన సుదర్శన తేజము స్వర్గముద్వారా ఆకాశమార్గమున భూమియందు అవతరించిన దని అర్థము. **వరివసితం, ప్రత్యుద్యాతం, ప్రాప్తసేవం** అనుపదములచే, స్వజాతి యందు ఉత్కృష్టులు బయలుదేరినపుడు తమతమ భావముల ననుసరించి, పరిచయము చేయుట, ఎదురుగా పోయి గౌరవించుట, పరిచర్యలు చేయుటయు చెప్పబడినది. దీనివలన తేజఃపదార్థము లన్నిటికంటెను సుదర్శనతేజ మెక్కువ దనియును. దేవధామముల కంటె సూర్యకిరణ ములును, వానికంటె మేరుగిరికాంతులును కాంతియందు క్రమక్రమముగా న్యూనము లనియును దెలియుచున్నది.

సకల......స్ఫులింగం,
సకల = సమస్తమైన,
దిక్ = దిక్కులను,

| | |
|---|---|
| భ్రాంత | = వ్యాపించిన, |
| సాంద్ర | = దట్టమైన, |
| స్ఫులింగం | = అగ్ని కణములుగలిగినట్టియు, |
| త్రిభువన విజయ వ్యగ్రం | = మూడులోకములను జయించుటయందు తొందరగలిగినట్టియు, (ఏకాగ్రత కలిగినట్టిది) |
| జాగ్రత్ ప్రతాపం | = అంతటను ప్రకాశించుచున్న ప్రతాపము గలిగినట్టియు, |
| ఉగ్రం | = శత్రు భయంకరమైనట్టి, |
| చాక్రం | = సుదర్శన సంబంధమైన, |
| తత్ | = ప్రసిద్ధమైన, |
| మహః | = తేజము, |
| వః | = మీయొక్క, |
| భూయస్యై | = గొప్పదైన, |
| భూతయే | = ఐశ్వర్యముకొఱకు, |
| స్ఫురతు | = ప్రకాశించుగాక, ఇట్టి సుదర్శనతేజము భక్తులకు బలమును ఐశ్వర్య మొసంగుగాక యని యర్థము. |

**తాత్పర్యము :-**

సుదర్శనతేజము స్వర్గమందు దేవతాసౌధంబుల కాంతితోను, అంతరిక్షమున సూర్యకిరణముల కాంతితోను, భూమియందు కనకగిరికాంతులతోను ప్రకాశించును. ఆ తేజము సకలదిక్కులయందును వ్యాపించిన యగ్నికణములుగలిగినది. మూడు లోకములను జయించుటయందు తొందర గలిగినట్టిది. ఎల్లప్పుడును ఒకేవిధముగా ప్రకాశించునది. శత్రుభయంకరమైన ఆసుదర్శనతేజము భక్తులకు బలమును ఐశ్వర్యమును ప్రసాదించుగాక!.

**వ్యాఖ్యానము :-**

ప్రత్యుద్యాతమితి॥ దివి స్వర్లోకే । దేవధామ్నాం అమరసౌధానాం । నక్షత్రాణాం వా। ప్రభాభిః దీప్తిభిః । వరివసితం-పరిచితం ।సురవరనికర

కనకమయ సౌధ రుచిచయ పరిచిత మిత్యర్థః। దినకృతః సూర్యస్య।మయూఖైః కిరణైః । నభసి-అంతరిక్షే । ప్రత్యుద్యాతం - ప్రత్యాగత్య ప్రతిపూజితం । ప్రభాకర ప్రభావిభవసంభావితమిత్యర్థః । సౌమేరవీభిః-అమరగిరిసంబంధినీభిః ప్రభాభిః-ద్యుతిభిః। భూమౌ విశ్వంభరాయాం। ప్రాప్తసేవం - కృతపరిచర్యం అచ ఉపసర్గాత్ ఇతిదకారలోపః।అమరగిరికిరణ పరిచితమిత్యర్థః। సకలదిగ్భ్రాంత సాంద్ర స్ఫులింగం - సకలాసు దిశాసు భ్రాంతాః-వ్యాప్తాః సాంద్రాః-నిబిడాః,స్ఫులింగాః-కృశానుకణాః, యస్యతత్ ।సకలదిగంతరాళ సంభ్రమ్యమాణ నీరంధ్ర కరాళాగ్నికణమితియావత్। త్రిభువన విజయ వ్యగ్రం త్రయాణాం భువనానాం విజయేవ్యగ్రం- ససంభ్రమం స్వకీయ విజయవ్యాసంగ నిర్జితత్రిభువనాంతరాళ వర్తమాన పరిపంథి పరంపర మిత్యర్థః । జాగ్రత్ప్రతాపం- అతఏవ స్ఫురత్ప్రతాప దహనం ।ప్రతిదిశం ప్రకాశమాన ప్రతాప ప్రవృత్తి ప్రకృష్టమిత్యర్థః । ఉగ్రం -ప్రతిభటభయంకరం చాక్రం చక్రస్యేదం । చక్రరాజసంబంధి తత్ ప్రసిద్ధం। మహః తేజః। వోయుష్మాకం। భూయస్యై బహ్వ్యై।బహేర్లోపో భూచబహోరితి ఇయసుని। బహోర్భ్వావా దేశః । భూతయే ఐశ్వర్యాయ । స్ఫురతు దీవ్యతు। చక్రరాజ జ్వాలాచక్రస్య భూమ్యంతరిక్ష స్వర్గవ్యాప్తిశ్చ, తద్గతతేజః పదార్థ సముదాయ సంసేవితత్వంచ ప్రతిపక్ష నిక్షేప దక్షత్వంచ ప్రత్యపాది.

**పూర్ణేపూరై స్సుధానాం సుమహతి లసత స్సోమబింబాలవాలే**
**బాహా శాఖావరుద్ధ క్షితి గగన దివ శ్చక్రరాజ ద్రుమస్య ।**
**జ్యోతిశ్ఛద్మాప్రవాళః ప్రకటిత సుమన స్సంపదుత్తంస లక్ష్మీం**
**పుష్ణన్ ఆశాముఖేషు ప్రదిశతు భవతాం సత్ప్రకర్షం ప్రహర్షమ్ ॥ 3**

*టీకా :-*

**సుధానాం పూరైః** = అమృత ప్రవాహములచేత,
**పూర్ణే** = నిండింపబడినట్టియు,
**సుమహతి** = మిక్కిలి వైభవముగలిగినట్టి,
**సోమబింబాలవాలే** = చంద్రబింబమనెడి కుదురునందు (చెట్టుచుట్టును

నీరునిలుచుటకు చేయబడిన కుదురును, ఆలవాల మందురు)

లసతః = ప్రకాశించు నదియు, దీనివలన చక్ర రాజము నిరవధిక తేజోవంతమని దెలియుచున్నది.

బాహో.........దివః

బాహో = (కిరణరూపములైన) చేతులనెడి,

శాఖా = కొమ్మలచే,

అవరుద్ధ = ఆక్రమింప బడిన,

క్షితి = భూమియు,

గగన = ఆకాశమును,

దివశ్చ = స్వర్గమునుగల, చక్రరాజము యొక్క కాంతిరూ కిరణములు వృక్షశాఖలవలె భూమ్యంతరి స్వర్గములను ఒక్కమారుగా వ్యాపించియుండెన భావము. ఇందువలన సుదర్శనతేజమ మహత్తరమైనదని తెలియు చున్నది.

చక్రరాజ ద్రుమస్య = సుదర్శనరాజమనెడి కల్పవృక్షముయొక్క చక్రరాజమును కల్పవృక్షముగ నిరూపించుటచే ఆశ్రితాఽభీష్ట ప్రదాయి యని తెలియుచున్నది వృక్షసామాన్య బోధకముగా ద్రుమశబ్దమునక కల్పవృక్షమను అర్థము యుక్తమాఅనిన, శ్రియ పతికి ప్రధానాయుధంబగు చక్రరాజమునకు నీచోపమానముఅయుక్తముగావున స్వజాతి యందు ఉత్కృష్టమగు కల్పవృక్షము గ్రహింప బడెను.

జ్యోతిశ్ఛద్మాప్రవాళః = కాంతియనెడినెపముగల చిగురుటాకు,

ప్రకటిత = వ్యాపింప జేయబడిన,

సుమనః సంపత్ = పుష్ప సమృద్ధి గలదగుచు, చిగిర్చి పుష్పించుట వృక్షమునకునైసర్గికము. (సత్పురుషులచే సర్వదా

సేవింపబడునది అని అర్థాంతరము)

| | |
|---|---|
| **ఆశాముఖేషు** | = దిఙ్ముఖముల యందు, |
| **ఉత్తంసలక్ష్మీం** | = కర్ణాభరణశోభను, |
| **పుష్ణన్** | = పోషించుచున్న దగుచు, |
| **భవతాం** | = మీకు, |
| **సప్రకర్షం** | = అతిశయమైన, |
| **ప్రహర్షం** | = సంతోషమును, |
| **ప్రదిశతు** | = ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

అమృతరస పరిపూర్ణమైన చంద్రబింబము పాదుగాగల చక్రరాజమనెడి కల్పవృక్షము, కిరణరూపములైన చేతులనెడి కొమ్మలచే భూమ్యాకాశ స్వర్గములను ఆక్రమించుచు,కాంతి అనెడి చిగుళ్లు, పుష్పములుగలదై దిగంగనలకు కర్ణాభరణమగుచున్నవి. అవి యాశ్రితులకు మిక్కిలి ఆనందమును కలిగించుగాక!

**వ్యాఖ్యానము :-**

పూర్ణేతి॥ సుధానాం పూరై రమృత ప్రవాహైః ।పూర్ణే-మధురతర సుధారస ప్రవాహ ప్రపంచ పరిపూరిత ఇతి యావత్ । సుమహతి మహత్తరే అపరిచ్ఛిన్నవైభవే । సోమబింబాలవాలే శిశిరకరమండల మేవాలవాలం। తస్మిన్,లసతః-విరాజమానస్య । బాహా...దివః, బాహా-భుజా ఏవ। శాఖాః -విటపాః॥ తాభిరవరుద్ధా-ఆక్రాంతా। క్షితిర్ధరిత్రీచ గగనమంతరిక్షంచ। ద్యౌస్స్వర్గశ్చ క్షితిగగన ద్యావః॥ బాహాశాఖావరుద్ధాః క్షితిగగనద్యావో యేనసః॥ తస్యబాహాశాఖా సహస్రావృత లసదవని వ్యోమనాకాదిసీమ్నఇత్యర్థః ।చక్రరాజ ద్రుమస్య-సుదర్శనరాజ కల్పవృక్షస్య । జ్యోతిశ్ఛద్మ జ్యోతి- స్తేజ ఇతి,ఛద్మ-వ్యాజో యస్య। ప్రవాళస్య సః । ప్రవాళః కిసలయం । జ్యోతిర్నామకం కిసలయ మిత్యర్థః॥ ప్రకటిత సుమన స్సంపత్ -ప్రకటితా ప్రచురీకృతా । సుమనసాం పుష్పాణాం సంపత్సమృద్ధిర్యేనసః॥ సర్వదా సత్పురుష పరిషదుపాస్య ఇత్యర్థః॥ ఆశాముఖేషు దిశాం ముఖ మండలేషు। ఉత్తంసలక్ష్మీం-కర్ణాభరణ శోభాం।పుష్ణన్ బహుళయన్ సంపాదయన్నిత్యర్థః

భవతాం యుష్మాకం । సప్రకర్షం- సోత్కర్షం । ప్రహర్షం సంతోషం । నిరతిశయానంద మిత్యర్థః। ప్రదిశతు ప్రదద్యాత్।

మధురతర సరస సుధారస ప్రవాహ పరిపూర్ణ మహత్తర సుధాకరాలవాల విలసత్సు దర్శన కల్పవృక్ష జ్యోతిః ప్రవాళ సుమన స్సంపత్ప్రసిద్ధో దిఙ్ముఖమండల మండనాయితస్సన్, భవతాం నిష్ప్రతీపం ప్రమోదం ప్రదద్యాదిత్యర్థః. 3

**అరా దారా త్సహస్రాద్విసరతి విమత క్షేపదక్షా ద్యదక్షాత్**
**నాభే ర్భాస్వత్సనాభే ర్నిజవిభవ పరిచ్ఛిన్న భూమేశ్చ నేమేః॥**
**ఆమ్నాయై రేకకంఠైః స్తుతమహిమ మహో మాధవీయస్య హేతేః**
**తద్వో దిక్ష్వేధమానం చతసృషు చతురః పుష్యతాత్ పూరుషార్థాన్. 4**

**టీకా :-**

**సహస్రాత్** = వెయ్యియైన,
**ఆరాత్** = అంచులవలనను,
**విమతక్షేపదక్షాత్** = శత్రునిరసన సమర్థ మైన,
**అక్షాత్** = సుదర్శనావయవవిశేషము (బండికన్ను)వలనను,
**భాస్వత్సనాభేః** = సూర్యునితో సమానమైన,
**నాభేః** = మధ్య ప్రదేశమువలనను,
**నిజ....భూమేః!**
**నిజ** = తనయొక్క,
**విభవ** = అతిశయము చేతను,
**పరిచ్ఛిన్న** = మితిమీరని,
**భూమేః** = భూమిగల,
**నేమేః** = పరిధివలనను, సుదర్శననేమి వైశాల్యమున భూమిని మించినదని భావము.
**ఆరాత్** = సమీపమునబుట్టిన,
**యత్** = ఏ,

| | | |
|---|---|---|
| **మహః** | = | తేజస్సు, |
| **ఆరాత్** | = | అంతటను, |
| **విసరతి** | = | వ్యాపించుచున్నదో, |
| **ఏకకంఠైః** | = | ఒకేవిధమగు కంఠ ములతో, |
| **ఆమ్నాయైః** | = | వేదములచేత, |
| **స్తుతమహిమ** | = | కొనియాడబడిన గొప్పతనము గలదై, |
| **చతసృషు** | = | నాలుగైన, |
| **దిక్షు** | = | దిక్కులయందు, |
| **ఏధమానం** | = | వృద్ధినొందుచున్న, |
| **మాధవీయస్య** | = | విష్ణుసంబంధమైన, |
| **హేతేః** | = | (సుదర్శన) ఆయుధముయొక్క, |
| **తత్** | = | ఆతేజము, |
| **వః** | = | మీకు, |
| **చతురః** | = | నాలుగైన, |
| **పురుషార్థాన్** | = | ధర్మార్థ కామమోక్షములను, |
| **పుష్యతాత్** | = | పోషించుగాక!. ఇచ్చుగాక, యని యర్థము. |

**తాత్పర్యము :-**

విష్ణుసంబంధమైన సుదర్శనతేజము వేయిఅంచులు గలిగినది. శత్రునిరసన సమర్థమైన అక్షముకలది. సూర్యునితో సమానమైన నాభిగలది. వైశాల్యమున భూమినిమించిన నేమి గలది. అంతట వ్యాపించిన తేజస్సుగలది. వేదములచేత ప్రస్తుతించబడి నాలుగు దిక్కుల యందు వృద్ధిపొందుచున్నది. అట్టి సుదర్శనతేజము మీకు ధర్మార్థకామమోక్షాదిరూపమైన పురుషార్థ ములను ప్రసాదించుగాక!.

**వ్యాఖ్యానము :-**

సహస్రాత్-సహస్రసంఖ్యాసంఖ్యేయాత్। ఆరాత్-అర సమూహాత్। సమూహార్థే శిచ్, 'అచోఞ్ణితి'తివృద్ధిః। విమతక్షేపదక్షాత్। శత్రునిరసనసమర్థా దిత్యర్థః। అక్షాత్-సుదర్శనావయవ విశేషాత్। భాస్వత్సనాభేః- భాస్వతః సూర్యస్య। సనాభిర్బంధుః। తస్మాన్నాభేః-పిండికాయాః। భాస్వత్స మాన

మధ్యప్రదేశాదిత్యర్థః । నిజవిభవపరిచ్ఛిన్నభూమేః, నిజః-స్వకీయో।విభవః -విస్తార స్తేన పరిఛిన్నా-పరిమితాభూమిర్యయాసా।స్వకీయ విస్తారనిర్జిత వసుధావిస్తారేత్యర్థః। తస్యానేమేశ్చ - ప్రధేశ్చ।ఆరాత్- సకాశాత్సంజాతం యన్మహః। ఆరాదంతికేదూరేచ సర్వత్రేత్యర్థః। 'ఆరాద్దూర సమీపయో' రిత్యమరః । విసరతి-వ్యాప్నోతి। ఏకకంఠై రవిసంవాదిభిః। ఆమ్నాయైః-వేదై రేకకంఠం -ఏకః। కంఠో యస్మిన్కర్మణితత్ । అవిద్యమానవిరోధవస్తుస్తుత మహిమ। చతసృషు-ప్రాచ్యవాచీ ప్రతీచ్యుదీచ్యః తాసు। దిక్షు- దిశాసు । ఏధమానం-ప్రవర్ధమానం। మాధవీయస్య - శ్రీరంగనాయక సంబంధినః ।హేతే రాయముధస్య చక్రస్య। తన్మహః। వః చతురః పురుషార్థాన్। ధర్మార్థకామ మోక్షాన్। పుష్యతాత్- పుష్ణాత్॥

చక్రరాజస్యారనేమి నాభ్యాద్యవయవ సంభూత సర్వైర్వేదై ర్నిర్విరోధం స్తూయమానం సర్వత్రసమిద్ధానంచాక్రం తన్మహః।ధర్మార్థకామ మోక్షాన్। యుష్మాకం పుష్ణాత్విత్యర్థః॥

శ్యామం ధామ ప్రసృత్యా క్వచన భగవతఃక్వాపిబభ్రుప్రకృత్యా
శుభ్రం శేషస్య భాసా క్వచన మణిరుచా క్వాపి తస్యైవ రక్తమ్।
నీలం శ్రీనేత్రకాంత్యా క్వచిదపి మిథున స్యాదిమస్యేవచిత్రాం
వ్యాతన్వానం వితాన శ్రియ ముపచినుతా చ్ఛర్మ వ శ్చక్ర భానమ్॥ 5

*టీకా :-*

| | | |
|---|---|---|
| క్వచన | = | ఒకానొకచోట, |
| భగవతః | = | (నీలవర్ణుడైన) భగవంతుని యొక్క, |
| ధామప్రసృత్యా | = | కాంతియొక్క వ్యాపకత్వముచేత, |
| శ్యామం | = | నల్లనైనదియు, |
| క్వాఽపి | = | ఒకానొకచోట, |
| ప్రకృత్యా | = | స్వభావముచేత, |
| బభ్రు | = | పింగళవర్ణముకలదియు, |
| క్వచన | = | ఒకానొకచోట, |
| శేషస్య | = | (పర్యంకముగానున్న) అనంతునియొక్క, |

| | | |
|---|---|---|
| భాసా | = | కాంతిచేత, |
| శుభ్రం | = | తెల్లగానైనదియు, |
| క్వాపి | = | ఒకానొకచోట, |
| తస్యైవ | = | ఆ యనంతునియొక్క, |
| మణిరుచా | = | (శిరమునందలి) మాణిక్యకాంతిచేతను, |
| రక్తం | = | ఎఱ్ఱనైనదియు, |
| క్వచిదపి | = | మరియొకచోట, |
| శ్రీనేత్రకాంత్యా | = | లక్ష్మీదేవియొక్క నేత్రశోభచేత, |
| నీలం | = | నల్లనైనదియు, |
| ఆదిమస్య | = | మొదటిదైన, |
| మిథునస్య | = | ద్వంద్వమునకు, (ఆదిదంపతులైన లక్ష్మీనారాయణులకు) |
| చిత్రాం | = | పెక్కురంగులతో గూడిన, |
| వితాన శ్రియం ఇవ | = | మేలుకట్టుయొక్క సంపత్తును, |
| వ్యాతన్వానం | = | చేయునది యునగు, |
| చక్రభానం | = | సుదర్శనతేజము, |
| వః | = | మీకు. |
| శర్మ | = | సుఖమును, |
| ఉపచినుతాత్ | = | సంపాదించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనతేజము, ఆది దంపతులైన లక్ష్మీనారాయణులకు పైభాగమున గట్టబడిన చాందినీవలె ప్రకాశించుచుండెను. చాందినీ పెక్కురంగులతో కూడికొనినయట్లు ఇదియును ఒకచోట భగవచ్ఛరీరకాంతిచే నల్లగాను, వేరొకచోట స్వతస్సిద్ధకాంతిచే పచ్చగాను, మఱియొక చోట పర్యంకముగానున్న అనంతుని కాంతిచే తెల్లగాను, ఇంకొక చోట ఆఅనంతుని శిరోభాగ మందలి పద్మరాగ మాణిక్యకాంతిచే ఎఱ్ఱగాను, మరియొకచోట లక్ష్మీదేవి నేత్రకాంతిచే నల్లగాను ఉండెను. ఇట్లు పెక్కురంగులుగలిగి చాందినీవలె వెలుగొందు ఆ సుదర్శనతేజము భక్తులకు సుఖమును కలుగ జేయుగాక.

"శ్యామం" "నీలం" అని చెప్పిన వర్ణమునే మరలజెప్పుట యుక్తమాయనిన సాదృశ్యమునుబట్టి శ్యామం అనుచోట అత్యంత నైల్యమును,నీలం అనుచోట ఉత్పలకాంతివలె తెలుపుతోగూడిన నలుపును జెప్పబడినది.

వ్యాఖ్యానము :-

క్వచన-కస్మింశ్చిత్ప్రదేశే।భగవతః -ప్రకుంఠిత నీలకంఠ కంఠచ్ఛవేః। అకుంఠితవైభవ వైకుంఠకంఠీరవస్య। ధామ-ప్రసృత్యా ధామ్నః। నిర్జితనీలోత్పల నీలమేఘ నీలశిలాకాంతేః । ప్రసృత్యా-వ్యాప్త్యా। శ్యామం-క్వాపి ప్రకృత్యా బభ్రుస్వభావతఃపింగళవర్ణం। క్వచన శేషస్యాఽమృతఫేన పటలపాండురవిగ్ర హస్యాఽనంతస్య।భాసా-ప్రభయా। శుభ్రం- ధవళం। క్వాపితస్యైవ శేషస్యైవ। మణిరుచా-శిరోభాగస్థిత పద్మరాగప్రభాపటలం। తేన రక్తం జపాకుసుమ లోహితం రక్తం। క్వచిదపి శ్రీనేత్రకాంత్యా అంజనరంజిత యోః శ్రీరంగనాయికా నయనయోః ప్రభయా నీలం కృష్ణం సత్। ఆదిమస్య మిథునస్య సశ్రీకస్య శ్రీరంగనాయకస్య। చిత్రాంనానావర్ణాం వితానశ్రియం ఉల్లోచశోభాం। వ్యాతన్వానం కుర్వాణమివస్థితం। చక్రభానం సుదర్శనతేజః। వః యుష్మాకం।శర్మ సుఖం। ఉపచినుతాత్ సంపాదయతు-ప్రచురయతు॥

క్వచిద్భగవ ద్దివ్యమంగళవిగ్రహకాంత్యా శ్యామంభూత్వా, కుత్ర చిత్స్వ భావేన పిశంగ వర్ణంసత్, అన్యత్ర శేషస్యకాంత్యాధవళం భవదితరత్ర శేషస్య శిర స్థిత మణిరుచిభిః లోహితం భూత్వా, పరత్ర క్షీరపారావారకన్యా నయనోత్పలకాంత్యా కృష్ణవర్ణంసత్, తదానీం శ్రీలక్ష్మీవిశిష్టస్య శ్రీరంగ నాయకస్య నానావర్ణా ముల్లోచశోభాం కుర్వాణమివస్థితం సౌదర్శనం మహ స్సుఖ పరంపరాం ప్రచురయత్విత్యర్థః॥

శంసం త్యున్మేష ముచ్ఛ్వేషిత పరమహసో భాస్వతఃక్రై టభారేః
ఇంధే సంధ్యేవ నక్తంచరవిలయకరీ యా జగద్వందనీయా।
బంధూక చ్ఛాయ బంధుచ్ఛవి ఘటిత ఘనచ్ఛేదమేదస్వినీసా।
రాథాంగీ రశ్మిభంగీ ప్రణుదతు భవతాం ప్రత్యహోత్థాన మేనః ॥ 6

**ఈ శ్లోకమందు రాథాంగీ, రశ్మిభంగీ, సంధ్యేవ అని సుదర్శనకిరణ పరిపాటికి ప్రాతః సంధ్యాకాలమును సాదృశ్యముగా జెప్పటచే విశేషణార్థములు రెంటికిని సమన్వయించును.**

టీకా: -

| | | |
|---|---|---|
| సంధ్యేవ | = | ప్రాతఃకాలసంధ్యవలె, |
| ఉచ్ఛోషితపరమహసః | | |
| ఉచ్ఛోషిత | = | కాంతిహీనముగా జేయ బడిన, |
| పర | = | శ్రేష్ఠమైన, |
| మహసః | = | కాంతిగలిగినట్టి, |
| భాస్వతః | = | సూర్యునియొక్క, |
| ఉన్మేషం | = | ఉదయమును, |
| శంసంతీ | = | చెప్పుచున్నట్టియు, ప్రాతస్సంధ్యాసమయమున చంద్రాది గ్రహములు తేజోహీనంబులగుటయు సూర్యుండు ఉదయించుటయు ప్రసిద్ధము. ఇది సంధ్యాపక్షము. |
| ఉచ్ఛోషిత | = | శూన్యముగాజేయబడిన, |
| పర | = | శత్రువులయొక్క, |
| మహసః | = | తేజస్సుగలిగినట్టి, |
| కైటభారేః | = | కైటభుడనురాక్షసునిజంపిన శ్రీరంగనాథుని యొక్క, |
| ఉన్మేషం | = | అఘటన ఘటనారూప సామర్థ్య మును, |
| శంసంతీ | = | చెప్పుచున్నట్టియు, ఇదిసుదర్శనకిరణ పక్షము. సుదర్శనము నిరర్గళ శత్రు సంహారంబుచే శ్రియఃపతియొక్క అనర్గళ సామర్థ్యమును వెల్లడించుచుండెనని భావము, |
| నక్తంచర | = | రాక్షసులను, |
| విలయకరీ | = | నాశనముచేయునట్టియు, సంధ్యాసమయంబున ద్విజులు చేయు అర్ఘ్యములు వజ్రాయుధంబులై రాక్షసులను అంత మొందించునని శాస్త్రము. ఇది సంధ్యా పక్షము. రెండవ |

పక్షము సుగమము,

జగద్వందనీయా = లోకులచే నమస్కరించ దగినదియు,

యా = యే,

రాథాంగీ = సుదర్శనసంబంధమైన,

రశ్మిభంగీ = కిరణముల విధము,

ఇంధే = ప్రకాశిం చుచున్నదో,

బంధూక.... మేదస్వినీ

బంధూక = మంకెన పువ్వుయొక్క

ఛాయ = కాంతియొక్క;

బంధు = మిత్రునియొక్క,

ఛవి = కాంతితో,

సంఘటిత = కూడుకొనిన,

ఘనచ్ఛేద = మేఘశకలములచే,

మేదస్వినీ = దట్టమైన, సంధ్యాసమయమందు అనూరుని యారుణ్యముచే మేఘశకలములెఱ్ఱబారుట సహజము. సుదర్శనజ్వాలాకాంతియు నెఱ్ఱగా నుండును. కావున సమానము,

సా = ఆసుదర్శనజ్వాల,

భవతాం = మీయొక్క,

ప్రత్యహో త్థానం = ప్రతిదినంబునను బుట్టిన,

ఏనః = పాపమును,

ప్రణుదతు = పోగొట్టుగాక.

**తాత్పర్యము :-**

రాక్షసనాశనమును చేయునదియు, లోకముచే సేవింపదగినదియు, మంకెనపూవు వలెఎఱ్ఱనికాంతిచే మేఘశకలంబులను అలంకరించునదియును, సకలశత్రుప్రతాపని రాసకు దగు శ్రీరంగనాథుని సుదర్శనజ్వాల ప్రాతస్సంధ్యవలె ప్రకాశించుచు భక్తులు ప్రతిదినంబును జేయు పాపపటలంబు లను పటాపంచలగునట్లు చేయు గాక!

వ్యాఖాయనము :-

శంసంతీ ।ఉచ్ఛోషితం -చుళికితం ।అథవా-ఉచ్ఛోషితం-శుష్కీకృతం పరేషాం- చంద్రాది గ్రహాణాం। మహ స్తేజో యేన సః। తస్య భాస్వతః-సూర్యస్య । ఉన్మేష ముదయం। శంసతీ సంధ్యేవ ఉచ్ఛోషిత పరమహసః కబళిత ప్రత్యర్థి ప్రతాపస్య। కైటభారేః- కైటభాఖ్యా సురస్య శత్రోః శ్రీరంగనాయకస్య। ఉన్మేష-మఘటమాన ఘటకత్వం। శంసంతీ బ్రువాణా। నక్తంచర విలయకరీ-నక్తంచరాణాం దనుజేంద్రాణాం।విలయో-వినాశః। తం కరోతీతి నక్తంచర విలయకరీ।సంధ్యాపక్షేపి సమానం। జగద్వందనీయా-నిఖిలభువనోపాస్యా। సంధ్యాపక్షేపి సమానం। యారాథాంగీ రశ్మిభంగీ సుదర్శనసంబంధినీ జ్వాలాపరిపాటిః।ఇంధే ప్రకాశతే । బంధూకచ్ఛాయ బంధుచ్ఛవి ఘటిత ఘనచ్ఛేద మేదస్వినీ, బంధూకానాం -బంధుజీవ కుసుమానాం, ఛాయా- కాంతిః, బంధూకచ్ఛాయం -ఛాయాబాహుళ్య ఇతి హ్రస్వత్వం నపుంసకత్వంచ,తస్య బంధు ర్మిత్రంసాచసాఛవిః-కాంతిః। తయాఘటితః సంసక్తాః। ఘనచ్ఛేదాః-మేఘశకలాః ।తై ర్మేదస్వినీ-మేదురాప్రవృద్ధేత్యర్థః । సంధ్యాపక్షేపి సమానం-సా జ్వాలా,భవతాం ప్రత్యహోత్థానం ప్రతిదిన ప్రభవం। ఏనః-పాపం।ప్రణుదతు-ఉచ్చాటయతు.

కబళిత విమతసమితితేజసః శ్రీరంగనాథస్య నిస్సమాభ్యధికతరా రక్షోవిక్షోభకరీ సకల జగదుపాస్యాబంధూకప్రసూన ప్రభాపటలసుభగ కాంతిమండలమండిత జలధరశకల మేదురా చాక్రీజ్వాలాసంధ్యే వేధమానా భవతాం ప్రతిదినం సంపాదితం పాపం విక్షిపత్విత్యర్థః.

**సామ్యం ధూమ్యా ప్రవృధ్యా ప్రకటయతి నభ స్తారకా జాలకాని**
**స్ఫౌలింగీం యాంతి కాంతిం దిశతి యదుదయే మేరురంగార శంకామ్।**
**అగ్ని ర్మగ్నార్చి రైక్యం భజతి దిననిశావల్లభౌ దుర్లభాభౌ**
**జ్వాలావర్తావివ స్తః ప్రహరణ పతిజం ధామ వస్తద్ధినోతు॥ 7**

టీకా :-

**యదుదయే,యత్** = జ్వాలావిశిష్టమైన యే చక్రరాజముయొక్క,
**ఉదయే** = అవిర్భావము గలుగుచుండగా,
4 **నభః** = ఆకాశము,

ప్రవృద్ధ్యా = మిక్కిలి వృద్ధిపొందిన,
ధూమ్యా = ధూమ సమూహముతో,
సామ్యం = సాదృశ్యమును,
ప్రకటయతి = వెల్లడించుచున్నదో, జ్వాలా విశిష్టమైన సుదర్శనమునకుపైనగల ఆకాశము, జ్వాలాసమూహము నుండి బయలు దేరిన ధూమసమూహమువలె బ్రకాశించుచుండెననిభావము.
తారకాజాలకాని = మొగ్గలవంటి నక్షత్రములు,
స్ఫాలింగీం = అగ్నికణసంబంధమైన,
కాంతిం = శోభను,
యాంతి = పొందు చున్నవో, సుదర్శన తేజముచే నెట్టబారిన నక్షత్రగణములు జ్వాలలనుండి బయలుదేరిన అగ్నికణములవలె బ్రకాశించుచుండెనని భావము.
మేరుః = మేరుపర్వతము,
అంగారశంకాం = అంగారమనెడి సందేహమును,
దిశతి = ఇచ్చుచున్నదో, సుదర్శన తేజోవిశిష్టమైన మేరువు అంగారశంకను (అగ్నిఅనుసందేహమును) కలిగించుచుండెనని భావము.
అగ్నిః = అనలము,
మగ్నార్చిః = సుదర్శనతేజము నందణగిన కాంతిగలదగుచు,
ఐక్యం = ఏకత్వమును,
భజతి = పొందుచున్నదో, సజాతీయమైన అగ్నితేజము సుదర్శన తేజమునందు అణగి యుండి కనబడకుండెననిభావము.
దిననిశావల్లభౌ = సూర్యచంద్రులు,
దుర్లభాభౌ = తిరస్కరింపబడినకాంతిగలవారగుచు,
జ్వాలావర్తావివ = మంటల యందుసుడులవలెను,
స్తః = అగుచున్నారో, సుదర్శనతేజముచే కాంతిహీనము

లైన సూర్య చంద్రబింబములు మంటయందలి సుడులవలె ప్రకాశించుచుండెనని భావము.

**తత్** = అటువంటి,

**ప్రహరణపతిజం** = ఆయుధములకు ప్రభువగు సుదర్శనాయుధము వలన బుట్టిన,

**ధామ** = తేజస్సు,

**వః** = మిమ్ములను,

**ధినోతు** = సంతోషపెట్టుగాక.

**తాత్పర్యము:-**

సుదర్శనమూర్తి సమస్త ఆయుధములకును ప్రభువు. ఆయన ఆవిర్భవించుచుండగా ఆకాశము పొగవలెనుండెను. నక్షత్రములు అగ్నికణములవలెనుండెను. మేరువు అంగారము వలె నుండెను. అగ్ని కాంతిహీనమై సుదర్శనతేజములో ఐక్యమును బొందెను.సూర్యచంద్ర బింబములు తేజోహీనములై మంటలయందలి సుడులవలె నుండెను. ఇట్టి సుదర్శనతేజము మిమ్ములను సంతోషపెట్టుగాక.

**వ్యాఖ్యానము :-**

యదుదయే,యస్యజ్వాలాచక్రస్యోదయే। నభః అంతరిక్షం। ధూమ్యా ప్రవృద్ధ్యా ధూమసమూహ సమృద్ధ్యా పాశాదిభ్యో యఇతి సమూహార్థే యప్రత్యయః । పాశ్యా త్రాణ్యాహత్యాధూమ్యావన్యేత్యాది రాకృతిగణః । "గ్రామతా జనతా ధూమ్యే'త్యమరః। సామ్యం -సాదృశ్యం। ప్రకటయతి -ధూమసమూహ సమృద్ధిసామ్యం భజతీత్యర్థః । తారకాణాం- నక్షత్రాణాం। జాలకాని స్వార్థే కప్రత్యయః ।అథవా కోరకాఇవ స్థితత్వాత్ జాలకానీత్యుచ్యంతే। తదా కోరకవత్ స్థితాని నక్షత్రాణీత్యర్థః ।స్ఫాలింగీం-స్ఫులింగ సంబంధినీం। కాంతిం-శోభాం। యాంతి-గచ్ఛంతి। మేరుః -సువర్ణాచలః । అంగారశంకా- మయమంగారఇతి శంకాం సందేహం। దిశతి-జనయతీ త్యర్థః ।అగ్ని-రనలః।మగ్నార్చి- ర్విలీన ప్రకాశః। ఐక్యం -జ్వాలాంతః పాతిత్వం। భజతి-ప్రాప్నోతి। దిననిశావల్లభౌ దివంచ నిశాచ దిననిశే,తయో ర్వల్లభౌ ప్రభాకరనిశాకరౌ। దుర్లభాభౌ-అభిభూత ప్రకాశౌవంతౌ।జ్వాలావర్తావివ-జ్వాలాభ్రమ ప్రకాశా వివ, స్తః।భవతః తత్తాదృశ ప్రభావం ప్రహరణ పతిజ-మాయుధరాజసం జాతం। ధామ- తేజః।వః

ప్రభావం ప్రహరణ పతిజ-మాయుధరాజసం జాతం। ధామ- తేజః।వః -యుష్మాన్। ధినోతు-ఆనందయతు ప్రీణయత్విత్యర్థః । ధీఙ్ప్రీణనఇతి ధాతో ర్లోఁ్ద్రూపం ॥

యస్మిన్ చాక్రే తేజస్యుదితేసతి నభ స్తదానీం ధూమసమూహ సమ మభవత్। నక్షత్రాణి స్ఫులింగ సదృశాన్యభవన్, మేరుగిరి రంగారశంకావిషయో జాతః। అగ్ని రభిభూత ప్రకాశో భూత్వా జ్వాలాఽ ద్వైతమగమత్ । పరిభూత ప్రభాపటలౌ ప్రభాకర సుధాకరౌ జ్వాలావర్తావివా భూతాం తత్రప్రభావం కిముచ్యతే । తాదృశం చాక్రం ధామ యుష్మా న్సుఖయత్విత్యర్థః॥

**దృష్టేఽ ధివ్యోమ చక్రే వికచ నవ జపాసన్నికాశే సకాశం**
**స్వర్భాను ర్భాను రేష స్ఫుటమితి కలయన్నాగతో వేగతోఽ స్య।**
**నిష్టప్తోయైర్నివృత్తో విధుమివ సహసా స్రష్టు మద్యాపి నేష్టే ।**
**ఘర్మాంశుం తే ఘటంతా మహితవిహతయే భానవో భాస్వరా వః ॥ 8**

**టీకా: -**

అధివ్యోమ = ఆకాశమందు,
వికచనవజపాసన్నికాశే
వికచ = వికసించిన,
నవ = నూతనమైన,
జపా = మంకెనపువ్వుతో,
సన్నికాశే = సమానమైనట్టి, మంకెనపువ్వువలె ఎఱ్ఱగా నున్నట్టి,
చక్రే = సుదర్శనచక్రము
దృష్టే (సతి) = చూడబడినదగుచుండగా,
స్వర్భానుః = రాహువు,
ఏషః = ఈకనబడు వాడు,
భానుః = సూర్యుడు,
స్ఫుటం = నిశ్చయము,
ఇతి = ఇట్లని,
కలయన్ = నిశ్చయించినవాడై,

| | | |
|---|---|---|
| **సకాశం** | = | సమీపమునుగూర్చి, |
| **వేగతః** | = | వేగముగా, |
| **ఆగతః** | = | వచ్చినవాడై, |
| **యైః** | = | ఏకిరణములచేత, |
| **నిష్టప్తః** | = | అత్యంతముతాపపెట్టబడినవాడై, |
| **నివృత్తః** | = | వెనుకకు మరలి, |
| **అద్యాపి** | = | ఇప్పటికిని, |
| **ఘర్మాంశుం** | = | సూర్యుని, |
| **విధుమివ** | = | చంద్రునివలె |
| **సహసా** | = | శీఘ్రముగా,మాటిమాటికినియని యర్థము. |
| **గ్రస్తుం** | = | స్పృశించేకొఱకు, మ్రింగుటకై అనియర్థము, |
| **న ఈష్టే** | = | ఇష్టపడకున్నాడు, |
| **తే** | = | అప్రసిద్ధములై, |
| **భాస్వరాః** | = | ప్రకాశమానము లైన, |
| **భానవః** | = | కిరణములు, |
| **అహితవిహతయే,** | | |
| **అహిత** | = | శత్రువులయొక్క |
| **విహతయే** | = | వినాశము కొఱకు, |
| **ఘటంతాం** | = | వ్యవహరించు గాక!. |

**తాత్పర్యము :-**

చంద్రగ్రహణము తరచుగా గలుగుచుండుటయు, సూర్యగ్రహణము అరుదుగా గలుగు చుండుటయు లోకమునందు ప్రసిద్ధము. దీనినే ఈ క్రింది విధముగా నుత్ప్రేక్షించుచున్నారు.

రాహువు ఆకాశమునగల సుదర్శన చక్రమునుజూచి సూర్యబింబమనిభ్రమజెంది సమీపించి మ్రింగబోయెను. కానీ ఆసుదర్శనచక్ర తేజముచే సంతప్తగాత్రుడైనాడు. కావుననే యిప్పటికిని మాటిమాటికిని చంద్రునిబాధించినట్లు సూర్యుని బాధింపసమర్థుడు గాకుండెను. అట్టి సుదర్శన కిరణజాలము మీశత్రువులను నశింపజేయుగాక. అనగా సూర్యుడు తీక్ష్ణకిరణములు గలవాడగుటచే ఆతనిని సుదర్శనమని భావించి సమీపించకున్నాడని భావము.

వ్యాఖ్యానము :-

అధివ్యోమ - వ్యోమ్ని విభక్త్యర్థే౽వ్యయీభావః।వికచ నవజపా సన్నికాశే - వికచ జపాకుసుమ సన్నిభే । చక్రే సుదర్శనపురుషే। దృష్టే -విలోకితేసతి। స్వర్భానుః -రాహుః ।దృష్టివిషయోహ్యేషః స్ఫుటం వ్యక్తం యథాభవతితథా। భాను-స్సూర్యఏవేతి। కలయన్ -నిశ్చిన్వానః । అస్యాముష్య। సకాశం సమీపం। వేగతో రయాత్। ఆగతస్సన్ యైర్భానుభిః-నిష్టప్తః నితరాం తప్తః, భానుకృత తాప మసహమానో। నివృత్తః -పరావృత్తస్సన్ । అద్యాపీ దానీమపి। తద్భయాత్ ఘర్మాంశుముష్ణకిరణం। విధుమివ చంద్ర మివ। సహసా - శీఘ్రం। స్రష్టుం- స్పర్శం కర్తుం। నేష్టే న సమర్థః। తేభాస్వరావిద్యోతమానాః। భానవః-కిరణాః అహితవిహతయే-అహితా శ్శత్రవ స్తేషాం, విహతయే - వినాశాయ। ఘటంతాం - చేష్టంతాం, కల్పంతాం।

రాహురాకాశస్థితం చక్రరాజందృష్ట్వా అయం భానురితి బుధ్యా తం గ్రసితుమాగత్య, భానుభిర్నితరాం తప్తః ప్రతినివృత్తస్సన్ భల్లూకతాడితస్య భ్రాంత్యా భయమివ అద్యాపి సూర్యం చంద్రమివ శీఘ్రం న గృహ్ణాతి। చాక్రాస్తే భానవో భవతాం శత్రునిరసనాయ భవంత్విత్యర్థః.

దేవం హేమాద్రితుఙ్గం పృథుభుజశిఖరం బిభ్రతీం మధ్యదేశే
నాభిద్వీపాభిరామా మరవిపినవతీం శేష శీర్షాసనస్థామ్ ।
నేమిం పర్యాయభూమిం దినకరకిరణాదృష్టసీమః పరీత్య
ప్రీత్యై వ శ్చక్రవాళాచలఇవ విలస న్నస్తు దివ్యాస్త్రరశ్మిః ॥ 9

**ఈశ్లోకమందు"దివ్యాస్త్రరశ్మిః చక్రవాళాచలఇవ"అనుటచే నిందలి యర్థము రెంటికిని అన్వయించును.**

టీకా: -

**పృథుభుజశిఖరం** = మేరుగిరి శృంగములవంటి బలిసిన భుజములు గలిగినట్టియు, (బలిసిన భుజముల వలె నున్నట్టి శృంగములు గలిగినట్టియు)

**హేమాద్రితుంగం** = మేరుగిరి వలె ఉన్నతమైనట్టియు, (ఉన్నతమైన మేరుగిరి గలిగినట్టియు).

దేవం = సుదర్శనదేవుని,
మధ్యదేశే = చక్రముయొక్క మధ్యభాగమునందు,
బిభ్రతీం = ధరించినట్టియు,చక్రముయొక్క మధ్యభాగమునందు సుదర్శనమూర్తి స్వస్వరూపముతో వెలుగుచుండెనని భావము.
నాభి ద్వీపాభిరామాం= ద్వీపమువంటిమధ్యప్రదేశముచేత సుందరమైనట్టియు (నాభివలెనుండు ద్వీపముచేత సుందరమైన) సముద్రమధ్యమున ఎత్తుగానుండు స్థలమునకు ద్వీపమనిపేరు.
అరవిపినవతీం = అరణ్యములవంటి బండియాకులుగలదియు, చక్రముమధ్య నుండి అంచు వరకును పొడుగుగానుండుదానికి అరములనిపేరు. (అరములవలెనున్న యరణ్యములు గలదియు)
శేషశీర్షాసనస్థాం = ఆదిశేషునిశిరస్సనెడి సింహాసనమున ఆసీనురాలైన,
పర్యాయ భూమిం = వసుంధరఅను రెండవ యాకారము గలిగినట్టి,
నేమిం = పరిధిని,
పరీత్య = అంతటను నాక్రమించి,
దినకరకిరణాదృష్టసీమః = సూర్యకిరణములచే చూడబడని ప్రదేశము కలదై (రెండవఅర్థమునుసమానము) బ్రహ్మాండమునకు ఆవరణగ చక్రవాళ పర్వతముండెననియు, సూర్యకిరణ ప్రసారమంత వరకును లేదని భావము. చక్రవాళపర్వతమును సమీపింపలేని సూర్యకిరణప్రసారము సుదర్శన

| | | |
|---|---|---|
| | | చక్రరాజ మును అతిక్రమింపలేదనుట సాహసము గాదని యెరుంగునది. |
| చక్రవాళాచలఇవ | = | లోకాలోకపర్వతమువలె, |
| విలసత్ | = | ప్రకాశించునట్టి, |
| దివ్యాస్త్ర రశ్మిః | = | సుదర్శన తేజము, |
| వః | = | మీయొక్క, |
| ప్రీత్యై | = | సుఖము కొఱకు, |
| అస్తు | = | అగుగాక. |

**తాత్పర్యము :-**

పర్వతశిఖరములవలె ఉన్నతమైన భుజములుగలదియు, మేరుగిరివంటి సుదర్శన మూర్తిని మధ్యభాగమునధరించినట్టియు,సప్తద్వీపములవంటి సుందరమైన నాభిగలిగినట్టియు, అరణ్యములవంటి అరములుగలదియు, శేషఫణామండలమును ఆసనముగా గలిగి భూమి యొక్క రెండవ ఆకారమా! అన్నట్లు నేమిని ఆక్రమించినదియు, సూర్య కరస్పర్శలేనట్టి చక్రవాళపర్వతము వంటిదియునగు సుదర్శన తేజము ఆశ్రితులకు సమస్త సుఖములను ప్రసాదించుగాక!

విశే॥ చక్రవాళ పర్వతముయొక్క మధ్యభాగమున ఉన్నతశిఖరముగల మేరుగిరి కలదు. ఈ పర్వతము సప్తద్వీపములచే ప్రకాశించును. దీనిపై అనేక అరణ్యములుకలవు. బ్రహ్మాండమునకు ఆవరణగ చక్రవాళపర్వతము ఉండుటచే సూర్యకిరణప్రసారము అంతవరకు ప్రసరింపదు.

**వ్యాఖ్యానము :-**

పృథుభుజశిఖరం-పృథవో-మహాంతః మాంసలా ఇత్యర్థః। తే చ తే భుజాశ్చ తఏవ శిఖరాణి యస్య సః। తంహేమాద్రితుంగం-హేమాద్రి ర్మేరుగిరిః తద్వత్తుంగమున్నతం । దేవం- సుదర్శనపురుషం।మధ్యదేశే బిభ్రతీం-దధతీం। నాభిః ద్వీపాభిరామాం-నాభిః పిండికా సైవద్వీపః తేనాభిరామాం రమణీయాం। అరాణ్యేవ విపినాని అస్యాస్సంతీత్యరవిపినవతీం। శేషశీర్షాసనస్థాం- శేషశిరస్సింహాసనాసీనాం। పర్యాయభూమిం వసుంధరాపరతనుం । నేమిం

-ప్రధిం । పరీత్య పరితఆవృత్య। దినకరకిరణాదృష్టసీమః-తరణి కిరణావిషయ ప్రదేశః। చక్రవాళాద్రి సదృశో। దివ్యాస్త్రరశ్మిః। వోయుష్మాకం। ప్రీత్యై సుఖాయాస్తు భవతు ॥

ఉత్తుంగ మహాభుజం చక్రరాజం మధ్యదేశే బిభ్రతీ మంతరీపస్మారక నాభిరమణీయా మరణ్యప్రతీతిజనకారవతీం శేషఫణామండలస్థితాం నామాంతరప్రాప్త వసుంధరాంనేమిం పరీత్య దినకరకిరణాదృష్టసీమస్సన్ దివ్యాస్త్రరశ్మిః తదానీంపృథుశృంగతుంగం కనకాచలం మధ్యే బిభ్రతీం సప్తద్వీపాభిరామా మరణ్యవతీం ఫణిపుంగవశిరః పీఠికామధ్య మధ్యాసీనాం వసుంధరాం పరీత్య దినకరకిరణాచుంబితప్రదేశఃచక్రవాళాచలఇవస్థితః వస్సుఖాయాస్త్విత్యర్థః.

**ఏకం లోకస్య చక్షు ర్ద్వివిధ మపనుదత్కర్మ నమ్రత్రినేత్రం**
**దాత్రర్థానాం చతుర్ణాం గమయదరిగణం పంచతాం షడ్గుణాఢ్యమ్।**
**సప్తార్చిశ్శోధితాష్టాపద నవకిరణ శ్రేణిరజ్య ద్దశాశం**
**పర్యస్యా ద్వ శ్శతాజ్ఞావయవ పరిబృఢ జ్యోతిరీతీ స్సహస్రమ్॥** 10.

*టీకా :-*

| | | |
|---|---|---|
| **లోకస్య** | = | లోకమునకు, |
| **ఏకం** | = | ముఖ్యమగు, |
| **చక్షుః** | = | నేత్రమైనట్టియు, జ్ఞానజనకమైనదని భావము, |
| **ద్వివిధం** | = | రెండువిధములైన, అనగా పుణ్యపాపరూపమైన, |
| **కర్మ** | = | కర్మను, |
| **అపనుదత్** | = | నశింపజేయునదియు, స్వయముగా చతుర్విధ పురుషార్థముల నిచ్చునదగుటచేత కర్మను నశింపజేసిమోక్షము నిచ్చునదని భావము. |
| **నమ్రత్రినేత్రం** | = | నమ్రుడైన పరమశివుడు గలదియు, శివునిచే సేవించబడుచున్నదని యర్థము. సర్వదేవతో త్కృష్టమైనదని భావము. |
| **చతుర్ణాం** | = | నాలుగైన, |

అర్థానాం = పురుషార్థములను (ధర్మార్థకామ మోక్షములను)
దాతృ = ఇచ్చునదియు,
అరిగణం = బాహ్యాభ్యంతరములైన శత్రుసమూహమును,
పంచతాం = నాశమును,
గమయత్ = పొందించునదియు,
షడ్గుణాఢ్యం = జ్ఞానశక్త్యాది కల్యాణగుణములతో గూడినదియు,
సప్తార్చి....దశాశం,
సప్తార్చి = అగ్నిచేత,
శోషిత = కరిగింపబడిన,
అష్టాపద = బంగారమువలె,
నవ = నూతనమైన,
కిరణ = కరములయొక్క,
శ్రేణి = పరంపరచేత,
రజ్యత్ = రజింపజేయబడిన,
దశాశం = పది దిక్కులుగలిగినట్టి, సుదర్శనకాంతిచే దిక్కులు బంగారు పూతబూసినట్లు ప్రకాశించు చుండెను.

శతాంగా........జ్యోతిః
శతాంగ = రథముయొక్క,
అవయవపరిభృడ = అవయవములచే నతిశయించిన చక్రరాజము యొక్క
జ్యోతిః = తేజస్సు,
వః = మీయొక్క
సహస్రంశతీః = పెక్కు దుఃఖములను,
పర్యస్యాత్ = పోగొట్టుగాక.

**తాత్పర్యము :-**

సుదర్శనతేజము లోకమునకు ప్రధాన నేత్రమువంటిది. పుణ్యపాపరూపకర్మలను నశింపజేయునది. శివునిచే సేవించబడునది. చతుర్విధపురుషార్థములను ప్రసాదించునది. బాహ్యాభ్యంతరశత్రువులను నశింపచేయునది. జ్ఞానశక్త్యాది కళ్యాణగుణములు గలది. కరగించిన బంగారమువంటి తన కిరణకాంతులచే బంగారు పూతబూసినట్లు పదిదిక్కులను ప్రకాశింపజేయునది. ఇట్టి సుదర్శనతేజము మీదుఃఖపరంపరలను నశింపజేయుగాక!. ఈశ్లోకమున సంఖ్యాక్రమమును సూచించుట విశేషము.

**వ్యాఖ్యానము :-**

ఏకమితి- లోకస్యభువనస్య। ఏకం - ముఖ్యం ప్రధానభూతమిత్యర్థః। చక్షు-ర్లోచనం 'చక్షుర్దేవానామ్మృతమర్త్యానా' మితి శ్రుతేః। ద్వివిధం -ద్విప్రకారం కర్మ - పుణ్య పాపరూపం కర్మ। అపనుదత్ -నాశయత్। నమ్రమ త్రినేత్రం, నమ్రః త్రినేత్రః శివోయస్య తత్ ప్రమథనాథసేవిత మిత్యర్థః । చతుర్ణాం ధర్మార్థ కామమోక్షరూపాణాం పురుషార్థానాం దాతృ దాయకం। అరిగణం-శత్రునికురంబం। పంచతాం-మృతిం గమయత్। షడ్గుణాఢ్యం జ్ఞాన శక్త్యాది కల్యాణగుణ ప్రసిద్ధం। సప్తార్చి శ్శోషితాష్టాపద నవకిరణ శ్రేణి రజ్యద్దశాశం- సప్తార్చిరనల స్తేన శోషితం విలీనం। ద్రవీభూతమిత్యర్థః । తచ్చ తత్ అష్టాపదం కాంచనం। తద్వన్నవకిరణ శ్రేణిస్తయా రజ్యంతః తామ్రాభవంత్యః ।దశాశాః దశదిశో యస్య తత్। శతాంగో- రథః "శతాంగ స్యందనో రథః" ఇత్యమరః.। తస్య అవయవ పరిభృధః చక్రప్రభుః ।తస్య జ్యోతి - ర్మహః ।వః ।ఈతీ స్సహస్రం - సహస్ర సంఖ్యాని దు:ఖాని। పర్యస్యాత్। అపనుదతు ॥

జగతాం ప్రధాన నయనం ఉభయకర్మ వినాశకం కింకరీకృత శంకరం చతుర్వర్ణ ప్రదం శత్రువినాశకం జ్ఞానశక్త్యాది గుణప్రసిద్ధం పావక పరితాపిత కనకరస రమణీయ కిరణశ్రేణీ రంజిత దశదిశం చక్రరాజ జ్యోతి ర్భవతాం దుఃఖాన్యపనుదతు ఇత్యర్థః ।

**ఉచ్చండే యచ్ఛిఖండే నిబిడయతి నభఃక్రోడ మర్కోటతిద్యాం**
**అభ్యస్య ప్రౌఢతాప గ్లపితవపు రపో బిభ్రతీ రభ్రపఙ్క్తీః ।**
**ధత్తే శుష్యత్ సుధోత్సో విధు రపమధునః క్షౌద్రకోశస్యసామ్యం**
**రక్షం త్వష్టప్రభో స్తే రచిత సుచరితవృష్టయో ఘృష్టయో వః॥ 11**

టీకా :-

ఉచ్చండే = (శత్రువులకు) మిక్కిలిభయంకరమైన,
యచ్ఛిఖండే = యే సుదర్శనరాజ సంబంధమైన జ్వాలా సమూహము,
నభః క్రోడం = ఆకాశగోళమును,
నిబిడయతి = ఆచ్ఛాదన చేయుచున్నదగుచుండగా,
అర్కః = సూర్యుడు,
ప్రౌఢతాప గ్లపిత వపుః
ప్రౌఢ = అధికమైన,
తాప = వేడిమిచేత,
గ్లపిత = పీడింపబడిన,
వపుః = శరీరముకలవాడై,
అపః = ఉదకములను,
బిభ్రతీః = భరించినట్టి,
అభ్రపజ్త్కీః = మేఘపువరుసలను,
అధ్యస్య = పొంది,
ద్యాం = ఆకాశమునుగూర్చి,
అటతి = తిరుగుచున్నాడో, సుదర్శనతేజము ఆకాశ మందంతట వ్యాపించుచుండగా లోకములకు తాపమును కలిగించు సూర్యుడును ఆతాప మును సహింపజాలక నీరుగల మేఘపంక్తుల మధ్యమునమెలగుచుండెనని భావము.
అపమధునః = తేనెలేనట్టి,
క్షౌద్రకోశస్య = తేనెపట్టు యొక్క,
సామ్యం = సాదృశ్యమును,
ధత్తే = ధరించుచున్నదో,
అస్త్రప్రభోః = సుదర్శనరాజము యొక్క

| | | |
|---|---|---|
| తే | = | అటువంటి, |
| రచిత.. వృష్టయః | | |
| రచిత | = | చేయబడిన, |
| సుచరిత | = | మంచిపనులయొక్క |
| వృష్టయః | = | సమృద్ధికలిగినట్టి, |
| ఘృష్టయః | = | కిరణములు, |
| వః | = | మిమ్ము, |
| రక్షన్తు | = | రక్షించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనతేజము ఆకాశమును ఆవరింపగా, ఆ తాపమును సహింపజాలక సూర్యుడు నీరుగల మేఘపంక్తుల మధ్యభాగమున మెలగుచుండెను. చంద్రుడు సుధారస శూన్యుడై తేనెలేని తేనిపట్టువలె కాంతిహీనుడై కనబడుచుండెను. అట్టి సుదర్శన కిరణసమూహము మిమ్ములను రక్షించుగాక.

**వ్యాఖ్యానము :-**

ఉచ్చండే-అత్యంతకరాళే। శత్రూనుద్దిశ్య క్రూరఇత్యర్థః। యచ్ఛిఖండే-యేషాం ఘృణీనాం, శిఖండే-శిఖాప్రదేశే జ్వాలానికురంబే।నభఃక్రోడం-ఆకాశగోళం। నిబిడయతి -సాంద్రయతి ఆచ్ఛాదయతిసతీత్యర్థః । అర్కః - సూర్యః। ప్రౌఢతాప గ్లపిత వపుః, ప్రౌఢః-ప్రళయ కాలదహనజ్వాలా జాలవద్దాహకః। సచాసౌ తాపశ్చ తేన గ్లపితం - మ్లానితం। వపు-శ్శరీరం యస్య సః। అపః -జలాని। బిభ్రతీ -ర్దధతీః। అభ్రపజ్తీః-మేఘపరంపరాః। అభ్యస్య పౌనఃపున్యేనాధిగమ్య। ద్యామాకాశం। అటతి-గచ్ఛతి। ఆకాశం పరిభ్రమ తీత్యర్థః। విధుః సుధాకరః। శుష్యత్సుధోత్సః-సుధాయా ఉత్సః। ప్రవాహః "ఉత్సః ప్రస్రవణం వారి ప్రవాహఇత్యమరః।" శుష్కీభవ త్సుధాప్రవాహో యస్య సః। అపమధునః- నిర్గతమాక్షికస్య। క్షౌద్రకోశస్య - క్షౌద్రపటలస్య, సామ్యం-సాదృశ్యం। ధత్తే- ప్రాప్నోతి। శశిబింబం నిస్తేజస్క మభవ దిత్యర్థః। అస్త్రప్రభో-రస్త్ర నాయకస్య సుదర్శనపురుషస్య। తే -తాదృశాః। రచిత సుచరితవృష్టయః

-రచితాః -కృతాః। సచ్చరిత్రాణాం వృష్టయః - సమృద్ధయో యైస్తే "వృష్టిః ఫలే సమృద్ధౌ" చేత్యమరః । ఘృష్టయః -కిరణాః,వః- యుష్మాన్। రక్షంతు॥

ఘోరతరవ్యాపారే సుదర్శన ప్రభాపటలే వియతి విజృంభమాణే సతి, తదీయ కరాళ జ్వాలాభితప్త స్సవితా శీతజలధరపఙ్త్కీ స్సమాశ్రిత్య కృచ్ఛ్రాదాకాశ మటతి । సుధాంశురపి శుష్య స్సుధారసో నిర్మాక్షిక క్షౌద్రపటలమివ నిస్తేజస్కోభూత్ । కృతానేక సచ్చరిత సమృద్ధయస్తే చక్రరాజకిరణాః యుష్మాన్ పాలయంతు ఇత్యర్థః ॥

**పద్మౌఘో దీర్ఘికాంభ స్యవనిధరతటే గైరికాంబుప్రపాతః**
**సిందూరం కుంజరాణాం దిశిదిశి గగనే సాంధ్యమేఘ ప్రబంధః ।**
**పారావారే ప్రవాళో వనభువి చ తథా ప్రేక్ష్యమాణః ప్రముగ్ధైః**
**సాధిష్ఠం వః ప్రమోదం జనయతు దనుజద్వేషిణ స్త్విషరాశిః ॥** 12

*టీకా :-*

**దీర్ఘికాంభసి** = దిగుడుబావిలోని నీటియందు,
**పద్మౌఘః** = ఎఱ్ఱతామరపూవుల సమూహ ముగను,
**అవనిధరతటే** = పర్వతపు చరియలయందు,
**గైరికాంబుప్రపాతః** = గైరికధాతు రసప్రవాహ ముగను,
**దిశిదిశి** = (ప్రాచ్యాది) దిక్కులయందలి,
**కుంజరాణాం** = ఏనుగులకు, దిగ్గజములకని యర్థము.
**సిందూరం** = కుంభస్థలమందు అలంకారముకొఱకు వ్రాయునట్టి సిందూరము గను,
**గగనే** = ఆకాశమందు,
**సాంధ్యమేఘప్రబంధః** = సంధ్యాకాలమందలి మేఘసమూహము గను. సుదర్శనతేజముచే ఎఱ్ఱనైనయాకాశము సంధ్యాకాలమందు సూర్యతేజస్సుచే ఎఱ్ఱనైన ఆకాశమువలె ప్రకాశించుచుండెనని భావము.
**పారావారే** = సముద్రమందు,
**ప్రవాళః** = పగడము గను,

| | | |
|---|---|---|
| **వనభువిచ** | = | అరణ్యప్రదేశమందు, |
| **తథాప్రవాళః** | = | చిగురుటాకుగను, |
| **ప్రముగ్ధైః** | = | మూఢుల చేతను, (అమాయకులచేత) |
| **ప్రేక్ష్యమాణః** | = | చూడబడుచున్నదగుచు, |
| **దనుజద్వేషిణః** | = | రాక్షసవిరోధియగు చక్రా యుధము యొక్క |
| **త్వైషరాశిః** | = | కాంతిసమూహము, |
| **వః** | = | మీకు, |
| **సాధిష్టం** | = | అధికమైన, |
| **ప్రమోదం** | = | సంతోషమును, |
| **జనయతు** | = | పుట్టించుగాక. ప్రబోధమనుపాఠమందు జ్ఞానమని యర్థము. |

**తాత్పర్యము :-**

సుదర్శనతేజము అంతటను వ్యాపింపగా అమాయకులు సరోవరమున ప్రతిఫలించిన ఆతేజమునుచూచి ఎఱ్ఱతామరలని తలచిరి. పర్వతములందు ప్రతిఫలింపగా గైరికాది ధాతువుల రసప్రవాహమని తలచిరి. దిగ్గజముల శిరస్సులందా తేజమునుజూచి వానికుంభస్థలము లందు అలంకారముగా నుంచిన సిందూరముగా భావించిరి. ఆకాశమున ప్రతిఫలించిన తేజమునుజూచి సంధ్యాసమయమందలి మేఘములని భావించిరి. ఆతేజమునే సముద్రమందు జూచి పగడపుతీగలని తలచిరి. అరణ్యమందు జూచి చిగురుటాకులని భావించిరి. అట్టి సుదర్శన తేజము మీకు మిక్కిలి సంతోషమును ప్రసాదించుగాక!.

**వ్యాఖ్యానము :-**

దీర్ఘికాంభసి - వాపికా స్వచ్ఛతరతోయే। పద్మౌఘః-రక్త కమలషండః కిం? । అవని ధరతటే - పర్వతానాం స్ఫటికమయతటే । గైరికాంబు ప్రపాతః - ధాతుజల ప్రవాహప్రపాతః కిం? । దిశిదిశి -ప్రాచ్యాది దిక్షు । కుంజరాణాం సిందూరః - దిక్కుంభి కుంభస్థ లాలంకారభూత సిందూరపరాగః కిం? । గగనే వియతి। సాంధ్య మేఘ ప్రబంధః - సంధ్యాసంబంధి జలధరపటలం కిం?। పారావారే - సముద్రే । ప్రవాళో-విద్రుమః కిం?। వనభువి - కానన

ప్రదేశే । తథాప్రవాళః పల్లవః కిం?। ఏవం ప్రముగ్ధైః అవిదగ్ధైః స్సందిగ్ధం। ప్రేక్ష్యమాణః దృశ్యమానః। ప్రేక్ష్యమాణః శంక్యమానః। సర్వత్ర కాకు రనుసంధేయా। "కించోచ్చై స్వరలభ్యశ్చేత్కాకు"రితి భరతేనోక్తం। దనుజద్వేషిణః - రాక్షససంహారిణః। సుదర్శనపురుషస్య। త్వైషరాశిః - త్విషాం సంబంధి త్వైషః సచాసౌ రాశి స్సమూహః। వః। సాధిష్టం - గరిష్టం। ప్రమోదం- సంతోషం, ప్రబోధమితిపాఠేవిజ్ఞానం వా జనయతు- ఉత్పాదయతు॥

సుదర్శన జ్వాలాసమూహ స్సరోవరజలే ప్రతిఫలితస్సన్ అవిదగ్ధైః కమలషండం కిమి త్యాశంకితః। గిరీణాంస్ఫటికతటే ప్రతిఫలితస్సన్ ధాతుమయ నిర్ఝురపాతత్వే నాశంకితః । దిశిదిశిస్థితానాం దిగ్గజానాంశిరసి ప్రతిఫలితస్సన్, కుంభస్థలాలంకార సిందూరచూర్ణత్వే నాశంకితః। ఆకాశేసంధ్యాసంబంధి మేఘసమూహత్వేనాశంకితః।సముద్రే విద్రుమాకారే ణాశంకితః। కాననభువి కిసలయతయాసందిగ్ధః పరమాత్మ స్వరూపజ్ఞానం ప్రహర్షంచ జనయత్విత్యర్థః

**భానో! భానో త్వదీయా స్ఫురతి కుముదినీమిత్ర! తే కుత్ర తేజః**
**తారా స్తారా దధీరో ఉ స్యనల నభవతః స్వైర మైరంమదార్చిః ।**
**శంసంతీత్థం నభస్థాః యదుదయ సమయే చక్రరాజాంశవ స్తే**
**యుష్మాకం ప్రౌఢతాప ప్రభవ భవగదాపక్రమాయ క్రమంతామ్ ॥ 13.**

*టీకా :-*

| | | |
|---|---|---|
| **యదుదయ సమయే** | = | ఏసుదర్శనముయొక్క ఉదయ కాలమందు, |
| **చక్రరాజాంశవః** | = | సుదర్శనకిరణములు, |
| **నభస్థాః** | = | ఆకాశమందున్నవై, |
| **భానో** | = | ఓసూర్యుడా! |
| **త్వదీయాః** | = | నీ సంబంధమైన, |
| **భాః** | = | కాంతి, |
| **నో స్ఫురతి** | = | ప్రకాశించకపోవుచున్నది. |
| **కుముదినీమిత్ర** | = | చంద్రుడా! |
| **తే** | = | నీయొక్క |
| **తేజః** | = | కాంతి(వెన్నెల), |

| | | |
|---|---|---|
| కుత్ర | = | ఎక్కడ, |
| తారాః | = | నక్షత్రములారా, |
| ఆరాత్ | = | దూరముగా, |
| స్త | = | ఉండుడు, |
| అనల | = | అగ్నిహోత్రుడా! |
| అధీరోఽసి | = | చంచలుడవైతివి. |
| ఐరంమదార్చిః | = | మెఱుపా, |
| భవతః | = | నీకు, |
| స్వైరం | = | స్వేచ్ఛావిహారము, |
| న | = | తగినదికాదు. |
| ఇత్థం | = | ఈప్రకారముగా(వేళాకోళాముగా) |
| శంసంతి | = | చెప్పుచున్నవో, |
| తే | = | ఆసుదర్శన కిరణములు, |
| యుష్మాకం | = | మీయొక్క |
| ప్రౌఢ....క్రమాయ | | |
| ప్రౌఢ | = | అధికమైన, |
| తాప | = | సంతాపమువలన, |
| ప్రభవ | = | పుట్టిన, |
| భవ | = | సంసారమనెడి, |
| గదా | = | రోగముయొక్క, |
| అపక్రమాయ | = | పోవుటకొఱకు, |
| క్రమంతాం | = | ప్రవర్తించుగాక. |

**తాత్పర్యము :-**

చక్రరాజముయొక్క కాంతి ఆకాశమున వ్యాపించి "ఓసూర్యుడా! నీకాంతి ప్రకాశించుట లేదేమి? చంద్రుడా! నీతేజము ఎక్కడ? నక్షత్రములారా! దూరముగా నుండుడు. ఓ!అగ్ని హోత్రుడా! నీవు చంచలుడవుకదా! ఓమెఱుపా! నీవు స్వేచ్ఛగా సంచరింపలేవు"అని వారిని పరిహసించుచున్నది. అట్టి సుదర్శనకాంతి మీసంసార రోగములను పోగొట్టుగాక!

చక్రరాజముయొక్కకాంతి ఆకాశమున వ్యాపించగా,సూర్యునికి కాంతి తగ్గెను.చంద్రుడు తేజోహీనుడయ్యెను, నక్షత్రములు కనబడుటయేలేదు. అగ్ని వడకుచుండెను. మెఱుపు మెఱవకుండెను. అని భావము.

వ్యాఖ్యానము :-

యదుదయసమయే - చక్రజ్వాలా సముదయకాలే,నభస్థాః - వియతి। దివ్య విమానా రూఢాః తేజః పదార్థా నుద్దిశ్యేత్థం సోపహాసం శంసంతి । కిమితి । హేభానో- సూర్య। త్వదీయా - త్వత్సంబంధినీ । భాః - దీప్తిః ।నోస్ఫురతి - నప్రకాశతే।హే కుముదినీమిత్ర-హే కువలయ బంధో! చంద్ర!। తే తేజః-చంద్రికా। కుత్ర - కస్మిన్ప్రదేశే విలీనం । హేతారాః -ఆరా ద్దూరత ఏవ। స్త అదృశ్యాభవథ ।హేఅనల! పావక! ।అధీరోఽసి-సాజ్వాలా త్వాం నగణయతి కిమర్థం చంచలోసీత్యర్థః।హేఐరమ్మదార్చిః-సౌదామినీసంబంధి తేజః। స్వైరం - నిరంకుశవర్తనం ।నయుక్తం । అర్చిశ్శబ్దో నపుంసకేఽపి వర్తతే అభియుక్తైః ప్రయుక్తత్వాత్ । "అర్చి ర్వైష్ణవ మాసాద్య క్వ గత శ్శత్రు సూదన" ఇతి । "జ్వాలాభానోర్నపుంస్యర్చి" రిత్యమరః । "అర్చిర్హేతి శ్శిఖా స్త్రియా" మితి స్త్రీలింగపక్షేఽప్యేవ న యోజ్యం, ఐరంమదా విద్యుత్, తత్సంబంధినీ, అర్చిః - తేజో యస్యపురుషస్య సః ఐరంమదార్చిః। తస్య సంబంధీ విద్యుత్ పురుష ఇత్యర్థః । తే - తాదృశాః,అస్త్ర రాజాంశవ శ్చక్ర రాజమయూఖాః । యుష్మాకం। ప్రౌఢశ్చాసౌ తాపశ్చ తస్య ప్రభవః జనన సదనం। సచాసౌ భవశ్చ స ఏవ గదో -వ్యాధి। స్తస్య అపక్రమః - నిష్క్రమణం। తస్మై క్రమంతాం పాదప్రసారం కుర్వంతే ॥

చక్రజ్వాలోదయవేళాయాం "హే సూర్య!తావకీనం తేజః నోస్ఫురతి। హేచంద్ర! భవతః ప్రకాశః కుత్రవా విలీనః.హేతారా! అదృశ్యాభవంతి. హేఅనల! చంచలోఽసి- వైద్యుతార్చి స్స్వైరచారంత్యజే"తి సోపహాసం దేవా స్తేజఃపదార్థసముదాయం వదంతి। ఇత్థ మాచ్ఛాదిత చంద్రాదిగ్రహతేజస స్సుదర్శనకిరణా స్సకలదుఃఖభాజనసంసారరోగవినాశాయ భవంత్విత్యర్థః

జగ్ధ్వా కర్ణేషు దూర్వాంకుర మరిసుదృశా మక్షిషు స్వర్వధూనాం
పీత్వా చాంభ శ్చరంత్య స్సవృష మనుగతా వల్లవేనాదిమేన ।
గావో వ శ్చక్రభర్తుః పర మమృతరసం ప్రశ్రితానాం దుహానాః
ఋద్ధిం స్వాలోకలుప్త త్రిభువనతమస స్సానుబంధాం దదంతామ్॥ 14.

**గావః అనుపదమునకు కిరణములు, గోవులు,అని రెండు అర్థములు. కావున ఈశ్లోకమునందు అర్థద్వయమును గ్రహించునది.**

*టీకా :-*

| | | |
|---|---|---|
| అరిసుదృశాం | = | శత్రుస్త్రీలయొక్క, |
| కర్ణేషు | = | శ్రోత్రములయందలి, |
| దూర్వాంకురం | = | గరికచిగుళ్లను, (పచ్చల కాంతివలె ప్రకాశించు చెవులయందలి నూతనములైన గరిక చిగుళ్లని యర్థము.) |
| జగ్ధ్వా | = | భక్షించి, శత్రువులనుజంపుటచే వారిభార్యలు వైధవ్యమును బొందు చుండి రని భావము (గోవులు పచ్చగడ్డినితిని) |
| స్వర్వధూనాం | = | దేవతాస్త్రీలయొక్క, |
| అక్షిషు | = | నేత్రముల యందలి, |
| అంభః | = | ఉదకమును, (ఆనందాశ్రువును) |
| పీత్వా | = | పానముచేసి, శత్రువులను సంహరించి దేవతల కానంద మును గలుగజేయు చుండెనని భావము. (గోవులు మేతను మేయుట తోడనే నీటిని గ్రాగుట స్వాభావికము.) |
| స వృషం | = | ధర్మయుక్తములై, |
| చరంత్యః | = | సంచరించుచున్నవై, (గోవులు వృషభములతో దిరుగుచున్నవని యర్థాంతరము) |
| ఆదిమేన | = | మొదటివాడైన, |
| వల్లవేన | = | గోపాలుని (శ్రీకృష్ణుని) |
| అనుగతాః | = | అనుసరించుచు, శత్రుసంహారానంతరము |

సుదర్శన కిరణములు తిరిగి భగవంతుని అనుసరించుచున్నవని భావము. (గోవులుతమను కాచు ముసలిగొల్లని అనుసరించుచుండెనని యర్థాంతరము)

| | | |
|---|---|---|
| ప్రశ్రితానాం | = | ఆశ్రయించువారలకు, |
| అమృతరసం | = | నిరతిశయానందమును (మోక్షమును) |
| పరం | = | అత్యంతము, |
| దుహానాః | = | యిచ్చు నని యు, (పాలనిచ్చునవి) |
| స్వాలోక. ..తమసః | | |
| స్వాలోక | = | తననుచూచుటచేత, |
| లుప్త | = | నశించు నట్టి, |
| త్రిభువనతమసః | = | మూడులోకములయందలి అజ్ఞానము లేక అంధకారము కలవియు నగు, (గోవులుపవిత్రములగుటచే దర్శనమాత్రంబున పుణ్యంబు నిచ్చుచున్నవని యర్థాంతర ము) |
| చక్రభర్తుః | = | సుదర్శనముయొక్క, |
| గావః | = | కిరణములు (గోవులు) |
| సానుబంధాం | = | గొప్పదియగు, |
| ఋద్ధిం | = | సంపత్తును |
| వః | = | మీకు |
| దదంతాం | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

గోవులు పచ్చికనుమేసి,నీటినిగ్రోలి, వృషభములతోకూడ గోపాలకులను అనుసరించుచు, క్షీరములనొసగి, తమను ఆశ్రయించిన వారలకు అర్థసంపదలను ఇచ్చును. అట్లే చక్రరాజ కిరణములు శత్రుస్త్రీలయొక్క కర్ణావతంసములైన గరికచిగుళ్ళనుభక్షించి, దేవతాస్త్రీల కన్నీటిని పానముచేసి, ధర్మయుక్తముగా సంచరించుచు, ఆదిమ పురుషుడైన శ్రీకృష్ణుని అనుసరించుచు, తనను ఆశ్రయించినవారికి నిరతిశయానందమును ఇచ్చుచు, తనదర్శనముచే అజ్ఞానమును నశింపచేయుచుండును. అట్టి చక్రరాజకిరణములు సమస్తైశ్వర్యములను ప్రసాదించుగాక!.

వ్యాఖ్యానము :-

అరిసుదృశాం - శత్రుయువతీనాం, కర్ణేషు దూర్వాంకురం- కర్ణావతంసీ కృత గారుత్మత ప్రభాపటల రమణీయ నూతన దూర్వాదళగుచ్ఛం। జగ్ధ్వా - భుక్త్వా । భక్షయిత్వేత్యర్థః । శత్రుస్త్రీణాం వైధవ్యం విధాయేతి యావత్। స్వర్వధూనా-మమర రమణీనా। మక్షిషు నయనే ష్వంభః పీత్వా- నిపీయ।రక్షోవిక్షోభిత దివిషన్మహిషీ విలోచన వినిర్గతాశ్రు పరంపరాం నివాప్యేత్యర్థః । పశవస్తృణం జగ్ధ్వా తదనంతరం జలం పిబంతి। సవృషం, వృషేణ-ధర్మేణ వృషభేణచ ।సహ వృత్తిర్యస్మిన్కర్మణి తత్ । చరంత్యః నిచరంత్యః ఆది మేన- చిరంతనేన। వల్లవేన గోపాలేన। అనుగతాః అనుగమ్యమానాః। పశవోఽపి పశురక్షకేణ అనుయాతాఇత్యర్థః ।ప్రశ్రితానాం శరణాగతానాం। అమృతరసం- నిరతిశయానందం।దుగ్ధం -అమృతం। పరమత్యర్థం । దుహానాః -ప్రస్నువానాః । స్వాలోకేన-స్వప్రకాశేన స్వదర్శ నేన। లుప్తం-వినష్టం । త్రిభువనతమః-అజ్ఞాన మంధకారశ్చ యాసాంతాః। చక్రభర్తు స్సుదర్శనరాజస్య । గావః - కిరణాః । సానుబంధాం - నైరంతర్యేణా నువర్తమానా। మృద్ధిం- సమృద్ధిం । దదంతాం - వితరంతు । సానుబంధశబ్దః కిరణవిశేషణత్వేన యోజ్యః ॥

ప్రత్యర్థివధూ మంగళసూత్రాణి ఛిత్వా, దేవవనితాః బాష్పప్రమార్జనపూర్వక మాశ్వాస్య, ధర్మయుక్తాః, ప్రియవిషయత్వేన శ్రీరంగనాయకేనానుగమ్యమానాః శ్రితానాం మోక్ష ప్రదాయినః,స్వకీయప్రకాశేన వినాశిత జగదంధకారా శ్చక్రరాజకిరణాః, నిత్యాంసంపదం దదంతామ్ ॥ గావోఽపి చర్వితతృణాః నిపీతజలాః వృషసహితాః ఘోషవృద్ధాను పాలితాః క్షీరదాయిన్యః స్వదర్శనేన జగదజ్ఞానం వినాశయంతి॥

సేనాం సేనాం మఘోనో మహతిరణముఖేఽలమ్భయం లమ్భయంతీః
ఉత్సేకోష్మాలు దోష్ణాం ప్రథమ దివిషదా మావలీ ర్యాఽవలీఢే ।
విశ్వం విశ్వంభరాఢ్యం రథపదధిపతేః లీలయా పాలయన్తీ
వృద్ధి స్సా దీధితీనాం వృజిన మనుజను ర్మార్జయ త్వార్జితం వః॥ 15

టీకా :-

| | | |
|---|---|---|
| మహతి | = | గొప్పదియగు, |
| రణముఖే | = | యుద్ధమునందు, |
| సేనాం | = | (ఇనైః ప్రభుభిః సహితాః సేనాః) ప్రభువులతో (కాంతులతో) కూడినట్టి, |
| మఘోనః | = | దేవేంద్రునియొక్క |
| సేనాం | = | సైన్యమును గూర్చి, |
| భయం | = | భయమును, |
| అలం | = | అత్యంతము, |
| లంభయంతీః | = | పొందించుచున్నట్టి, |
| ఉత్సేకోష్ణాళు దోష్ణాం | | |
| ఉత్సేక | = | గర్వముచేత, |
| ఉష్ణాళు | = | పరసమృద్ధిని సహించనట్టి, |
| దోష్ణాం | = | బాహువులు గలిగినట్టి, |
| ప్రథమదివిషదాం | = | పూర్వదేవతలయొక్క (రాక్షసులయొక్క), |
| ఆవళీః | = | పంక్తులయొక్క; |
| యా వృద్ధిః | = | యే గొప్పతనము, |
| అవలీఢే | = | నశింపజేయబడు చున్నదో, |
| విశ్వంభరాద్యం | = | భూమి మొదలగు పంచభూతములతోగూడినట్టి, |
| విశ్వం | = | ప్రపంచమును, |
| లీలయా | = | అనాయాసముగా, |
| పాలయంతీ | = | రక్షించునట్టి, |
| రథపదధిపతేః | = | సుదర్శన రాజముయొక్క |
| దీధితీనాం | = | కిరణములయొక్క; |
| సా వృద్ధిః | = | ఆ గొప్పతనము, |
| అనుజనుః | = | ప్రతిజన్మ యందును, |
| అర్జితం | = | సంపాదింపబడిన |
| వః | = | మీయొక్క |

వృజినం = పాపమును,
మార్జయతు = పోగొట్టుగాక

**తాత్పర్యము :-**

పంచభూతాత్మకమైన ఈ విశ్వమును చక్రరాజముయొక్క కాంతి సమూహము విలాసముగా రక్షించుచున్నది. ఆ తేజమే సేనాపరివృతమైన ఇంద్రుని సైన్యమునకు భయమును గలిగించు మదోన్మత్తులైన రాక్షసులను నశింప చేయుచున్నది. అట్టి చక్రరాజము యొక్క కాంతిసంపద బహుజన్మార్జితమైన మీయొక్క పాపసమూహమును నశింపజేయుగాక!.

**వ్యాఖ్యానము :-**

మహతి రణముఖే - మహత్తర సంగరరంగే ।సేనాఇనాః ప్రభవః। తైః సహితాః । "ఇనస్సూర్యే ప్రభా"విత్యమరః । మఘోనః - ఇంద్రస్య। సేనాం - చమూః । భయ మలమత్యర్థం। లంభయంతీః-ప్రాపయంతీః।ఉత్సేకోష్ణాళు దోష్ణః।, ఉత్సేకేన-గర్వేణ। ఉష్ణాళూని-మదాతిశయేన పరవైభవా సహిష్ణూని। శీతోష్ణాభ్యా మాశుచి తం నసహత ఇత్యస్మిన్నర్థే ఆళుచ్ప్రత్యయః । దోష్ణే - భుజాయాసాం। ప్రథమ దివిషదః- పూర్వదేవాస్తేషా। మావళయ స్తా పఙ్తీః। యా వృద్ధి రవలీఢే ఆస్వాదయతి । విశ్వంభరాధ్యం -విశ్వంభరాఆధ్యాయస్య విశ్వస్యతత్। విశ్వం పృథివ్యాది భూతపంచకాత్మకం। జగత్కర్మ।లీలయా అనాయాసేన । పాలయంతీ - రక్షంతీ । రథపదధిపతేః -సుదర్శనపురుషస్య దీధితీనాం-ద్యుతీనాం ।సావృద్ధిః । అనుజనుః - జనుషి జనుషి । ఆర్జితం - సంపాదితం ।వృజినం- దురితం । మార్జయతు - శోధయత్విత్యర్థః.

పంచభూతాత్మకం విశ్వం లీలయా రక్షంతీ యా చక్రదీధితిః సంపత్తిః సేనానాయకవతీం ఇంద్రసేనా మత్యర్థం భీతిం ప్రాపయంతీ ర్దుర్వారాఖర్వ గర్వమేదురతయా పరప్రతాపా సహిష్ణూః పూర్వదేవావళీః కర్మగిళతి? సా దీప్తి సంపత్తిః జన్మజన్మార్జితం భావత్కం పాపం వినాశయత్విత్యర్థః॥

తప్తాస్స్వేనోష్మణైవ ప్రతిభటవపుషా మస్రధారా ధయన్తీ
ప్రాప్తేవ క్షీబభావం ప్రతిదిశ మసకృత్ తన్వతీ ఘూర్ణితాని ।
వంశాస్థిస్ఫోటశబ్దం ప్రకటయతి పటూన్ ఆవహం త్యట్టహాసాన్ ।
భా స్సా వ స్స్యందనాంగప్రభు సముదయినీ స్పందతాం చింతితాయ॥ 16

టీకా :-

యా భాః = ఏకాంతి,
స్వేన = స్వకీయమైన,
ఊష్మణా = వేడిచేతను,
తప్తా = దహింప జేయబడిన,
ప్రతిభటవపుషాం = శత్రుసంబంధమైన,
అస్రధారాః = రక్తధారలను,
ధయంతీ = పానముచేయుచు,
క్షీబభావం = మత్తతను,
ప్రాప్తేవ = పొందినదివలెను,
ప్రతిదిశం = అన్ని దిక్కులయందును,
ఘూర్ణితాని = భ్రమణములను,
అసకృత్ = మాటిమాటికిని,
తన్వతీ = చేయు చున్నదగుచు,
వంశాస్థిస్ఫోటశబ్దం
వంశ = వెదురువంటి,
అస్థి = వెన్నెముకవలనబుట్టిన,
స్ఫోట శబ్దం = చిటచిటయనెడిశబ్దమును,
వ్యపదిశతీ = ప్రకటనచేయుచున్నదగుచు,
పటూన్ = మనో వికారమునుబుట్టించుటకుసమర్థములైన,
అట్టహాసాన్ = గొప్పనవ్వులను,
ఆవహంతీ = వహించు చున్నదగు,
స్యందనాంగ
ప్రభుసముదయినీ = సుదర్శనరాజమువలన బయలు వెడలిన,
సాభాః = ఆకాంతి,
వః = మీయొక్క

చింతితాయ = కార్యసిద్ధి కొఱకు,

స్పందతాం = స్పదించుగాక!.

**తాత్పర్యము :-**

సురాపానమును జేసినవాడు మదించి చంచలనేత్రుడై తూలుచు వికృత హాసంబులను జేయును. అట్లే చక్రరాజము శత్రుశరీరములనుండి స్రవించు రక్తమును పానము జేయుచు, మదించి, దిక్కులయందు సంచరించుచు చిట చిట ధ్వనులనుచేయుచున్నది. అట్టి చక్రరాజ ప్రభావము భక్తుల కోరికలను తీర్చుగాక!.

**వ్యాఖ్యానము :-**

యాభాః-స్వేన-స్వకీయేన। ఊష్మణా-ఉష్ణేనేవ తప్తా - దహ్యామానా అసహ్యా ప్రతాపవతీ। ప్రతిభటవపుషాం - పరిపంధిశరీరాణా। మస్రధారాః -రక్తధారాః । ధయంతీ - పిబంతీ । క్షీబభావం మత్తతాం ।ప్రాప్తేవ గతేవ। ప్రతిదిశం దిశిదిశి । ఘూర్ణితాని । అసకృదనేకశః । తన్వతీ-కుర్వతీ । వంశాస్థిస్ఫోటశబ్దం-వంశవత్ స్థితత్వాత్-వంశాస్థేత్యుచ్యతే।వంశనాళాకారేణ చరమభాగస్థితస్య శరీరాధారభూతస్యాస్థేః। స్ఫోటః-లుంఠనం తస్మాత్సంజాతశబ్దః-చటచటాయమానధ్వనిః । తం ఆవహంతీ ధారయంతీ కుర్వంతీత్యర్థః।

పటూన్-చిత్తక్షోభా సమర్థాన్।అట్టహాసాన్ । విశృంఖలహసితాని। వ్యపదిశతి- ప్రకటయతి। ఏతే చిటచిటాయమానశబ్దాః అట్టహాసా ఇతి సూచయంతి। లోకే తావత్ మేదురా ప్రమదా ఉష్ణాళుస్సతీ మదిరాం పీత్వా ప్రమత్తా భూత్వా ఘూర్ణితాని ప్రకటహసితాని చ విదధాతి। స్యందనాంగ ప్రభుసముదయినీ- స్యంద నాంగప్రభోః ।సమ్యక్చాసౌ ఉదయశ్చ సముదయ। సో అస్యాఅస్తీతి సముదయినీ।సుదర్శనప్రభో స్సంజాతా సాభాః।వః చింతితాయ- చింతితార్థ సిద్ధయే। స్పందతాం । చేష్టతామ్ ॥

స్వకీయోష్ణప్రభావ సంజాత పరితాపవశాత్ ప్రత్యర్థి రుధిరధారా ధయన్ సురాపానజనిత పారవశ్యేనేవ తత్ర ఘూర్ణిత పౌనరుక్త్యం తన్వతీ, పరిపంథి నాశనసూచక చిటచిటాయమాన శబ్ద సంపత్యా విశృంఖల వినిర్గళ దీర్ఘహసితాని వ్యపదిశంతీ చాక్రీ ప్రభా వః మనోరథసిద్ధయే భూయాదిత్యర్థః॥

దేవై రాసేవ్యమానో దనుజ భటభుజా దండ దర్పోష్ణతప్తై ః
ఆశారోధోఽ_తిలంఘీ లుఠ దుడుపటలీ లక్ష్య డిండీరపిండః।
రింగజ్జ్వాలాతరంగ తృటిత రిపుతరువ్రాత పాతోగ్రమార్గః
చాక్రో వ శ్శోచిరోఘ శ్శమయతు దురితాపహ్నవం దావవహ్నిమ్ ॥ 17

టీకా :-

దనుజ....తప్తైః

| | | |
|---|---|---|
| దనుజభట | = | రాక్షసవీరులయొక్క |
| భుజాదండ | = | దండములవంటి భుజములసంబంధమైన, |
| దర్ప | = | గర్వమువలనబుట్టిన, |
| ఉష్ణ | = | వేడిచేత, |
| తప్తైః | = | తపింప జేయ బడిన, |
| దేవైః | = | దేవతలచేత, |
| ఆసేవ్యమానః | = | సేవింపబడుచున్నదియు, అగ్నితాపమును బొందిన వారు ఆతావశాంతికై తటాక జలంబును సేవించునట్లు, రాక్షసులవలన బాధనొందిన దేవతలు చక్రరాజముయొక్క కాంతిపూరము నాశ్రయించుచుండిరనిభావము. |

ఆశారోధో. ...పిండః

| | | |
|---|---|---|
| ఆశా | = | దిక్కులనెడి, |
| రోధః | = | గట్లను, |
| అతిలంఘీ | = | అతిక్రమించి, |
| లుఠత్ | = | సంచరించుచున్న, |
| ఉడుపటలీ | = | నక్షత్రసమూహముచేత, |
| లక్ష్య | = | చూడదగిన, |
| డిండీరపిండః | = | నురుగుముద్దలు గలదియు, చక్రరాజముయొక్క కాంతిపూరమనెడి నీటియందు దిశాంతముల నతిక్రమించి పోవు నక్షత్రసమూహము నురుగు ముద్దవలె బ్రకాశించుచుండెనని భావము. |

రింగ....మార్గః

| | | |
|---|---|---|
| రింగత్ | = | చలించుచున్న, |
| జ్వాలా | = | మంటలనెడి, |
| తరంగ | = | కెరటములచేత, |
| త్రుటిత | = | ఛేదింప బడిన, |
| రిపు | = | శత్రువులనెడి, |
| తరు | = | చెట్లయొక్క, |
| వ్రాత | = | సమూహము యొక్క, |
| పాత | = | పడుటచేత, |
| ఉగ్ర | = | భయంకరమైన, |
| మార్గః | = | త్రోవగలిగినట్టి, ప్రవాహవేగముచే చెట్లు కూలగా భయంకరమైన మార్గమువలె, సుదర్శనజ్వాలలచే శత్రుసముదాయము నశింపజేయ బడగా మార్గము భయంకరముగా నుండెనని భావము. |
| చాక్రః | = | సుదర్శన సంబంధమైన, |
| శోచిరోఘః | = | కాంతి యనెడి జలప్రవాహము, |
| దురితాపహ్నవం | = | పాపముచే గప్పబడిన, |
| దావవహ్నిం | = | దావాగ్నిని, |
| శమయతు | = | శాంతింప చేయుగాక. |

**తాత్పర్యము :-**

చక్రసంబంధమైన కాంతిని రాక్షస పీడితులగు దేవతలు సేవించుచున్నారు. ఆకాంతి దిగంతములను అతిక్రమించి సంచరించు నక్షత్రములనెడి నురుగుముద్దలు గలిగినట్టిది. ప్రవాహ వేగముచే చెట్లుపడి మార్గమునకు అడ్డము గలిగినట్లు, అసుర నాశనముచే భయంకర మైన మార్గము గలిగినది. ఇట్టి చక్రసంబంధమైన కాంతి ప్రవాహమనెడి జలప్రవాహము పాపాచ్ఛాదితమైన దావాగ్నిని శమింపజేయుగాక. అనగా మీపాపములను పోగొట్టుగాక!

వ్యాఖ్యానము :-

దనుజభటాః-రాక్షసవీరాః। తేషాం భుజాఏవ దండా। స్తేషాందర్పో గర్వ।స్తస్మా త్సంజాతం ఉష్ణం తేన తప్తా సై ర్దేవై। రాసేవ్యమానః- ఉష్ణతప్తాః జలప్రవాహం ప్రవిశంతి హి। ఆశారోధోఽతిలంఘీ-ఆశాదిశ స్తా ఏవ రోధాంసి తటాని।తాన్యతిలంఘితుం। శీలమస్యాస్తీ త్యతి లంఘీ। లుఠంతీ పరివర్తమానా। ఉడూనాం -నక్షత్రాణాం। పటలీ సమూహా। సై స్నవ లక్ష్యం వ్యాజో యస్యసః। జ్వాలాఏవ తరంగాః । రంగంత శ్చలంతశ్చ తేజ్వాలాతరంగాశ్చ । తై స్త్రుటితా స్తే చ తే। రిపుతరవః-పరిపంథి శాఖినః। తేషాం వ్రాత స్సమూహ । స్తస్య పాతః- పతనం తేన ఉగ్రో-భయంకరః। మార్గోయస్య సః । చాక్ర- స్సుదర్శన సంబంధీ శోచిరోఘ- స్తేజస్సమూహాః “ఓఘో బృందేంభసాంరయ” ఇత్యమరః। వో-యుష్మాకం। దురితావహ్నావం -దురితం పాప మిత్య పహ్నావం। ఆచ్ఛాదన- మావరణం యస్యసః । తం దావవహ్నిం దావానలం। శమయతు నిర్వాపయతు । దురితశబ్దాచ్ఛాదితం దావదహనం వినాశయత్విత్యర్థః। అసురప్రతాపానలప్రతప్త దేవసేవితః, ప్రోల్లంఘిత దశదిశాతటః, పరివర్తమాన నక్షత్ర నికురంబ వ్యాజ ఫేనకబళ శ్చంచల తేజ స్తరంగ తాడనోన్మూలిత శత్రుద్రుమషండ పతన భయంకర మార్గ స్సౌదర్శనరోచిరోఘః భవతాం దురితాభిధానం దావదహనం నిర్వాపయత్విత్యర్థః॥

**భ్రామ్యంతీ సంశ్రితానాం భ్రమశమనకరీ ఛ్చన్న సూర్యప్రకాశా**
**సూర్యాలోకానురూపా రిపుహృదయ తమస్కారిణీ ని స్తమస్కా**
**ధారాసంపాతినీ చ ప్రకటితదహనా దీప్తి రస్త్రేశితు ర్వః**
**చిత్రా భద్రాయ విద్రావిత విమతజనాజాయతా మాయతాయ॥ 18.**

**టీకా :-**

| | | |
|---|---|---|
| **భ్రామ్యంతీ** | = | భ్రమకలిగినదైనను (తానుగుండ్రముగా తిరుగుచున్నదైనను), |
| **సంశ్రితానాం** | = | ఆశ్రితులయొక్క |
| **భ్రమశమనకరీ** | = | భ్రాంతిని పోగొట్టుచున్నట్టియు, స్వయముగా |

భ్రమగలిగిన సుదర్శనరాజము ఆశ్రితభ్రమను పోగొట్టుట యెట్లని విరోధము. భ్రమయనగా తిరుగుట- భ్రాంతి అను అర్థ ద్వయమువలన విరోధ పరిహారము. అనగా సుదర్శనరాజము బయలుదేరు నపుడు గుండ్రముగా తిరుగు చుండుననియు, తనను ఆశ్రయించినవారికి భ్రాంతినిపోగొట్టి జ్ఞానమును కలుగజేయునది యునని భావము,

**ఛన్న సూర్య ప్రకాశా**

| | | |
|---|---|---|
| **ఛన్న** | = | కప్పబడిన, |
| **సూర్య** | = | సూర్యునియొక్క |
| **ప్రకాశా** | = | కాంతిగలదియు, సుదర్శనకాంతిచే సూర్యకాంతి తిరస్కరింప బడుచుండెనని భావము. |

**సూర్యాలోకానురూపా!**

| | | |
|---|---|---|
| **సూరి** | = | విద్వాంసుల యొక్క, |
| **ఆలోకన** | = | చూడడమందు, |
| **అనురూపా** | = | తగినట్టియు,సూర్యకాంతిని తిరస్కరించుకాంతి గల సుదర్శన రాజమును సూరిజనము చూచుట విరోధము. ఆశ్రితులవిషయమై సౌమ్యమైనదని విరోధ పరిహారము, |

**రిపుహృదయతమస్కారిణీ**

| | | |
|---|---|---|
| **రిపు** | = | శత్రువులయొక్క, |
| **హృదయ** | = | మనస్సునందు |
| **తమః** | = | మోహమును, |
| **కారిణీ** | = | చేయు చున్నట్టియు |
| **నిస్తమస్కా** | = | జ్యోతి స్వరూపమైనట్టియు, తమస్సును గలుగజేయునది నిస్తమస్కమనుట విరోధము. తమమనగా మోహము. నిస్తమమనగా |

జ్యోతిస్వరూపము అను అర్థములవలన పరిహారము. అనాశ్రితులకు అజ్ఞానమును కలిగించునదియును, తానుజ్యోతిస్వరూపమైన దియు అనిభావము.

ధారాసంపాతినీ = వర్షమునుగురియు నట్టిదియు,

ప్రకటితదహనా = ప్రదర్శింపబడినఅగ్నిగలిగినట్టియు, వర్షమును గురియునదియగ్నిగలిగియుండుట విరోధము.

ధారా = అంచులచేతను,

సంపాతినీ = (శత్రువులపై) బడునట్టిదియు,

విద్రావిత విమతజనా

విద్రావిత = పరుగెత్తునట్లు చేయబడిన,

విమతజనా = శత్రుజనముగలిగి నట్టి,శత్రుజనము సుదర్శన ధాటికి ఆగలేక పలాయితులగు చుండిరని భావము.

అస్త్రేశితుః = సుదర్శనరాజముయొక్క

చిత్రా = ఆశ్చర్యకరమైన,

దీప్తిః = కాంతి,

వః = మీ యొక్క

ఆయతాయ = గొప్పదైన,

భద్రాయ = మంగళముకొఱకు,

జాయతాం = అగుగాక.

**తాత్పర్యము :-**

చక్రరాజముయొక్క కాంతి గుండ్రముగా తిరుగుచున్నది. ఆశ్రితులభ్రాంతిని పోగొట్టుచున్నది. సూర్యకాంతిని మించిన కాంతిని గలిగియున్నది. సూరిజనులకు జ్ఞానమును కలుగజేయుచున్నది. శత్రువులకు అజ్ఞానమును కలుగజేయుచున్నది. జ్యోతిస్వరూపమై ప్రకాశించుచున్నది. చక్రధారలచే శత్రుసమూహమును జెండాడుచున్నది. అగ్ని స్వరూపమైనది. శత్రువులను పారద్రోలుశక్తి గలది. ఇట్టి చక్రరాజముయొక్క కాంతి మీకు సర్వ శుభములను ప్రసాదించుగాక!.

వ్యాఖ్యానము:-

భ్రామ్యంతీ-స్వయంభ్రమణాని కుర్వతీ। సంశ్రితానా- మాశ్రితానాం। భ్రమశమన కరీ। భ్రమో-భ్రాంతి స్తస్య శమనం- నిరసనం। తత్కరోతీతి భ్రమశమనకరీ। స్వయం భ్రాంతాప్యాశ్రితభ్రాంతం నివారయంతీ। ఛన్నఆఛ్ఛాదిత। స్సూర్యప్రకాశఃప్రభాకర ప్రఛ్ఛాయయా। సా సూర్యా లోకానురూపా సూరిజన ప్రకాశదర్శనయో రనురూపా। "ఆలోకో దర్శనే ద్యోతా విత్యమరః"। సూర్య ప్రకాశే శత్రుభూతాపి సూర్య ప్రకాశబంధుః। రిపుహృదయ తమస్కారిణీ, రిపూణాం-శత్రూణాం।హృదయం- చిత్తం। తస్య తమో వై ముహ్యం తత్కరోతీతి రిపుహృదయ తమస్కారిణీ నిస్తమస్కా స్వయం జ్యోతిరూపా। రిపుహృదయ తమోజనన్యపి స్వయ మవిద్యమాన తమోవేశా। ధారా సంపాతినీ, ధారయా - కోట్యా। సంపతితుం శీల మస్యాస్తీతి ధారాసంపాతినీ। ప్రకటిత దహనా -ప్రసిద్ధవహ్నిః । ఆసారవత్యపి ప్రకటితపావకా। విద్రావిత విమతజనా, విద్రావితాః పలాయితా। విమతజనా యయా సా। ప్రధావిత ప్రత్యర్థి పరంపరేత్యర్థః। అస్త్రేశితు-స్సుదర్శన రాజస్య। చిత్రా -అద్భుతా। దీప్తిః - ప్రభా। ఆయతాయ-దీర్ఘాయ నిర్ముద్రాయ। భద్రాయ - మంగళాయ। జాయతాం ప్రాదుర్భవతు।

ఆవర్తవతీ సంశ్రితజన భ్రాంతి శాంతికరీ, తిరస్కృత భాస్కర ప్రకాశా సూరిజన ప్రకాశ దాయినీ, రిపువైముహ్యకరీ, జ్యోతిరూపా, ధారాఖండిత శత్రుశిరష్షండా, ప్రకటిత జ్వలనా, ప్రధావిత ప్రత్యర్థికలాపా, చక్రరాజజ్వాలా, నిర్ముద్రాయ భద్రాయ, భూయాదిత్యర్థః॥

నిన్యే వన్యేవ కాశీ దవశిఖి జటిల జ్యోతిషా యేన దాహం
కృత్యా వృత్యా విలిల్యే శలభసులభయా యత్ర చిత్ర ప్రభావే।
రుద్రో ష్యద్రే ర్దుహిత్రాసహ గహనగుహాం యద్భయా దభ్యయాసీత్
దిశ్యా ద్విశ్వార్చితో వ స్సశుభ మనిభృతం శౌరిహేతి ప్రతాపః॥ 19

టీకా :-

దవశిఖిజటిలజ్యోతిషా,

దవశిఖి = దావాగ్నివలె,

జటిల = జడలుగలిగినట్టి, దీర్ఘములై నట్టియని యర్థము.

| | | |
|---|---|---|
| జ్యోతిషా | = | కాంతులుగలిగినట్టి, |
| యేన | = | ఏసుదర్శనరాజసంబంధమైన ప్రతాపము చేత, |
| కాశీ | = | కాశీపట్టణము, |
| వన్యేవ | = | వనసమూహామువలె, |
| దాహం | = | భస్మమగుటను, |
| నీతా | = | పొందించబడినదో, ప్రళయకాలమందును నశించని కాశీపట్టణమును చక్రరాజ ప్రతాపముచే భస్మమగుచున్నదని భావము. |
| చిత్రప్రభావే | = | ఆశ్చర్యకరమైన ప్రభావముగల |
| యత్ర | = | ఏసుదర్శన రాజసంబంధమైన ప్రతాపమందు, |
| కృత్యా | = | కృత్యయనెడి ఒకానొక దేవత, |
| శలభ సులభయా | = | మిడుతలకుసులభమైనట్టి, |
| వృత్యా | = | వ్యాపారముచేత, |
| విలిల్యే | = | ఆణగిపోయెనో, మిడుతలు అగ్నిలో బడి నశించినట్లు కృత్యకూడ నశించెననిభావము. |
| రుద్రఃఅపి | = | సకలలోక భయంకరుండగు శంకరుడును, |
| అద్రేః | = | హిమవత్పర్వతముయొక్క, |
| దుహిత్రాసహ | = | కుమార్తెయగు పార్వతితో గూడ, |
| యద్భయాత్ | = | ఏసుదర్శనరాజ ప్రతాపసంబంధమైన భయము వలన, |
| గహనగుహాం | = | దుర్లభమైన పర్వతగుహను, |
| అభ్యయాసీత్ | = | పొందెనో, |
| విశ్వార్చితః | = | జగత్పూజిత మగు, |
| సః | = | ఆ, |
| శౌరిహేతి ప్రతాపః | = | భగవత్సంబంధమైన సుదర్శనరాజముయొక్క ప్రతాపము, |
| వః | = | మీకు |
| శుభం | = | మంగళమును, |

అనిభృతం = ప్రస్ఫుటమగునట్లు
దిశ్యాత్ = యిచ్చుగాక.

**తాత్పర్యము :-**

దావాగ్ని అరణ్యములను దహించినట్లుగా చక్రరాజ ప్రతాపము దీర్ఘములైన జ్వాలా మాలలచే బ్రకాశించుచు కాశీపట్టణమును తుదముట్టించెను. మిడుత అగ్నిలోపడి మరణించి నట్లు కృత్యయను దేవత సుదర్శనజ్వాలలో పడి నశించెను. ఆజ్వాలలకు భయపడి లోకభయంకరుడగు పరమశివుడుకూడ పార్వతితో పర్వతగుహయందు చేరెను. అట్టి సకల జగత్పూజితమైన సుదర్శనప్రతాపము మీకు శుభములను ఒసంగుగాక!.

**వ్యాఖ్యానము :-**

దవశిఖి జటిల జ్యోతిషా -దవదహనవ జ్జటిలాని। జటావంతి దీర్ఘతరాణీత్యర్థః। జ్యోతీంషి యస్య సః। తేన ప్రతాపేన। కాశీ- వారాణసీ। వన్యేవ- వనసమూహా ఇవ। "పాశాదిభ్యో య"ఇతి సమూహార్థే యత్ప్రత్యయః దాహం - భస్మతాం। నిన్యే -నీతా। చిత్రప్రభావే, చిత్రః - ఆశ్చర్యః। ప్రభావో మహత్వం । యస్య ప్రతాపస్య తస్మిన్ యత్ర యస్మిన్ ప్రతాపే। కృత్యా - కాచనదేవతా। "కృత్యా క్రియాదేవతయో రిత్యమరః" శలభసులభయా। శలభై ర్లబ్ధుం శక్యయా। వృత్త్యా -వర్తనేన। విలిల్యే -విలీనాభవత్। కృత్యా సుదర్శనజ్వాలాయాం శలభన్యాయేన విలీనా బభూవేత్యర్థః। రుద్ర స్సకలలోక భయంకర శ్శంకరోఽపి। అద్రే ర్దుహిత్రాసహ - తుహినగిరి కన్యయాసార్థం। యద్భయాత్-యస్మాత్సుదర్శనసంజాతాద్భయాత్ । గహనగహం - దురభిభవ గహ్వరం। అభ్యయాసీత్-అగమత్ । విశ్వార్చిత -స్సకలజగత్పూజిత స్సతాదృశః శౌరిహేతిప్రతాపః -శ్రీరంగనాయక కరకిసలయాలంకార విచక్షణః। చక్ర విక్రమః। వః-యుష్మాకం। శుభం -కళ్యాణమనిభృతం-ప్రస్ఫుటం యథాభవతి తథా। దిశ్యా-ద్దద్యాత్। అథవా అనిభృతపదం శుభపద విశేషణత్వేన వా యోజ్యం॥

దవదహనశిఖావత్ దీర్ఘతర జ్వాలావళీ విరాజిత చక్రరాజ ప్రచండతాపః కానన రామణీయక మివ కాశీపురీం దహనం కృత్వా, కృత్యాం శలభన్యాయేన దగ్ధ్వా, భయవిహ్వలం శివం తుహినగిరికన్యయాసహ గుహాం ప్రాపయ్య బ్రహ్మాదిదేవతారాధితస్సన్ భవతా మనిభృతం శుభం ప్రదద్యాదిత్యర్థః॥

ఉద్యన్బింబా దుదారాన్ నయనహిమజలం మార్జయన్ నిర్జరీణాం
అజ్ఞానధ్వాంత మూర్ఛాకరజని రజనీ భంజన వ్యంజితాధ్వా ।
న్యక్కుర్వాణో గ్రహాణాం స్ఫురణ మపహర న్నర్చిషః పావకీయాః
చక్రేశార్కప్రకాశో దిశతు దశదిశో వ్యశ్నువానం యశో వః॥ 20

**ఈశ్లోకమున "చక్రేశార్కప్రకాశః" అని సుదర్శనమందు అర్కత్వమును ఆరోపించుటచేత, సుదర్శనకాంతిపరముగా ఒకయర్థమును, సూర్యకాంతి పరముగా వేరొకయర్థమును నెరుంగునది.**

*టీకా :-*

| | | |
|---|---|---|
| ఉదారాత్ | = | గొప్పదైన, |
| బింబాత్ | = | బింబమువలన, |
| ఉద్యన్ | = | బయలుదేరినట్టియు, |
| నిర్జరీణాం | = | దేవతాస్త్రీలయొక్క |
| నయనహిమజలం | = | నేత్రములయందలి మంచునీటిని, |
| మార్జయన్ | = | తుడిచివేయునట్టియు, సుదర్శనకాంతి దేవతాస్త్రీలకు దుఃఖమునుపోగొట్టి ఆనందమును కలిగించుచున్నదనియు, సూర్యకాన్తిపక్షమున సూర్యకాంతి విరోధియగు తుహినజలమును అపహరించి పద్మషండమును ప్రకాశవంతముగా చేయుచున్నదనియు భావము. |

అజ్ఞాన.... వ్యంజితాధ్వా

| | | |
|---|---|---|
| అజ్ఞాన | = | తెలివిలేమిచేతను, |
| ధ్వాంత | = | చీకటిచేతను,(నైన) |
| మూర్ఛా | = | మోహమునకు, |
| కర | = | కారణమనెడి, |
| జని | = | పుట్టుకయనెడి, |
| రజనీ | = | రాత్రిని, |
| భంజన | = | నశింపజేయుటచేత, |
| వ్యంజిత | = | ప్రకటింపజేయబడిన, |

| | | |
|---|---|---|
| **అధ్వా** | = | మార్గముగలిగినట్టియు, సుదర్శనకాంతి అజ్ఞానమునకు హేతుభూతమైన జ్ఞానహీనతను పోగొట్టి సరియగు త్రోవను జూపుచుండె ననియు, సూర్యకాంతి రాత్రికి హేతుభూతమగు చీకటినిపోగొట్టి మార్గమును దృష్టిగోచర మగు నట్లు చేయుచుండెననియు భావము. |
| **పావకీయాః** | = | అగ్నిసంబంధమైన, |
| **అర్చిషః** | = | కాంతులను, |
| **అపహరన్** | = | హరించుచున్నవియు (నగు) |
| **చక్రేశార్కప్రకాశః** | = | సుదర్శనమనెడి సూర్యునియొక్కకాంతి, |
| **వః** | = | మీకు, |
| **దశదిశో వ్యశ్నువానం** | = | పదిదిక్కుల ఆవరించినట్టి, |
| **యశః** | = | కీర్తిని, |
| **దిశతు** | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

సూర్యుడు మంచును హరించి పద్మములకు వికాసమును కలుగజేయునట్లు సుదర్శనమూర్తి దేవతాస్త్రీల దు:ఖమును పోగొట్టి ఆనందమును కలిగించుచున్నాడు. చీకటిని పోగొట్టి వెలుతురును ఇచ్చునట్లు అజ్ఞానమును నశింపజేసి జ్ఞానమును ప్రసాదించుచున్నాడు. తేజఃపదార్థములుగా చెప్పబడుగ్రహములయొక్కయు, అగ్నిమొదలగువారియొక్క కాంతిని అణచివేయుచున్నాడు. ఇట్టి సుదర్శనుడనే సూర్యునియొక్క కాంతి మీకు సర్వలోకవ్యాప్తమగు మహాకీర్తిని ఒసంగుగాక!.

**వ్యాఖ్యానము :-**

ఉదారా- దత్యంతవిశాలాత్। బింబాత్-మండలాత్। ఉద్యన్ -ప్రాదుర్భవన్। నిర్జరీణా మమర సుందరీణాం। నయనహిమజలం - పద్మ పంక్తిప్రాంతవ్యాప్త తుహిన సలిలం। మార్జయన్ నిష్కాసయన్।తుహినగిరి పరిసరవిచర దమరయువతీనికర నయనకమల విలసన మపహరత్ హిమం మార్జయన్నిత్యర్థః। అజ్ఞానధ్వాంతమూర్ఛాకరజని రజనీభంజన వ్యంజితాధ్వా - అజ్ఞానంచ ధ్వాంతంచ అజ్ఞాన ధ్వాంతే। తాభ్యాం జాతా మూర్ఛా వైముహ్యాం।

తస్యాః కరో జనకః। సచాసౌ జని ర్జన్మచ సైవ రాత్రిః। తస్యాః భంజనం నాశనం।తేన వ్యంజితో వ్యక్తీకృతః।అధ్వామార్గో యేన సః। అజ్ఞానజని భంజనేన సూర్యా దతిశయో విహితః। సూర్యప్రకాశశ్చ తిమిరపటలా ద్వైముహ్యకృత్ రజనీలుంఠన ప్రకాశితమార్గః। గ్రహాణాం- నక్షత్రాణాం। స్ఫురణ - ముత్తేజనం। న్యక్కుర్వాణః - నిరాకుర్వన్। ఆచ్ఛాదయన్నిత్యర్థః। పావకీయా -అనలసంబంధినః అర్చిషః-ప్రభాః అపహరన్-ముష్ణన్। చక్రేశార్కప్రకాశః - చక్రేశ ఏవార్కః తస్య ప్రకాశః । చక్రేశార్కప్రకాశయో స్సామ్యం కథితం। వః దశదిశో వ్యశ్నువానం -దశదిశావరణభూతం యశః। ప్రదిశతు।

సుమన స్సీమంతినీ పక్ష్మలపంక్తిన్యంచనకర తుహిన జలనిరసనపటు రజ్ఞాన తిమిరపటల జనిత విచిత్ర తారక రజనీభంజన మార్గః, గ్రహనక్షత్ర తారకానలప్రకాశ ప్రతారణ నిపుణ శ్చక్రార్క ప్రకాశ స్సకలదిశాచ్ఛాదకం యశ స్సంపాదయ త్విత్యర్థః॥

**వర్గస్య స్వర్గధామ్నా మపి దనుజనుషాం విగ్రహం నిగ్రహీతుం**
**దాతుం సద్యో బలానాం శ్రియ మతిశయినీం పత్రభంగానువృత్త్యా।**
**యోక్తుం దేదీప్యతే యా యుగపదపి పురో భూతిమయ్యా ప్రకృత్యా**
**సా వో నుద్యా దవిద్యాం ద్యుతిరమృతరసస్యందినీ స్యాందనాంగీ॥ 21.**

**ఈ శ్లోకమందు మొదటియర్థమును దేవతాపరముగా,రెండవది రాక్షస పరముగాను గ్రహించునది.**

*టీకా :-*

| | | |
|---|---|---|
| స్వర్గధామ్నాం | = | దేవతలయొక్క, |
| వర్గస్యాపి | = | సమూహముయొక్కయు, |
| దనుజనుషాం | = | రాక్షసులయొక్క, |
| వర్గస్యాపి | = | సమూహముయొక్కయు, |
| విగ్రహం | = | విరోధమును (శరీరమును), |
| నిగ్రహీతుం | = | నశింపచేయుటకును, సుదర్శనతేజము దేవతలను కాపాడుచున్నదనియు, రాక్షసులను నశింపజేయుచున్నదనియు భావము. |

సద్యః = వెంటనే,
అబలానాం = (దేవతా) స్త్రీలకు,
బలానాం = (రాక్షస) సైన్యములకు,
పత్రభంగానువృత్యా= మకరికాది పత్రములనురచించుటచేతను (వాహనములనునశింపజేయుటచేతను)
అతిశయినీం = అధికమైన,
శ్రియః = సంపత్తును,
దాతుం = ఇచ్చుటకొఱకు, (నశింపజేయుటకు) సుదర్శన తేజముదేవతలయొక్క సంపత్తును వృద్ధిచేయు చున్నదియు, రాక్షసులయొక్కసంపత్తును నశింపజేయుచున్నదనియుభావము.
పురః = (దేవతల యొక్క) పట్టణములను, (రాక్షసుల పట్టణములను)
భూతిమయ్యా = ఐశ్వర్యవంతము లగుటచేతను (భస్మవంతము లగుటచేతను),
ప్రకృత్యా = స్వభావము చేతను,
యుగపదపి = ఒక్కపర్యాయమే,
యోక్తుం = కూర్చుటకొఱకు,
యా = ఏ,
స్యాందనాంగీ = సుదర్శనసంబంధమైన,
అమృతరస స్యందినీ = అమృతరసమునుస్రవింపజేసెడు,
ద్యుతిః = కాంతి,
దేదీప్యతే = మిక్కిలి ప్రకాశించు చున్నదో,
సా = ఆకాంతి,
వః = మీయొక్క
అవిద్యాం = అజ్ఞానమును,
నుద్యాత్ = పోగొట్టుగాక.

**తాత్పర్యము :-**

సుదర్శన సంబంధమైన కాంతి దేవతా విరోధులను నశింపజేయును. రాక్షసులను అంత మొందించును. దేవతాస్త్రీల కుచకుంభములను మకరికాది పత్రములచే ప్రకాశింపజేయును. రాక్షసుల వాహనాదికములను చూర్ణము గావించును. దేవతాపురములను ప్రకాశింప జేయును. రాక్షస నగరములను తుదముట్టించును. ఇట్టి సుదర్శనకాంతి తనను ఆశ్రయించిన వారి అజ్ఞానమును పోగొట్టుగాక!.

**వ్యాఖ్యానము :-**

స్వర్గధామ్నాం, స్వర్గఏవ ధామ స్థానం యేషాం తేషాం। వర్గస్య-సమూహస్య। దనుజనుషాం-దానవానాం। వర్గస్యాపి। విగ్రహం- విరోధం శరీరం చ। నిగ్రహీతుం-నిరాకర్తుం। శమయితుమిత్యర్థః। వినాశయితుం-ప్రాణైర్వియోజయితు మిత్యర్థః। దానవ వర్గస్య బలానాం- సైన్యానాం। పత్రభంగానువృత్త్యా, పత్రాణాం-వాహనానాం। "పత్రంవాహనపక్షయో"రిత్యమరః గజాశ్వరథపదాతీనామిత్యర్థః। భంగో-వినాశః। తస్యానువృత్త్యా అతిశయినీ మతిశయవతీం మహ త్తరామితి యావత్। శ్రియం-సంపదం। దాతుం-ఖండయితుం। వినాశయితుమిత్యర్థః। దోవఖండన ఇతిధాతోః తుమున్। సద్యః-తదానీం। దేవవర్గస్య అబలానాం-రమణీనాం। పత్రభంగానువృత్త్యా-మకరికాపత్రావళీ విరచనానుసృత్యా। అతిశయినీం శ్రియం-శోభాం। దాతుం-ప్రదాతుం అత్ర దాణ్-దానఇతి ధాతోః తుమున్। దానవవర్గస్య పురః-పట్టణాని శరీరాణి। దాతుం- భూతిమయ్యా భసిత ప్రచురయా ప్రకృత్యా శరీరేణ స్వభావేన వా। యుగపద్యోక్తుం యోజయితుం। దేవవర్గస్య పురః -పట్టణాని। భూతిమయ్యా- ఐశ్వర్య ప్రచురయా। ప్రకృత్యా- స్వభావేన యోక్తుంచ యాచక్రద్యుతిః దేదీప్యతే।అత్యర్థం ప్రకాశతే।అమృతరస స్యందినీ-నిరతిశయానందరూపం మోక్షసుధారసం। దుహానా సా-తాదృశా। స్యాందనాంగీ- స్యందనాంగ సంబంధినీ। ద్యుతి - ర్దీప్తిః। జ్వాలా। వః అవిద్యా - మజ్ఞానం। నుద్యాత్ నిష్కాసయతు॥

దానవశరీరవిపాటనాయ నిర్జరవిరోధప్రశమనాయచ,రాక్షసచమూస్థిత గజాశ్వరథపదాతి ప్రచూర్ణ కరణేన నిరతిశయసంపత్ ప్రమార్జనాయ,

నిర్జరరమణీకుచకుంభాలంకారభూత పత్రవల్లీ విరచనానువృత్యా మహత్తరశోభాసంపాదనాయచ, రాక్షసపురీం భస్మతాం ప్రాపయితుం అమర నగరాణి నిరతిశయశ్రియా యోజయితుంచ పౌనఃపున్యేన ప్రకాశమానా మహత్తరానంద సుధారసస్యందినీ స్యందనాంగసంబంధినీ ప్రభా భవదవిద్యాం అపనుద్యా దిత్యర్థః.

**దాహం దాహం సపత్నా న్సమరభువి లసద్భస్మనా వర్త్మనా యాన్**
**క్రవ్యాదప్రేతభూతా ద్యభిలషితపుషా ప్రీతకాపాలికేన।**
**కంకాళై ః కాలధౌతం గిరిమివ కురుతే యస్స్వకీర్తే ర్విహర్తుం**
**ఘృష్టి స్సాంద్రృష్టికం వ స్సకల ముపనయ త్వాయుధాగ్రేసరస్య॥ 22.**

**టీకా :-**

**సమరభువి** = యుద్ధభూమియందు,
**సపత్నాన్** = శత్రువులను,
**దాహందాహం** = సంపూర్ణముగానశింపజేసి,
**లసద్భస్మనా** = ప్రకాశమానమైన బూడిద గలిగినట్టియు,
**క్రవ్యాద.... పుషా।**
**క్రవ్యాద** = మాంసాహారజంతువులయొక్కయు,
**ప్రేతభూతాది** = పిశాచములు మొదలగు వానియొక్కయు,
**అభిలషిత** = కోరికలను,
**పుషా** = పోషించునట్టి,
**ప్రీతకాపాలికేన** = సంతోష పెట్టబడిన కాపాలికులు గలిగినట్టి,
**వర్త్మనా** = మార్గముచేతను,
**యాన్** = వెళ్లుచున్నట్టియు,
**యః** = ఏ
**ఆయుధాగ్రేసరస్య** = సుదర్శనాయుధముయొక్క
**ఘృష్టిః** = జ్వాల
**స్వకీర్తేః** = తన యశస్సు యొక్క
**విహర్తుం** = విహారము కొఱకు,

| | | |
|---|---|---|
| కంకాళైః | = | అస్థివిశేషములచేతను, |
| కాలధౌతం | = | వెండి సంబంధమైన, |
| గిరిమివ | = | పర్వతమునువలె, కైలాసపర్వతమువలెనని యర్థము. |
| కురుతే | = | చేయుచున్నదో |
| సః | = | అట్టిసుదర్శనజ్వాల, |
| వః | = | మీకు, |
| సకలం | = | సంపూర్ణమైన |
| సాంద్రుష్టికం | = | తత్క్షణఫలములను, |
| ఉపనయతు | = | పొందించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనజ్వాల యుద్ధమున శత్రువులను సంహరింపగా వారి బూడిద సుదర్శనమూర్తి శరీరమందంతట అలముకొనెను. పక్షులకు పిశాచములకు మాంసమునందు ఆశమెండుగా నుండును. ఆరాక్షసుల మాంసముచే వానికోరికలు తీరుచుండెను. భూతప్రేతాదులను మాంసాదులచే సంతోషపెట్టు కాపాలికులును సంతోషించుచుండిరి. ఆరాక్షసుల తెల్లని కంకాళములు అనగా ఎముకలప్రోగు కైలాసపర్వతమువలె ఉన్నతముగా నుండెను. ఆ పర్వతముపై సుదర్శనమూర్తియొక్క కీర్తి విహరించుచుండెను. ఇట్టి వైభవముగల సుదర్శనజ్వాల మీకు సంపూర్ణమైన ఫలములను వెంటనే ప్రసాదించుగాక!.

**వ్యాఖ్యానము :-**

సమరభువి-సంగరధరిత్ర్యాం।సపత్నాన్। దాహందాహం-దగ్ధ్వాదగ్ధ్వా। లసద్భస్మనా -కణశో విసర ద్భస్మ-భసితం యత్ర తత్ తేన। క్రవ్యాదప్రేత భూతాద్యభిలషిత పుషా। క్రవ్యాదః ప్రేతభూతానిచ తాని ఆదిర్యేషాం తేషాం। అభిలషితాని-వాంఛితాని।తాని పుష్ణాతీతి పుట్ తేన పుషా। ప్రీతకాపాలికేన, ప్రీతాః-సంతుష్టాః ।కాపాలికాః-యత్ర తేన।వర్త్మనా-మార్గేణ। యాన్ గచ్ఛన్। యో ఘృష్టిః-ఘృణిః। స్వకీర్తేః-స్వస్య యశసః।విహర్తుం। స్వకీర్తి సంచారాయ। కంకాళైః - అస్థివిశేషైః। "స్యాచ్ఛరీరాస్థి కంకాల" ఇత్యమరః। కాలధౌతం- కలధౌతేన రజతేన కృతః కాల ధౌతః।తం-గిరిం-పర్వతమివ। కురుతే। కాలకూటంగిరిమితి వా పాఠః। ఆయుధాగ్రేసరస్య సాఘృష్టిః-జ్వాలా।వః।

సకలం సాంధృష్టికం-సద్యస్కాలీనం ఫలం। "సాంధృష్టికం ఫలం సద్య" ఇత్యమరః। ఉపనయతు-ప్రాపయతు॥

రణాంగణే రాక్షసవీరాన్ దగ్ధ్వా తచ్ఛరీర భస్మచ్ఛాదితేన భూతప్రేతపిశాచాద్యభిలషిత పూరణపటునా రుధిరమాంసాస్వాదనపర కాపాలికబృందసంకులేన మార్గేణ గచ్ఛన్, కంకాలాస్థీని స్వకీయ కీర్తికామినీ విహారార్థం రజతగిరితాం నయన్, సుదర్శన కిరణసంఘః వ స్సాంధృష్టికం ఫలం ప్రాపయత్విత్యర్థః

**దగ్ధానాం దానవానాం సభసిత నిచయై రస్థిభి స్సర్వశుభ్రాం**
**పృథ్వీం కృత్వా ఽ పి భూయో నవరుధిరఝరీ కౌతుకం కౌణపేభ్యః।**
**కుర్వాణం బాష్పపూరైః కుచతట ఘుసృణ క్షాళనై స్తద్వధూనాం**
**పాపం పాపచ్యమానం శమయతు భవతామస్త్రరాజస్య తేజః॥ 23.**

*టీకా :-*

**దగ్ధానాం** = తగులబెట్టబడిన,
**దానవానాం** = రాక్షసులయొక్క,
**సభసితనిచయైః** = బూడిద రాసులతో గూడుకొనిన,
**అస్థిభిః** = ఎముకల చేత,
**పృథ్వీం** = భూమిని,
**సర్వశుభ్రాం** = అంతటను తెల్లనైనదానినిగా,
**కృత్వా ఽ పి** = చేసియు, రాక్షససంబంధమైన బూడిదచేతను, ఎముకలచేతను భూమినంతనుతెల్లగాచేసెను -అనుటచే సుదర్శన తేజమువలన రాక్షసులు వేనవేలు నశించిరని భావము.
**భూయః** = తిరిగి,
**తద్వధూనాం** = ఆ రాక్షసస్త్రీలయొక్క
**కుచతట ఘుసృణ క్షాళనైః**
**కుచతట** = స్తనమండలమందలి,
**ఘుసృణ** = కుంకుమను
**క్షాళనైః** = కడుగుచున్నట్టి

బాష్పపూరైః = కన్నీటి ప్రవాహములచేతను
కోణపేభ్యః = పిశాచములకొఱకు,
నవరుధిరఝరీ కౌతుకం
నవ = నూతనమైనట్టి,
రుధిర = రక్తముయొక్క,
ఝరీ = ప్రవాహమనెడి
కౌతుకం = సంతోషమును,
కుర్వాణం = చేయుచున్నట్టియు, రాక్షసవనితలు చనిపోయిన తమభర్తలనుగూర్చి పెద్దగా విలపించుచుండి రనియు, కన్నీటిధారలతో గలిసిన కుంకుమ క్రొత్త నెత్తురువలె ప్రకాశించు చుండెననియు, దానినిచూచిన పిశాచములుఅత్యానందభరితము లగుచుండెననియు భావము.
అస్త్రరాజస్య = చక్రరాజముయొక్క,
తేజః = తేజస్సు,
భవతాం = మీయొక్క
పాపచ్యమానం = సంపూర్ణముగా ఫలించిన.
పాపం = దురితమును,
శమయతు = నశింపజేయుగాక.

తాత్పర్యము :-

సుదర్శనతేజము రాక్షసులను అనేకులను సంహరించుటచే, వారి భస్మమును ఎముకలును భూమియందుబడి, భూమి అంతయు తెల్లగానుండెను. రాక్షసవనితలు చనిపోయిన తమ భర్తలనుగూర్చి పెద్దగా విలపించుచుండిరి. ఆకన్నీటిధారలతో వారి స్తనమండల మునందలి కుంకుమ కరగి క్రొత్త నెత్తురువలె ప్రకాశించు చుండెను. దానిని చూచిన పిశాచములు మిక్కిలి ఆనందించుచుండెను. ఇట్టి సామర్థ్యముగల సుదర్శనతేజము పండినమీపాపములను నశింపజేయుగాక.

వ్యాఖ్యానము :-

దగ్ధానాం-దాహం ప్రాపితానాం। భస్మీభూతానామిత్యర్థః। దానవానాం-దను జనుషాం। సభసిత నిచయైః-భస్మసమూహ సహితైః। అస్థిభిః- శల్యైః కరణభూతైః। పృథ్వీం-అతి విస్తృతాం। వసుంధరాం। సర్వశుభ్రాం-సర్వత్రధవళాం। కృత్వా-విధాయాపి భూయః-పునరపి తద్వధూనాం -దానవసుందరీణాం। కుచతట ఘుసృణ క్షాళనైః- కుచకుంభేష్వనులిప్తమాన ఘుసృణస్య- కుంకుమస్య క్షాళనం యేషాం తైః। ప్రక్షాళిత కుచకుంభ విసృస్త కుంకుమద్రవై రిత్యర్థః। బాష్పపూరైః -అశ్రుప్రవాహైః। కుచతట ఘుసృణ క్షాళనం బాష్పపూరాణాం నవరుధిరఝురీ సామ్యోహేతుః।కోణపేభ్యః,కుణపాన్ శవాన్ భుజంతీతి కోణపాః। పిశాచాదయః। తేభ్యః నవరుధిరఝురీకౌతుకం నూతనరక్త ప్రవాహకౌతూహలం। ప్రత్యగ్ర జపాప్రసూన ప్రభాపటలశోభ శోణిత ప్రవాహప్రియ మిత్యర్థః। కుర్వాణం-విదధత్। అస్త్రరాజస్యతేజః। భవతాం పాపచ్యమానం-పరితఃపక్వం। పాపం-దురితం। శమయతు॥

దగ్ధదానవ సమూహస్య భస్మమయాస్థిభి రాచ్ఛాద్య పృథివీం ధవళతాం లంభయతే। తదీయ రమణీస్తనన్యస్త కుంకుమపంక క్షాళన రంజితాశ్రు ప్రవాహైః పిశాచవర్గాయ నవరుధిర ధారాప్రతీతం కుర్వాణం చాక్రంతేజ స్తావకం పాప మపనుదత్విత్యర్థః॥

**మాగా న్మోషం లలాటానల ఇతి మదనద్వేషిణా ధ్యాయతేవ**
**స్రష్టా ప్రోన్నిద్ర వాసాంబుజ దళపటల ప్లోష ముత్పశ్యతేవ।**
**వజ్రాగ్ని ర్మాస్మ నాశం వ్రజదితి చకితేనేవ శక్రేణ బద్ధైః**
**స్తోత్రై రస్త్రేశ్వరస్య ద్యుతు దురితశతం ద్యోతమానా ద్యుతిర్వః॥ 24**

*టీకా :-*

| | | |
|---|---|---|
| **లలాటానలః** | = | నొసటనుండెడి కంటియందలిఅగ్ని, |
| **మోషం** | = | అపహరింపబడుటను, |
| **మాగాత్** | = | పొందబడకయుండుగాక, |
| **ఇతి** | = | అని |
| **ధ్యాయతేవ** | = | ధ్యానముచేయు చున్న వాడువలెనున్నట్టి, |

| | | |
|---|---|---|
| మదనద్వేషిణా | = | శివునిచేతను, సుదర్శనజ్వాల తననేత్రాగ్నిని నశింపజేయు నేమోయని శివుడు శంకించు చుండెనని భావము. |

ప్రోన్నిద్ర........ప్లోషం

| | | |
|---|---|---|
| ప్రోన్నిద్ర | = | మిక్కిలి వికసించినట్టి, |
| వాసాంబుజ | = | నివాసపద్మముయొక్క, |
| దళ | = | రేకులయొక్క, |
| పటల | = | సమూహము యొక్క, |
| ప్లోషం | = | దాహమును, |
| ఉత్పశ్యతేవ | = | విచారించుచున్నవాడువలె నున్నట్టి, |
| స్రష్ట్రా | = | బ్రహ్మ చేతను, సుదర్శనజ్వాల తననివాసమగు పద్మమును నశింపజేయునేమోయని బ్రహ్మ శంకించు చుండెనని భావము. |
| వజ్రాగ్నిః | = | వజ్రాయుధముయొక్కఅగ్ని, |
| నాశం | = | నాశమును, |
| మాస్మ వ్రజత్ | = | పొందకుండుగాక. |
| ఇతి | = | అని |
| చకితేనేవ | = | భయపడుచున్నవాడువలెనున్నట్టి, |
| శక్రేణ | = | దేవేంద్రునిచేతను, సుదర్శనజ్వాలతన వజ్రాయుధముయొక్క ప్రతాపమును నశింపజేయు నేమోయని దేవేంద్రుడు శంకించుచుండెనని భావము. |
| బద్ధైః | = | కూర్చబడిన, |
| స్తోత్రైః | = | స్తోత్రముల చేతను, |
| ద్యోతమానా | = | ప్రకాశింపజేయబడిన, |
| అస్త్రేశ్వరస్య | = | సుదర్శనరాజము యొక్క |
| ద్యుతిః | = | కాంతి, |
| వః | = | మీయొక్క |

దురితశతం = పాపసమూహమును,
ద్యతు = నశింప జేయుగాక!.

**తాత్పర్యము :-**

సుదర్శనజ్వాలనుజూచి, తన నేత్రాగ్నికి భంగముగలుగునేమోయని శివుడును, తన నివాసమగు పద్మమును దహించునేమోయని బ్రహ్మయు, తనవజ్రాయుధముయొక్క ప్రతాపమును నశింప చేయునేమో యని ఇంద్రుడును, స్తుతించుచుండిరి. ఇట్టి స్తోత్రములచే ప్రకాశమానమగు ఆ సుదర్శనజ్వాల ఆశ్రితుల పాపసమూహములను నశింపచేయుగాక.

**జ్వాలావర్ణనము సమాప్తము.**

**వ్యాఖ్యానము :-**

మాగాన్మోష మితి॥ లలాటానలః-లలాట నయన వహ్నిః॥ మోష-మపహృతం। మాగాత్-మాగమదితి। ధ్యాయతా-చింతయతేవ। మదన ద్వేషిణా-శంభునాచ। ప్రోన్నిద్ర వాసాంబుజ దళపటలప్లోషం, ప్రోన్నిద్ర-మతివికసితం। వాసాంబుజం-అవస్థాన పద్మం। తస్య దళాని తేషాం పటలః - సమూహః। తస్య ప్లోషో-దాహః। తం ఉత్పశ్య తేవ। స్రష్టా-విధాత్రా చ ।వజ్రాగ్నిః-కులిశానలః॥ నాశం-సంహారం। మాస్మ॥ వ్రజదితి చకితేనైవ। శక్రేణ- ఇంద్రేణచ। బద్ధైః- నిబంధన గ్రథితరూపైః స్తోత్రైః -స్తుతిభిః। ద్యోతమానా- ప్రకాశమానా। అస్త్రేశ్వరస్య- సుదర్శనపురుషస్య। ద్యుతి -ర్దీప్తిర్వో దురితశతం। ద్యతు - ఖండయతు।

లలాట లోచన వహ్ని ర్వినాశం మాకార్షీ దితి శరణ మధిగత్య రుద్రేణ బహువిధం స్తూయమానా, మదీయ గృహభూత పద్మదళ పటలదాహో మాభూ దిత్యంజలిం బధ్వా బ్రహ్మణా చతుర్ముఖైః ప్రస్తూయమానా, కులిశానల వినాశం మావ్యధాఇతి పురందరేణ సవినయం స్తూయమానా సుదర్శనజ్వాలా భవతాం దురితషండం ప్రధావయత్విత్యర్థః॥

*ఇతి జ్వాలావర్ణనం సమాప్తమ్.*

# అథ నేమివర్ణనం

శస్త్రాస్త్రం శాత్రవాణాం శలభకులమివ జ్వాలయా లేలిహానా
ఘోషైః స్వైః క్షోభయంతీ విఘటిత భగవత్ యోగనిద్రాన్ సముద్రాన్ ।
వ్యాధోరః ప్రౌఢచార త్రుటిత పటురటత్ కీకస క్షుణ్ణదైత్యా
నేమి స్సౌదర్శనీ వః శ్రియ మతిశయినీం దాశతాత్ ఆశతాబ్దమ్ ॥ 25

టీకా :-

శాత్రవాణాం = శత్రుసంబంధమైన,
శస్త్రాస్త్రం = శస్త్రములను అస్త్రములను, శస్త్రములనగా అమంత్రకమునియు, అస్త్రంబులు సమంత్రకంబులనియు అర్థము.
శలభకులమివ = మిడుతల సమూహమువలె,
జ్వాలయా = అంతటనువ్యాపించిన కాంతిచేత, లేలిహానా= ఆస్వాదించుచున్నట్టి, తిరస్కరించుచున్నట్టియని యర్థము.
స్వైః = స్వకీయమైన,
ఘోషైః = ధ్వనులచేత,
విఘటిత. ...నిద్రాన్
విఘటిత = పోగొట్టబడిన
భగవత్ = భగవంతుని యొక్క
యోగనిద్రాన్ = యోగనిద్రగలిగినట్టి,
సముద్రాన్ = సముద్రములను,
క్షోభయంతీ = క్షోభపెట్టు చున్నట్టియు, నిరతిశయానంద పరవశత్వమువలనకలిగిన నిద్రను యోగనిద్ర యందురు. భగవంతునియోగనిద్రను తనధ్వనులచే జెడగొట్టుచున్న సముద్రములను, భగవదపచారము సహించనట్టి సుదర్శననేమి కలుషపెట్టుచుండెననిభావము.

వ్యూఢోర.....దైత్యా

| | | |
|---|---|---|
| **వ్యూఢ** | = | విశాలమైన, |
| **ఉరః** | = | వక్షఃస్థలములయందు, |
| **ప్రౌఢ చార** | = | గొప్పసంచారము చేత, |
| **త్రుటిత** | = | విరుగ గొట్టబడిన,పటు=అధికముగా, |
| **రటత్** | = | ధ్వనిచేయుచున్న, |
| **కీకస** | = | ఎముకలుకలవారుగనుకనే, |
| **క్షుణ్ణ** | = | చూర్ణముగాజేయబడిన, |
| **దైత్యా** | = | రాక్షసులుగలిగినట్టి, |
| **సౌదర్శనీ** | = | సుదర్శనసంబంధమైన, |
| **నేమిః** | = | నేమి, (చక్రముయొక్కచుట్టునుండుప్రదేశమునకు నేమియనిపేరు), |
| **వః** | = | మీకు, |
| **ఆశతాబ్దం** | = | శతాబ్దపర్యంతము. (బ్రహ్మస్వరూప పర్యంతమైన), |
| **అతిశయినీం** | = | అధికమైన, |
| **శ్రియం** | = | సంపత్తును, |
| **దాశతాత్** | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శననేమి శత్రువుల శస్త్రాస్త్రములను తన తేజస్సుచే హరించుచున్నది. భగవంతుని యోగనిద్రను చెడగొట్టుచున్న సముద్రఘోషను తనధ్వనిచే రూపుమాపుచున్నది. రాక్షసుల యొక్కవిశాలములగు వక్షఃస్థలములయందలి ఎముకలు ముక్కలగునట్లుగా దిరుగుచు పిండి చేయుచున్నది. అట్టి సుదర్శననేమి మీకు బ్రహ్మస్వరూపపర్యంతమగు సంపత్తును ఇచ్చుగాక.

**వ్యాఖ్యానము :-**

శస్త్రాస్త్ర మితి॥ శాత్రవాణాం - ప్రత్యర్థినాం । "శత్రు శాత్రవ కంటకా"

ఇతి వైజయంతీ। శస్త్రాస్త్రం-శస్త్రాణ్యమంత్రకాణి।అస్త్రాణి సమంత్రకాని। శస్త్రాస్త్రం। శలభ కులమివ-పతంగ సంఘ మివ। జ్వాలయా। పరితః-పరివృత్య। పరిఘూర్ణమానయా। ప్రభావ పరంపరయా। లేలిహానా- ఆస్వాదయంతీ। తృణీకుర్వతీత్యర్థః। స్వైః ఘోషైః - స్వీయై రారవైః ।విఘటిత భగవద్యోగనిద్రాన్ - భగవత శ్రీరంగనాయకస్య యోగనిద్రాన్ - నిరతిశయానంద సందోహ కందళిత పారవశ్యం। విఘటితా - వియోజితా। భగవద్యోగనిద్రా యైః తాన్। సముద్రాన్। క్షోభయంతీ-ఆవిలయంతీ। భగవదపచారా సహిష్ణుత్వేన ప్రలోభిత ప్రళయ సమయ జలధర ఘోషణ స్వఘోషేణ విమోహ యంతీత్యర్థః। వ్యూఢేషు-విశాలేషు। ఉరస్సు-శత్రుభుజాంతరేషు। ప్రౌఢః। క్రూరతః-చారః-పరి భ్రమణం ప్రాణఘోషణ చతుర సంచారః। తేన తృటితాని అత ఏవ। పటు-స్ఫుటం యథా భవతి తథా। రటంతీ-ధ్వనంతీ। కీకసా న్యస్థీని యేషాం తే। వ్యూఢోరః ప్రౌఢచార తృటిత పటు రటత్కీకసాః। అతఏవ క్షుణ్ణాః-క్షోదం ప్రాపితాః। ధూళీకృతాఇత్యర్థః। దైత్యా యయా సా। అథవా భంజన సంజాత పెటపెటాయమాన శబ్దవత్ కీకసైః। క్షుణ్ణాః। దైత్యా యస్యాస్సా।సౌదర్శనీ-సుదర్శనసంబంధినీ। నేమిః-ప్రధిః। వఃఅతిశయినీం-అతిశయవతీం। మహత్తరాం శ్రియ-మైశ్వర్యం। ఆశతాబ్దం-యావద్బ్రహ్మ స్వరూపం। దాశతాత్-దద్యాత్ । ఆశతాబ్దశబ్దో బ్రహ్మవాచకతయా వార్తిక కారేణోక్తం। నత్యం విజ్ఞానమయానందమనంతం పరమద్భుతం। శతాబ్ద సంజ్ఞికం ధామ హృదిస్ఫురతు మామకే ।అథవా ఆశతాబ్దం-శతసంవత్సర పర్యంతం దాశతాత్-దాశృ దావ ఇతి ధాతో ర్లోడ్రూపం।

ప్రతిభట ప్రయుక్త ప్రహరణ ప్రకరాన్ స్వకీయ జ్వాలావళీ విలాసేన తృణీకృత్య ఘుమఘుమాయమాన ఘోర ఘోషాటోప విఘటిత భగవద్యోగనిద్రాన్ సముద్రాన్ స్వకీయ రౌద్రముద్రయాఽభిమత ముద్రాముద్రితాన్ కృత్వా రక్షోవక్షో విక్షోభ సమర్థ సంచార భంజిత కీకసాన్ దైత్యసమూహాన్ చూర్ణీకృత్య నిరంకుశవృత్యా ప్రకాశమానా సౌదర్శినీ నేమిః భవతా మాబ్రహ్మస్వరూపం నిరతిశయాం శ్రియందిశ్యాదిత్యర్థః॥

ధారాచక్రస్యతారాగణ కపిశ ఘృణి ద్యోతిత ద్యుప్రచారా
పారావారాంబుపూర క్వథన పిశునితోత్తాళ పాతాళయాత్రా।
గోత్రాద్రి స్ఫోటశబ్ద ప్రకటిత వసుధామణ్డలీ చణ్డయానా
పన్థానం వః ప్రదిశ్యాత్ ప్రశమన కుశలా పాప్మనా మాత్మనీనమ్॥ 26

టీకా :-

తారాగణ = నక్షత్రసమూహముయొక్క,
కపిశ = పచ్చనైన,
ఘృణి = కిరణములచేతను,
ద్యోతిత = ప్రకాశింపచేయబడిన,
ద్యుప్రచారా = ఆకాశయానముకలిగినట్టియు, సుదర్శన రాజము ఆకాశ మార్గమునపోవునపుడు ఆకాంతికి నక్షత్రములు పచ్చగా నుండెనని భావము. **"తారాగణకణవితతిద్యోతిత ద్యుప్రచారా"** అనుపాఠమునందు,
తారాగణ = నక్షత్ర సమూహము లనెడి,
కణ = లేశములయొక్క,
వితతి = సమూహముచేతను,
ద్యోతిత = ప్రకాశింపచేయబడిన,
ద్యుప్రచారా = ఆకాశయానము కలిగినట్టియు, సుదర్శన రాజము ఆకాశమార్గమున పోవునపుడు ఆకాంతికినక్షత్రములు లేశములవలె ప్రకాశించు చుండెనని భావము.

పారా....యాత్రా,
పారావార = సముద్రములయొక్క,
అంబుపూర = ఉదకసమూహమును,
క్వథన = ఉడికించుట చేతను,
పిశునిత = సూచింపబడిన,
ఉత్తాళ = అడ్డులేని,

| | | |
|---|---|---|
| పాతాళయాత్రా | = | పాతాళప్రయాణము కలిగినట్టియు, |
| గోత్రాద్రి | = | కులపర్వతములయందలి, |
| స్ఫోటశబ్ద | = | పేలుటవలనకలిగిన ధ్వని చేతను, |
| ప్రకటిత | = | వెల్లడిచేయబడిన, |
| వసుధామండలీ | = | భూమండలమందైన, |
| చండ | = | తీవ్రమైన, |
| యానా | = | గమనము కలిగినట్టియు, |
| పాప్మనాం | = | పాపములయొక్క, |
| ప్రశమన కుశలా | = | నశింప చేయుటయందు సమర్థమైనట్టి, |
| చక్రస్య | = | సుదర్శనరాజముయొక్క, |
| ధారా | = | నేమి, |
| వః | = | మీకు, |
| ఆత్మనీనం | = | మేలుచేయునట్టి, |
| పంథానం | = | మార్గమును, |
| ప్రదిశ్యాత్ | = | ఇచ్చుగాక. |

తాత్పర్యము :-

చక్రనేమి ఆకాశమున సంచరించునపుడు ఆకాంతికి నక్షత్రములు వెలవెలబోవు చుండెను. పాతాళమున సంచరించునపుడు సముద్ర జలము వేడినీరువలె ఉడికి పోవుచుండెను. భూమియందు సంచరించునపుడు కులపర్వతములు పెటపెటలాడుచు లోకభయంకర మైన ధ్వనిని కలిగి యుండెను. పాపములను పోగొట్టు ఆ సుదర్శననేమి మీకు మంచి మార్గమును ప్రసాదించుగాక!.

వ్యాఖ్యానము :-

తారాగణ కపిశ ఘృణి ద్యోతిత ద్యుప్రచారా, తారాణాం-నక్షత్రాణాం। గణా-సమూహాః। తేషాం కపిశాః-పింగళవర్ణాః। ఘృణయః-కిరణాః। తైః ద్యోతితః-స్ఫుటీకృతః। దివి ప్రచారో యస్యా స్సా। అథవా తారాణాం గణా ఏవ కణాః -లేశాః। తేషాం వితతయః- సమూహాః।తాభిః ద్యోతితః ద్యుప్రచారో యస్యా స్సా। విలీన ప్రకాశతయా తారాః కణాఇవ మిలమిలాయమానాః ప్రతీయ్యంతే తస్మా న్నేమేః దివి వినిర్గళ ప్రచారః ప్రకాశితః। పారావారస్య- సముద్రస్య।

అంబుపూరః - జలసమృద్ధిః। తస్య క్వథనం-క్వాథనం। తేన సంజాతో యః తు కతుకాయమాన ధ్వనిః తేన పిశునితా- సూచితా। ఉత్తాళా-నిరంకుశా। పాతాళ ముద్దిశ్య ప్రవృత్తా యాత్రా - గమనం యస్యాస్సా। గోత్రాద్రిః-కులాచలః ।తస్య స్ఫోటా-ఉరనం। తేన సంజాత శబ్ద స్తేన। ప్రకటితం-వ్యక్తీకృతం వసుధా మండల్యాం। చండం-సకల జగ ద్భయంకరం। యానం -గమనం యస్యాస్సా। పాప్మనాం- పాపానాం। ప్రశమనకుశలా-ప్రధ్వంసనపటీయసీ। చక్రస్య-సుదర్శనస్య। ధారా-అశ్రిర్నేమిః।ఆత్మనీనం- ఆత్మహితం।పంథానం-పంచమంమార్గం। ప్రదిస్యాత్-వితరతు॥

స్వకీయ బింబప్రభూతఏవ వ్యాప్త్యా బంధూకప్రసూన బంధూకృత ప్రభాకర సుధాకర మండలాభ్యాం పద్మరాగ మణిఖండనగంధిత నక్షత్రగణైశ్చ ప్రకాశితా, ప్రకాశితసంచారా, సలిలనిధి సలిలనిలయ క్వథన సముదిత ధ్వనిపిశునిత నిరర్గళప్రయాణా, కులాచలకూట విపాటనప్రకటితవసుధా మండలోద్దండయానా, స్వసంచరిత భువనజన దురితపటల విలయన పటీయసీ, శ్రితజన వసుధా, చక్రధారా భవతా మాత్మహితంమార్గం ప్రతిదిశ త్విత్యర్థః॥

**యాత్రా యా త్రాత లోకా ప్రకటిత వరుణ త్రాస ముద్రే సముద్రే**
**సత్వాసత్వా సహోష్ణా కృత సగరు దగస్పందదానా దదానా।**
**హానిం హా నిందితానాం జగతి పరిషదాం దానవీనాం నవీనాం**
**చక్రే చక్రేశ నేమి శ్శమ ముపహరతాత్ సప్రభావప్రభా వః॥ 27**

*టీకా :-*

**త్రాతలోకా** = రక్షింపబడిన లోకములు కలిగినట్టియు,
**ప్రకటిత వరుణత్రాస ముద్రే**
**ప్రకటిత** = వ్యక్తముచేయబడిన,
**వరుణ** = పశ్చిమదిక్పాలకుడైన వరుణునియొక్క,
**త్రాస** = భయమనెడి,
**ముద్రే** = భయప్రకాశక అవస్థా విశేషమును కలిగినట్టి,
**సముద్రే** = సముద్రమందు,
**యాత్రా** = ప్రయాణములను,

| | | |
|---|---|---|
| ఆదదానా | = | స్వీకరించుచున్నట్టియు, సుదర్శన నేమి, లోకములను భయపెట్టు పాశహస్తుడైన వరుణదేవునకుకూడ అపరిమిత భయము గలుగునట్లు ప్రయాణములు చేయు చుండెనని భావము, |

సత్వాసత్వా సహోష్ణా

| | | |
|---|---|---|
| సత్వా | = | జంతువులచేతను, |
| అసత్వ | = | జడపదార్థములచేతను, |
| అసహ్యా | = | సహింపశక్యముగాని, |
| ఉష్ణా | = | వేడిమికలిగినట్టియు, సుదర్శననేమియొక్క వేడిమి అజడంబులే గాక జడంబులుకూడ సహింపలేనంత అధికముగా నుండెనని భావము. |

కృతసగరు దగస్పందదానాదదానా

| | | |
|---|---|---|
| కృత | = | చేయబడిన, |
| సగరుత్ | = | రెక్కలుగల, |
| అగ | = | పర్వతములకు, |
| స్పంద | = | చలనమును, |
| దాన | = | ఇచ్చుటను, |
| ఆదదానా | = | స్వీకరించునట్టియు, (చేయుచున్నట్టియనియర్థము). సుదర్శననేమియొక్కధాటికి ఆగలేక రెక్కలుగలవగుటచే పర్వతములు పక్షులవలె ఎగిరిపోవు చుండెననిభావము. |
| యా | = | ఏసుదర్శనము యొక్కనేమి, |
| జగతి | = | లోకమందు, |
| నిందితానాం | = | దుర్మార్గులైనట్టి, |
| దానవీనాం | = | రాక్షస సంబంధమైన, |
| పరిషదాం | = | సమూహములకు, |
| నవీనాం | = | నూతనమైన, |

| | | |
|---|---|---|
| హానిం | = | నాశమును, (చిత్రవధ యని యర్థము). |
| చకార | = | చేసెనో, |
| హా | = | కష్టము, ఇచట కష్టము వధ్యులైనను విచిత్ర వధకు పాల్పడజేయుటచేనని యెరుంగునది. |
| సప్రభావప్రభా | = | ప్రభావముతోగూడిన కాంతికలిగినట్టి, |
| చక్రేశనేమిః | = | సుదర్శన రాజముయొక్క నేమి, |
| వః | = | మీకు, |
| శమం | = | ఆత్మగుణ సంపత్తిని, |
| ఉపహరతాత్ | = | సంపాదించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శననేమి తన గమనముచే ముల్లోకములను రక్షించుచుండెను. లోక భయంకరమైన పాశములను చేతధరించిన వరుణదేవుని వణికించు చుండెను. చరాచరములకు కూడ సహింపశక్యముగాని వేడిమిని కలిగియుండెను. రెక్కలుగలవగుటచే పర్వతములను ఎగిరిపోవు నట్లు చేయుచుండెను. దుర్మార్గులగు దానవులను చిత్రవధ చేయుచుండెను. ఇట్టి సుదర్శననేమి భక్తులకు శాంతిని కలిగించుగాక!.

**వ్యాఖ్యానము :-**

త్రాతా – రక్షితా। లోకాః-భువనాని యయా సా। ప్రకటిత వరుణ త్రాసముద్రే, ప్రకటితో-వ్యక్తీకృతః। వరుణస్య-పశ్చిమదిగీశ్వరస్య। త్రాసో-భయమేవముద్రా-భయప్రకాశకా వస్థావిశేషో యేన సః। తస్మిన్ సముద్రే యాత్రా-గమనాని। ఆదదానా-స్వీకుర్వతీ। సత్వాఽ సత్వా సహోష్ణా-జంతు అజంతు అసహ్యప్రతాపా। కృతసగరుదగస్పందదానా, సగరుతః -సపక్షాశ్చ తే అగాః-పర్వతాశ్చ తేషాం। స్పందః- చలనం। తస్య దానం-వితరణం కృతం సగరుదగస్పంద దానం యయా సా। యా నేమిః। జగతి-లోకే। నిందితానాం-నిందావిషయత్వేన సత్పురుష పరిషత్పరిత్యక్తానాం। దానవీనాం-దానవసతీ సంబంధినీనాం। పరిషదాం- సమూహానాం। నవీనాం -నూతనాం। హానిం-విచిత్రవధమిత్యర్థ। చక్రే-చకార।। హా ఖేదే చాద్భుతేచ వధ్యస్య వధేఽపివిచిత్రతా దర్శనేన ఖేదో జాయతే। విచిత్రతా దర్శనమేవ ఆశ్చర్యనిమిత్తం। సప్రభావ ప్రభా- ప్రభావయుక్తా

ప్రభాయస్యా స్సా। చక్రేశనేమిః। వః యుష్మాకం। శమమాత్మ గుణసంపత్తిమ్। ఉపహరతా త్సంపాదయతు। సమర్పయత్విత్యర్థః॥

స్వయాత్రయా లోకత్రయ త్రాణం కుర్వతీ ప్రఖ్యాపిత పాశపాణి సంత్రాస ముద్రే సముద్రే కృత ప్రయాణా, చిదచిదసహ్య ప్రతాపా, సగరు ద్వసుంధరాధర ప్రకంపన ప్రదానకర్త్రీ జగన్నింద్య దానవ విచిత్ర వినాశకరీ ప్రభావత్ప్రభా, సుదర్శన నేమిః యుష్మాకం కాంతిం వితరత్విత్యర్థః ।

యత్రా మిత్రాన్ దిధక్షౌ ప్రవిశతి బలినో ధామ నిస్సీమ ధామ్ని
గ్రస్తాప స్తాపశీర్ణైః ప్రగుణిత సికతో మౌక్తికై శ్శౌక్తికేయైః॥
రాశిర్వారా మపారాం ప్రకటయతి పునర్వైరిదారాశ్రుపూరైః
వృద్ధిం నిర్యాతి నిర్యాపయతు స దురితా న్యస్త్రరాజప్రధి ర్వః॥ 28

టీకా :-

| | | |
|---|---|---|
| నిస్సీమధామ్ని | = | అపరిమితమైనతేజస్సు కలిగినట్టి, |
| యత్ర | = | ఏ సుదర్శనరాజముయొక్క నేమి, |
| అమిత్రాన్ | = | పాతాళంబున నివసించునట్టి శత్రువులగు రాక్షసులను, |
| దిధక్షౌ | = | చంపునట్టి కోరిక కలదై, |
| బలినః | = | బలిచక్రవర్తియొక్క, |
| ధామ | = | నివాసస్థానమును, (రసాతలమని యర్థము). |
| ప్రవిశతి | = | ప్రవేశించినదగుచుండగా, |
| గ్రస్తాపః | = | హరింపబడిన నీరుగలిగినట్టియు, |
| తాప | = | (సుదర్శననేమియొక్క) వేడిచేతను, |
| శీర్ణైః | = | చూర్ణముగాచేయబడిన, |
| శౌక్తికేయైః | = | ముత్తెపు చిప్పల యందుపుట్టిన, |
| మౌక్తికైః | = | ముత్తెములచేత, |
| ప్రగుణిత సికతః | = | వృద్ధినొందింపబడిన యిసుక గలిగినట్టియు, |
| వారాం రాశిః | = | సముద్రము, దుష్టరాక్షససంహారార్థము సుదర్శన నేమి పాతాళంబు నకు పోవునపుడు ఆవేడిమిచే |

| | | |
|---|---|---|
| | | సముద్రమందలి నీరంతయు ఎండిపోవుటచే ముత్తెములన్నియు చూర్ణములై సముద్రమును మఱింత ఇసుక కలిగినదిగా చేయుచున్నదని భావము. |
| నిర్యాతి | = | తిరిగివచ్చినదగుచుండగా, పాతాళంబున ప్రవేశించి యచటగల దుష్టరాక్షసులను సంహరించి తిరిగి వచ్చుచుండగా అనియర్థము. |
| పునః | = | తిరిగి, |
| వైరిదారాశ్రుపూరైః | | |
| వైరి | = | శత్రువులయొక్క, |
| దారా | = | భార్యలయొక్క |
| అశ్రుపూరైః | = | కన్నీటి ప్రవాహములచేతను, |
| అపారాం | = | గొప్పదైన, |
| వృద్ధిం | = | సమృద్ధిని, |
| ప్రకటయతి | = | ప్రకాశింపచేయుచున్నదో, |
| సః | = | ఆ, |
| అస్త్రరాజప్రధిః | = | సుదర్శననేమి, |
| వః | = | మీయొక్క |
| దురితాని | = | పాపములను, |
| నిర్వాపయతు | = | పోగొట్టుగాక. (సుదర్శననేమియొక్క ప్రతాపముచే సముద్రోదకము సంపూర్ణముగా ఇంకిపోయి నను, చనిపోయిన శత్రువులయొక్క భార్యల కన్నీటి ధారలచే సంపూర్ణోదకముగలదై ప్రకాశించుచుండెనని భావము). |

**దీనిచే సుదర్శన నేమియొక్క ప్రతాపము అపరిమితమనియు, చంపబడిన శత్రువులు లెక్కకువి మీరియుండిర నియు తెలియుచున్నది.**

**తాత్పర్యము :-**

మిక్కిలి తేజస్సుగల సుదర్శననేమి శత్రువులను సంహరించుటకు పాతాళంబును ప్రవేశించగనే యచ్చటి సముద్రమెండిపోయెను. అంతేగాక సముద్రమందలి ముత్యములు చూర్ణములై సముద్రమును మఱింత ఇసుక కలిగినదానినిగా చేయుచుండెను. కాని చచ్చిన శత్రువులయొక్క స్త్రీల కన్నీటిచే ఆ సముద్రము సంపూర్ణజలముగలదై ప్రకాశించు చుండెను. ఇట్టి ప్రభావముగల ఆ సుదర్శననేమి భక్తులయొక్కపాపములను పారద్రోలుగాక.

**వ్యాఖ్యానము :-**

నిస్సీమధామ్ని। నవిద్యతే సీమా యస్య తత్ నిస్సీమం। నిరవధికం ధామ తేజో యస్య సః యస్మిన్। యత్ర-ప్రధౌ। అమిత్రాన్-శత్రూన్। పాతాళవాసినో దానవాన్। దిధక్షుః।-దగ్ధుమిచ్ఛుః తస్మిన్ బలినోధామ-రసాతలం। ప్రవిశతిసతి। గ్రస్తాపః-ప్రపీతాంబుపూరః। 'రుక్పూ'రిత్యాదినా సమాసాంతోఽ ప్రత్యయః। తాపశీర్ణైః-నేమ్యనలశిఖా స్పర్శ సంజాత తాపేన। చూర్ణితైః శ్శుక్తిసంజాతైః శ్శౌక్తికేయైః। మౌక్తికైః-ర్ముక్తాఫలైః। ప్రగుణితసికతః। వారాంరాశి-ర్జలనిధిః। ప్రధౌ। తత్రత్య దానవసమూహం నిశ్శేషం దగ్ధ్వా పున ర్నిర్యాతి నిర్గచ్ఛతి। వైరిదారాణాం-శత్రు మహిషీణాంభర్తృవియోగజనిత బాష్ప ప్రవాహైః పున రపారాం- నిస్సీమాం। వృద్ధి-ముపచయం। ప్రకటయతి-ప్రకాశయతి। సః-ప్రధి శ్చక్రరాజనేమిః। దురితాని।నిర్యాపయతు, నిర్గమయతు॥

స్వకీయ తేజఃపూరిత కంజాత సంజాత లోకాది సకలలోకస్య చక్రప్రధేః ప్రతిభట పరంపరా దిధక్షయా పాతాళ ప్రవేశసమయే జ్వాలాసంస్పర్శన వహ్యమాన ముక్తాఫల రత్నాది చూర్ణ నికురుంబ ప్రగుణిత సికత చుళికితజల సలిలనిధౌ నిర్గతే దానవసుందరీ బాష్పపూరైః భూయోఽపి నిరవధికాం సమృద్ధిం ప్రకటయన్నాస్త ఏతాదృఙ్మహావైభవః చక్రపరిధి ర్భవతాం పాపపటల ముత్పాటయత్విత్యర్థః॥

> కక్ష్యాతౌల్యేన కద్రూతనయ ఫణమణీన్ కల్యదీపస్య యుంజన్
> పాతాళాంతఃప్రపాతీ నిఖిలమపి తమ స్స్వేన ధామ్నా నిగీర్య।
> దైతేయ ప్రేయసీనాం వమతి హృదిహతప్రేయసాం భూయసా యః
> చక్రాగ్రీయాగ్రదేశో దహతు విలసితం భూయసామంహసాం వః॥ 29

టీకా :-

యః = ఏచక్రనేమి,

పాతాళాంతః ప్రపాతీ

పాతాళ = రసాతలముయొక్క,

అంతః = మధ్యప్రదేశ మును,

ప్రపాతీ = పొందినదగుచు,

స్వేన = స్వకీయమైన,

ధామ్నా = తేజస్సుచేతను,

నిఖిలమపి = సమస్తమైన,

తమః = చీకటిని,

నిగీర్య = హరించి, (పూర్వము పాతాళమందుండెడిచీకటి రత్నముల యొక్కయు, ఓషధులయొక్కయు కాంతులచేతపోగొట్టబడినను పూర్ణముగా పోవుట లేదని భావము).

కద్రూతనయఫణమణీన్

కద్రూ = కద్రువయొక్క,

తనయ = కుమాళ్ళగుసర్పముల యొక్క,

ఫణ = పడగలయందలి,

మణీన్ = మాణిక్యములను,

కల్యదీపస్య = ప్రాతఃకాలమందైన దీపముయొక్క,

కక్ష్యాతౌల్యేన = దీపశిఖా సామ్యముతో,

యుంజన్ = కూర్చుచున్నదగుచు (పాతాళ మందలి పాముల యొక్క ఫణామండలమునందలి మాణిక్య కాంతులు, సుదర్శననేమి యొక్క కాంతిచే తిరస్కృతములై ప్రాతఃకాల దీపశిఖలవలె వెలవెల బోవుచుండెనని భావము).

హత ప్రేయసాం = చంపబడినభర్తలుకలిగినట్టి,

దైతేయప్రేయసీనాం= రాక్షసుల భార్యలయొక్క,

| | | |
|---|---|---|
| **హృది** | = | హృదయమందు, |
| **వమతి** | = | వెడలగ్రక్కుచున్నదో, (చీకటికిని దుఃఖమునకును సామ్యము కవి సమయ సిద్ధము. సుదర్శన నేమిచే స్వతేజమువలన హరించబడిన తమము, చంపబడిన రాక్షసులయొక్క భార్యల హృదయమందు దుఃఖరూపమున ప్రవేశపెట్టబడినదని భావము). |
| **అసౌ** | = | ఈ, |
| **చక్రాగ్రీయాగ్రదేశః** | | |
| **చక్రాగ్రీయ** | = | శ్రేష్ఠమైనసుదర్శనముయొక్క |
| **అగ్రదేశః** | = | నేమి, |
| **వః** | = | మీయొక్క, |
| **భూ యసాం** | = | విస్తారమైన, |
| **అంహసాం** | = | పాపములయొక్క, |
| **విలసితం** | = | ప్రకా శింపచేయబడిన అనర్గళ సంచారమును, |
| **భూయసా** | = | విస్తారముగా శేషము లేకుండు నట్లుగా, |
| **దహతు** | = | తగులబెట్టుగాక. (భక్తుల పాపములను నశింపజేయుగాక యని యర్థము). |

**తాత్పర్యము :-**

సుదర్శననేమి రాక్షసులను సంహరించుటకు రసాతలమునకు పోయినపుడు నాగుల తలలపైగల రత్నములును,అచ్చుటగల ఓషధులును, ప్రాతఃకాలమందలి దీపములవలె వెలవెలపోవుచుండెను. తాను హరించిన చీకటిని మరణించిన రాక్షసవీరులయొక్క భార్యల హృదయములందు ప్రవేశపెట్టెను. అట్టి సుదర్శననేమి భక్తుల పాపరాశిని భస్మము చేయుగాక!

**వ్యాఖ్యానము :-**

య-శ్చక్రప్రధిః, పాతాళాంతః ప్రపాతీ। పాతాళస్య- రసాతలస్యాంతో। మధ్యప్రదేశ స్తం ప్రపతితుం శీల మస్యాస్తీతి పాతాళాంతః। ప్రపాతీ స్వేనధామ్నా। స్వకీయ తేజసా। నిఖిలమపి। తమః-కృత్స్నం। తిమిర నికురుంబం।

నిగీర్య-గిళిత్వా। నిర్మూలం నిహత్యేత్యర్థః। పూర్వం తావత్పాతాళే రత్నౌషధికాంతిభిః తత్రస్థితం తిమిరం నిరస్తం భవతి న తు కృత్స్నం కద్రూతనయ ఫణమణీన్-శేషస్ఫటాంతస్థిత మణిప్రకాశాన్। కల్యదీపస్య-ఉషఃకాలవర్తి ప్రదీపకణికాయాః। కక్ష్యాతౌల్యేన-దీపశిఖాసాదృశ్యం। యుంజన్ -యోజయన్। అథవా। కక్ష్యే నిరతిశయాంధకారవత్ పాతాళ ప్రదేశ స్తస్యాం। కద్రూతనయఫణమణీన్ కల్యదీపస్య సామ్యేన। యుంజన్-ప్రాపయన్। హతప్రేయసాం హతాః ప్రియతమా యాసాంతాసాం ।దైతేయ ప్రేయసీనాం-దితిసుత ప్రియతమానాం। అసురసుందరీణా మిత్యర్థః। హృది-మనసి। వమతి ప్రథమం తావ న్నిగీర్ణం। తమః పున రుద్గిరతి। అసౌ చక్రాగ్రీయాగ్ర ప్రదేశః-చక్రాగ్రీయస్య చక్రశ్రేష్ఠతమస్య । అగ్రదేశః అంచల ప్రదేశః। ప్రధిః వః । భూయసామ్। అంహసాం-పాపానాం। విలసితం నిస్సంకుచిత సంచారం భూయసా-బహు యథా భవతి తథా। దహతు- భస్మీకరోతు॥

తిమిరపటల జననసమర్థ కక్షివాస ఫణీంద్ర ఫణామండల మండనాయమాన మణిషండానుషఃకాల ప్రదీపప్రభాన్ కుర్వన్, రసాతల కుహర సంచారి నిరర్గళ త్స్వప్రభా ప్రభావ నిగీర్ణ తిమిర నికురుంబం, హత రమణ దనుజ రమణీహృదయే వమన్ విరాజమాన శ్చక్రప్రధిః, భవతాం బహుతర పాపవిలసితం వినాశయత్విత్యర్థః॥

కృష్ణాంభోదస్య భూషాకృతనయననయ వ్యాహతి ర్భార్గవస్య
ప్రాప్తా మావేదయన్తీ ప్రతిభట సుదృశా ముద్భటాం బాష్పవృష్టిమ్।
నిష్టప్తాష్టాపదశ్రీస్సమ మమరచమూ గర్జితై రుజ్జిహానా
కీర్తిం వః కేతకీభిః ప్రథయతు సదృశీం చంచలా చక్రధారా॥ 30

**ఈ శ్లోకమందు సుదర్శననేమికి మెఱుపుతో సామ్యమును చెప్పటచే విశేషణములన్నియును రెంటికిని సంబంధించుచున్నవి. మెఱుపుసంబంధమైన యర్థము కుండలీకరణమున వ్రాయబడును.**

టీకా :-

కృష్ణాంభోదస్య,

| | | |
|---|---|---|
| కృష్ణ | = | భగవంతుడనెడి, |
| అంభోదస్య | = | మేఘమునకు, |

భూషా = అలంకారమై నట్టియు (నల్లని మేఘమునకు అలంకారమైనట్టియు)

భార్గవస్య = శుక్రునియొక్క,

కృత నయన నయవ్యాహతిః

కృత = చేయబడిన,

నయన = నేత్రములయొక్కయు,

నయ = నీతియొక్క,

వ్యాహతిః = వ్యాఘాతము (చెఱుపు) కలిగినట్టియు, (దానకాలమందు బలిచక్రవర్తి శుక్రునిచే జెప్ప బడిన నీతిని పెడచెవిని బెట్టునట్లు జేయుటయే గాక శుక్రుని నేత్రమునుగూడ హరించెనని భావము. భార్గవశబ్దమునకు పరశురాముడని కూడ నర్థముండుటచే, పరశురాముని నీతి యును, శుక్రునినేత్రమును హరించెనని కూడ చెప్పవచ్చును. (మెఱుపు కాంతిచే మానవులకు నేత్రావ రోధముకలుగుట అనుభవసిద్ధము)

ప్రతిభటసుదృశాం = శత్రుస్త్రీలకు,

ప్రాప్తాం = సంభవించిన,

ఉద్భటాం = గొప్పదైన,

బాష్పవృష్టిం = కన్నీటిధారను,

ఆవేదయన్తీం = ప్రకటన చేయు చున్నట్టియు, (మెఱుపు మెఱయుటతోడనే మేఘము వర్షించుట ప్రసిద్ధము)

నిష్టప్తాష్టాపదశ్రీః,

నిష్టప్త = కరగ పెట్టబడిన,

అష్టాపద = బంగారముయొక్క,

శ్రీః = శోభగలిగినట్టి యు,(మెఱుపుకాంతి కరగబెట్ట

బడిన బంగారుకాంతివలెనుండునని యర్థము)
అమరచమూ గర్జితై స్సమం,

అమర = దేవతల యొక్క
చమూ = సేనలయొక్క
గర్జితైస్సమం = సింహనాదములతోకూడ,(ఉరుములతో)
ఉజ్జిహానా = ప్రకాశిం చునట్టి,
చక్రధారా = సుదర్శననేమియనెడి,
చంచలా = మెఱుపు,
కేతకీభిః = మొగలిపూవులతో,
సదృశీం = సమానమైన,
వః = మీయొక్క
కీర్తిం = కీర్తిని,
ప్రథయతు = ప్రకటించుగాక.

**తాత్పర్యము :-**

మెఱపు నల్లనిమేఘమునకు అలంకారముగానుండును. దానికాంతి మానవుల నేత్రములను మిరుమిట్లుగొల్పును. మెఱుపుతోపాటు వెంటనే వర్షమును వచ్చును. ఈ మెఱపుయొక్క కాంతి కరగించిన బంగారు కాంతివలెనుండును. మెరుపుతోపాటు ఉరుములును ఉరుము చుండును. అట్లే సుదర్శననేమి యనెడి మెఱుపు నల్లనిమేఘమువలె నుండు భగవంతునకు అలంకారముగా నుండెను. పరశురాముని నీతిని, శుక్రుని నేత్రమును హరించెను. శత్రుస్త్రీలకు ఎడతెగని కన్నీటిధారల కలుగజేసెను. కరగించిన బంగారుకాంతివంటి కాంతిని కలిగి యుండెను. దేవతాసైన్యముల సింహనాదములతో ప్రకాశించుచుండెను. ఇట్టి సుదర్శన నేమియనెడి మెఱుపు మొగలిపూవులవలె స్వచ్ఛముగ నుండు కీర్తిని మీకొసంగు గాక!.

**వ్యాఖ్యానము :-**

కృష్ణేతి, కృష్ణాంభోదస్య, కృష్ణః-రంగనాయక ఏవ అంభోదః-పయోదః తస్య భూషా-భూషణ। భార్గవస్య-శుక్రస్య। కృత నయననయ వ్యాహతిః। నయో నీతి। ర్నయనం-నేత్రం తయో ర్వ్యాహతిః-వ్యాఘాతః। కృతా నయ నయన వ్యాహతి ర్యయా సా నయవ్యాహతిః స్వనయనోత్పాటవ కృద్వృత్తి మత్వాత్ ।

నయన వ్యాహతిస్తు ప్రసిద్ధేవ। ప్రతిభట సుదృశాం - శత్రురమణీనాం। ప్రాప్తా-మాగతామ్। ఉద్భటాం-నిరర్గళాం। బాష్పవృష్టిమ్- అశ్రువృష్టిం। ఆవేదయంతీ -జ్ఞాపయంతీ। నిష్టప్తాష్టాపదశ్రీః- తప్త కాంచనశ్రీః శోభేవ శోభా యస్యా స్సా। అమరచమూగర్జితైః-దేవసేనాకృతసింహనాదైః। సమం-సార్థమ్। ఉజ్జిహానా-స్ఫురంతీ। చక్రధారా-సుదర్శననేమిరితి। చంచలా- విద్యుత్ । కేతకీభిః - కేతకీ కుసుమైః సదృశీం। కీర్తిం। ప్రథయతు- ప్రకటయతు॥

విద్యుదపి నీలనీరదభూషా భవతి। నిఖిలజన నయన ముకుళనకారిత్వాత్। భార్గవ నయనమపి ముకుళయతి। స్వస్ఫురణేన మహతీం వృష్టిం సూచయతి। తప్తకాంచన రమణీయా చ స్తనితై స్సంస్ఫురంతీ చ నీలనీరద సంకాశం శ్రీరంగనాథం భూషయంతీ, భృగుపత్ర నేత్రవిత్రాసం కుర్వంతీ,పరిపంథి నితంబినీ నీరంధ్రనిస్సర దశ్రుధారాం నివేద యంతీ, నిర్జరచమూ గర్జిత ప్రదాయినీ నిష్కళంకిత కాంచన కమనీయ కాంతి శ్చక్రధారా విద్యు ద్భవతాం కేతకీకుసుమ కాంతికదంబ కమనీయాంకీర్తిం ప్రకటయత్విత్యర్థః॥

**వప్రాణాం భేదనీం యః పరిణతి మఖిల శ్లాఘనీయాం దధానః**
**క్షుణ్ణాం నక్షత్రమాలాం దిశిదిశి వికిర న్విద్యుతా తుల్య కక్ష్యః।**
**నిర్యాణేనోత్కటేన ప్రకటయతి నవం దానవారి ప్రకర్షం**
**చక్రాధీశస్య భద్రో వశయతు భవతాం స ప్రధి శ్చిత్తవృత్తిమ్ ॥ 31**

**ఈ శ్లోకమందలి "భద్రః" అను పదమునకు మంగళకరమైన అను విశేషణార్థమేగాక భద్రజాతి గజమను మరియొక అర్థముగూడ నుండుటచే, సుదర్శననేమికి చెప్పబడిన విశేషణములు భద్రజాతి గజమునకుగూడ అన్వయించి కుండలీకరణమున వ్రాయబడును.**

*టీకా :-*

వప్రాణాం = అంగరక్షకలిగి యుద్ధమునకుసిద్ధపడిన శత్రువులయొక్క శరీరములను (కూటతటములను)

భేదనీయః = పాడుచేయునట్టియు,

**అఖిలశ్లాఘనీయాం** = అందరి చేతనుకొనియాడ దగిన,

**పరిణతిం** = వేషమును,

**దధానః** = ధరించినట్టియు(తిర్యక్దంత ప్రహారిత్వమును

| | | |
|---|---|---|
| | | చేయు చున్నట్టియు, "తిర్యక్దంతప్రహారియగు గజము పరిణత"మనబడును) |
| క్షుణ్ణాం | = | చూర్ణముగా చేయబడిన, |
| నక్షత్రమాలాం | = | నక్షత్రములయొక్కవరుసను, |
| దిశిదిశి | = | అన్నిదిక్కులకును, |
| వికిరన్ | = | చిమ్ముచున్నట్టియు, (ఇరువదియేదు ముత్యములు గల హారమునకు నక్షత్రమాలయని పేరు. అట్టిదానిని చిదిపి చిమ్ముచున్నట్టియు) |
| విద్యుతా | = | మెఱుపుతో, |
| తుల్యకక్ష్యః | = | సమానమైన ట్టియు (ఏనుగుయొక్క నడుము నకు కట్టబడిన త్రాటికి కక్ష్యమని పేరు. మెఱుపుతో సమాన మగు నడుమునకుకట్టబడిన త్రాడు కలిగినట్టి) |
| యః | = | ఏనేమి, |
| ఉత్కటేన | = | గొప్పవేగము కలిగినట్టి |
| నిర్యాణేన | = | గమనముచేత, |
| నవం | = | నూతనమైన, |
| దానవారిప్రకర్షం, | | |
| దానవ | = | రాక్షసులకు, |
| అరి | = | శత్రువులైనట్టి దేవతల, |
| ప్రకర్షం | = | అతిశయమును, |
| (దానవారి ప్రకర్షం | = | మదజలముయొ క్క అతిశయమును), |
| ప్రకటయతి | = | అభివ్యక్తమొనర్చుచున్నదో, |
| చక్రాధీశస్య | = | చక్రరాజము యొక్క, |
| సః | = | ఆ, |
| భద్రః | = | మంగళకరమైన(భద్రజాతికిచెందిన గజము), |
| ప్రధిః | = | నేమి, |
| భవతాం | = | మీయొక్క, |

| | | |
|---|---|---|
| **చిత్తవృత్తిం** | = | మనఃప్రవృత్తిని, |
| **వశయతు** | = | తనవశము గావించు కొనుగాక. |

**ఈ శ్లోకమునందు చక్రనేమి భద్రగజముగ శ్లేషించి వర్ణింపబడుచున్నది.**

**తాత్పర్యము :-**

భద్రగజము కూటతటములను నాశనము చేయును. అది తిర్యక్దంతప్రహారి. నక్షత్ర మాలను చూర్ణముగావించి నలుదెసల వెదజల్లును. మెఅపుతో సమానమైన త్రాడు దానిమొలకు కట్టబడి యుండును. అది మిక్కిలి వేగముగలది. గండస్థలమునుండి మదజలము స్రవించు చుండును. అట్టి భద్రగజమువలె, చక్రనేమి శత్రుప్రాకారములను భేదించుచు, పరిణతిని అనగా పురుష రూపమునువీడి చక్రరూప పరిణామమును, తిర్యగ్దంత ప్రహారిత్వమును పొంది యున్నది. నక్షత్రమాలను చూర్ణమొనర్చి ఆ చూర్ణమును నలుదెసల వెదజల్లుచున్నది. తన గమనముచే దేవతలయొక్క గొప్పతనమును ప్రకటించుచున్నది. అట్టి ఆ సుదర్శననేమి మీ చిత్తమును వశమొనర్చుకొనుగాక!.

**వ్యాఖ్యానము :-**

వప్రాణామితి-వప్రాణాం ప్రాకారాణాం। వప్ర ఘటిత శరీరాణాం- ప్రత్యాగమ్య స్థితానాం। శత్రూణామిత్యర్థః । భేదనీం- భేదయన్తీమ్। అఖిల శ్లాఘనీయామ్ సమస్తజనస్తుత్యాం। పరిణతిం పరమపురుషరూపతాం విహాయ ఆచ్ఛాద్య చక్రరూపతా ప్రాప్తిః పరిణతిః। తాం దధానః।అథవా అఖిలశ్లాఘ్యా ముద్ధతానా మౌద్ధత్య భేదినీం। పరితో నమ్రతాం। దధానః। చక్రప్రథిః। పరితో నమ్ర ఏవ స్థితః । లోకే తావన్మహానేవ నమ్రశ్చేత్ శ్లాఘ్యతరో భవతి, అనమ్రాన్ నమ్రయతి చ। క్షుణ్ణాం- చూర్ణితాం।నక్షత్రపంక్తిం దిశిదిశి వికిరన్-తత్ర తత్ర విక్షిపన్, విద్యుతా -తడితా తుల్య కక్ష్యః, తుల్యా- సమానా। కక్ష్యా-ద్వారం యస్య సః। తడిత్తుల్యన్యాయః। తడిత్సదృశ ఇత్యర్థః। అథవా తడితా తుల్యా కక్ష్యా నేమ్యంచల ప్రదేశో యస్య సః। యః ప్రథిః ఉత్కటేన నిరతిశయవేగేన ।నిర్యాణేన- గమనేన। నవం- నూతనమ్। దానవారి ప్రకర్షం, దానవానా మరిః-శ్రీరంగనాయక స్తస్య ప్రకర్షం అఘటమానఘటకత్వమ్। అథవా దానవారయో దేవాస్తేషాం । ప్రకర్ష మతిశయం । ప్రకటయతి వ్యక్తీకరోతి। చక్రాధీశస్య సః భద్రః కలాభః। ప్రథి ర్భవతాం చిత్తవృత్తిం-చేతసో నిరంకుశ వ్యాపారం । వశయతు - అనుకూలయతు॥ భద్రగజశ్చ కూటతట విపాటనగవీమ్ అతఏవాఖిలశ్లాఘ్యాం

పరిణతిం తిర్యగ్దస్త ప్రహృతిం దధానః ఔద్ధ (చి)త్యేన చూర్ణితాం నక్షత్రమాలాం సప్తవింశతి ముక్తా ఫల విరచితోహార విశేషో నక్షత్రమాలే త్యుచ్యతే । తాం సర్వత్ర వికిరన్ ,విద్యుతా తుల్యకక్ష్యః, గజమధ్యబన్ధనరజ్జుః కక్ష్యేత్యుచ్యతే, తడిత్సమాన మధ్యబన్ధనరజ్జుః ఉత్కటేన స్థూలతరేణ నిర్యాణే నాఽపాంగదేశే కటప్రదేశేన 'అపాంగ దేశో నిర్యాణమ్" ఇత్యమరః-నూతనం దానవారిప్రకర్షం మదజలాతి శయమ్, ప్రకటయతి చిత్తవృత్తిం వశాధీనాం కరోతి।చక్రేశస్య మహారాజస్య సకాశే తిష్ఠతి॥

ప్రాంశుప్రాకారప్రాతికూల్య ప్రభేదన పటీయసీం, నిఖిలస్తోత్రజన సంస్తుత్యాం పరిణతిం ధారయన్, క్షుణ్ణకణ వలర్క్ష నక్షత్రక్షోభం దిక్షు విక్షిపన్ సౌదామినీసమ సమాధిరుత్కట నిర్యాణేన దానవారిప్రకర్షం ప్రకటయన్, భద్ర శ్చక్రప్రధి ర్భవతాం విమతవిషయ విపిన విహృతి చటులతర చిత్తమత్తదన్తినం వశయత్విత్యర్థః॥

**నాకౌక శ్శత్రుజత్రు త్రుటన విఘటితస్కంధనీరంధ్ర నిర్యత్**
**నవ్యక్రవ్యాస్రహవ్య గ్రసన రస లస జ్జ్వాల జిహ్వాల వహ్నిమ్।**
**యం దృష్ట్వా సాంయుగీనం పునరపి విదధత్యాశిషో వీర్యవృద్ధ్యై**
**గీర్వాణా నిర్వృణానా వితరతు స జయం విష్ణు హేతిప్రధిర్వః॥ 32**

**టీకా :-**

| | | |
|---|---|---|
| **నాకౌకశ్శత్రు** | = | దేవతలకుశత్రువులైన రాక్షసులయొక్క, |
| **జత్రు** | = | భుజస్కంధముల సంధులు, |
| **త్రుటన** | = | భేదింపబడుటచే, |
| **విఘటిత** | = | వేరుచేయబడిన, |
| **స్కంధ** | = | భుజశిఖరములనుండి, |
| **నీరంధ్ర** | = | ఎడతెగక, |
| **నిర్యత్** | = | స్రవించుచున్న, |
| **నవ్య** | = | క్రొత్తదైన, |
| **క్రవ్య** | = | మాంసము, |
| **అస్ర** | = | రక్తము అను, |
| **హవ్య** | = | హవ్యమును, |
| **గ్రసన** | = | మ్రింగుటచే(ఏర్పడిన), |

| | | |
|---|---|---|
| రస | = | ప్రీతిచేత, |
| లసత్ | = | లాస్యమొనర్చు, |
| జ్వాల | = | జ్వాలలుఅనెడి, |
| జిహ్వాల | = | నాలుకలుకలిగిన, |
| వహ్నిం | = | అగ్నికలదియు, |
| సాంయుగీనం | = | యుద్ధమునందునేర్పుగలదియునైన, |
| యం | = | ఏనేమిని, |
| దృష్ట్వా | = | చూచి |
| నిర్వృణానాః | = | సంతసించు, |
| గీర్వాణాః | = | దేవతలు, |
| పునరపి | = | మరల, |
| వీర్యవృద్ధ్యై | = | ఉత్సాహము అతిశయించుట కొఱకు, |
| ఆశిషః | = | ఆశీస్సులను, |
| విదధతి | = | కావించుచుందురో, |
| సః | = | ఆ, |
| విష్ణుహేతిప్రధిః | = | విష్ణుచక్రముయొక్కనేమి, |
| వః | = | మీకు, |
| విజయం | = | విజయమును, |
| వితరతు | = | కలిగించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శననేమి రాక్షసుల భుజస్కంధములను ఛేదించెను. ఆ భుజస్కంధములనుండి స్రవించు రక్తమాంసములను హవ్యమునువలె భుజించి ప్రీతిచెందిన జ్వాలలే నాలుకలు. ఆ జ్వాలలను చక్రనేమి ఉమియుచున్నది. ఆనేమిని చూచి దాని ఉత్సాహము అతిశయించుటకై దేవతలు జయజయధ్వానములు గావించుచుందురు. అట్టి ఆ సుదర్శననేమి మీకు విజయమును చేకూర్చుగాక!.

**వ్యాఖ్యానము :-**

నాకౌకఇతి॥ పూర్వార్థమేకం పదమ్। నాకః– స్వర్గః, ఓకః –స్థానం, యేషాం దివిషదాం। తేషాం శత్రవః పూర్వదేవాః। తేషాం జత్రూణి– జత్రుస్థానాని।

అంగవిశేషాః తేషాం త్రుటనం "త్రుటిశ్ఛేదః" ఇత్యమరః తేన విఘటితా - వియోజితా। విరూపితా స్తే చ తే స్కంధాశ్చ ,తేభ్యో నీరంధ్ర, నిర్య న్నిరర్గల వినిర్గచ్ఛత్ । నవ్యం - నవీనమ్। క్రవ్యాస్రం -మాంసశోణితం నీరంధ్రనిర్యచ్ఛ తత్ నవ్యక్రవ్యాస్రం చ । తదేవ హవ్యం-హవనయోగ్యం ద్రవ్యం। తస్య గ్రసనం-భక్షణం, ఖాదనం తస్మిన్ రసో- రాగః, ప్రీతిరిత్యర్థః తేన లసన్తః - అహమహమికయా నృత్యన్తః।తేచ తే జ్వాలాశ్చ తా ఏవ జిహ్వాః అస్య సన్తీతి తథా లసజ్జ్వాల జిహ్వాలః స చ వహ్ని ర్యస్య తమ్। "సాంయుగీనం- సంయుగే సాధు స్తమ్। 'సాంయుగీనో రణే సాధుః" ఇత్యమరఃయం ప్రధిం దృష్ట్వా నిర్వృణానాః ప్రహృష్టాః గీర్వాణాః పునరపి వీర్యవృద్ధ్యై- స్వత ఏవ ప్రవృద్ధవీర్యస్య, చక్ర ప్రధేః । స్వభక్త్య తిశయేన- పౌనఃపున్యేన వీర్యసమృద్ధయే। ఆశిషః-సద్యః ఫలానాశీర్వాదాన్। విదధతి-కుర్వన్తి। సతాదృశో విష్ణుహేతి ప్రధిః- శ్రీరంగనాథ వామేతర కరకమల కలిత సుదర్శన ప్రధిః భవతాం విజయం। వితరతు-ప్రదిశతు॥

త్రుటిత దితిసుత కఠినతర కంఠఖండ నిరంతర నిస్సరద్రుధిరధారా హవిః పరంపరా స్వాదన చుంచు చంచ త్సమంచలసజ్జ్వాల జిహ్వాలవహ్నిం సంగరరంగ చతుర సంచారం యం చక్రప్రధి మవలోక్య ప్రహృష్టా స్సైవిష్టపాఃప్రహర్ష ప్రహార్షాయ సవిశేషా ఆశిషః కుర్వన్తి, తాదృశ శ్చక్రరాజ ప్రధి ర్భవతాం విజయం వితరత్విత్యర్థః॥

**ధన్వాధ్వన్యస్య ధారాసలిలమివ ధనం దుర్గత స్యేవ దృష్టిః**
**జాత్యన్ధస్యేవ పంగోః పదవిహృతిరివ ప్రీణనీ ప్రేమభాజామ్।**
**పత్యుర్మాయాః క్రియాయాం ప్రకటపరిణతిర్విశ్వరక్షా క్షమాయాం**
**మాయామాయామినీం వస్తుటయతు మహతీ నేమిరస్త్రేశ్వరస్య॥ 33**

*టీకా :-*

| | | |
|---|---|---|
| **ధన్వాధ్వన్యస్య** | = | మరుభూమియందు ప్రయాణము చేయువానికి, |
| **ధారాసలిలమివ** | = | ధారగా వెలువడు తీర్థమువలె, |
| **దుర్గతస్య** | = | దరిద్రునికి, |
| **ధనమివ** | = | ధనమువలె, |
| **జాత్యంధస్య** | = | పుట్టుగ్రుడ్డికి, |

దృష్టిరివ = చూపువలె,
పంగోః = కుంటివానికి,
పదవిహృతిరివ = కాలినడకవలె,
ప్రేమభాజాం = తన యందు భక్తికలవారిని,
ప్రీణనీ = సంతోషపెట్టునది,
మాయాః = లక్ష్మీదేవికి
పత్యుః = భర్తయైన శ్రీరంగనాథునియొక్క,
విశ్వరక్షాక్షమాయాం= ప్రపంచమును రక్షింప సమర్థనీయమైన,
క్రియాయాం = కార్యమునందు,
ప్రకట పరిణతిః = చక్కని అభివృద్ధి కలదైన,
అస్త్రేశ్వరస్య = సుదర్శనాయుధముయొక్క,
మహతీ = గొప్పదైన,
నేమిః = నేమి,
ఆయామినీం = అనాదిగా వచ్చుచున్న,
మాయాం = అజ్ఞానమును,
త్రుటయతు = నశింపజేయుగాక.

తాత్పర్యము :-

చక్రనేమిఎడారిలో పయనించువానికి జలపాతమువలె, దరిద్రునికి ధనలాభమువలె, పుట్టుగ్రుడ్డివానికి కంటిచూపువలె, కుంటివానికి నడకవలె, భక్తులకు ఆనందమును కలిగించు చున్నది. జగద్రక్షణకార్యమునందు విష్ణువునకు సహకరించుచు వెలుగొందుచున్నది. అట్టి ఆ నేమి చిరకాలముగా మిమ్ములను విడువకయున్న అజ్ఞానాంధకారమును నశింపజేయుగాక!.

వ్యాఖ్యానము :-

ధన్వేతి-ధన్వాధ్వన్యస్య-ధన్వని-మరుభూమౌ। "సమానౌ మరుధన్వనౌ" ఇత్యమరః। అధ్వన్యస్య-పథికస్య। "అధ్వనీనోఽధ్వగోఽధ్వన్యః"ఇత్యమరః। ధారాసలిలం-ధారారూపేణ ప్రవహజ్జలమివ। శిశిర మధురతర సురభి సలిలధారేత్యర్థః। అథవా వర్షదంబుధర నిరర్గల వినిర్గలత్సలిల పటలమివ। దుర్గతస్య- దరిద్రస్య। ధనం-నిధిజాతమివ।జాత్యన్ధస్య- ఆజన్మసిద్ధ

దృష్టిప్రధ్వంసస్య పురుషస్య। దృష్టిః-విషయదర్శనమివ, పంగోః -ఖంజస్య।పదవిహృతిరివ -పదవిన్యాసేనసంచారఇవ। ప్రేమభాజామ్-నిరవధికభక్తియుక్తానామ్ ప్రపన్నానామితి యావత్। ప్రీణనీ-ప్రీతిజననీ। ఆనందకరీత్యర్థః। విశ్వ రక్షాక్షమాయాం-సకలజనరక్షణపటీయస్యాం మాయా క్రియాయాం మాయాం ప్రకృతిం విషయీకృత్య సంజాతాక్రియా "బహుస్యామ్" ఇతి సంజాతో భగవత స్సంకల్పవిశేషః। మాయాక్రియా తస్యామ్। పత్యుః శ్రీరంగనాథస్య। ప్రకట పరిణతిః ప్రకటా వ్యక్తా పరిణతిః పరిణామః। ఈశ్వరశ్చక్రాకారేణ పరిణమతీత్యర్థః। మాయా-మవిద్యామ్। త్రుటయతు-విచ్ఛేదయతు। నాశయత్వితియావత్॥

ధన్వాధ్వన్యధ్వనీనం పురుషం ధారాధర ధారాసలిలం యథా నన్దయతి,దరిద్రం నవనిధిలాభో యథా ప్రహర్షయతి,జాత్యన్ధం దృష్టిలాభో యథా సుఖయతి, పంగుం పాదపాటీయ స్సంచారో యథా ప్రీణయతి, తథా సంశ్రితాన్ ప్రీణయన్తీ ,విశ్వ రక్షణక్షమాం మాయా ముద్దిశ్య సంజాతాయాం భగవన్మాయా క్రియాయాం భగవత్పరిమాణ దశామర్హాతీ చక్రనేమి ర్భవతా మవిచ్ఛిన్నా మవిద్యాం విచ్ఛిన్నయత్విత్యర్థః.

**త్రాణం యా విష్టపానాం వితరతి చ యయా కల్ప్యతే కామపూర్తిః**
**న స్థాతుం యత్ పురస్తాత్ ప్రభవతి కలయాऽప్యోషధీనామధీశః।**
**ఉన్మేషో యాతి యస్యా న సమయ నియతిం సా శ్రియం వః ప్రదేయాత్**
**న్యక్కృత్య ద్యోతమానా త్రిపురహరదృశం నేమి రస్త్రేశ్వరస్య॥ 34**

టీకా :-

| | | |
|---|---|---|
| **యా** | = | ఏ నేమి, |
| **విష్టపానాం** | = | లోకములకు, |
| **త్రాణం** | = | రక్షణను, |
| **వితరతి** | = | కలిగించుచున్నదో, |
| **యయా** | = | ఏ నేమిచేత, |
| **కామపూర్తిః** | = | మనోరథపూర్తి, |
| **కల్ప్యతే** | = | కావింపబడుచున్నదో, |

| | | |
|---|---|---|
| యత్పుర స్తాత్ | = | ఏనేమిఎదుట, |
| ఓషధీనాం.అధీశః | = | చంద్రుడు, |
| కలయాపి | = | లేశమాత్రముచేతను, |
| స్థాతుం | = | నిలుచుటకు, |
| నప్రభవతి | = | సమర్థుడుకాడో, |
| యస్యాః | = | ఏనేమియొక్క |
| ఉన్మేషః | = | ప్రకాశము, |
| సమయ నియతిం | = | కాలనియమమును, |
| నయాతి | = | అనుసంరింపదో, |
| త్రిపురహరదృశం | = | శివునిమూడవ కంటిని, |
| న్యక్కృత్య | = | తిరస్కరించి, |
| ద్యోతమానా | = | ప్రకాశించుచున్న, |
| సా | = | ఆ, |
| అస్త్రేశ్వరస్య | = | అస్త్ర రాజమైనచక్రముయొక్క, |
| నేమిః | = | నేమి, |
| వః | = | మీకు, |
| శ్రియం | = | సంపదను, |
| ప్రదేయాత్ | = | ఒసంగుగాక. |

**ఈశ్లోకమున శివుని మూడవకంటికంటెను సుదర్శననేమికి గల విశిష్టత వర్ణింపబడినది**

తా॥ త్రిపురాంతకుని మూడవకన్ను సంహారమును మాత్రమే గావించును. కాని సుదర్శననేమి జగద్రక్షణనుసైతము చేయగలదు. అది కామదాహకము మాత్రమే. ఇది కామపూరణము సైతము చేయగలదు. దానిముందు చంద్రుడు కళామాత్రముగనైనను నిలువగలిగినాడు. దీనిముందు నిలుచుటకు అనర్హుడు. ప్రళయసమయమునమాత్రమే అది ప్రకాశించును. దీనికి ఆనియమము లేదు. సర్వదా ప్రకాశించుచుండును. ఈరీతిగా పరమశివుని మూడవ కంటిని తిరస్కరించి ప్రకాశించు ఆచక్రనేమి మీకు సంపదల నొసంగుగాక !

వ్యాఖ్యానము :-

త్రాణమితి॥ యా చక్రనేమిః జగతాం త్రాణం- రక్షణం చ। వితరతి- దదాతి। అనుక్త సముచ్చయార్థ శ్చకారః। జనన సంహారా-వాకర్షతి। తథాసతి। నేమిరుత్పత్తిస్థితి సంహారాన్ వితరతీత్యర్థః। త్రిలోచన విలోచనం పునః సంహారమేవ కరోతి। న తు జన్మ రక్షణే। యయా నేమ్యా కామాపూర్తి - రభిలాషపూరణం చ। కల్ప్యతే- సమర్థ్యతే। చకారాత్ కామాద్యరిషడ్వర్గ జన్మరక్షణ సంహారాః సమాకృష్టాః। త్రిపురహరదృశా తు కామసంహార ఏవ సమర్థితః। నతు కామపూరణాదిః। యత్పురస్తాత్ - నేమిపురోభాగే। ఓషధీనామధీశ- శ్చంద్రః । కలయాపి అల్ప కలయాపి। యద్వా షోడశాంశేనాపి। స్థాతుం - అసితుం। న ప్రభవతి- నశక్నోతి। త్రిలోచన లోచన సమీపే చంద్రః కలయా షోడశాంశేన స్థాతుం ప్రభవతి। యస్యా నేమేః। ఉన్మేషః - విజృంభణం। సమయ నియతిమ్- అస్మిన్ కాలే విజృంభతే నాన్యస్మిన్నితి కాలనిమిత్తక నియతిం। నయాతి నప్రాప్నోతి। నేమి విజృంభణస్యాకాల కాల్యత్వాత్। హర నయనస్తు సంహారకాలభవ విజృంభతే।నాన్యస్మిన్నితి కాలనియమ మపేక్షైవ విజృంభతే।త్రాణం యా విష్టపానాం వితరతిచేతి యయాకల్ప్యతే కామపూర్తి రితిచ, ప్రాథమికాభ్యాం ద్వాభ్యాం వాక్యాభ్యాం నేమే స్త్రినయన నయన సాధర్మ్య ప్రతిపాదితే, విశిష్టాభ్యాం వాక్యాభ్యాం నేమే స్త్ర్యంబకనయనాదాధిక్యం ప్రత్యపాది। సంభూయ చతుర్భిర్వాక్యై స్త్రినయన తృతీయ నయనా ద్వ్యావృత్తి ర్నిరూపితా। సా త్రిపురహర దృశం న్యక్కృత్య। ద్యోతమానా-ప్రకాశమానా। అస్త్రేశ్వరస్య నేమిర్వః శ్రియం ప్రదేయాత్ దద్యాత్॥

అఖిల జగజ్జన్మరక్ష పక్షపాతితయా త్రిభువనశిక్షా పక్షమాత్రదీక్షిత విరూపాక్ష తృతీ యాక్షాదధికతమా కామపూరణహరణాదికరణ నిపుణతయా కామదేహదాహైక సాహసికా త్రిలోచన లోచనా దుత్కృష్టా స్వకీయజ్వాలావలీ, విలాసవిధా ప్రధావిత సుధాంశుతత్త్వా, హరజటాచూడ సంచార చంచ చ్చంద్రకలాసఖా, త్ర్యంబక లోచనాత్ సమున్నతాత్ త్రికాల నియతి మనపేక్ష్య సర్వదా సర్వత్ర ప్రకాశమానత్వాత్ యస్మిన్ కస్మింశ్చిత్కాలే ప్రకాశమాన ఫాలలోచనా ద్వ్యావృత్తా, తస్మాత్ త్రిలోచన లోచనం నిరాకృత్య ప్రకాశమానా సౌదర్శనీ నేమిర్భవతా మైశ్వర్యం వితరత్విత్యర్థః॥ 34

నక్షత్రక్షోదభూతి ప్రకర వికిరణ శ్వేతితాశావకాశా
జీర్ణైః పర్ణై రివ ద్యాం జలధరపటలై శ్చూర్ణితై రూర్ణువానా ।
ఆజా వాజాన వాజా నతరిపుజనతారణ్య మావర్తమానా
నేమి ర్వాత్యేవ చాక్రీ ప్రణుదతు భవతాం సంహతం పాపతూలమ్॥35

టీకా:-

నక్షత్ర... అవకాశా,

| | | |
|---|---|---|
| నక్షత్ర | = | నక్షత్రములయొక్క, |
| క్షోద | = | చూర్ణము అనెడి, |
| భూతి | = | భస్మము యొక్క, |
| ప్రకర | = | సముదాయమును, |
| వికిరణ | = | వెదజల్లుటచే, |
| శ్వేతిత | = | తెల్లగాచేయబడిన, |
| ఆశావకాశా | = | దిగంతరాళము గలదియు, |
| జీర్ణైః | = | ఎండిన, |
| పర్ణైఃఇవ(స్థితైః) | = | ఆకులవలెనున్న, |
| చూర్ణితైః | = | చూర్ణముగచేయబడిన, |
| జలధరపటలైః | = | మేఘసముదాయములచే, |
| ద్యాం | = | ఆకాశమును, |
| ఊర్ణువానా | = | కప్పివేయుచున్నదియు, |
| ఆజౌ | = | యుద్ధమునందు, |

ఆ జాన...అరణ్యం,

| | | |
|---|---|---|
| ఆజాన | = | జన్మసిద్ధమైన, |
| వాజ | = | వేగముచేత, |
| ఆనత | = | లొంగిన, |
| రిపుజనతా | = | శత్రుసముదాయము అనెడి, |
| అరణ్యం | = | అరణ్యమున, |
| ఆవర్తమానా | = | తిరుగుచున్న, |
| వాత్యాఇవ(స్థితా) | = | సుడిగాలివలె నున్నట్టి, |

| | | |
|---|---|---|
| **చాక్రీ** | = | చక్రాయుధసంబంధియైన, |
| **నేమిః** | = | నేమి, |
| **భవతాం** | = | మీయొక్క, |
| **సంహతం** | = | పుంజీ భవించియున్న, |
| **పాపతూలం** | = | పాపములుఅనెడిప్రత్తిని, |
| **ప్రణుదతు** | = | ఎగురగొట్టివేయుగాక. |

**ఈ శ్లోకమునందు చక్రనేమిని సుడిగాలితో పోల్చి చెప్పుచున్నారు.**

తా॥ సుడిగాలివలెనున్న చక్రనేమి నక్షత్రములను చూర్ణము గావించి ఆ చూర్ణమును నలుదెసల వెదజల్లుచున్నది. ఎండుటాకులవలె నున్న మేఘశకలములచే ఆకాశమును కప్పివేయుచున్నది. సుడిగాలికి అరణ్యమునందుగల వృక్షములు తలలు వాల్చునట్లు దీని వేగమునకు శత్రువులు శిరములను వాల్చుచున్నారు. ఇట్లు యథేచ్ఛగ సంచరించుచున్న ఆచక్రనేమి రాశిగానున్న మీ పాపతూలమును ఎగురగొట్టుగాక!.

**వ్యాఖ్యానము :-**

నక్షత్రేతి-నక్షత్రక్షోదభూతి ప్రకరవికరణశ్వేతితాశావకాశా - స్వీయ ధారాఘోర విఘట్టన క్షుణ్ణ నక్షత్రాణాం క్షోదశ్చూర్ణః స ఏవ భూతి-ర్భసితం తస్యాః ప్రకారః సమూహః తస్య వికిరణం విక్షేప స్తేన శ్వేతితా ధవళితా ఆశావకాశా దిగంతరాలాని యయాసా। ధవళతర భసితనిచయ వికరణై రాశావకాశాన్ శ్వేతయతి। జీర్ణైః పర్ణైరివ. గలద్భిః పాండురైః పురాణైః పర్ణైరివ చూర్ణితైః వేదాతిశయకలితైః। జలధరపటలైః - జలదసంచయైః । ద్యామాకాశ - మూర్ణువానా ఆచ్ఛాదయన్తీ త్యర్థః। వాత్యాచ స్వకీయ సంరంభోక్షిప్తైః పరిపాక పాండురైః నిరర్గలగలద్భిః రాకాశ మావృణుతే। ఆజౌ-రణాంగణే। ఆజాన వాజేన-ఆజన్మసిద్ధజవేన। ఆనతా -ప్రహ్వీకృతా। రిపుజనతా - పరిపంథిజన సమూహః । సైవారణ్యం-విపినం। తదుద్దిశ్య ఆవర్తమానా ఘూర్ణమానా। ఆవర్తయన్తీతి పాఠే- అరణ్యం భ్రామయన్తీ। చాక్రీ -చక్రస్య సంబంధినీ నేమి ర్వాత్యేవ చక్రాకార చంక్రమణ సమీరణ సమూహఇవ సంహతంవాతమండలీవేతి యావత్। భవతాం సంఘీభూతం-రాశీకృతం । పాపతూలం ప్రణుదతు- ఉత్క్షిప్య ప్రధావతు॥

ధారా నివిష్ట తారాగణ శశిధవళక్షోదాంభసః ప్రపంచ ప్రోక్షేవ శ్వేతితాశా వివరపరిసరా నిరర్గల గలద్భిరివ విపాండరై ర్వారిదై ర్జవాతిశయ జర్జరై

ర్గగనమాస్తృణానా, భృశం రణే నిజ జవానత ప్రతిభట ప్రపంచాటవీ పరిభ్రమణకారిణీ చాక్రీనేమి ర్వాతమండలీ భవతాం పాపతూల పటలం ప్రధావయత్విత్యర్థః.

**క్షిప్త్వా నేపథ్యశాటీమివ జలదఘటాం జిష్ణు కోదండ చిత్రాం**
**తారాపుంజం ప్రసూనాంజలి మివ విపులే వ్యోమరంగే వికీర్య ।**
**నిర్వేద గ్లాని చింతాప్రభృతి పరవశానన్తరా దానవేంద్రాన్ -**
**నృత్య న్నానాలయాఢ్యం నట ఇవ తనుతాం శర్మ చక్ర ప్రధిర్వః॥ 36**

టీకా :-

జిష్ణుకోదండచిత్రాం = ఇంద్రధనుస్సుచే చిత్రవర్ణములుగల,
జలదఘటాం = మేఘ సముదా యములను,
నేపథ్యశాటీమివ = రంగస్థలయవనికనువలె.
క్షిప్త్వా = తొలగించి,
విపులే = విశాలమైన,
వ్యోమరంగే = ఆకాశమనెడిరంగస్థలమునందు,
తారాపుంజం = నక్షత్రసముదాయమును,
ప్రసూ నాంజలింఇవ = పుష్పాంజలినివలె,
వికీర్య = వెదజల్లి,
నిర్వేద గ్లాని = నిర్వేదము, గ్లాని,
శంకా ప్రభృతి పరవశాన్ = శంకమొదలైన సంచారిభావములచే పరవశులై యున్న,
దానవేంద్రాన్ అన్తరా = దానవరాజులమధ్య,
నానా లయా ఢ్యం = నానావిధ లయ భూయిష్ఠముగ
(లయ = వినాశము), (గీతవాద్యపదన్యాసములసమకాలీనత)
నృత్యన్ = నాట్యమొనర్చుచున్న,
నటఇవ = నటునివలె నున్న,
చక్రప్రధిః = చక్రనేమి,

వః = మీకు,
శర్మ = సుఖమును,
**తనుతాం** = కలిగించుగాక.

**తాత్పర్యము :-**

ఆకాశమే రంగస్థలము. ఇంద్రధనుస్సుచే చిత్రవర్ణములతో ప్రకాశించు మేఘములే యవనిక. చక్రనేమి ఆయవనికను తొలగించి నక్షత్రములనెడి పుష్పాంజలిని సమర్పించినది. నిర్వేదము, గ్లాని, శంక మొదలైన సంచారి భావములచే పరవశులైయున్న దానవేంద్రులమధ్య లయాను గుణముగ నటునివలె నృత్య మొనర్చుచున్నది. ఇట్టి చక్రనేమి మీకు ఆనందమును కలిగించుగాక.

**వ్యాఖ్యానము :-**

క్షిప్త్వేతి॥ జిష్ణుకోదండ చిత్రామ్- ఆఖండమండలీకృత ప్రకాండేన। నానావర్ణాం జలదఘటాం। కాదంబినీం కాదంబనైపథ్యశాటీమివ। నాట్య మండప విస్తారిత విచిత్ర యవనికా మివ। క్షిప్త్వా-నిరస్య। ఆకాశరంగస్థలం పటాక్షేపేణ ప్రవిశ్యేత్యర్థః। విపులే-విశాలే। వ్యోమరంగే ఆకాశరంగస్థలే తారాపుంజం నక్షత్రసమూహం ప్రసూనాంజలిమివ పాత్రప్రవేశ సమయ సమర్పణీయ పుష్పాంజలిమివ వికీర్య। నిర్వేద గ్లాని చింతాప్రభృతి పరవ శాన్-నిర్వేదో-విషాదః గ్లాని- ర్గ్లానిః, వైవర్ణ్యమిత్యర్థః। చింతా-విచారః। ఏతాః ప్రభృతిరాది ర్యేషాం తైః భావైః। పరవశాన్ దానవేంద్రాన్। దానవశ్రేష్ఠాన్। అంతరా- మధ్యే। అంతరాంతరేణ యుక్తఇతి దానవేంద్ర శబ్ద స్యాన్తరాయోగాత్ ద్వితీయాన్తమ్। తదా దానవేంద్రాణాం మధ్యే ఇత్యర్థః। నానాలయాఢ్యమ్ శిరఃకృన్తన, మధ్యలుంఠన, బాహుఖండన, వక్షఃకుట్టన, చరణ నిరసన ప్రముఖానేక ప్రకారసంహారైః ప్రసిద్ధం యథా భవతి తథా। నటఇవ నృత్యన్। బహుధా విలసన్। చక్రప్రధి- స్సుదర్శననేమిః। వః శర్మ- సుఖం। నర్మక్రీడాం। తనుతాం -బహులయతు।

నటోఽపి పటాక్షేపేణ రంగం ప్రవిశ్య, పుష్పాంజలిం వికీర్య, నిర్వేద గ్లాని చింతా ప్రభృతి భావానాసాద్య, శృంగారాది రసవిద్ధ సామాజికమధ్యే, నానా లయా ఢ్యం నానాప్రకార లయ విశేషరమణీయం నృత్యతి। జంభప్రత్యర్థి

కోదండచిత్రాం మేఘపరంపరాం బలాదాక్షిప్య నేపధ్య శాటీమివ తతః పరమాకాశరంగే తారాంజలిం పుష్పాంజలిమివ వికిరన్ నిర్వేదగ్లాని చిన్తాది భావానాస్వాద్య, రసోద్గతై ర్విద్ధానాం దానవేంద్రాణాం మధ్యేఽనేకలయోజ్జ్వలం బహుధా విలసన్ చక్రప్రధి ర్నటఇవ బభౌ। సప్రథి ర్భవతాం శర్మ కరోత్వాచంద్రార్కమిత్యర్థః.

దౌర్గత్య ప్రౌఢతాప ప్రతిభటవిభవా విత్తధారాః సృజన్తీ
గర్జన్తీ చీత్క్రియాభి ర్జ్వల దనలశిఖోద్దామ సౌదామనీకా ।
అవ్యాత్ క్రవ్యా ద్వధూటీ నయన జలభరై ర్దిక్షు నవ్యాననావ్యాన్
పుష్యన్తీ సింధుపూరాన్ రథచరణపతే ర్నేమికాదంబినీ వః॥ 37

టీకా :-

దౌర్గత్య....విభవాః,

| | |
|---|---|
| దౌర్గత్య | = దారిద్ర్యము అనెడి, |
| ప్రౌఢతాప | = అత్యధికమైనఎండకు, |
| ప్రతిభట | = వినాశకములైన, |
| విభవాః | = సమృద్ధిగల, |
| విత్తధారాః | = సంపదలు అనెడి ధారావర్షములను, |
| సృజన్తీ | = సృజించుచున్నదియు, |
| చీత్క్రియాభిః | = చీత్కారములచేత, |
| గర్జన్తీ | = గర్జించుచున్నదియు, |

జ్వలదనల....సౌదామినీకా,

| | |
|---|---|
| జ్వలత్ | = ప్రజ్వరిల్లుచున్న, |
| అనలశిఖా | = అగ్నిజ్వాలలు అనెడి, |
| ఉద్దామ | = అతిశయించిన, |
| సౌదామనీకా | = మెఱపులు గలదియు, |
| క్రవ్యాత్ వధూటీ నయన జలభరైః | = అసురస్త్రీల కన్నీటిప్రవాహములచే, |
| దిక్షు | = దిక్కులయందు, |
| నవ్యాన్ | = క్రొత్తవియు, |

| | | |
|---|---|---|
| **అనావ్యాన్** | = | నౌకలచే సయితము దాటశక్యము కాని వియు నగు, |
| **సింధుపూరాన్** | = | నదీ ప్రవాహములను, |
| **పుష్యన్తీ** | = | వర్ధిల్లజేయుచున్న, |
| **రథచరణపతేః** | = | చక్రాయుధముయొక్క, |
| **నేమి కాదంబినీ** | = | నేమి యనెడి మేఘమాల, |
| **వః** | = | మనలను, |
| **అవ్యాత్** | = | రక్షించుగాక. |

**ఇందు చక్రనేమి మేఘమాలతో పోల్చబడుచున్నది.**

తా॥ మేఘమాల వర్షధారలతో తాపమును శమింపచేయును. గర్జించుచు, మెఱయుచు, వర్షించును. ఆవర్షము ఏరులుగా ప్రవహించును. అట్లే చక్రనేమి శత్రుశరీరములను ఖండించు నపుడు ఏర్పడు చీత్కారములే గర్జనలు. దానినుండి వెలువడు అగ్నిజ్వాలలే మెఱపుతీగలు. అది వర్షించు సంపదల ధారలే ఆశ్రితుల దారిద్ర్య తాపమునకు ఉపశామకములు. దానిచే నిహతులైన అసుర వనితల కన్నీటిధారలే నలుదెసల ప్రవహించు ఏరులు. ఇట్టి చక్రనేమియను మేఘమాల మిమ్ము రక్షించుగాక.

**వ్యాఖ్యానము :-**

దౌర్గత్యేతి-దౌర్గత్యప్రౌఢతాప ప్రతిభటవిభవాః-దౌర్గత్యేన-దారిద్ర్యేణ సంజాతః॥ ప్రౌఢ తాపః -నిరతిశయదుఃఖం। తస్య ప్రతిభటః-వినాశకో। విభవః -సమృద్ధి ర్యాసాంతాః॥విత్తధారాః ధనధాన్యాదివృష్టీః॥ సృజన్తీ -ముంచన్తీ॥ చీత్క్రియాభిః- చీత్కారై ర్ధ్వని విశేషైః॥ గర్జన్తీ- స్తనన్తీ స్తనితానికుర్వన్తీత్యర్థః॥ జ్వలదనల శిఖోద్దామ సౌదామినీకా, జ్వలన్త్యః స్ఫురన్త్యశ్చతాః అనలశిఖా అగ్నిజ్వాలాశ్చ తాఏవ ఉద్దామసౌదామినీకాః-విజృంభమాణ విద్యుల్లతాః యస్యాఃసా॥, క్రవ్యా ద్వధూటీనయన జలభరైః-స్వకీయభర్తృ ప్రాణాపహార దుఃఖిత రాక్షసమహిషీ బాష్ప సమృద్ధిభిః నవ్యాన్-నవీనాన్ । అనావ్యాన్ నౌభి స్తరీభి స్తర్తు మయోగ్యాన్ । అనావ్యాన్ నావ్యా న భవన్తీ త్యనావ్యాః, తాన్॥ సింధుపూరాన్-నదీప్రవాహాన్॥ దిక్షు-సర్వాసుదిశాసు॥ పుష్యన్తీ-ప్రవర్ధయన్తీ । రథచరణ పతేః- సుదర్శన భగవతః॥నేమి కాదంబినీ-ప్రధిపయోదపంక్తిః॥ వః-యుష్మాన్॥ అవ్యాత్ రక్షతు॥

మేఘమాలాచ వృష్టిభి స్తాపం నివర్తయతి. వర్షణసమయే గర్జతిచ. విద్యుల్లతా వేల్లితా చ ధారాపరంపరాభి ర్నదీ రనావ్యాః కరోతిచ. దారిద్ర్య దవదహన విలసనశమన పటుతర ఘన ధారా వర్షన్తీ చటచటాయమాననాదై ర్జ్వలజ్జ్వాలావలీ లీలాంచలా, పిశితాశన లలనాజన లోచన జలచయ ప్రవర్ధిత నదీ రనావ్యాః కుర్వన్తీవ చక్రనేమి కాదంబినీ యుష్మా నవ్యాదిత్యర్థః

సందోహం దానవానా మజ సమజమివాలభ్య జాజ్వల్యమానే
వహ్నౌ వహ్నాయ జుహ్వా త్త్రిదశ పరిషదే స్వస్వభాగప్రదాయీ ।
స్తోత్రై ర్బ్రహ్మాదిగీతై ర్ముఖర పరిసరం శ్లాఘ్య శస్త్రప్రయోగం
ప్రాప్తః సంగ్రామసత్రం ప్రధి రసురరిపోః ప్రార్థితం ప్రస్నుతాం వః॥ 38

టీకా: -

| | |
|---|---|
| బ్రహ్మాదిగీతైః | = బ్రహ్మాదులచే గానముచేయబడిన, |
| స్తోత్రైః | = స్తోత్రములచేత (మంత్ర విశేషములచేత) |
| ముఖరపరిసరం | = శబ్దాయమానమైన పరిసరప్రదేశము గలదియు, |
| శ్లాఘ్యశస్త్ర ప్రయోగం | = కొనియాడదగిన శస్త్రముల (మంత్ర విశేషముల) ప్రయోగముగలదియునైన, |
| సంగ్రామ సత్రం | = యుద్ధమనెడి యజ్ఞమును, |
| ప్రాప్తః సన్ | = పొందినదై, |
| దానవానాం | = దానవుల యొక్క |
| సందోహం | = సముదాయమును, |
| అజ సమజ మివ | = మేకల మందనువలె, |
| ఆలభ్య | = సంహరించి, |
| జాజ్వల్యమానే | = ప్రజ్వరిల్లుచున్న, |
| వహ్నౌ | = అగ్నియందు, |
| అహ్నాయ | = శీఘ్రముగ, |
| జుహ్వాత్ | = హోమముగావించుచు, |
| త్రిదశపరిషదే | = దేవతా సముదాయముకు, |

స్వస్వభాగ ప్రదాయీ = వారివారి భాగములను ఒసంగునట్టి,
అసురరిపోః = దైత్యాన్తకుడైన విష్ణువుయొక్క
ప్రధిః = నేమి,
వః = మీయొక్క,
ప్రార్థితం = అభిమతమును,
ప్రస్నుతాం = ఒసంగుగాక.

**ఇందు చక్రనేమి యజమానుడుగా, అసురులతో ఏర్పడినయుద్ధము యజ్ఞముగ రూపించబడినది.**

**తాత్పర్యము :-**

దేవాసుర సంగ్రామమనే యజ్ఞమున బ్రహ్మాదులు గానమొనర్చు స్తోత్రములే మంత్ర విశేషములు. శ్లాఘ్యములగు శస్త్రముల ప్రయోగములే "శస్త్రము లనెడి మంత్రవిశేషముల" ప్రయోగములు. అట్టియజ్ఞమున చక్రనేమి యజ్ఞపశువులైన మేకలనువలె దానవులను సంహరించి ప్రజ్వరిల్లుచున్న ఆ అగ్నియందు హోమము గావించు చుండెను. ఇట్లు హోమము గావించుచు ఆయా దేవతలకు ఇది మీభాగము, ఇది మీభాగము అని భాగముల నొసంగు చుండెను. అట్టి చక్రనేమి మీఅభిమతములను అనుగ్రహించుగాక!.

**వ్యాఖ్యానము :-**

సందోహమితి॥ బ్రహ్మాదిగీతైః - బ్రహ్మోద్గాతృప్రభృతిభి ర్గీతైః- గాన రూపతాం ప్రాప్తైః॥ స్తోత్రైః -మంత్రవిశేషైః॥ బ్రహ్మరుద్రాది దేవప్రణీతై ర్నానాప్రకారైః స్తోత్రైః స్తుతిభిః॥ ముఖర పరిసరం- శబ్దిత పర్యన్తభూమిం। శ్లాఘ్యశస్త్ర ప్రయోగం- శస్త్రాణాం ప్రయోగః సంధానం। శ్లాఘయితుం యోగ్యః అనుస్యూత శ్శస్త్రప్రయోగో యస్య తత్ ।సంగ్రామ సత్త్రం - యుద్ధయాగం। ప్రాప్తః॥ అజ సమజమివ- ఛాగపశు సమూహమివ। "సముదో రజః పశుషు" ఇతి సమజః॥ "పశూనాం సమజోఽన్యేషాం సమాజశ్చ" ఇత్యమరః॥ దానవానాం సందోహం- దనుజనుషాం సమూహం। ఆలభ్యాలంభనం కృత్వా విశస్యేతి యావత్। జాజ్వల్యమానే- నైరంతర్యేణ ప్రకాశమానే। వహ్నౌ- పావకే। అహ్నాయ శీఘ్రం జుహ్వత్- హవనం విదధత్ ।"నాభ్యస్తాచ్ఛతుః" ఇతి నుమాగమాభావః॥ త్రిదశపరిషదే- దేవసమూహాయ। స్వస్వభాగ ప్రదాయీ-స్వస్వాంశ దాతా। స్వవ్యాపారేణ దైత్య బృందంనిహత్య తచ్ఛరీరాణి స్వానలజ్వాలయా దహనదగ్ధాని

దైత్యశరీరాణి ప్రీతిహేతో ర్దేవపరిషదే అయం భవచ్ఛత్రు రయం భవచ్ఛత్రు రితి ప్రదహన్నిత్యర్థః। అసురరిపోః- చక్రరాజస్య ప్రధిర్నేమిః। వః। ప్రార్థితం- యాచితార్థం। ప్రస్నుతామ్ -"స్నుప్రస్రవణే" ఇతి ధాతోర్లోటి రూపమ్।

బ్రహ్మాది దేవప్రణీత స్తోత్రజాత ముఖరపరిసరం రమణీయ శస్త్రసంధానం సంగర సత్రం ప్రాప్య ఛాగపశుసమూహమివ దానవసమూహం వినశ్య స్వానలజ్వాలాయాం తన్మాంస జాతం జుహ్వాత్ తత్త ద్దేవతాసమూహాయ తత్త దంశజాతం ప్రదదత్ చక్రరాజ ప్రధి ర్భవతాం ప్రార్థితం ప్రస్నువీతేత్యర్థః. 38

**ఇతి నేమివర్ణనమ్॥**

# అథ అరవర్ణనమ్

ఉత్పాతాలాత కల్పా న్యసుర పరిషదా మాహవ ప్రార్థినీనాం
అధ్వాన ధ్వావ బోధక్షపణ చణతమః క్షేపదీపోపమాని ।
త్రైలోక్యాగార భారోద్వహన సహమణిస్తంభ సంపత్సఖాని
త్రాయన్తా మన్తిమాయాం విపది సపది వోఽరాణి సౌదర్శనాని ॥ 39

టీకా: -

ఆహవ ప్రార్థినీనాం = యుద్ధమును కోరుచున్న,
అసుర పరిషదామ్ = దానవ సంఘములకు,
ఉత్పాతాలాతకల్పాని = అశుభములను సూచించు కొరివి కట్టెల వంటివియు,
అధ్వ.... ఉపమాని,
అధ్వ, అనధ్వ, అవబోధ = ఇది మంచిమార్గము, ఇది అపమార్గము అనుజ్ఞానమును,
క్షపణచణ = నశింపజేయుటకు సమర్థమైన,
తమః = అజ్ఞానాంధకారమును,
క్షేప = తొలగించుటలో,
దీప ఉపమాని = దీపములవంటివియు,
త్రైలోక్య.... సఖాని,
త్రైలోక్య = ముల్లోకములు అను,
ఆగార = భవనమును,
ఉద్వహన సహ = భరింపగల్గిన,
మణిస్తంభ = రత్న స్తంభములయొక్క,
సంపత్ = సమృద్ధికి,
సఖాని = మిత్రములయిన,
సౌదర్శనాని = సుదర్శనాయుధమునకు సంబంధించిన,
అరాణి = ఆకులు,
9 అన్తిమాయాం = చివరిదైన,

| | | |
|---|---|---|
| విపది | = | ఆపదయందు (మరణ సమయమున), |
| వః | = | మమ్ములను, |
| సపది | = | వెంటనే, |
| త్రాయన్తాం | = | రక్షించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శన చక్రముయొక్క ఆకులు యుద్ధమునుచేయదలచిన రాక్షస సమూహమునకు అశుభసూచకములైన కొఱివి కట్టెలవంటివి. యుక్తాయుక్తజ్ఞానమును నశింపజేయు అజ్ఞానాంధ కారమును తొలగించుటయందు దీపకళికలవంటివి. ముల్లోకములనెడి భవనమును భరించు రత్నస్తంభములవంటివి. అట్టి ఆ అరములు ఆపదలయందు మిమ్ము రక్షించుగాక.

**వ్యాఖ్యానము :-**

ఉత్పాతేతి – ఆహవప్రార్థినీనామ్ – ఆహవం యుద్ధం ప్రార్థయన్త ఇత్యాహవ ప్రార్థిన్యః తాసాం, యుద్ధమహోత్సుకానా మిత్యర్థః. అసురపరిషదాం దైత్యబృందానామ్, ఉత్పాతాలాత కల్పాని దైత్యనాశ కాలోద్భూతోల్ముకతుల్యాని అధ్వానధ్వావ బోధక్షపణచణతమః క్షేపదీపోప మాని అధ్వాచానధ్వాచ అధ్వానధ్వానౌ తయోరవబోధః। అయం మార్గోఽయమమార్గ ఇతి మార్గామార్గ విషయ జ్ఞానం తస్య క్షపణచణం నిరసన సమర్థం। తచ్చతత్ తమశ్చ। తస్య క్షేపః –ప్రధ్వంసః।తస్మిన్ దీపైరుపమానం సాదృశ్యం యేషాం తాని। తమః క్షేపదోషోపమానీతి పాఠే–తిమిర నిరాసదేన ఉషఃకాలేన ఉపమా యేషాం తాని త్రైలోక్యాగార భారోద్వహన సహమణిస్తంభ సమ్పత్సఖాని, త్రైలోక్యమేవాగారం– మందిరం। తస్య భారో–గౌరవం। తస్యో ద్వహనమ్ ఉత్క్షిప్య భరణం। తత్ సహన్త ఇతి సహాః। తేచ తే మణిస్తంభాశ్చ। తేషాం సంపత్స మృద్ధిః।తస్యాః సఖాని। సౌదర్శనాని–సుదర్శన సంబంధీని। అరాణి వః। అంతిమాయాం– చరమాయాం। విపది– ఏతస్యా విపదః। అధికా విపన్నాస్తీత్యన్తి మవిపత్ నిరతిశయావదితి యావత్। అథవా మరణదశాయాం సపది సద్యః ।త్రాయన్తాం రక్షన్తు ॥

యుద్ధసిద్ధాన్త సన్నద్ధాసుర ప్రత్యాయకాలాతకల్పాని మార్గామార్గ విజ్ఞాననిరసన చతుర తిమిరపటల విఘటన పటుచటుల ప్రదీప ప్రతిమాని

త్రిభువనభవన భారభరణ నిపుణ మణి స్తంభ సంరంభసఖాని సుదర్శనారాణి యుష్మా నన్తిమవిపది రక్షన్త్వి త్యర్థః.

జ్వాలాజాల ప్రవాళ స్తబకిత శిరసో నాభి మావాలయంత్యః ।
సిక్తా రక్తాంబుపూరైః శకలిత వపుషాం శాత్రవానీకినీనాం ।
చక్రా క్రీడ ప్రరూఢా భుజగశయ భుజోపఘ్న నిఘ్నప్రచారాః ।
పుష్యంత్యః కీర్తిపుష్పా ణ్యర కనకలతాః ప్రీతయే వః ప్రథంతామ్ ॥40

టీకా:-

| | |
|---|---|
| చక్ర | = సుదర్శనమనెడి, |
| ఆక్రీడ | = ఉద్యానవనమందు, |
| ప్రరూఢా | = పుట్టినట్టియు, |
| నాభిం | = మధ్య ప్రదేశమును, |
| ఆవాలయంత్యః | = ఆలవాలముగా గలిగినట్టియు, (పాదులకు నీళ్లుబోయుటకు జేయబడిన కుదురును ఆలవాలమందురు). |
| శకలిత వపుషాం | = ముక్కలు ముక్కలుగా జేయ బడినశరీరము గలిగినట్టి, |
| శాత్రవ అనీకినీనాం | = శత్రుసంబంధమైన సైన్యములయొక్క, |
| రక్త అంబుపూరైః | = రక్తమనెడి నీటి ప్రవాహములచేతను, |
| సిక్తాః | = తడపబడినట్టియు, |
| భుజగశయ | = ఆదిశేషునిపై శయనించినట్టి శ్రీరంగ నాయకులయొక్క |
| భుజ | = హస్తమనెడి, |
| ఉపఘ్న | = ప్రాకుడుకొయ్యకు, |
| నిఘ్న | = అధీనమైన, |
| ప్రచారాః | = సంచారములు గలిగినట్టియు, (తీగలు కట్టను చుట్టుకొని ప్రాకునటుల సుదర్శనచక్రముయొక్క ఆకులనెడి తీగలు శ్రీరంగ నాయకుని హస్తములనెడి ప్రాకుడు |

కొయ్యలనంటి పెరుగుచుండెనని భావము).

| | | |
|---|---|---|
| జ్వాలా | = | మంటల యొక్క |
| జాల | = | సమూహమనెడి, |
| ప్రవాళ | = | చిగుళ్లచేత, |
| స్తబకిత | = | గుత్తులుగా జేయబడిన, |
| శిరసః | = | అగ్ర ప్రదేశములు గలిగినట్టియు, మంటల యొక్క సమూహములు చిగురుటాకుల గుత్తులవలె ప్రకాశించుచుండెనని భావము. |
| కీర్తిపుష్పాణి | = | కీర్తియనెడి పుష్పములను, |
| పుష్యంత్యః | = | వహించు చున్నట్టి, |
| అరకనకలతా | = | అరముల నెడిబంగారుతీగలు, |
| వః | = | మీయొక్క |
| ప్రీతయే | = | సంతోషము కొఱకు, |
| ప్రథంతాం | = | వృద్ధిబొందుగాక. |

**తాత్పర్యము :-**

తీగలు పెరుగుటకు కుదుళ్ళనుజేసి నీరుపోయుటయు, అవి ప్రాకుటకు కఱ్ఱలను పాతుట యు, అవి ప్రాకి పెద్దవై చిగిర్చి పుష్పించుటయు, లోకమందు సహజముగదా! అట్లే సుదర్శన సంబంధమైన అరములనెడి సువర్ణలతలు సుదర్శనచక్రమనెడి ఉద్యానవనమందుపుట్టి, మధ్య ప్రదేశమనెడి యాలవాలముకలవై, శత్రువులరక్తమనెడి జలముచే పూరించబడి, శ్రీరంగ నాథుని హస్తమనెడి ప్రాకుడుకొయ్య నాధారముగాచేసికొని వృద్ధిబొంది, సుదర్శన చక్రము నుండి వెలువడు మంటల సమూహమనెడి చిగురుటాకుల గుత్తులుగలిగి, కీర్తియనెడి పుష్పము లచే పోషింపబడుచుండెను. అట్టి యరములు మీకు సంతోషమును కలిగించుగాక!

**వ్యాఖ్యానము :-**

జ్వాలాజాలేతి।। చక్రాక్రీడప్రరూఢా, చక్రం- సుదర్శనమేవ। ఆక్రీడ ముద్యానం "పుమా నాక్రీడముద్యాన మిత్యమరః।।" తస్మిన్ ప్రరూఢాః-జాతాః। నాభిం-పిండికా మావాల యంత్యః ఆవాలం కుర్వంత్యః। 'స్యాదాలవాలమావాల మిత్యమరః"। శకలిత వపుషాం- ఖండిత శరీరాణాం। శాత్రవానీకినీనాం-

అరిచమూనాం। "దస్యుశాత్రవ శత్రవ" ఇత్యమరః॥ రక్తాంబు పూరైః-రుధిర ప్రవాహైః॥ సిక్తా-అభ్యుక్షితాః । భుజగశయ శయోపఘ్న నిఘ్నప్రచారాః భుజగే శేతఇతి భుజగశయః॥ శ్రీరంగనాయకః॥ తస్య భుజః శ్రీహస్తః । స ఏవ ఉపఘ్నః - ఆశ్రయదండః॥"స్యా దుపఘ్నోంఒ_ తికా శ్రయ"ఇత్యమరః॥ తస్య నిఘ్నః అధీనః ప్రచార స్సంచారో। యాసాం తాః జ్వాలా జాల ప్రవాళ స్తబకిత శిరసః॥జ్వాలానా మర్చిషాం జాలాని-సమూహాః॥తాన్యేవ ప్రవాళాని తై స్తబకితాని - సంజాత స్తబకాని। శిరాంస్యగ్రప్రదేశా యాసాం తాః॥ కీర్తిపుష్పాణి యశః ప్రసూనాని ।పుష్యంత్యః వర్ధయంత్యః॥ పుష్పంత్య ఇతి పాఠే పుష్పంత్యః - వికసంత్యః ।పుష్పవికాసఇతి ధాతోశ్శత్రు ప్రత్యయాంతాత్ ఙీప్రత్యయే కృతే ఏతద్రూపం స్యాత్। అరకనక లతాః అరాణ్యేవ స్వర్ణగుల్మాః॥ వః॥ ప్రీతయే -యుష్మత్ప్రీణనాయ। ప్రధంతాం- వర్ధంతాం ॥

చక్రోద్యానవన సంజాతాః నాభి మావాలం కుర్వంత్యః, శత్రుమండలా న్నిరంతర నిద్యద్రుధిర ధారాంబుపూరై స్సిక్తాః, శ్రీరంగనాయక భుజదండాయత్త సంచారాః, జ్వాలావళీ కిసలయస్తిలక రమణీయా శ్శరచ్చంద్ర చంద్రికా నికురుంబ సుభగ కీర్తిప్రసూనవత్య శ్చక్రార కనకలతాః భవత్ప్రీతయే ప్రవర్ధంతామిత్యర్థః॥

**జ్వాలా జాలాబ్ధి ముద్రం క్షితివలయమివా బిభ్రతీ నేమి చక్రం**
**నాగేంద్రస్యేవ నాభేః ఫణపరిషదివ ప్రౌఢరత్న ప్రకాశా।**
**దత్తాం వో దివ్య హేతే ర్మతి మరవితతిః ఖ్యాత సాహస్రసంఖ్యా**
**సంఖ్యావ త్సంఘ చిత్తశ్రవణహరగుణస్యంది సందర్భగర్భామ్॥ 41**

**ఈశ్లోకమందు సుదర్శనచక్రమందలి యాకులు, ఆదిశేషుని ఫణామండలముతో పోల్చబడినవి.**

టీకా :-

| | |
|---|---|
| **జ్వాలా** | = మంటలయొక్క, |
| **జాల** | = సమూహమనెడి, |
| **అబ్ధి** | = సముద్రముల చేతను, |
| **ముద్రం** | = చిహ్నితమైనట్టి, |
| **నేమిచక్రం** | = మండలాకారమైన నేమిని, |
| **క్షితివలయమివ** | = గుండ్రముగా నుండిన భూమినివలె, |

బిభ్రతీ = ధరించుచున్నట్టియు, (సముద్రపరివేష్టిత మైన భూమండలమును ఆదిశేషువు తన ఫణామండలము భరించుచున్నట్లు, మంటల సమూహములతోగూడిన వలయాకారమైన నేమిని సుదర్శనచక్రము భరించుచున్నదని భావము).

నాగేంద్రస్యేవ = ఆదిశేషువువలెను,

నాభేః = చక్రసంబంధమైన మధ్యప్రదేశము యొక్క

ఫణపరిషదివ = శిరస్సులసమూహమువలె (ఉన్నట్టియు,) (చక్రముయొక్క మధ్యనుందు దానిని కుంచ మందురు.

ఇదిగుండ్రముగా నుండుటచే చుట్టగా జుట్టబడిన ఆదిశేషుని శరీరము వలెను, దానినుండి నేమివఱకునుండుఆకులు శిరస్సులవలెనునుండెనని భావము).

ఖ్యాత = ప్రసిద్ధమైన,

సాహస్ర సంఖ్యా = సహస్రసంఖ్యనుకలిగినట్టి ఆదిశేషువు యొక్క శిరస్సులవలె,

(సుదర్శన చక్రముయొక్క ఆకులువెయ్యి అనెడి లెక్కనుగలిగి యుండెనని భావము).

ప్రౌఢ = సమృద్ధమైన,

రత్న = పద్మరాగమణులయొక్క

ప్రకాశా = కాంతిగలిగినట్టి, (పాములయొక్క పడగల యందు మణు లుండుట ప్రసిద్ధము. ఆదిశేషుని పడగల యందలి మాణిక్య కాంతులవలె, సుదర్శనచక్రము యొక్క ఆకుల కాంతులు ప్రకాశించుచుండెన నిభావము).

దివ్యహేతేః = చక్రాయుధముయొక్క

| | |
|---|---|
| అరవితతిః | = ఆకులయొక్క సమూహము, |
| సంఖ్యావత్ | = విద్వాంసులయొక్క |
| సంఘ | = సమూహముయొక్క, |
| చిత్త | = మనస్సును, |
| శ్రవణ | = కర్ణములను, |
| హర | = సంతోషపెట్టునట్టి, |
| గుణ | = శబ్దార్థములయొక్క గుణములను, (శబ్ద గుణములు కర్ణములను, అర్థగుణములు మనస్సును సంతోష పెట్టునని భావము). |
| స్యంది | = వెదజల్లునట్టి, |
| సందర్భ | = శబ్దార్థములయొక్క కూర్పును, |
| గర్భాం | = గర్భమందు గలిగినట్టి, |
| మతిం | = బుద్ధిని, |
| వః | = మీకు, |
| దత్తాం | = ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనచక్రమునకు మధ్యనుండుకర్ణిక, గుండ్రముగా జుట్టబడిన యాదిశేషుని శరీరమువలె నుండెను. మధ్యప్రదేశమునుండి నేమివఱకు వ్యాపించియుండిన అరలు ఫణాసహస్రమువలె ఒప్పుచుండెను. అరల కాంతులు ఫణాసహస్ర మందలి రత్న కాంతులవలె అలరారు చుండెను. ఇట్టి సుదర్శన సంబంధమైన అరలు శబ్దార్థ గుణములచే పండితుల శ్రోత్రములను, మనస్సును రంజింపజేయు రచనా శక్తిగలిగిన బుద్ధిని మీకు ప్రసాదించుగాక.

**వ్యాఖ్యానము:-**

జ్వాలాజాలాబ్ధి ముద్రమితి॥ అనేనారాణాం శేషఫణామండల సాధర్మ్యం ప్రత్యపాది. జ్వాలా జాలాబ్ధి ముద్రం, జ్వాలానా- మర్చిషాం। జాలాని సమూహాః తాన్యేవ అబ్ధయ స్సముద్రాః। తఏవ ముద్రా- సీమా చిహ్నం యస్య తత్। నేమి- చక్రం। ప్రధిమండలం। క్షితివలయమివ - భూమండలమివా। బిభ్రతీ- ధరతీ। శేషఫణాశ్చ సముద్ర పరివృత భూమండలం బిభ్రతీ నాగేంద్రస్యేవ- శేషస్యేవ।

నాభేః- పిండికాయాః నాభిః।కుండలీకృత నాగేంద్ర ఇవ స్థితఇతి యావత్ । ఫణపరిషదివ- ఫణసమూహ ఇవ। స్థితాః। ఖ్యాతసాహస్రసంఖ్యాః ఖ్యాతాః- ప్రసిద్ధాః। సహస్రమేవ సాహస్రం। స్వార్థేఽణ్ప్రత్యయః। సహస్రమితి సంఖ్యా సహస్రసంఖ్యా। ఖ్యాతా సహస్రసంఖ్యా యస్యాస్సా ।ఫణాశ్చ సహస్రసంఖ్యాకాః సుదర్శనారాణి సహస్రసంఖ్యాకాని। కించ। ప్రౌఢరత్న ప్రకాశా, రత్నానాం ప్రకాశః -ప్రభా। ప్రౌఢః-సమృద్ధః । రత్నప్రకాశో యస్యాస్సా। దివ్యహేతే-శ్చక్రస్య। ఆర వితతిః । సంఖ్యావత్సంఘ చిత్తశ్రవణహర గుణస్యంది సందర్భగర్భాం, సంఖ్యావతాం - జ్ఞానవతాం। సాహిత్య సుధామాధురీ ధురీణ స్వాంతోల్లాసానా మిత్యర్థః । సంఘ స్సమూహః। స్తస్య చిత్తం-శ్రవణం చ । హరంతి -ఆనయంతీతి చిత్తశ్రవణవతః । తేచ తే గుణాశ్చ అర్థగుణా శ్చిత్తహరాః శబ్దగుణా శ్శ్రవణహరాః తాన్। స్యందయతీతి స్యందీ। సచాసౌ సందర్భః అర్థగ్రథనం శబ్దగ్రథనం స ఏవ గర్భో యస్యాస్సా తాం । మతిం। దత్తాం దిశ్యాత్ ॥ సంఖ్యావ చ్చేతనాక్షి శ్రవణహర గుణస్యంది సందోహగర్భా మితిపాఠే జ్ఞానవ చ్చేతన నేత్ర శ్రోత్రమహోత్సవకృ ద్గుణనిష్యంద బృందగర్భాం బుద్ధిందద్యాత్.

కుండలిత నాగేంద్రసమాన నాభిసంబంధాఽర వితతిః నాగేంద్ర ఫణపరిషదివ ప్రకాశమాన జ్వాలాసముద్రముద్రిత నేమిచక్రం భూచక్రమివ దధానా, ధళధళాయమాన రత్న ప్రకాండ ప్రభాభిః ప్రస్ఫురంతీ సహస్రసంఖ్యా సంఖ్యేయా యుష్మాకం రసికజన శ్రవణమనోహారి గుణసుధాస్యంది సందోహ సుందరాం మతిం వితర త్విత్యర్థః॥

**బ్రహ్మేశోపక్రమాణాం బహువిధ విమత క్షోద సమ్మోదితానాం**
**సేవాయై దేవతానాం దనుజకులరిపోః పిండికా ద్యంగభాజామ్ ।**
**తత్త ద్ధామాంత సీమావిభజన విధయే మానదండాయమానా**
**భూమానం భూయసాం వో దిశతు దశశతీ భాస్వరాణా మరాణామ్॥42**

*టీకా:-*

**బహువిధ** = పెక్కువిధములైన,
**విమత** = శత్రువులయొక్క
**క్షోద** = నాశనముచేత,

సంమోది తానాం = సంతోషించుచున్నట్టియు,
దనుజకుల = రాక్షసవంశమునకు,
రిపోః = శత్రువైనట్టి సుదర్శనముయొక్క
సేవాయై = కైంకర్యముకొఱకు,
పిండిక ఆది = చక్రముయొక్క మధ్య ప్రదేశమగు నాభి మొదలైనట్టి,
అంగ = అవయవములను,
భాజాం = పొందినట్టి,
బ్రహ్మేశోపక్రమాణాం,
బ్రహ్మ = చతుర్ముఖ బ్రహ్మయు,
ఈశ = రుద్రుడును,
ఉపక్రమాణాం = మొదలుగా గలిగినట్టి,
దేవతానాం = దేవతలయొక్క,
తత్తద్ధామాంత. ..విధయే,
తత్‌తత్ = ఆయా,
ధామ = నివాసముయొక్క,
అంతసీమా = సరిహద్దును,
విభజన = వేరుసేయుట యొక్క,
విధయే = వ్యాపారముకొఱకు,
మాన దండాయమానా = కొలతకఱ్ఱవలె నున్న, (సుదర్శనము రాక్షసులను చంపుటచే దేవతలు సంతోషించి శుశ్రూష చేయుటకై సుదర్శన మునందే నివసించుచుండిరి. అనగా సుదర్శనము సర్వదేవతామయమని భావము.)
భాస్వరాణాం = ప్రకాశమానములైన,
భూయసాం = విస్తారములైన,
అరాణాం = ఆకులయొక్క
దశశతీ = సహస్రము,

| | | |
|---|---|---|
| వః | = | మీకు, |
| భూమానం | = | గొప్పతనమును, |
| దిశతు | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

శత్రుశరీరములను తిలలవలె తునకలు తునకలుగచేయునట్టి మహత్త్వము గలది సుదర్శనచక్రము. తమ శత్రునాశకుడగు ఆసుదర్శనమును సేవించుటకై వచ్చు బ్రహ్మరుద్రాది దేవతలందరును నివసించుటకు తగిన ప్రదేశములవలె సహస్ర సంఖ్యాకములగు అరలు ప్రకాశించుచుండెను. అట్టి అరలు భక్తులగు మీకు మహత్వము నొసంగుగాక.

**వ్యాఖ్యానము:-**

బ్రహ్మేతి. బహువిధ విమతక్షోద సమ్మోదితానాం, శత్రూణాం క్షోద - నిరసనం। బహువిధో- నానాప్రకార శ్చాసౌ విమతక్షోదశ్చ । తేన సమ్మోదితాః స్సమ్మోదం- హర్షం। ప్రాపితాః తాసాంఅతఏవ। దనుజకులరిపోః అసురరిపు కుల సంహర్తుః సుదర్శనస్య। సేవాయై సమారా ధనాయ। పిండికాద్యంగ భాజాం-పిండికా నాభి రాది ర్యేషాం తాని। పిండికాదీని। అంగా- న్యవయ వాన్। భజంతీతి పిండికాద్యంగభాజః తాసాం। బ్రహ్మేశోపక్రమాణాం - చతుర్ముఖ పంచముఖ ప్రభృతీనాం దేవతానాం । తత్తద్ధామాంత సీమావిభజన విధయే-తత్తత్ స్థాన చరమసీమా విభాం క్రియాయై ఏతదధికం చతుర్ముఖస్థానం, ఏతత్సీమకం పంచముఖ స్థానం,ఏతన్మర్యాదకం ఇంద్ర స్థాన మితి తత్త ద్దేవతాస్థాన సీమా నిర్ణయాయేత్యర్థః మాన దండాయమానా- మానదండ ఇవ స్థితా।భాస్వరాణాం- ప్రకాశమానానాం। అరాణాం। దశశతిః - సహస్రం। వః యుష్మాకం భూమానం మహత్త్వం, ఆధిక్యమితి యావత్। దిశతు॥

తిలశ శ్శకలిత శత్రుశరీర వైకల్యసందర్శన భగవత్సేవా ప్రవణాంతః కరణానాం చక్రావయవ భూత నేమినాభ్యా ద్యాశ్రితానాం తత్తత్సీమ నిర్ణాయక దండాయమానా భాస్వరాణా మరాణాం దశశతి ర్భవతాం నిరతిశయ మహిమానం ప్రదిశత్విత్యర్థః॥

జ్వాలా కల్లోలమాలా నిబిడపరిసరాం నేమివేలాం దధానే
పూర్వే ణాక్రాంతమధ్యే భువనమయహవి ర్భోజినా పూరుషేణ ।
ప్రస్ఫూర్జ త్ప్రాజ్యరత్నే రథపదజలధా వేధమానై స్ఫులింగైః
భద్రం వో విద్రుమాణాం శ్రియ మరవితతి ర్విస్తృణానా విధత్తామ్॥ 43

టీకా: -

| | |
|---|---|
| జ్వాలా | = మంటలనెడి, |
| కల్లోల | = కెరటములయొక్క, |
| మాలా | = పంక్తులచేత, |
| నిబిడ | = దట్టమైన, |
| పరిసరాం | = సమీపప్రదేశముగలిగినట్టి, |
| నేమివేలాం | = పరిధియనెడి సేతువును, |
| దధానే | = ధరించి నట్టియు, (సముద్ర తరంగములు తీరపర్యంతము వ్యాపించియున్నటుల, సుదర్శన జ్వాలలు నేమి పర్యంతము వ్యాపించి యుండెనని భావము.) |
| భువనమయ హవిర్భోజినా, | |
| భువనమయ | = లోకములనెడి (జలములనెడి) |
| హవిః | = హోమద్రవ్యమును, |
| భోజినా | = భుజించు చున్నట్టి, |
| పూర్వేణ పూరుషేణ | = ఆదిపూరుషుడైన సుదర్శనాళ్వాన్‌చేతను, (బడబాయనెడి అగ్నిచేతను) |
| ఆక్రాంత | = అధిష్ఠించబడిన, |
| మధ్యే | = మధ్యప్రదేశము గలిగినట్టియు, (సముద్ర మధ్యమున అగ్ని బడబా (ఆడ గుఱ్ఱము) రూపముననుండి జలమును హరించు చున్నటుల సుదర్శనాళ్వాన్ చక్ర మధ్యమున నుండి దుష్టులను సంహరించుచుండెనని భావము.) |

ప్రస్ఫూర్జత్ = మిక్కిలి ప్రకాశ మానములైన,

ప్రాజ్య = ఉత్కృష్టములైన,

రత్నే = రత్నములు గలిగినట్టి, (సముద్రమును. చక్రమును, శ్రేష్టములైన రత్నములను గలిగి యుండినవని భావము,)

రథపదజలధౌ = సుదర్శనమనెడి సముద్రమందు,

అరవితతిః = ఆకులయొక్క సమూహము,

ఏధమానైః = ధారాళముగా వృద్ధినొందుచున్న,

స్ఫులింగైః = అగ్నికణములచేతను,

విద్రుమాణాం = పగడములయొక్క,

శ్రియం = శోభను,

విస్తృణానా = వ్యాపింపజేయుచున్నదగుచు (సుదర్శనమునుండివెడలుచున్న యగ్నికణములు సముద్ర మందు ఉండెడి పగడపు ముక్కల వలె ప్రకాశించు చుండెనని భావము.)

వః = మీకు,

భద్రం = మంగళమును,

విధత్తాం = చేయుగాక.

**తాత్పర్యము :-**

ఈ శ్లోకమందు సుదర్శనము సముద్రముతో పోల్చబడినది. సముద్ర మధ్యంబున బడబానలమువలె, సుదర్శన మధ్యంబున సుదర్శనాళ్వాన్ వేంచేసి యుండిరి. బడబానలము సముద్రజలమును హరించినటుల సుదర్శనాళ్వాన్ దుష్టమానవులను సంహరించు చుండిరి. సముద్రమువలె సుదర్శనమును శ్రేష్ఠములైన రత్నములను గలిగియుండెను. సుదర్శన సంబంధమైన యాకులనుండి పుట్టిన యగ్నికణములు సముద్రమందలి పగడపుముక్కల వలె ప్రకాశించుచుండెను. అట్టి అరలు భక్తులగు మీకు మంగళములను ప్రసాదించుగాక!.

వ్యాఖ్యానము: -

జ్వాలేతి॥ జ్వాలా కల్లోలమాలా నిబిడపరిసరాం,కల్లోలానాం-తరంగాణాం। మాలా పఙ్క్తయః, జ్వాలాః-దీప్తయఏవ । కల్లోలమాలా తాభిర్నిబిడో నిరంతర నీరంధ్రః। పరిసరః - సన్నిహిత ప్రదేశో యస్యా స్తాం । నేమివేలాం,నేమిః ప్రధిరేవవేలా। సముద్రోద్వేల్లన నివారకహేతుః తాం దధానే బిభ్రతీ। భువన మయ హవిర్భోజినా, భువనమయం - జగన్మయం, జలమయంచ తదేవహవిః -హవ్యం।తం భుక్తే ఇతి భువనమయ హవిర్భోజినా।పూర్వేణ పురుషేణ అగ్నిపురుషేణ సుదర్శన భగవతా। సముద్రపక్షే బాడబజాతవేదసా చ । ఆక్రాంత మధ్యే, ఆక్రాంత -మధిష్ఠితం మధ్యం యస్యసః తస్మిన్। ప్రస్ఫూర్జత్ప్రాజ్యరత్నే, ప్రస్ఫూర్జంతీ- ప్రకాశమానాని । అతఏవ ప్రాజ్యా న్యుత్కృష్టాని। రత్నాని -మణయోయస్య తస్మిన్ । రథపదజలధౌ, రథపదం- స్యందనచరణః। సుదర్శనమేవ జలధిః। తస్మిన్ అరవితతిః । ఏధమానైః - నిరర్గళేవ ఉత్తరోత్తరం ప్రవర్ధమానైః। స్ఫులింగైః- అగ్నికణైః। విద్రుమాణాం-ప్రవాళఖండానాం। శ్రియం-శోభాం।విస్తృణానా విస్తారయంతీ సతి। వః । భద్రం కల్యాణం। విధత్తాం- కరోతు॥

కల్లోలినీ వల్లభోఽపి కల్లోలపరంపరా పరికరిత పరిసర వేలావాన్ నిపీత జ్వల బడబానలా క్రాంత మధ్యప్రదేశశ్చ ప్రకాశమాన నూతన విద్రుమ మల్లికా వేల్లిత పరిసరశ్చ అంతరంగిత జ్వాలాషండమండిత నేమిమండలభువన మధ్యవర్తీ, ప్రత్యర్థి వైయ్యర్థ్యం సమర్థయతా భగవతా సుదర్శన పురుషేణాధిష్ఠిత మధ్యభాగేషు స్ఫురత్వ భావవిభావనా సంభావిత దివ్యరత్నోజ్జ్వలే చక్రనాభౌ ప్రకాశమానా అరవితతి ర్నిరంతర నిర్యత్కృశానుకణైః. విద్రుమ శ్రియం విస్తారయంతీ సతీ భవతాం భద్రాణి ప్రచురీకరోత్విత్యర్థః॥

నాసీర స్వైరభగ్న ప్రతిభట రుధిరాసార ధారావసేకాన్
ఏకాంత స్మేర పద్మప్రకర సహచర చ్ఛాయయా ప్రాప్య నాభ్యా ।
ముక్తానీ వాంకురాణి స్ఫురదనలశిఖా దర్శిత ప్రాక్ప్రవాళాని
అవ్యాఘాతేన భవ్యం ప్రదదతు భవతాం దివ్యహేతే రరాణి ॥ 44

టీకా: -

నాసీర....ధారావసేకాన్,

నాసీర = సేనాగ్రమందు సంచరించునట్టియు,

స్వైర = యధేచ్ఛగా,

భగ్న = చంపబడిన,

ప్రతిభట = శత్రుసైన్యములయొక్క,

రుధిర = రక్తముయొక్క,

ఆసార = వర్షముయొక్క,

ధారా = ధారచేతను,

అవసేకాన్ = తడుపుటలను,

ప్రాప్య = పొంది,

ఏకాంత.. ఛాయయా,

ఏకాంత = బాగుగా,

స్మేర = వికసించినట్టి,

పద్మప్రకర = పద్మసమూహముతో,

సహచర = సమానమైన,

ఛాయయా = కాంతిగలిగినట్టి,

నాభ్యా = పిండిక చేతను, (మధ్యనుండు దిమ్మ)

ముక్తాని = విడిచిపెట్టబడిన,

అంకురాణీవ = మొలకలవలె నున్నట్టియు,

(నీటిచేతడుప బడిన పాదునందలి బీజాంకురములవలె, రక్తపాతముచే తడుపబడిన చక్రరాజము యొక్క మధ్యభాగమునందలి, అరములు ప్రకాశించుచుండెనని భావము.)

స్ఫురదనల...ప్రవాళాని,

స్ఫురత్ = ప్రకాశమానమైన,

అనల = అగ్నియొక్క,

శిఖా = మంటలచేతను,

దర్శిత = చూపింపబడిన,

| | | |
|---|---|---|
| ప్రాక్ ప్రవాళాని | = | ముందుగా బుట్టిన చిగుళ్లుగలిగినట్టి, (అంకురములకు ముందుగాబుట్టిన చిగుళ్ళు మార్దవముగలిగి యెఱ్ఱగా నుండునట్లు, అరాగ్రములయందలి అనలజ్వాలలు నూతనముగాబుట్టిన చిగురుటాకు లవలె ప్రకాశించుచుండెనని భావము.) |
| **దివ్యహేతేః** | = | సుదర్శనముయొక్క |
| **అరాణి** | = | ఆకులు, |
| **భవతాం** | = | మీకు, |
| **అవ్యాఘాతేన** | = | నిరర్గళముగా, |
| **భవ్యం** | = | మంగళమును, |
| **ప్రదదతు** | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనముయొక్క మధ్యయందలి పిండిక శత్రురక్తముచే పూయబడి కమల సమూహము వలె ప్రకాశించుచుండెను. చుట్టునుండు అరలు అంకురములువలె కనబడుచుండెను. అరాగ్ర మందలి అగ్నిజ్వాలలు అప్పుడే పుట్టిన చిగురుటాకులవలె నుండెను. ఇట్టి యరలు భక్తులగు మీకు భద్రములను నిరర్గళముగా నిచ్చుగాక.

**వ్యాఖ్యానము:-**

నాసీరేతి॥ నాసీర స్వైరభగ్నప్రతిభట రుధిరాసార ధారావసేకాన్, స్వైరం - యథేచ్ఛం। భగ్నాః- నిర్లజ్జం పలాయితాఇతి యావత్। నాసీరా-స్సేనాగ్రేసరాః -సేనాముఖప్రధావిన ఇత్యర్థః॥నాసీరాశ్చ స్వైరభగ్నాశ్చ తే ప్రతిభటాః॥ తేషాం రుధిరాసారధారాః -శోణితవృష్టిధారాః॥ తాభి స్సంజాతాః- అవసేకాః॥ తాన్ ప్రాప్య-అధిగత్య। ఏకాంతస్మేర పద్మని తేషాం ప్రకర స్సమూహః॥తస్య సహచరః - బంధుః॥ ఛాయా-కాంతిః॥ యస్యా స్సా తయా నాభ్యా। పిండికయా - ముక్తాని - త్యక్తాని। ప్రసూతానీతియావత్ । అంకురాణీవ-శోణిత వర్షధారావసిక్త నాభ్యాలవాలస్థిత బీజసంభూతాంకురాణీవ స్థితాని। స్ఫురదనలశిఖా దర్శిత ప్రాక్ప్రవాళాని, స్ఫురంత్యః- ప్రకాశమానాశ్చ। తాః

అనలశిఖా-వహ్నిజ్వాలాశ్చ। తాభి ర్దర్శితాని-ప్రకటితాని। ప్రాక్ప్రవాళాని ప్రథమ సంభూతాని కిసలయాని పత్రాణి యేషాంతాని। దివ్యహేతే- స్సుదర్శన స్యారాణి। భవతా మవ్యాఘాతేన - నిష్ప్రత్యూహేన। భవ్యం- భద్రం। ప్రదదతు- ప్రదిశంతు॥

ప్రత్యర్థిపటల వినిర్గళ ద్రుధిరధారాసిక్తతయా వికసత్తరుణారుణాంబుజ ప్రసూనాభి సంభూతిని స్వాంచలజ్వలన జ్వాలావళీ లీలాపత్రికా న్యంకురాణీవ ప్రకాశమానాని సుదర్శనారాణి భవతాం భద్రమవిఘ్నేన వితరంత్విత్యర్థః॥

**దావోల్కామండలీవ ద్రుమగణగహనే బాడబస్యేవ వహ్నేః**
**జ్వాలావృద్ధి ర్మహాబ్ధౌ ప్రవయసి తమసి ప్రాతరర్క ప్రభేవ ।**
**చక్రే యా దానవానాం హయకరటి ఘటాసంకటే జాఘటీతి ।**
**ప్రాజ్యం సా వః ప్రదేయా త్పదమరపరిష త్పద్మనాభాయుధస్య ॥45**

*టీకా: -*

| | | |
|---|---|---|
| యా | = | యేఅరలయొక్క సమూహము, |
| ద్రుమ | = | వృక్షములయొక్క, |
| గణ | = | సమూహము చేతను, |
| గహనే | = | ప్రవేశించుటకు శక్యముకానివనమందు, |
| దావ | = | కారుచిచ్చుయొక్క, |
| ఉల్కా | = | మిణుగురుల యొక్క, |
| మండలీవ | = | సమూహమువలెనున్నదో, (కారుచిచ్చువలె మహారణ్యములను నాశనము చేయునదని భావము) |
| మహాబ్ధౌ | = | మహాసముద్రమందు, |
| బాడబస్య | = | బడబా సంబంధమైనట్టి, |
| వహ్నేః | = | అగ్నియొక్క, |
| జ్వాలావృద్ధిః ఇవ | = | మంటల సమూహమువలెనున్నదో, (సముద్ర మందలి బడబాగ్నియొక్క జ్వాలాసమూహము వలె ప్రకాశించుచుండునని భావము.) |

| | | |
|---|---|---|
| ప్రవయసి | = | దట్టమైన, |
| తమసి | = | చీకటియందు, |
| ప్రాతరర్క ప్రభేవ | = | ప్రాతఃకాల సూర్యకాంతివలె నున్నదో, (సూర్య కాంతివలె గాఢాంధకారమును పటాపంచలగు నట్లు చేయుచుండెనని భావము) |
| హయ | = | గుఱ్ఱములయొక్కయు, |
| కరటి | = | ఏనుగులయొక్కయు, |
| ఘటా | = | సమూహము చేతను, |
| సంకటే | = | దట్టమైన, |
| దానవానాం | = | రాక్షసులయొక్కయు, |
| చక్రే | = | సమూహమందు, |
| జాఘటీతి | = | క్రీడించుచున్నదో, (గుఱ్ఱములతో యేనుగులతో కూడిన రాక్షస సైన్యమును ధ్వంసము చేయుచుండెనని భావము) అట్టి, |
| పద్మనాభాయుధస్య | = | విష్ణుమూర్తి ఆయుధమైన సుదర్శనముయొక్క, |
| సా అరపరిషత్ | = | ఆ అరసమూహము, |
| వః | = | మీకు. |
| ప్రాజ్యం | = | గొప్పదియగు, |
| పదం | = | దృష్టాదృష్టరూపమగు సాటిలేనియైశ్వర్యమును, |
| ప్రదేయాత్ | = | ఇచ్చుగాక. (దృష్టైశ్వర్యము అనగా ధనాదికము. అదృష్టైశ్వర్యము అనగా మోక్షము.) |

**తాత్పర్యము :-**

సుదర్శనముయొక్క అరసమూహము కారుచిచ్చువలె మహారణ్యములను నశింపజేయును. బడబాగ్నివలె సముద్రజలమును హరించును. బాలార్కప్రకాశమువలె దట్టమైన చీకట్లను పోగొట్టును. ఇట్టి అరసమూహము భక్తులగు మీకు దృష్టాదృష్టరూప మహదైశ్వర్యము నొసంగుగాక.

వ్యాఖ్యానము:-

యా సుదర్శనారపరిషత్। ద్రుమగణగహనే-ద్రుమాణాం వృక్షాణాం। గణైస్సంఘైః। గహనే- దుష్ప్రవేశవనే ।దావోల్కామండలీవ- దావానలజ్వాలా సమూహ ఇవ।- మహాబ్ధౌ - సముద్రే। బాడబస్య వహ్నేః-బడబాముఖ జాతవేదసః। జ్వాలావృద్ధిరివ- అర్చిషాం సమృద్ధిరివ। ప్రవయసి-నిబిడతరే। తమసి-తిమిరపటలే। ప్రాతరర్కప్రభేవ-ప్రాతః ప్రవృద్ధమాన సూర్యప్రకాశ ఇవ-హయకరటి ఘటాసంకటే-అశ్వైర్గజఘటాభిస్సంకులే। దానవానాం-దనుజనుషాం, చక్రే సమూహే। జాఘటీతి- చేష్టతే,రారటీతివా పాఠః। పద్మనాభాయుధస్య- సుదర్శనస్య, సా-తాదృశా,అరపరిషత్ -అరసమూహః ।వః। భవతాం। ప్రాజ్య- ముత్కృష్టరూపం। నిరతిశయమైశ్వర్యం। ప్రదేయాదితి॥

పల్లవిత కోరకిత కుసుమిత ఫలిత వల్లికామల్లికాజాల వల్లిత వల్లకీ తాల తమాల సాల ప్రముఖనానావిధ తరుషండ మండితవనే, విజృంభమాణ దవదహన కరాళజ్వాలా జ్వాలావళీ విలాసఇవ, సప్తార్ణవసలిల సంభార సంరంభనిపుణ బడబానల ఘుమఘుమిత ప్రభాపటలమివ, పరిణత తిమిరపటలే ప్రభాకరప్రభా ప్రభావఇవ, రథతురగేభ కరటిఘటా భటసం కీర్ణదానసైన్యే బహుధాప్రహారం విహరమాణా ప్రహరణాధిపతే రరవితతి ర్భవతా ముత్కృష్టపదం ప్రదేయాదిత్యర్థః॥

తాపా ద్దైత్యప్రతాపాతప సముపచితా త్త్రాయమాణం త్రిలోకీం
లోలై ర్జ్వాలాకలాపైః ప్రకటయ దభిత శ్శీనపట్టాంచలాని ।
ఛత్రాకారం శలాకా ఇవ కనకకృతా శ్శౌరి దోర్దండలగ్నం
భూయాసు ర్భూషయంత్యో రథచరణమరస్ఫూర్తయః కీర్తయే వః॥46

టీకా:-

దైత్యప్రతాపాతప సముపచితాత్-

| | |
|---|---|
| దైత్య | = రాక్షసులయొక్క |
| ప్రతాప | = పౌరుషమనెడి, |
| ఆతప | = ఎండచేత, |
| సముపచితాత్ | = సంపాదింపబడిన, |
| తాపాత్ | = సంతాపమువలన. |

త్రిలోకీం = ముల్లోకములను,
త్రాయమాణం = రక్షించుచున్నట్టియు, (సుదర్శనము రాక్షసుల వలన బాధలేకుండా లోకత్రయమును రక్షించు చున్నదని భావము.)
అభితః = అంతటను,
లోలైః = సంచలించుచున్న,
జ్వాలాకలాపైః = మంటలయొక్క సమూహములచే,
చీన పట్టాంచలాని = సన్నని పట్టువస్త్రములయొక్క అంచులను,
ప్రకటయత్ = వ్యాపింపజేయుచున్నట్టి (చక్రరాజము చుట్టునుండు జ్వాలాసమూహములు ఛత్రమునకు చుట్టును వ్రేలాడు జాలరువలె ప్రకాశించుచుండెనని భావము.)

శౌరి.........లగ్నం,
శౌరి = విష్ణుమూర్తియొక్క,
దోర్దండ = బాహుదండ మందు,
లగ్నం = సంక్రమించి నటువంటి,
ఛత్రాకారం = గొడుగువలె నున్నట్టి,
రథచరణం = సుదర్శనమును, (శ్రీరంగనాథుని బాహు దండముగొడుగుకామవలెను, సుదర్శనము గొడుగువలె నుండునని భావము.)
భూషయంత్యః = అలంకరించుచున్నట్టియు,
కనకకృతాః = బంగారముతో చేయబడినట్టి,
శలాకా ఇవ = కడ్డీలవలెనున్నట్టి,
అరస్ఫూర్తయః = ఆకులయొక్క వ్యాపించుటలు, (గొడుగును విప్పుటకు ముడుచుటకును సాధనములగు బెత్తములవలె సుదర్శనమనెడి ఛత్రమునకు అరములు (ఆకులు) బంగారుంతో చేయబడిన బెత్తములవలె ప్రకాశించు

చండెనని భావము.)

వః = మీయొక్క

కీర్తయే = యశస్సుకొఱకు,

భూయాసుః = అగుగాక.

**తాత్పర్యము :-**

ఈ శ్లోకమందు సుదర్శనము ఆతపత్రముగా వర్ణింపబడెను. సుదర్శనము ఛత్రముగను, దానిచుట్టునుండు జ్వాలలు గొడుగుచుట్టును వ్రేలాడు జాలరువలె నుండెను. మధ్యనుండు ఆకులు గొడుగునకు అడ్డముగా వేయబడు బెత్తమువలె నుండెను. శ్రీరంగనాయకునియొక్క బాహు దండము గొడుగుకాడవలె ప్రకాశించుచుండెను. ఛత్రము ఆతప బాధనుండి సమస్త జనులను కాపాడునట్లు,. సుదర్శనము దుర్మార్గులగు రాక్షసులనుండి లోకత్రయమును రక్షించు చుండెను. ఇట్టి సుదర్శనము భక్తులకు మహాయశస్సు నొసంగుగాక!.

**వ్యాఖ్యానము:-**

తాపాదితి॥ దైత్యప్రతాపాతపసముపచితాత్, దైత్యానా- మసురాణాం। ప్రతాపః ప్రత్యర్థి జన స్వాంత సంతాపకృ త్తేజ స్సఏవ। ఆతపస్తేన। సముపచితాత్-సంవర్ధితాత్ సంపాదితాదితి యావత్। తాపాత్ । త్రిలోకీం-త్రిభువనం। త్రాయమాణం-రక్షణం కుర్వాణం। అభితో-లోలైః,పరితః పరివర్తమానైః। జ్వాలాకలాపైః - అర్చిషాంపటలైః। చీనపట్టాంచలాని- ఆతపత్రం పరీత్య ప్రలంబమాన సూక్ష్మపట్టవస్త్రలాంచలాని। ప్రకటయత్-వ్యక్తీకుర్వత్। అనుకుర్వదిత్యర్థః । శౌరిదోర్దండలగ్నం, శౌరేః - శ్రీరంగనాధస్య। దోర్దండే లగ్నం -సక్తం, ఛత్రాకారం-ఆతపత్రస్యాకార ఇవాకారో యస్య తత్ । రథచరణం - సుదర్శనం। భూషయంత్యః - కనకకృతాః । కార్తస్వరవిరచితాః -శలాకాః కణికాఇవ। ప్రతీయమానాః- అరస్ఫూర్తయః-అరవిజృంభణాని। వః। యుష్మాకం। కీర్తయే యశసే। భూయాసుః। భవంతు॥

ఆతపత్రంచ జనమాతపా త్త్రాయతే పరితః ప్రలంబమాన పట్టవసనాంచలంచ, వేణుశకలవిరచిత శలాకా రమణీయంచ, వైణవదండ సంయుక్తం చ, నిర్మర్యాద విజృంభ మాణ విమతవ్రాత ప్రతాపాతప ప్రోద్యత్తాప సమృద్ధిత స్త్రిభువనం సంత్రాయమాణం, భృశం లోలార్చిభిః పరితః పరివృత

పటం, విసృష్టితాష్టాపదరేఖాచిహ్నిత లంబమాన లసత్పట్టాంశుకా లింగనం, స్వర్లోక ద్రుమశాఖా ప్రతిభట శ్రీరంగనాథోల్లస న్మహాభుజదండ విలగ్న చక్ర, మనిశం సంభూషయంతం పరం కనకవిరచిత శలాకాఇవ ప్రతీయమానా స్సుదర్శనార స్ఫూర్తయః కీర్తయే భవతాం భవంత్విత్యర్థః॥

**నాభీశాలానిఖాతాం సహనసముచితాం వైరిలక్ష్మీవశానాం**
**సంయద్వారీ హృతానాం సమనువిదధతీ కాంచనాలాన పంక్తిమ్ ।**
**రాజ్యాచ ప్రాజ్యదైత్యవ్రజ విజయ మహోత్తంభితానాం భుజానాం**
**తుల్యా చక్రారమాలా తులయతు భవతాం తూలవ చ్ఛత్రులోకమ్॥ 47**

టీకా:-

నాభీతి॥ సంయద్వారీహృతానాం,

| | |
|---|---|
| సంయత్ | = యుద్ధరంగమనెడు, |
| వారీ | = ఏనుగులను పట్టుకొనుటకు త్రవ్వబడిన గోతిచేత, |
| హృతానాం | = గ్రహింపబడినట్టి, |
| వైరిలక్ష్మీవశానాం, | |
| వైరి | = శత్రువులయొక్క |
| లక్ష్మీ | = సంపదకు, |
| వశానాం | = స్వాధీనమైనఆడయేనుగులను, (గోయిత్రవ్వి యేనుగులను స్వాధీనముచేసుకొను నట్లు శత్రువులను యుద్ధంబున నోడించి వారిసంపదలు స్వాధీనముచేసికొనబడు చుండెనని భావము.) |
| సహనసముచితాం, | |
| సహన | = కట్టుటకు, |
| సముచితాం | = తగినట్టియు, |
| నాభీశాలానిఖాతం, | |
| నాభీ | = సుదర్శనముయొక్క మధ్యప్రదేశమనెడి, |
| శాలా | = గృహమునందు, |

నిఖాతాం = పాతబడినట్టి,

కాంచనాలాన పంక్తిం,

కాంచన = బంగారు వికారమగు,

ఆలాన = ఏనుగులను కట్టు కట్లలయొక్క

పంక్తిం = వరుసను,

సమనువిదధతీ = అనుకరించు నట్టి, (సుదర్శనముయొక్క మధ్యప్రదేశము ఏనుగులనుకట్టు గృహమువలెను, ఆమధ్య ప్రదేశమునకు చుట్టునుండెడియాకులు ఏనుగులను కట్టుటకు పాతబడిన కట్టు కొయ్యలవలెను ప్రకాశించు చుండెనని భావము).

ప్రాజ్యదైత్యవ్రజ విజయ మహోత్తంభితానాం,

ప్రాజ్య = గొప్పదైన,

దైత్య = రాక్షసులయొక్క,

వ్రజ = సమూహమును,

విజయ = జయించుట యందలి,

మహో = సంతోషముచేతను,

ఉత్తంభితానాం = చాచబడినట్టి,

భుజానాం = బాహువుల యొక్క

రాజ్యా = పంక్తితో,

తుల్యా = సమానమైనట్టి, (సుదర్శనముయొక్కఆకులు గొప్పదియగు రాక్షస సమూహమును జయించుటకు చాపబడిన చేతులవలె ప్రకాశించుచుండెనని భావము).

చక్రారమాలా = సుదర్శనముయొక్క ఆకులసమూహములు,

భవతాం = మీయొక్క

శత్రులోకం = శత్రుసమూహమును,

**తూలవత్** = దూదినివలె,

**తులయతు** = ఎగుర గొట్టుగాక. ఏకునప్పుడు దూదిని ఎగురగొట్టునట్లు శత్రువులను నశింప జేయు చుండెనని భావము.

**తాత్పర్యము :-**

గోయిత్రవ్వి యేనుగులను స్వాధీనముచేసుకొనునట్లు సుదర్శన మూర్తి శత్రువులను యుద్ధంబున నోడించి వారిసంపదలు స్వాధీనముచేసి కొనుచుండెను. సుదర్శనముయొక్క మధ్య ప్రదేశము ఏనుగులనుకట్టు గృహమువలెను ఆ మధ్యప్రదేశమునకు చుట్టునుండెడి యాకులు ఏనుగులను కట్టుటకు పాతబడిన కట్టుకొయ్యలవలెను ప్రకాశించు చుండెను.

సుదర్శనముయొక్క అరలు రాక్షససమూహమును జయించుటకు చాపబడిన చేతులవలె ప్రకాశించుచుండెను. ఇట్టి యాకులు భక్తులయొక్క శత్రుసమూహమును దూదిపింజవలె నెగుర గొట్టుగాక.

**వ్యాఖ్యానము:-**

నాభీతి॥ సంయద్వారీహృతానాం - సంయద్యుద్ధమేవ। వారీ- గజ గ్రహణాయ కృతం తృణాచ్ఛాదితంగర్తం। "వారీతు గజబంధన"మిత్యమరః, తృణాచ్ఛాదితే గంభీరే గర్తే నిపతితం గజం గృహ్ణంతీతి ప్రసిద్ధిః॥ తయా హృతానాం- గృహీతానాం। వైరిలక్ష్మీవశానాం- ప్రతీప మహీ పాలానాం లక్ష్మ్య స్సంపదఏవ। వశాః-కరిణ్యః॥ తాసాం। "వశాస్త్రీ కరిణీ వంధ్యే"త్యమరః నహన సముచితాం, నహనస్య-బంధనస్య। సముచితాం- సమ్యగ్యోగ్యాం। నాభీశాలా నిఖాతాం, నాభిః-పిండికైవ। శాలా తస్యాం- నిఖాతాం-దృఢతరకీలితాం। ప్రతిష్ఠాపితా మితియావత్। కాంచనాలాన పంక్తిం, ఆలానాని-గజబంధన స్తంభాః॥ తేషాం పంక్తిభిః॥ కనక విరచితా చా సావాలానపంక్తి శ్చతాం సమనువిదధతీ- సమ్యగనుకుర్వాణా। ప్రాజ్యదైత్య వ్రజ విజయ మహోత్తంభితానాం- బహుళతర దితితనుజనికర విజయోత్సవేన ఉద్ధృతానాం భుజానాం- బాహుదండానాం। రాజ్యా- పంక్త్యాచ। తుల్యా- సదృశా। చక్రారమాలా-సుదర్శనార శ్రేణి ర్భవతాం। శత్రులోకం-ప్రత్యర్థి

సమూహం -తూలవత్సంస్కార విశేషేణ లఘుభూత కార్పాసమివ। తులయతు-ఉత్‌క్షిప్య నిర్మూలయతు॥

రణయంత్రగృహీత వైరిలక్ష్మీ కరిణీనాం నహనాయ సన్నిఖాతాం నాభిశాలాయాం కాంచనాలానవితతిం దైతేయవిజయోద్భూత మహోద్ధృత భుజావళిం భృశమనుకుర్వాణ శ్చక్ర రాజారమాలికా ప్రత్యర్థివర్గం భవతాం ప్రధావయతు తూలవదిత్యర్థః॥

**ఆనేమే శ్చక్రవాళా త్త్విషఇవ వితతాః పిండికాచండదీప్తేః**
**దీప్తాదీపా ఇవారా ద్గహనరణతమీగాహినః పూరుషస్య।**
**శాణే రేఖాయితానాం రథచరణమయే శతృశౌండీర్య హేమ్నాం**
**రేఖాః ప్రత్యగ్రలగ్నా ఇవ భువన మరశ్రేణయః ప్రీణయంతు॥ 48**

**టీకా:-**

**ఆనేమేరితి॥**

| | | |
|---|---|---|
| **ఆనేమేశ్చక్రవాళాత్** | = | నేమియనెడి లోకాలోక పర్వతముల పర్యంతము, |
| **వితతాః** | = | వ్యాపించినట్టియు, |
| **పిండికా చండదీప్తేః,** | | |
| **పిండికా** | = | సుదర్శనచక్ర మధ్యనుండు కుంచమనెడి, |
| **చండదీప్తేః** | = | సూర్యునియొక్క |
| **త్విషఇవ (స్థితాః)** | = | కిరణములవలె నున్నట్టియు, |
| **గహన రణతమీ గాహినః,** | | |
| **గహన** | = | ప్రవేశించుటకు శక్యముగాని, |
| **రణ** | = | యుద్ధమనెడి, |
| **తమీ** | = | చీకటి సమూహ మందు, |
| **గాహినః** | = | ప్రవేశించునట్టి, |
| **పూరుషస్య** | = | సుదర్శనాఖ్యునుయొక్క, |
| **ఆరాత్** | = | సమీప మందు, |
| **దీప్తాః** | = | వెలుగుచున్న, |
| **దీపాఇవ(స్థితాః)** | = | దీపములవలె నున్నట్టియు, |

| | | |
|---|---|---|
| రథచరణ మయే | = | చక్రమనెడి, |
| శాణే | = | వరుపుడురాతియందు, (గీటురాయి) |
| రేఖాయితానాం | = | గీయబడిన గీతలువలె కనబడు చున్నట్టి, |
| శత్రుశౌండిర్యహేమ్నాం, | | |
| శత్రు | = | శత్రువులయొుక్క, |
| శౌండీర్య | = | గర్వమనెడి, |
| హేమ్నాం | = | బంగారముయొుక్క, |
| ప్రత్యగ్రలగ్నాః | = | అప్పుడేగీయబడిన, |
| రేఖాఇవ(స్థితాః) | = | రేఖల వలెనున్నట్టి, |
| అరశ్రేణయః | = | ఆకులపంక్తులు, |
| భువనం | = | లోకమును, |
| ప్రీణయంతు | = | సంతోషపెట్టుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనముయొుక్క చుట్టునుండు నేమి ప్రపంచమునకు చుట్టునుండు లోకాలోక పర్వతమువలె నుండెను. మధ్యనుండు దిమ్మ సూర్యునివలె నుండెను. ఆదిమ్మనంటి నేమి వరకును వ్యాపించియుండు ఆకులు లోకాలోక పర్వతములవరకును వ్యాపించిన సూర్య కిరణములవలె ప్రకాశించుచుండెను. మరియు ఆయాకులు ప్రవేశింప శక్యముగాని యుద్ధ మనెడి చీకటియందు ప్రవేశించు సుదర్శనమూర్తికి వెలుతురు నిచ్చునట్టి దీపములవలె నుండెను. చక్రమనెడి వరుపుడురాతి (ఒరిపిడి)యందు గీయబడిన శత్రువుల గర్వమనెడి బంగారపు గీతలవలెను ప్రకాశించుచుండెను. అట్టియాకుల పంక్తులు లోకమును సంతోషపెట్టుగాక.

ఈశ్లోకమునందు సుదర్శనముయొుక్క యాకుల పంక్తులకు సూర్యకిరణ సాదృశ్యమును జెప్పుటచే సమస్తలోకవ్యాపకత్వము పరిశుద్ధత్వము చెప్పబడెను. దీపసామ్యమును జెప్పుటచే చీకటిని పోగొట్టునదిగా మంగళకరమైనదిగను సూచింపబడినది. బంగారు రేఖలతో సాదృశ్యమును జెప్పుటచే సౌందర్యము ఋజుత్వమును సూచింపబడెను.

వ్యాఖ్యానము: -

ఆనేమేరితి॥ ఆనేమే శ్చక్రవాళా-త్పధేరేవ లోకాలోక పర్వతాత్। నేమిసంజ్ఞిక లోకాలోక పర్యంత మిత్యర్థః। పరీత్య వృత్త్యా నేమి శ్చక్రవాళాచల ఇవ తిష్ఠతి। ఆఙ్మర్యాదాభి విధ్యోరితి వాజ్। వితతా-నేమిశ్చక్రవాళపర్యంతం వ్యాప్తాః। పిండికాచండదీప్తేః-నాభిసంజ్ఞిక సూర్యస్య, త్విషఇవ -మయూఖాఇవ। తేజస్వితయా- వర్తులతయా। నాభి-స్సూర్యమండలమివ తిష్ఠతి-గహన రణతమీగాహినః- దుష్ప్రవేశసంగరతమీప్రావేశినః। పూరుషస్య- సుదర్శనస్యారా -త్సమీపే । తిమిరపటల-నిఘట్టనార్థం।దీప్తాః ప్రకాశమానాః దీపాః ప్రదీపకణికా ఇవ రథచరణ మయే- చక్రసంజ్ఞికే। శాణే-నికషోపలే। రథచరణమయఇతి స్వార్థేమయట్। రేఖాయితానాం రేఖా కారాకారితం యథాభవతి తథా। సంఘర్షితానాం। శత్రుశౌండి ర్యహేమ్నాం- ప్రత్యర్థి మదకాంచనానాం । ప్రత్యగ్రలగ్నాః-సద్యస్సంసక్తాః। రేఖాకారాఇవ స్థితా। అరశ్రేణయః-పంక్తీ భూతాన్యరాణి। భువనం-విష్టపం। ప్రీణయంతు- ప్రీతిం॥ జనయంతు ఆనందయంత్విత్యర్థః॥

అరశ్రేణ్యా స్తరణిః కిరణసాదృశ్య కథనేన నిఖిలభువనవ్యాపిత్వ పరిశుద్ధత్వే ప్రత్యపాది. దీపసామ్యకథనేన తమోనివర్తకత్వం మంగళాకరత్వంచ ప్రతిపాదితం. కాంచనరేఖా తుల్యతాకథనేన రామణీయక మార్జవంచ ప్రతిపాదితం భవతి। పిండికా చండాంశు మారభ్య నేమి చక్రవాళాచలపర్యంతం వ్యాప్తాః కిరణాఇవ పరిశుద్ధాశ్చ-ఘోరతర సంగర నికురుం -బాంత స్సంచారిణం సుదర్శన పురుషం పరీత్య ప్రకాశమానాః-కరదీపికాఇవ తిమిరనిరాసకాః మంగళాకరా శ్చక్రరాజ శాణే పరిఘృష్యమాణాః కనకరేఖాఇవ ఋజవో రమణీయతరాశ్చ అరయః సకలభువనప్రీతయే భవంత్విత్యర్థః॥

దీప్తైరర్చిప్రరోహై ర్దళవతి విధృతే బాహునాళేన విష్ణోః
ఉద్యత్ప్రద్యోతనాభం ప్రథయతి పురుషం కర్ణికావర్ణికాయామ్।
చూడాలం వేదమౌళిం కలయతి కమలే చక్రనామ్నోపలక్ష్యే
లక్ష్మీం స్ఫారామరాణి ప్రతివిదధతు వః కేసరశ్రీకరాణి॥ 49

టీకా: -

దీప్తైరితి॥

| | |
|---|---|
| దీప్తైః | = ప్రకాశించునట్టి, |
| అర్చిప్రరోహైః, | |
| అర్చి | = జ్వాలలయొక్క, |
| ప్రరోహైః | = అంకుర ములచేతను, |
| దళవతి | = రేకులుగలిగినట్టియు, (సుదర్శనమనెడి పద్మమునకు దాని యందు వర్తులా కారము గనుద్భవించు జ్వాలాసమూహములు దళములవలెప్రకాశించుచుండె ననిభావము). |
| విష్ణోః | = శ్రీరంగనాయకునియొక్క, |
| బాహునాళేన | = చేయియనెడికాడచేతను, |
| విధృతే | = ధరించబడినట్టియు, (శ్రీరంగనాయకుని యొక్క హస్తమందు పద్మమువలెనుండు సుదర్శన మునకు ఆయనచేయి కాడగానుండె నని భావము). |
| ఉద్యత్ప్రద్యోతనాభం, | |
| ఉద్యత్ | = ఉదయించు చున్న, |
| ప్రద్యోతన | = సూర్యునియొక్క, |
| ఆభం | = కాంతివంటి కాంతిగలిగినట్టియు, (ఉదయసూర్యుని వలె ప్రకాశించు చుండెనని భావము). |
| పురుషం | = పురుషుని, సుదర్శనరూప పురుషుడని భావము. |
| కర్ణికావర్ణికాయాం, | |
| కర్ణికా | = చక్రమధ్యమున నుండు దిమ్మయొక్క, |
| వర్ణికాయాం | = బంగారువన్నె యందు, |

ప్రథయతి = ప్రకటనచేయునట్టియు సుదర్శనాళ్వాను చక్ర మధ్యముననుండు దిమ్మగా నుండెనని భావము,

చూడాలం = శిఖలుగలిగినట్టి,

వేదమౌళిం = వేదాంతమునుగా,

కలయతి = చేయుచున్నట్టియు సుదర్శనాళ్వాను ఉపనిషత్సమూహ ప్రతి పాద్యుడని భావము.

చక్రనామ్నోపలక్ష్యే = చక్రమను పేరుగలిగినట్టి,

కమలే = కమలమందు,

కేసర శ్రీకరాణి,

కేసర = కింజల్కములయొక్క,

శ్రీ = శోభను,

కరాణి = చేయుచున్నట్టి,(చక్రముయొక్క ఆకులు పద్మ మందలికర్ణికచుట్టునుండు కింజల్కముల వలె ప్రకాశించుచుండెనని భావము).

అరాణి = ఆకులు,

వః = మీకు,

స్ఫారాం = గొప్పదైన,

లక్ష్మీం = సంపత్తును,

ప్రతితవిదధతు = ఇచ్చుగాక.

**తాత్పర్యము :-**

శ్రీరంగనాథుని హస్తమందున్న సుదర్శనము పద్మము వలెను,ఆయనచేయి కాడవలెను, చక్రముచుట్టును వర్తులాకారముగానుండు కాంతిపుంజములు దళసమూహమువలెను, ఉపనిషత్ ప్రతిపాద్యుడగు సుదర్శనుడు చక్రమధ్యమున నుండెడి దిమ్మవలెను, ఆదిమ్మచుట్టు నుండు సహస్రారములు కమలమందు కర్ణికచుట్టునుండు కింజల్కములవలెను ప్రకాశించు చుండెను. అట్టి సుదర్శనచక్రముయొక్క ఆకులు భక్తులకు మిక్కిలి సంపదల నొసంగుగాక.

వ్యాఖ్యానము:-

దీప్తైరితి॥దీప్తైః-ప్రకాశమానైః అర్చిషాం-జ్వాలానాంప్రరోహైః। వర్తులతయా జాయమానై రంకురైః। దళవతి-పత్రవతి। కుండలిత జ్వాలాకలాపస్య పద్మదళ సామ్యం విష్ణోః-శ్రీరంగనాయకస్య। బాహునాళేన। విధృతే-సంకలితే। ఉద్యత్ప్రద్యోతనాభం, అవిర్భవతో భాస్కర స్యాభే వా భా యస్య సః। తం-ఉద్యన్మార్తాండ మండలసమమిత్యర్థః। పురుషం। కర్ణికా వర్ణికాయాం - కర్ణికాయాం వర్ణికా-అకారః-స్వరూపం। కర్ణికా తస్యాం విషయే "ప్రత్యయస్థా త్కా త్పూర్వస్యాత ఇదాప్యనుప" ఇతి వర్ణశబ్దా దుత్తర స్యాకారస్య ఇదాదేశః కర్ణికా స్వరూపవిషయఇతి యావత్। ప్రథయతి। చూడాలం-చూడా శిఖా అస్యాస్తీతి చూడాలః। తం వేదమౌళిం -శృతిశిరోభాగం వేదాన్త మితియావత్। కలయతి-గ్రథయతి।చక్రనామ్నా - సుదర్శననామధేయేన। ఉపలక్ష్యే - ఉప లక్షితుం యోగ్యే। అభిధేయ ఇతియావత్। కమలే। కేసరశ్రీకరాణి, కేసరాణాం - కింజల్కానాం। శ్రియం శోభాం కుర్వంతీతి కేసరశ్రీకరాణి-అరాణి। వః-యుష్మాకం। స్ఫారామ్- అత్యుజ్జ్వలాం। శ్రియం। ప్రతివిదధతు -కుర్వంతు॥

చక్రనామక కమలస్య కుండలిత జ్వాలాషండమేవ దళనికురుంబం, శ్రీరంగనాథ దక్షిణ భుజాదండఏవ నాళ శ్చక్రమధ్య ప్రదేశవర్తీ ప్రభాత ప్రభాకరప్రకాశ స్సుదర్శనపురుషః కర్ణికా వేదాన్తపరిమళః కర్ణికాత్వేన వర్ణితం సుదర్శనపురుషం పరీత్య ప్రకాశమానా న్యరాణ్యేవ కేసరాణి ఏతా దృశకమలత్వేన నిరూపితః చక్రరాజారాణి భవతాం సమృద్ధాం లక్ష్మీం ప్రదిశంత్విత్యర్థః॥

ధాతుస్యందై రమందైః కలుషిత వపుషో నిర్ఝరాంభః ప్రపాతాన్
అర్చిష్మత్యా స్వమూర్త్యా రథచరణగిరేర్నేమినాభీతటస్య।
వ్యాకుర్వాణారపంక్తి ర్వితరతు విభుతా విస్తృతిం విత్తకోటీ
కోటీరఛత్రపీఠీ కటక కరిఘటా చామరస్రగ్విణీం వః॥ 50

టీకా:-

ధాతుస్యందైరితి, నేమినాభీతటస్య,

| | |
|---|---|
| నేమి | = (సుదర్శనముయొక్క) అంచు, |
| నాభీ | = మధ్య యందుండెడి కుంచము అనెడి, |

తటస్య = చరియలుగలిగినట్టి,
రథచరణగిరేః = సుదర్శనమను పర్వతముయొక్క,
అరపంక్తిః = ఆకుల సమూహము,
అమందైః = అధికములైనటువంటి,
ధాతు స్యందైః = గైరికాదిధాతు రసములయొక్క ప్రవాహములచేతను,
కలుషిత వపుషః = ఎఱ్ఱగా జేయబడిన శరీరము గలిగినట్టి,
నిర్ఝరాంభః
ప్రపాతాన్ = ప్రవాహోదకములను,
అర్చిష్మత్యా = కాంతిగలిగినట్టి,
స్వమూర్త్యా = తనయొక్క యాకారముచేత,
వ్యాకుర్వాణా = వ్యాపించిన దగుచు,
విత్తకోటీ....స్రగ్విణీం,
విత్తకోటీ = అపరిమితధనమును,
కోటీర = భుజకీర్తులను,
ఛత్ర = గొడుగును,
పీఠీ = సింహాసనమును,
కటక = కడియములను,
కరిఘటా = గజ సమూహములను,
చామర = చామరములను,
స్రగ్విణీం = మాలికలను గలిగినట్టి,
విభుతాం = ఆగొప్ప యైశ్వర్యమును,
వః = మీకు,
వితరతు = ఇచ్చుగాక.

**తాత్పర్యము :-**

సుదర్శనమనెడి పర్వతమునకు నేమియను కుంచము చరియలుగా నుండెను పర్వతము నుండి ప్రవహించు నీరు చరియలయందలి గైరికాది ధాతురసములతో కలసి నదీప్రవాహము లను నెఱ్ఱగాజేయునట్లు, నేమి తన కాంతిచే అరములను

ఎఱ్ఱబారునట్లు చేయుచుండెను. అట్టి ఎఱ్ఱనికాంతి గలిగినట్టి యాకుల సమూహము మీకు అఖిలైశ్వర్యముల నిచ్చుగాక.

వ్యాఖ్యానము: –

ధాతుస్యందైరితి॥ నేమినాభీతటస్య, నేమి – శ్చక్రప్రధిశ్చనాభిః॥ పిండికాచ నేమినాభ్యౌ తేఏవ తటే యస్య సః॥ తస్యరథచరణగిరేః – సుదర్శనాద్రేః – అరపంక్తిః –అరమాలా–అమందైః – అనల్పైః॥ ధాతుస్యందైః గైరికరసస్రోతోభిఃకలుషిత వపుషః ఆవిలం వపు ర్యేషాంతే తాన్ । శోణీకృతా కారాన్॥ నిర్ఝరాంభః ప్రపాతాన్ – నిర్ఝరజలప్రవాహాన్॥ అర్చిష్మత్యా–దీప్తిమత్యా॥ జపాకుసుమ నికాశయేత్యర్థః । స్వమూర్త్యా – స్వాకారేణ॥ వ్యాకుర్వాణా – వివృణ్వానా । విస్తృణానేతి యావత్॥ విత్తకోటీ కోటీర ఛత్రపీఠీ కటకకరిఘటా చామర స్రగ్విణీం, కనకనికర కేయూర శ్వేతాతపత్ర ముక్తాసింహాసనమయ కరిబృంద చామర ప్రసూన మాలికారమణీయాం విభుతాం॥ విస్తృతం – వైభవాతిశయం॥ వః – యుష్మాకం॥ వితరతు – ప్రదిశతు॥

పృథుతర ప్రధి పిండికాసాను రమణీయస్య రథచరణ వసుంధరా ధరస్యారవితతిః ధాతు నిష్యంద సందోహసంబంధ కలుషితాకార నిర్ఝరజల ప్రవాహాన్ పద్మరాగప్రభాపటల రమణీయ స్వమూర్త్యా విస్పష్టయంతీ కనకకాహళీ కళాచికా ముక్తాఛత్రచామర పీఠికా కాంచన భృంగారు కటక కిరీట కేయూర కంఠికా కుండల త్రిసర పంచసరహార హీరాంగుళీయ్యక కనకోపవీత కాంచీనూపుర తురగగజ సురసుందరీసంకాశ పరిచారికా ప్రముఖానేక వస్తు నిస్తులాం లక్ష్మీం వః యుష్మాకం విస్తారయం త్విత్యర్థః॥

**ఇతి అరవర్ణనమ్**

# అథ నాభివర్ణనమ్

ఐక్యేన ద్వాదశానా మశిశిర మహసాం దర్శయన్తీ ప్రవృత్తిం
దత్త స్స్వర్లోకలక్ష్మ్యా స్తిలకఇవ ముఖే పద్మరాగద్రవేణ ।
దేయా ద్దైతేయ దర్పక్షతికరణరణ ప్రీణితాంభోజనాభిః
నాభి ర్నాభిత్వ మూర్వ్యా స్సురపతి విభవస్పర్ధి సౌదర్శనీ వః ॥ 51

టీకా: –

ఐక్యేనేతి॥

ద్వాదశానాం = పంద్రెండుగురైన,
అశిశిర మహసాం = సూర్యులయొక్క
ఐక్యేన = ఏకీభావముచేత పుట్టినటువంటి,
ప్రవృత్తిం = వ్యాపారమును,
దర్శయంతీ = ప్రకటించు నట్టియు(సుదర్శనముయొక్క మధ్యనుండు కుండలి ఒకే ఆకారమును పొందిన ద్వాదశా దిత్యులవలె నుండెనని భావము)

దైతేయ....నాభిః,
దైతేయ = రాక్షసులయొక్క
దర్ప = గర్వమును,
క్షతి = నశింప జేయుటకు,
కరణ = సాధనమైనట్టి,
రణ = యుద్ధముచేత,
ప్రీణిత = సంతోషింపజేయబడిన,
అంభోజనాభిః = భగవంతుడుగలిగినట్టియు, (యుద్ధమందు రాక్షసులను చంపి భగవంతునకు ప్రీతిని కలిగించుచుండెనని భావము.)
స్వర్లోకలక్ష్మ్యాః = స్వర్గలోకమనెడి లక్ష్మికి,
ముఖే = ముఖమందు,
పద్మరాగద్రవేణ = పద్మరాగమాణ్యిమువలె నెఱ్ఱగానుండు

| | | |
|---|---|---|
| | | ద్రవము చేత, |
| దత్తః | = | ఉంచబడిన, |
| తిలకఇవ | = | బొట్టువలెనున్న (సుదర్శననాభి స్వర్లోకలక్ష్మి యొక్క నుదుట నుంచబడిన యెఱ్ఱని బొట్టు వలె నుండెను. అనగా శత్రువులను నశింపజేసి స్వర్లోక వాసులకు అమితానందము కలుగజేయుచుండెనని భావము.) |
| సౌదర్శినీ | = | సుదర్శనసంబంధమైనట్టి, |
| నాభిః | = | మధ్యనుండు కుంచము, |
| సురపతివిభవస్పర్ధి | = | దేవేంద్రుని యైశ్వర్యమును వర్ధిల్లునట్టి, |
| ఉర్వ్యాః నాభిత్వం | = | చక్రవర్తిత్వమును, |
| వః | = | మీకు, |
| దేయాత్ | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శననాభి ఏకరూపమును బొందిన ద్వాదశాదిత్యులవలె నుండి, యుద్ధమందు రాక్షస సంహారమునుజేసి భగవంతుని యానందింప జేయు చుండెను. స్వర్లోక లక్ష్మికి నుదుట నుంచబడిన కుంకుమ బొట్టువలె ఎఱ్ఱగా ప్రకాశించుచుండెను. అట్టి సుదర్శననాభి దేవేంద్రుని యైశ్వర్యముతో సమానమైన చక్రవర్తిత్వమును మీకొసంగుగాక.

**వ్యాఖ్యానము:-**

ఐక్యేనేతి॥ ద్వాదశానాం- ద్వాదశ సంఖ్యాకానాం। అశిశిరమహసాం- అశిశిర- ముష్ణం మహః- తేజో యేషాం తేషాం। ఐక్యే నేకీభావేన। ద్వాదశాదిత్య మేళనేనేత్యర్థః। సంజాతాం ప్రవృత్తిం, భావకనిరతిశయ విజృంభణం। దర్శయంతీ-జ్ఞాపయంతీ। దైతేయ దర్పక్షతికరణ రణ ప్రీణితాం భోజనాభిః ,దైతేయానాం- దితిసుతానాం। దర్పో౽హంకారః। తస్య క్షతి ర్వినాశ। స్తస్యాః కరణం-సాధనభూతం। రణం జన్యం తేన ప్రీణితః అంభోజనాభః- పద్మనాభః శ్రీరంగ నాయకో యయా సా। ప్రత్యర్థి ప్రాణసంహార చతుర సంచార కోలాహలానందిత నందగోపనంద నేత్యర్థః। స్వర్లోక లక్ష్మ్యాః-నాకలోకశ్రియః।

ముఖే। పద్మరాగద్రవేణ- పద్మరాగ మాణిక్య సంఘర్షణ సంజాత నిష్యందేన। దత్తో-రచితః। తిలకఇవ।సుదర్శన రాజకృత ప్రత్యర్థి లక్ష్మీనిరసన సంజనిత హర్షోత్కర్షేణ దేవతాలక్ష్మీ రలంకృతేతి వ్యజ్యతే। సౌదర్శినీనాభిః పిండికా। మహేంద్రస్య వైభవం స్పృశతీతి సురపతి విభవస్పర్శి -దేవేంద్ర వైభవోపమ మిత్యర్థః। ఉర్వ్యాః నాభిత్వం - వసుమతీనాయకత్వం। వః-యుష్మాకం। దేయాద్దిశతు॥

స్వకీయ ప్రభాపటల కబళిత ద్వాదశాదిత్య తేజస్సంచయం సమక్ష ప్రతిపక్ష రక్ష స్సంక్షయ దక్షతానుమోదిత ధామోమశా నిర్మూలిత ప్రతిపక్షలక్ష్మీ రమణీయతయా స్వర్లోకలక్ష్మీ ముఖకమల శృంగారహేతుభూత పద్మరాగద్రవ విరచిత వర్తులతిలకఇవ ప్రకాశమానా సౌదర్శినీ పిండికా ఇంద్రలక్ష్మీవైభవం క్షమానాయకత్వం భవతాం వితరత్విత్యర్థః॥

**శస్త్రశ్యామే శతాంగక్షితిభృతి తరళై రుత్తరంగే తురంగైః**
**త్వంగ న్మాతంగనక్రే కుపితభటముఖ చ్ఛాయముగ్ధప్రవాళే ॥**
**అస్తోకం ప్రస్నువానా ప్రతిభటజలధౌ పాటవం బాడబస్య**
**శ్రేయో వ స్సంవిధత్తాం శ్రితదురితహరా శ్రీధరాస్త్రస్య నాభిః॥** 52

టీకా: -

| | |
|---|---|
| శస్త్రేతి॥ **శస్త్రశ్యామే** | = ఆయుధములవలె నల్లనైనట్టియు, |
| **శతాంగక్షితిభృతి** | = రథములనెడి పర్వతములు గలిగినట్టియు, |
| **తరళైః** | = కదులుచున్నట్టి, |
| **తురంగైః** | = గుఱ్ఱములచేతను, |
| **ఉత్తరంగే** | = గొప్పకెరటములు గలిగినట్టియు, |
| **త్వంగత్** | = చలించుచున్న, |
| **మాతంగ** | = ఏనుగులనెడి, |
| **నక్రే** | = మొసళ్ళు కలిగినట్టియు, |
| **కుపిత....ప్రవాళే,** | |
| **కుపిత** | = కోపముగలిగిన, |
| **భట** | = భటులయొక్క |

| | |
|---|---|
| ముఖ చ్ఛాయ | = ముఖకాంతియనెడి, |
| ముగ్ధ | = సుందరములైన, |
| ప్రవాళే | = పగడములుగలిగినట్టియు, |
| ప్రతిభట | = శత్రుసమూహములనెడి, |
| జలధౌ | = సముద్రమందు, |
| బాడబస్య | = బడబాగ్నియొక్క, |
| అస్తోకం | = గొప్పదైన, |
| పాటవం | = సామర్థ్యమును, |
| ప్రస్నువానా | = వ్యాపింపచేయుచున్నట్టియు, |
| శ్రిత | = ఆశ్రితులయొక్క, |
| దురిత | = పాపమును |
| హరా | = హరించునట్టి, |
| శ్రీధరాస్త్రస్య | = శ్రీరంగనాయకుని దివ్యాయుధమగు సుదర్శనముయొక్క, |
| నాభిః | = మధ్యప్రదేశము, |
| వః | = మీకు, |
| శ్రేయః | = మంగళమును, |
| సంవిధత్తాం | = చేయుగాక. |

**ఈశ్లోకమున శత్రుసైన్యమునందు సముద్రధర్మము నారోపించుటచేత సేనయందుండు సకలవస్తువులును, సముద్రమందుండు వస్తువులుగా నిరూపించి వర్ణింపబడినవి.**

తాత్పర్యము :-

శత్రుసైన్యమే సముద్రము. శత్రుసైన్యముల ఆయుధకాంతి సముద్ర జలకాంతివలె నల్లగా నుండెను. సముద్రములో పర్వతములుండునటుల ఇందు రథములుండెను. పరుగులు తీయు గుఱ్ఱములు చలించుచున్న తరంగములవలె నుండెను. యుద్ధరంగమున విహరించు చున్న ఏనుగులు ఈదుచున్న మొసళ్లవలెనుండెను. కోపముచే నెఱ్ఱబడిన శత్రుసైన్యపు ముఖకాంతులు యెఱ్ఱని పగడములవలె నుండెను. అట్టి సముద్రమందు బడబానలమువలె ప్రకాశించు సుదర్శన నాభి భక్తుల పాపములను పారద్రోలి మంగళములను ప్రసాదించుగాక!.

వ్యాఖ్యానము: -

శస్త్రేతి॥ శస్త్రశ్యామే-శస్త్రై ర్మండిత మాలాగ్రషండైః । శ్యామే- నీలే। శతాంగక్షితిభృతి- శతాంగోరథా ఏవ క్షితిభృత్పర్వతో । యస్యసః తస్మిన్-తరళై - శ్చటులైః-రసనికరవ చ్చంచలై రిత్యర్థః-తురంగైః - అశ్వపరంపరాభిః। రుత్త రంగే -ఉద్గతా స్తరంగాః కల్లోలాః -యస్యసః -తస్మిన్। త్వంగన్మాతంగ నక్రే-త్వంగంత శ్చలంతో। మాతంగా- గజాఏవ। నక్రా-ఘోరగ్రాహా యస్యసః తస్మిన్ కుపిత భటముఖచ్ఛాయ ముగ్ధప్రవాళే-కుపితాః-ప్రతిభట కలకలనేన కృద్ధాః । భటా స్తేషాంముఖాని। తేషాం ఛాయా కుపితభటముఖచ్ఛాయం। "ఛాయాబాహుళే" ఇతి హ్రస్వత్వం। తదేవ ముగ్ధాని-రమణీయాని। ప్రవాళాని-విద్రుమాఃయస్యసఃతస్మిన్। ప్రతిభట జలధౌ- శత్రు సేనాసాగరే। బాడబస్య - బడబానలస్య । అస్తోకం- అనల్పం। పాటవం- కౌశలం చాతుర్యమిత్యర్థ। ప్రస్నువానా-దుహానా। శ్రితానా-మాశ్రితానాం।దురితం- పాపం। హరతి-నాశయతీతి। శ్రితదురిత హరా। శ్రీధరాస్త్రస్య-శ్రీరంగనాథ దివ్యాయుధస్య సుదర్శనస్య। నాభిః -పిండికా। వః । శ్రేయః సంవిధత్తాం -భవతాం భద్రం విరచయతు॥

సముద్రోఽపి శస్త్రవన్నీలపర్వతాకార శ్చంచల కల్లోల మౌలికోప లాలితశ్చ, వక్ర నక్ర విక్రమ ప్రక్రమ దుస్తరశ్చ ,క్రుద్ధ భటముఖ రాగప్రతిమ ప్రవాళశ్చ , బడబానల జ్వాలావళీ పరివేష్టితశ్చ, ఉత్క్షిప్త ఖడ్గసంచార శ్యామలే రథపర్వతే తుంగ తురంగసంఘాత తరంగావళి సంకులే రటద్గజఘటాటోప నక్రరాజవిరాజితే క్రుద్ధప్రత్యర్థిసంసక్తముఖ సౌభాగ్య విద్రుమే, ప్రతిపక్ష సేనాకూపారే, బాడబానలపాటవం ప్రస్నువానా అస్త్రరాజస్య నాభి రాశ్రితభూతిదా భద్రాణి సాంద్రయత్వాశు నిరంతర మిత్యర్థః॥

**జ్వాలా చూడాల కాలానల చలనసమాడంబరా సాంపరాయం**
**యాసావాసాద్యమాద్యత్సుర సుభటభుజాస్ఫోటకోలాహలాఢ్యమ్।**
**దైత్యారణ్యం దహన్తీ విరచయతి యశోభూతిశుభ్రాం ధరిత్రీం**
**సా వ శ్చక్రస్య నక్రస్యదమ్మృదితగజత్రాయిణీనాభిరవ్యాత్॥ 53**

టీకా: –

జ్వాలేతి॥

| | |
|---|---|
| యా | = ఏ, |
| అసౌ | = ఈ, |
| నాభిః | = సుదర్శనముయొక్క మధ్యప్రదేశము, |
| మాద్యత్.. ..ఆఢ్యం, | |
| మాద్యత్ | = మదించినట్టి, |
| సుర సుభట | = అమరవీరభటులయొక్క, |
| భుజ. ఆస్ఫోట | = దండదెబ్బలయొక్క, |
| కోలాహల | = ధ్వనితోటి, |
| ఆఢ్యం | = ప్రసిద్ధమైనట్టి, |
| సాంపరాయం | = యుద్ధమును, |
| ఆసాద్య | = పొంది, యుద్ధమునందు సుదర్శనముచే సంహరింపబడు రాక్షస సమూహములను జూచి మదించి దేవతాభటులు జబ్బలను చరచుకొనుచుండిరని భావము. |
| జ్వాలా.... సమాడంబరా, | |
| జ్వాలా | = జ్వాలలచేత, |
| చూడాల | = శిఖలుగలిగినట్టి, |
| కాలానల | = ప్రళయ కాలాగ్నియొక్క, |
| చలన | = భయంకరవ్యాప్తితో, |
| సమా | = సమానమైనట్టి, |
| ఆడంబరా | = అతిశయముగలదియై, సుదర్శననాభి జ్వాలలు శిఖలుగలిగి భయంకరముగ వ్యాపించు ప్రళయకాలాగ్ని వలె నుండెనని భావము. |
| దైత్యారణ్యం | = రాక్షసులనెడి వనమును, |
| దహంతీ | = దహించుచున్నదగుచు, |

ధరిత్రీం = భూమిని,
యశోభూతి శుభ్రాం = కీర్తివైభవముచేత స్వచ్ఛమైనదానినిగా,
విరచయతి = చేయుచున్నదో, సుదర్శననాభిజ్వాలలు రాక్షస సమూహా మును నశింపజేసి స్వచ్ఛమైన తన కీర్తిని లోకమందంతట వ్యాపింప జేసెనని భావము.

నక్ర....త్రాయణీ–
నక్ర = మొసలియొక్క,
స్యద = వేగముచేత, అధిక శక్తిచేత నని భావము.
మృదిత = బాధింపబడుచున్న,
గజ = గజేంద్రుని,
త్రాయణీ = రక్షించునట్టి,
సా = ఆ,
చక్రస్య = సుదర్శనచక్రముయొక్క,
నాభిః = మధ్యప్రదేశము,
వః = మిమ్ములను,
అవ్యాత్ = రక్షించుగాక.

**తాత్పర్యము :–**

సుదర్శనచక్రము యుద్ధభూమియందు రాక్షసులను సంహరించుటచే దేవతలందరు ఉత్సాహముతో భుజములను చరచుకొనుచుండిరి. చక్రమందలి జ్వాలాసమూహము ప్రళయ కాలానల జ్వాలతో సమానమై వ్యాపించుచు శత్రుసమూహములనెడి యరణ్యమును దహించు చున్నది. మొసలిచేచిక్కి మిక్కిలి బాధింపబడుచున్న గజేంద్రుని రక్షించిన సుదర్శన చక్రము యొక్క మధ్యప్రదేశము భక్తులను రక్షించుగాక.

**వ్యాఖ్యానము:–**

జ్వాలేతి॥ యాసౌనాభిః మాద్యత్సురసుభట భుజాస్ఫోట కోలాహలాఢ్యం – చక్రరాజ సంచార చాతురీనిర్మూలిత శత్రుమండలీ సందర్శనీ సుదర్శనేన మాద్యంతః ఉన్మస్తక మద విజృంభణ మేదురాః॥ సురసుభటాః –అమర వీరభటాః । తేషాం భుజా స్తేషా మాస్ఫోటః– కరపల్లవం భుజశిఖరేణ బధ్వా ప్రకోష్టబాహ్వో

ర్మధ్యప్రదేశస్యా స్ఫాలనేన సంజనితః కులిశఘోష సంకాశ శబ్ద స్తస్య కోలాహలో విజృంభణం తే నాధ్యం ప్రసిద్ధం। సాంపరాయం - యుద్ధం -ఆసాద్య ప్రాప్య జ్వాలా చూడాల కాలానల చలన సమాడంబరా- చూడా - చూళికా అస్యాస్తీతి చూడాలః। జ్వాలాభి- ర్దీప్తిభిః। చూడాలః సచాసౌ కాలానలః - ప్రళయసమయ వహ్నిశ్చ। తస్య చలనం ఘోరతర సంచార। స్తేనసమ-స్సదృశః। ఆడంబరం-అఘోషో యస్యాస్సా। "ఆడంబర స్తూర్యవేగే గజేంద్రాణాంచ గర్జితే"త్యమరః । దైత్యారణ్యం -దితిసుతకాననం। దహంతీ- భస్మీ కుర్వతీ సతీ।ధరిత్రీం-వసుధాం । యశోభూతి శుభ్రాం - రక్షః కానన దహన సంజాత కీర్తివైభవేన ధవళాం।విరచయతి-విదధాతి । నక్ర స్యద మృదిత గజత్రాయిణీ। నక్రస్య - గ్రాహస్య। స్యదో - వేగః।తేన మృదితో-నిష్పీడితః । సచాసౌ గజశ్చ తం త్రాయత ఇతి - గజ త్రాయిణీ । సా చక్రస్య నాభిః పిండికా। వః-యుష్మాన్ । అవ్యాత్- రక్షతు॥

చక్రవిక్రమ సంజనిత దుర్వారాఖర్వ గర్వారూఢ సుపర్వభట భుజాస్ఫోట సంభృత ఘోర ఘోషాటోప భయంకర సంగరరంగ మాసాద్య జ్వాలాజటిల ప్రళయసమయ పావక ప్రభా ప్రతిమ ప్రభావా, అసురవర నికర నిబిడతమ విపిన విలసద్దహన చతురస్వభావా, స్వకీయ యశోవైభవ ధవళిత వసుధా, వక్రనక్రవిక్రమ క్రమాక్రాంత నిర్విక్రమ గజేంద్రరక్షణ నిపుణ వ్యాపారా, చక్రనాభి ర్యుష్మాన్ రక్ష త్విత్యర్థః॥

**విందంతీ సాంధ్య మర్చి ర్విదళితవపుషః ప్రత్యనీకస్యరక్తైః**
**స్ఫాయ న్నక్షత్రరాశి ర్దిశిదిశి కణశః కీకసైః కీర్యమాణైః।**
**నాకౌకః పక్ష్మలాక్షీ నవమదహసిత చ్ఛాయయా చంద్రపాదాన్**
**రాథాంగీ విస్తృణానారచయతు కుశలం పిండికాయామినీ వః॥ 54**

*టీకా: -*

**విదంతీతి॥**

**విదళితవపుషః** = చీల్చబడిన దేహములుగల,
**ప్రత్యనీకస్య** = శత్రువులయొక్క,
**రక్తైః** = రక్తములచేత,

సాంధ్యం = సంధ్యాకాలసంబంధమగు,
అర్చిః = కాంతిని,
విందంతీ = పొంది నట్టియు, (సుదర్శనచక్రము శత్రు దేహములను చీల్చుటచే వారి దేహము నుండి పుట్టిన రక్తముచే తడుపబడి సంధ్యారాగ సంబంధమైనకాంతిని పొందిన దోయన్నట్లు రక్తవర్ణముతో నుండెనని భావము).
దిశిదిశి = ప్రతిదిక్కునందును,
కణశః = ముక్కలుముక్కలుగా,
కీర్యమాణైః = చిమ్మబడినట్టి,
కీకసైః = ఎముకలచే,
స్ఫాయన్నక్షత్రరాశిః = ప్రకాశించునక్షత్రరాసులు గలిగి నట్టియు, (యుద్ధమునందు రాక్షసులదేహములందలి ఎముకలను ముక్కలుముక్కలుగా జేసి అన్ని దిక్కులయందు జిమ్ముటచే ఆఎముకలు నక్షత్రరాసులవలె ప్రకాశించుచున్నవని భావము).

నాకౌకః పక్ష్మలాక్షీ......
ఛాయయా,

నాకౌకఃపక్ష్మలాక్షీ = అమరవనితలయొక్క,
నవమద = నూతనమగు మధుద్రవ్యములయొక్క పానముచేతనైన మదసంబంధమగు,
హసిత ఛ్ఛాయయా = నవ్వులయొక్కకాంతులచే,
చంద్రపాదాన్ = చంద్రకిరణములను (అనగా వెన్నెలను),
విస్తృణానా = విస్తరింపజేయుచున్న,
రాధాంగీ = చక్రసంబంధమగు,

| | |
|---|---|
| **పిండికా యామినీ** | = నాభిప్రదేశమనెడిరాత్రి, (అమరవనితల యొక్క మదహసితములనెడి చంద్రకిరణ ములను లోకమునవ్యాపింపజేయుటచే చక్రనాభి యామినిగా నిరూపింపబడినది). అట్టి సుదర్శన చక్రములయొక్క నాభియనెడి రాత్రి, |
| **వః** | = మీకు, |
| **కుశలం** | = క్షేమమును, |
| **రచయతు** | = చేయుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనచక్రముయొక్క నాభిప్రదేశము శత్రుదేహములను జీల్చి వారి శరీరముల నుండి స్రవించు రక్తములచే తడుపబడి సంధ్యారాగమువలె ప్రకాశించుచున్నది. శత్రువులను చంపి వారిశరీరమందలి యెముకలను ముక్కలుచేసి అన్నిదిక్కుల విరజిమ్ముటచే ఆ ఎముకలు ప్రకాశించుచున్న నక్షత్రములా! యన్నట్లున్నవి. అమరవనితలయొక్క మధుపాన జనితమగు నవ్వులనెడి చంద్రకిరణములను లోకమున వ్యాపింపజేసినది. ఇట్టి ప్రకాశవంతమైన సుదర్శన చక్రముయొక్క నాభిప్రదేశము భక్తులను రక్షించుగాక.

**వ్యాఖ్యానము:-**

విందంతీతి॥ విదళితవపుషః -విదళితాని విపాటితాని । వపూంషి విగ్రహాణి యస్య సః॥బహువిధ ప్రహార జర్ఝరిత శరీరస్యేతి యావత్॥ ప్రత్యనీకస్య-పరిపంథిబలస్య॥ రక్తైః ప్రహార వినిర్గళ ద్రుధిరధారాభిః, సాంధ్యాసంబంధి అర్చి స్తేజః వికసిత జపాకుసుమ సన్నికాశ ప్రకాశ మిత్యర్థః విందంతీ-ప్రాప్నువంతీ॥ దిశిదిశి-సర్వాసుదిక్షు॥ కణశః కీర్యమాణైః- శకలీకృత్య ప్రక్షిప్య మాణైః॥ కీకసైః -అస్థిభిః । "కీకసం కుల్య మస్థిచే"త్యమరః॥ స్ఫాయన్నక్షత్రరాశిః, స్ఫాయన్-ప్రకాశమానః నక్షత్రాణాం॥ రాశి-స్సమూహో యస్స్యాస్సా॥ నాకౌకః పక్ష్మలాక్షీ నవమద హసిత ఛాయయా, నాకౌకః పక్ష్మలాక్ష్యః- సురలోకనివాసిన్యః॥ తాసాం నవమదః పౌనఃపున్యేన మదిరాస్వాద సహిత మత్తతా॥ తేన హసితాని- నిశ్శంకం నిస్సరద్దీర్ఘతర హాసా॥ స్తేషాం ఛాయా కాంతిః ధవళితా॥ తయా-చంద్రపాదాన్-అమృతకరకిరణాన్॥ విస్తృణానా-విస్తారయన్తీ । రథాంగం చక్రం॥ తస్య

సంబంధినీ। పిండికా యామినీ -నాభిరజనీ । వః-యుష్మాకం । కుశలం - క్షేమం రచయతు-కుర్యాత్॥

నిశితతర ఖడ్గనికృత్త శత్రుశరీరఖండ నిస్సర ద్రక్తధారాపరంపరా ప్రకటిత సంధ్యారాగసామ్యా, స్వకీయ వివిధవిహారఖండిత కీకసనికురుంబ ప్రక్షిప్త నక్షత్ర సమున్మేషా। విజృంభిత మధురసాస్వాదన సంజాత సముల్లాస వివశ విబుధవిలాసినీ నిశ్శంకహాస కోలాహల ప్రదర్శిత శిశిరకర నికరా సుదర్శన పిండికా యామినీ భవతాం భద్రం కరోత్విత్యర్థః॥

**నిస్సీమం నిస్సృతాయా భుజ ధరణిధరాఘాటతః కైటభారేః**
**ఆశాకూలంకషర్ధే రహితబలమహాంభోధి మాసాదయంత్యాః।**
**చక్రజ్వాలాపగాయా శ్చలదరలహరీ మాలికాదన్తురాయాః**
**బిభ్రత్యావర్తభావం భ్రమయతు భువనే పిండికా వః ప్రశస్తిమ్॥ 55**

**టీకా: -**

**నిస్సీమమితి॥**

**కైటభారేః** = కైటభాసురుని సంహరించిన శ్రీరంగ నాయకుల యొక్క, కైటభాసురుని సంహరించిన యాభగవంతుడే శ్రీరంగ నాయకుడు.

**భుజధరణి ధరాఘాటతః** = భుజములనెడి పర్వతములయొక్క వైశాల్యము నుండి, శ్రీరంగనాథుని భుజములు పర్వతములవలె వైశాల్యముగా నున్నవనుట,

**నిస్సీమం** = హద్దులేక,

**నిస్సృతాయాః** = ప్రవహించుచున్నట్టియు,

**ఆశా కూలంకషర్ధేః,**

**ఆశా** = దిక్కులనెడి,

**కూలం** = ఒడ్డులను,

**కష** = ఒరయుచున్న,

**ఋద్ధేః** = సమృద్ధిగల, రంగనాథుని భుజములనుండి

బయలువెడలిన చక్రజ్వాలయనెడి నది అన్ని దిక్కులను ఆవరింపగా దానిప్రవాహము వడ్డును తాకుచున్నదని భావము.

చలదర. ...దంతు రాయాః

| | |
|---|---|
| చలత్ | = కదులుచున్న అనగా ప్రకాశించుచున్న, |
| అర | = ఆకులనెడి, |
| లహరీ మాలికా | = ప్రవాహపరంపరలచే, |
| దంతురాయాః | = నిమ్నోన్నతములగు, సుదర్శన చక్రము యొక్క అవయవజ్వాలలు ధగధగలాడుచు హెచ్చు తగ్గులుగా నుండుటచే మిక్కిలి వేగముగా ప్రవహించు ప్రవాహములవలె నిమ్నోన్నతములుగా నుండెనని భావము. |
| అహితబల మహాం భోధిం | = శత్రుసేన యనెడి సముద్రమును, |
| ఆసాదయంత్యాః | = పొందుచున్నట్టి, నదీనాం సాగరో గతిః అన్నట్లు నదులన్నియు సముద్రమున గలియుట ప్రసిద్ధమగుటచే ఈ చక్ర జ్వాలాపగ కూడా శత్రుసేనాసముద్రమును చేరుచున్నదని భావము. |
| చక్రజ్వాలాపగాయాః | = సుదర్శన చక్రజ్వాలయనెడు నదికి, |
| ఆవర్తభావం | = సుడియగుటను, |
| బిభ్రతీ | = పొందినట్టి, ప్రవాహమున సుడులుండుట ప్రసిద్ధమగుటచే ఈచక్రజ్వాలాపగకు, చక్రమునకు మధ్యనుండుకుండ సుడివలె నొప్పుచున్నది, |
| పిండికా | = నాభిప్రదేశము, |
| వః | = మీయొక్క |
| ప్రశస్తిం | = గొప్పకీర్తిని, |

భువనే = లోకమందు,

భ్రమయతు = విస్తరింప జేయుగాక.

**తాత్పర్యము :-**

ఈశ్లోకమున చక్రజ్వాలలు ప్రవాహపరంపరగాను, నాభిప్రదేశము సుడిగాను, వర్ణింపబడినది. చక్రజ్వాలాపగ శ్రీరంగనాయకుని కరాగ్రమునుండి వెడలుచున్నది. దిక్కుల పర్యంతము అడ్డులేక వ్యాపించుచున్నది. ధగధగలాడుకాంతులుగల యాకులనెడి ప్రవాహములచే నిమ్నోన్నతమైనది. శత్రుసేనాజలధిని ప్రవేశించునది. ఇట్టి చక్రజ్వాలాపగకు సుడియైన నాభిప్రదేశము మీ యొక్క కీర్తులను లోకమున వ్యాపింపజేయుగాక.

**వ్యాఖ్యానము :-**

నిస్సీమమితి॥ కైటభారేః=కైటభాసురస్య శత్రుస్తస్య శ్రీరంగ నాయకస్య, భుజధరణి ధరాఘాటతః, భుజఏవ ధరణిధరః-పర్వతః, తస్యాఘాటః- ఆభోగః విశాలతేతియావత్। తస్మాత్ "పంచమ్యా స్తసి"ల్వితి తసిల్ప్రత్యయః। నిస్సీమం నిస్సృతాయాః - నిరర్గళం నిర్గతాయాః।- ఆశాకూలంకషర్ధేః, ఆశాః-దిశఏవ కూలాని- తటాని। కష్యంతే-సంఘృష్యతీ త్యాశా కూలంకషా ।తాదృశాబుద్ధి ర్యస్యాస్సా। తస్యాః చలదరలహరీ మాలికా దంతురాయాః, చలంతి చ తాని అరాణిచ తాన్యేవ లహర్యః -తరంగాః । తాసాంమాలికాః-పంక్తయ। స్తాభి ర్దంతురా- నిమ్నోన్నతా। తస్యాః-అహితబల మహాంభోధిం ప్రత్యర్థి సేనామహార్ణవం ఆసాదయంత్యాః। చక్రజ్వాలాపగాయాః-సుదర్శన ప్రభాస్రవంత్యాఃఆవర్తభావం బిభ్రతీ- ఆవర్తిత్వం దధానా। పిండికా నాభిః। వః -యుష్మాకం । ప్రశస్తిం -ప్రఖ్యాతిం। భువనే భ్రమయతు- ప్రచురయతు॥

మురహర కరశిఖర పరిసరతః ప్రవహంత్యాః సకల దిక్కూలంకష విజృంభమాణా రమణీయాయాః చంచలారాతుంగ తరంగ పరంపరా దంతురితోత్సంగాయాః పరబలజలధి మధ్యం ప్రవిశత్యా సుదర్శనజ్వాలా కల్లోలిన్యాః ఆవర్తత్వం దధానా పిండికా భవతాం సకలభువన వ్యాపినీం కీర్తిం తనోత్విత్యర్థః॥

పాణౌ కృత్వాహవాగ్రే ప్రతిభటవిజయోపార్జితాం వీరలక్ష్మీం
ఆనీతాయా స్తతో స్యాస్స్వసవిధ మసురద్వేషిణాపూరుషేణ।
ప్రాసాదం వాసహేతో ర్విరచిత మరుణై రశ్మిభి స్సూచయన్తీ
నాభిర్వోనిర్మిమీతాం రథచరణపతేర్నిర్వృతిం నిర్విఘాతామ్॥ 56

టీకా:-

పాణౌకృత్వేతి:

ప్రతిభట విజయోపార్జితాం= శత్రుజయమువలన సంపాదింప బడినటువంటి,

వీరలక్ష్మీం = వీరలక్ష్మిని,

ఆహవాగ్రే = యుద్ధభూమియందు,

పాణౌకృత్వా = గ్రహించి అనగా చేపట్టి, యుద్ధమునందు శత్రువులనోడించి విజయముపొందినవారు జయలక్ష్మి యనుకాంతను యుద్ధభూమి యందే పాణిగ్రహణ మొనర్తురని భావము.

తతః = అటుపిమ్మట,

స్వసవిధం = తనయొక్కసామీప్యమును,

ఆనీతాయాః = పొందింపబడినటువంటి,

అస్యాః = జయలక్ష్మి యొక్క

వాసహేతోః స్థితయే = నివాసకారణముయొక్కస్థితికొరకు,

అసుర ద్వేషిణా = రాక్షసులకుశత్రువగు,

పూరుషేణ = సుదర్శనరూపపురుషునిచేత,

అరుణైః = ఎఱ్ఱనైనటువంటి,

రశ్మిభిః = కాంతులచేత అనగా సుదర్శన చక్రము యొక్క జ్వాలాసంబంధమగు కాంతుల చేతనని భావము.

విరచితం = రచింపబడిన, (లేక) నిర్మింపబడిన,

ప్రాసాదం = సౌధమును,

సూచయంతీ = తెలియజేయుచున్న, (అనగా సుదర్శన

చక్రముయొక్క మధ్య ప్రదేశము మేడవలె ప్రకాశించుచున్నదనిభావము.)

రథచరణపతేః = సుదర్శనచక్రముయొక్క,
నాభిః = మధ్యప్రదేశము,
వః = మీకు,
నిర్వ్యాఘాతాం = అడ్డులేని,
నిర్వృతిం = ఆనందమును,
నిర్మిమీతాం = పుట్టించుగాక, కలుగజేయుగాక యని భావము.

**తాత్పర్యము :-**

చక్రనాభి శత్రురాజులను జయించుటవలన లభించిన వీరలక్ష్మిని యుద్ధభూమి యందే పాణిగ్రహణముచేసి, ఆమె నిత్యవాసమునకై అమూల్యములగు రత్నములతో నిర్మించిన సౌధమా! అన్నట్లు చక్రజ్వాలల యొక్క చిత్రకాంతులతో ప్రకాశించు సుదర్శన నాభి మీకుగల విఘ్నములను పోగొట్టి ఆనందమును కలుగజేయుగాక!

**వ్యాఖ్యానము:-**

పాణావితి॥ ప్రతిభటవిజయోపార్జితాం, ప్రతిభటానాం- శత్రూణాం। విజయేనో పార్జితాం-లబ్ధాం।వీరలక్ష్మీం । ఆహవాగ్రే - యుద్ధవేది కాయాం। పాణౌకృత్వా- కరపల్లవే గృహీత్వా। ప్రత్యర్థివిజయోపార్జిత వీరలక్ష్మీం కాంతాం రణవేదికాయా మే వోద్వహంతీ, జేతారః తత స్తద నంతరం స్వసవిధం, స్వస్యసమీప మానీతాయాః-ప్రాపితాయాః ।అస్యాః వీరశ్రియః. వాసహేతోః - స్థితయే అసురద్వేషిణా పూరుషేణ।-సుదర్శనపురుషేణ। కర్త్రా అరుణైః రశ్మిభిః-శోణైః కిరణైః, విరచితం- నిర్మితం। ప్రాసాదం సూచయంతీ- జ్ఞాపయంతీ। పిండికా ప్రాసాదవత్ స్థితేతి యావత్ రథచరణపతేః యావత్ । రథచరణపతేః-సుదర్శనస్య నాభిర్వః యుష్మాకం।నిర్వ్యాఘాతాం నిష్ప్రత్యూహాం। నిర్వృతిం-ఆనందం బ్రహ్మానందమిత్యర్థః ।నిర్మిమీతాం- ఉత్పాదయతు॥

ప్రత్యర్థి రాజపరంపరా విజయసమాగతాం వీరలక్ష్మీం పరిణీయ పరిణీ తాయాస్తస్యాః స్వసమీప నివాసార్థం దనుజకుల విలయనకర వ్యాపారేణ

సుదర్శన పురుషేణ విసరన్నిపుణై రరుణైః కిరణైః నిర్మితాభినవ హర్మ్యవద్వి రాజమానా చక్రపిండికా భవతామప్రతిహత మానందం సంపాదయత్విత్యర్థః

డిండీరాపాండుగండై రరియువతిముఖైః పిండికా కృష్ణహేతేః
ఉచ్చండాశ్రుప్రవర్షై రుపరతతిలకై రుక్తశౌండీర్యచర్యా।
ద్విత్రగ్రామాధిపత్య ద్రుహిణమదమషీదూషితాక్ష క్షమాభృత్-
సేవాహేవాకపాకం శమయతు భవతాం కర్మ శర్మప్రతీపమ్॥ 57

టీకా: -

| | | |
|---|---|---|
| డిండీరాపాండుగండైః | = | నురుగువలె అంతటతెల్లనగు గండస్థలములుగలిగినట్టియు, |
| ఉచ్చండాశ్రు ప్రవర్షైః | = | అధికమైనట్టి యనగా ఎడతెగనట్టి బాష్పవర్షములచేత, |
| ఉపరతతిలకైః | = | పోయినతిలకములుగలిగినట్టి, |
| అరియువతిముఖైః | = | శత్రుస్త్రీలయొక్కముఖములచేత, |
| ఉక్త....చర్యా, | | |
| ఉక్త | = | చెప్పబడిన, |
| శౌండీర్యచర్యా | = | పరాక్రమ వ్యాపారముగల, |
| కృష్ణహేతేః | = | చక్రము యొక్క |
| పిండికా | = | నాభిప్రదేశము, (శత్రురాజులయొక్క స్త్రీలు తమ తమ భర్తలయొక్క వినాశముచే నధికముగా దుఃఖించుచుండగా ఆ దుఃఖ జలములచే తిలకవిహీనులగుచు శోభా రహితమైన చెక్కిళ్లుగలవారగుటచే సుదర్శన చక్ర పురుషుని పరాక్రమాతిశయము స్పష్టపడుచున్నదని భావము.) |
| ద్విత్రగ్రామాధిపత్య.... హేవాకపాకం | | |
| ద్విత్రగ్రామాధి పత్య | = | రెండు మూడుగ్రామములకు అధిపతిననెడి, |

| | | |
|---|---|---|
| **ద్రుహిణమద** | = | బ్రహ్మనుఅనగా లోకములకు ప్రభువు ననెడి గర్వమనెడి |
| **మషీదూషితా** | = | మలినముచే నింద్యములగు, |
| **అక్ష** | = | ఇంద్రియములుగల, (అనగా స్వల్పాధి పత్యముచేతనే రాజులు విఱ్ఱవీగుచుండిరని భావము.) |
| **క్షమాభృత్** | = | రాజుల యొక్క |
| **సేవా** | = | కొలువనెడి, |
| **హేవాకపాకం** | = | ఔత్సుక్యరూపమయినట్టి, |
| **భవతాం** | = | మీయొక్క, |
| **శర్మప్రతీపం** | = | సుఖమునకు విరోధియగు, |
| **కర్మ** | = | వ్యాపారము, |
| **శమయతు** | = | శాంతినొందుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనచక్రముయొక్క పరాక్రమముచే శత్రువులు నశింపగా వారిభార్యల ముఖములు కాటుకలేని నేత్రములతో అలంకార శూన్యములగు కపోలములతో కాంతివిహీనములైనవి. వారుసంతోషహీనులైరి. కంఠమందు చందనమును ధరింపక కన్నీరునిండిన ముఖములతో సుదర్శనచక్ర పరాక్రమమును చాటుచుండిరి. అట్టిసుదర్శననాభి రెండుమూడు గ్రామములకు ప్రభువైనంత మాత్రమున 'నేనే సమస్తమునకు ప్రభువును' అననెడి మదముచే ఇంద్రియ వశ్యులై,మదాంధీ భూతులైయుండు ప్రభువు సేవయనెడి దుఃఖరూప వ్యాపారములను పోగొట్టుగాక!

**వ్యాఖ్యానము:-**

డిండీరేతి॥ డిండీరాపాండుగండైః డిండీరాః ఫేనపిండాః తద్వదా పాండురాః - యేషాం తాని తై రుచ్చండాశ్రుప్రవర్షైః-ఉచ్చండాని- ధారాళాని అత్యుత్కటానీతి యావత్। అశ్రువర్షాణి-. బాష్పవృష్టయో యేషాం తాని తైః । ఉపరతతిలకైః , ఉపరతాః - ప్రమృష్టాః తిలకా యేషాం తాని। తైః అరి యువతి ముఖైః -పరిపంథి విలాసినీముఖైః। ఉక్తశౌండీర్యచర్యా, ఉక్తా-భాషితా శౌండిర్యస్య చర్యావృత్తి ర్యస్యా స్సా। కృష్ణహేతేః పిండికా-శ్రీరంగనాథ దక్షిణ

భుజదండ మండనా యిత సుదర్శనస్య నాభిః। ద్విత్రగ్రామాధిపత్య ద్రుహిణ మద మషీదూషి తాక్ష క్షమాభృ త్సేవా హేవాకపాకం, ద్వయోర్గ్రామయోర్వా త్రయాణాం గ్రామాణాం వా ఆధిపత్యం నాయకత్వం ద్విత్ర గ్రామాధిపత్యం తేన సంజాతః.ద్రుహిణమదః చతురాననమదః సకలజననాయకోऽహ మిత్యహంకారః । సఏవమషీ ।తయా-దూషితాన్యంధీకృతా న్యక్షా ణీంద్రియాణి యేషాం తేషాం। క్షమాభృతాం రాజ్ఞాం। సేవాయథేష్ట వినియోజ్యత్వం। తస్యాం హేవాక-ఔత్సుక్యం।సఏవ పాకః -పరిపాకః పరిణామో యస్యతత్ । శర్మప్రతీపం-సుఖవిరోధి। కర్మ శమయతు-నాశయతు॥

అనంజనవిలోచనై రకలితాలకావిక్రమై
రనాదృతకపోలకై ర్వికలితప్రభా వైభవైః.
అచుంబితమదస్మితై ర్గత లలాటికా చందనైః
సమృద్ధ గళదశ్రుభిః ప్రతిమహీప కాంతాముఖైః
ప్రసూచిత పరాక్రమా, ప్రతిభటాటవీ దాహికా
ప్రచండతరపిండికా,మురభిదాయుధేశితుః

కతిపయ ధాత్రీ జనపదాధిపత్య మాత్రేణాహం బ్రహ్మేతి మన్వానః, యః కశ్చిద్దురాత్మా స్వసమీపగత మపి పూజ్యం నపశ్యతి నశృణోతి శ్రోతవ్యం, నజిఘ్రత్యాఘ్రాణనీయం నాస్వాద యత్యా స్వాద్యం, నస్పృశతి సంస్పృశ్యం ఏవం ప్రకారేణ మదాంధస్య తస్య సేవా హేవాకపాకం సుఖ పరంపరా పరిపంథి క్రియాకలాపం నిర్మూల యత్విత్యర్థః॥

పర్యాప్తా మున్నతింయా ప్రథయతికమలం యాతిరోభావ్యభాతి
స్రష్టు స్సృష్టేర్దవీయః కువలయమహితం యా బిభర్తి స్వరూపమ్।
భూమ్నా స్వేనాన్తరిక్షం కబళయతి చ యా సా విచిత్రావిధత్తాం
దైతేయారాతినాభి ర్ద్రవిణపతిపద ద్రోహిణీం సంపదం వః॥ 58

టీకా: -

పర్యాప్తామితి॥

| | | |
|---|---|---|
| యా | = | ఏసుదర్శననాభి, |
| పర్యాప్తాం | = | సంపూర్ణమైన, |
| ఉన్నతిం | = | గొప్ప దనమును, |

ప్రథయతి = ప్రకటనచేయుచున్నదో, (తన యతిశయముచే ఆశ్రితులకు అభిలషితముల నొసగు చాతుర్యమును ప్రకటించుచున్నదని భావము.)

యా = ఏనాభి,

కమలం = వికసించిన పద్మమును,

తిరోభావ్య = తిరస్కరించి,

భాతి = ప్రకాశించుచున్నదో, (అనగా వికసించిన పద్మమునకంటె సౌందర్యము కలదని భావము.)

యా = ఏనాభి,

స్రష్టుః = సృష్టికర్తయగు బ్రహ్మయొక్క

సృష్టేః = సృష్టికి,

దవీయః = దూరమైనదో, (అనగా బ్రహ్మసృష్టికంటె పూర్వమైనదని భావము.)

యా = ఏ నాభి,

కువలయమహితం = భూమండలముచే పూజింపబడిన,

స్వరూపం = స్వరూపమును,

బిభర్తి = ధరించుచున్నదో, (సుదర్శననాభీ మండలమును అనుసరించి భూమండలము సృష్టింప బడుచున్నది. అందుచే భూమండలము నాభీమండలమును పూజించుచున్నదని భావము . దీనిచే భూమండలము గుండ్రముగానున్నదని తెలియుచున్నది.)

యా = ఏనాభి,

స్వేన = తనసంబంధమగు,

భూమ్నా = గొప్పదనముచే,

అంతరిక్షం = ఆకాశమును,

| | |
|---|---|
| కబలయతి | = మ్రింగుచున్నదో, (అనగా స్వల్పమైన దానినిగా చేయుచున్నదని భావము. ఆకాశము కంటె మించిన వైశాల్యము గలదని భావము.) |
| సా | = అట్టి, |
| విచిత్రా | = అనేకవిధములగు, |
| దైతేయారాతినాభిః | = సుదర్శన చక్రముయొక్కనాభి, |
| యుష్మాకం | = మీకు, |
| ద్రవిణపతిపదద్రోహిణీం | = కుబేరుని సంపదను మించునట్టి, |
| సంపదం | = ఐశ్వర్యమును, |
| విధత్తాం | = చేయుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనచక్రనాభి ఆశ్రితులకోరికలను తీర్చుటయందు సమర్థమైనది. పద్మమును మించి ప్రకాశించుచున్నది, సృష్టికంటె పూర్వమైనది, భూమండలమున సమస్తజనులచే పూజింపబడుచున్నది. చక్రనాభిమండలము ననుసరించియే భూమండలము సృజింపబడినది. మరియు అంతరిక్షముకంటె గొప్పదగు వైశాల్యము గలది. ఇట్టి చిత్రవిచిత్రరూపములుగల ఆ సుదర్శననాభి మీకు కుబేరుని సంపదను మించిన సంపదను కలుగజేయుగాక.

**వ్యాఖ్యానము: -**

పర్యాప్తామితి। యా-నాభిః-పర్యాప్తాం-పరిపూర్ణాం నిరతిశయామితి యావత్। ఉన్నతిమ్- ఉన్నమన మౌన్నత్య మిత్యర్థః।ప్రథయతి-ప్రకటయతి । స్వోన్నమనేన సంశ్రితానుద్దిశ్య నిరతిశయాతిశయప్రదాన చాతుర్యం ప్రఖ్యాపయితీత్యర్థః। యా కమలం వికసితపద్మం తిరో భావ్య తిరోభావయిత్వా। భాతి-ప్రకాశయతి। కమలంతిరస్కృత్యభాతీతి యావత్। స్వసౌందర్యేణ కమలాద్రమణీయేత్యర్థః।యా స్రష్టు శ్చతురాననస్య సృష్టేర్దవీయః దూరతరం "స్థూలదూరే త్యాదినా రేఫస్య లోపః" పూర్వస్య గుణః।ఆద్యమిత్యర్థః। కువలయ మహితం భూవలయపూజితం । నాభిమండల స్యాద్యత్వాత్ భూమండలం నాభిమండలాకారా కారితం సత్ సృష్టంభవతి। తస్మాదేవ భూమండలేన నాభిమండలం పూజితంభవతి స్వరూపం భిభర్తి - ధత్తే। అనేన భూమండలం

ాభిమండలమివ వర్తుల మిత్యర్థః। యా స్వేన స్వకీయ్యేన ।భూమ్నా - ుహత్త్వేన। అంతరిక్షం-ఆకాశం।కబళయతి పరిమేయయతి । అల్పీయతీతి యావత్ । సా విచిత్రా- నానాప్రకారా।దైతేయారాతినాభి- స్సుదర్శనపిండికా। ః-యుష్మాకం । ద్రవిణపతిపద ద్రోహిణీం కుబేరసంప దుల్లంఘినీం ।సంపద · మైశ్వర్యం । విధత్తాం - కుర్యాత్ ।।అనేన శ్లోకేన పిండికాయా ఃన్నతత్వ-రమణీయత్వాఽఽ ఉద్యత్వ వర్తులత్వ మహత్త్వవత్త్వం ప్రతిపాదితం ువతి।।

**వాణీవాంగైశ్చతుర్భిస్సదసిసుమనసాం ద్యోతమానస్వరూపా**
**బాహ్వాంతస్థా మురారే రభిమత మఖిలం శ్రీరివ స్పర్శయన్తీ ।**
**దుర్గే వోగ్రాకృతి ర్యా త్రిభువన జననస్థేమసంహారధుర్యా**
**మర్యాదాలంఘనం వః క్షపయతు మహతీహేతివర్యస్య నాభిః।। 59**

ికా: -

| | | |
|---|---|---|
| **వాణీతి।। వాణీవ** | = | వాగ్దేవతవలె, |
| **చతుర్భిః** | = | నాలుగైన, |
| **అంగైః** | = | అవయవముల చేత, (వాక్కు పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ యను నాల్గుభేదములతో కూడుకొనియుండునట్లు సుదర్శన చక్రము కూడ నేమి-అర- నాభి-అక్షములతో గూడి కొనియున్నదని భావము.) |
| **సుమనసాం** | = | దేవతలయొక్క, |
| **సదసి** | = | సభయందు, (ద్యోతమాన స్వరూపా- ప్రకాశించుచున్న ఆకారము గలదియో, వాక్పక్షమున పండితసభలయందు ప్రకాశించుచున్నదని భావము.) |
| **శ్రీరివ** | = | శ్రీరంగనాయకివలె, |
| **మురారేః** | = | శ్రీరంగనాథునియొక్క, |
| **బాహ్వాంతస్థా** | = | కరాగ్రమందధివసించి, లక్ష్మీపక్షమున, వక్షస్థలము నధివసించినదనిభావము. |

అఖిలం = సమస్తమగు,

అభిమతం = కోరికను, యాచకులచే కోరబడునట్టి కోరిక లన్నిటిని,

స్పర్శయంతీ = ఇచ్చుచున్నదియో, (లక్ష్మీదేవి శ్రీరంగ నాథుని వక్షఃస్థలమందుండి యాచకుల కోరికల న్నిటిని ప్రసాదించినట్లు సుదర్శన చక్రమును శ్రీరంగనాథుని హస్తమున లంకరించి కోరికలను తీర్చుచున్నదని భావము.)

దుర్గేవ = పార్వతివలె,

ఉగ్రాకృతిః = ఘోరాకారముగల,

యా = ఏనాభి,

త్రిభువన జనన స్థేమసంహార ధుర్యా = మూడులోకముల యొక్క సృష్టి స్థితి సంహారముల జేయునట్టి శక్తిగలదో, (అనగా- సుదర్శన చక్రమునువాణీ,లక్ష్మి, పార్వతులతో బోల్చుటచే నీక్రింది యర్థము స్ఫురించుచున్నది. అంగై ర్ద్యోతమాన స్వరూపాయని చెప్పుటచే సరస్వతి యుత్పత్తి శక్తిగలదనిన్నీ, అభిమతమఖిల స్పర్శయంతీ యని చెప్పుటచే లక్ష్మీదేవి స్థితి శక్తిగల దనిన్నీ, ఉగ్రాకృతియని చెప్పుటచే పార్వతి సంహారశక్తిగలదనిన్నీ తెలియు చున్నది. ఇట్టి వ్యాపారములందు సమర్థతగల వీరి ముువ్వురియొక్క సంబంధముచే సరస్వతీ నాథుడగు బ్రహ్మకు సృష్టి కర్తృత్వమున్ను, లక్ష్మీపతికి స్థితికర్తృత్వమును, పార్వతీపతి యగు సాంబమూర్తికి సంహారకర్తృత్వ

మును గలిగినది. సృష్ట్యైకకర్తయగు బ్రహ్మకంటెను, స్థిత్యైకకర్తయగు విష్ణుని కంటెను, సంహారైక కర్తయగు నీశ్వరుని కంటెను త్రిభువన జననస్థేమసంహార ధుర్యాయని చెప్పుటచే ఈచక్రరాజము సృష్టిస్థితిసంహార రూప కర్తృత్వత్రయము గలదగుటచే గొప్పశక్తి గలదని భావము.

సా = పూర్వమందుచెప్పబడిన మూడువిధములైన కర్తృత్వములుగల,

హేతి వర్యస్య = ఆయుధ శ్రేష్ఠమగు సుదర్శనచక్రముయొక్క

మహతీ = గొప్పదగు,

నాభిః = నాభి ప్రదేశము,

వః = మీయొక్క

మర్యాదాలంఘనం = ధర్మాతిక్రమణమును, అనగా నిరుపాధిక శేషియగు భగవంతునికి శేషభూతము లగుట ఆత్మలకుధర్మము. దాని అతిక్రమణ మనగా నేనే స్వతంత్రుడను నేనే శేషిని నాకందరు శేషభూతులే అనితలచుట ఈప్రకారమగు ధర్మాతిక్రమణమును,

క్షపయతు = నశింపజేయుగాక.

**తాత్పర్యము :-**

సుదర్శన నాభి వాగ్దేవతయగు సరస్వతివలె సభలయందు ప్రకాశించుచున్నది. లక్ష్మీదేవివలె శ్రీరంగనాథుని హస్తమునందు ప్రకాశించు చున్నది. పార్వతివలె ఘోరరూపమును ధరించు చున్నది. సరస్వతీ లక్ష్మీ పార్వతీదేవుల సంబంధముచే బ్రహ్మవిష్ణుమహేశ్వరులకు సృష్టి స్థితి సంహారములనెడి క్రియలలో ఒక్కొక్కదానియందు మాత్రమే అధికారము గలదు. కాని సుదర్శన చక్రనాభి సృష్టిస్థితిసంహార రూపములను మూడుశక్తులును కలిగి మిక్కిలి ప్రకాశించుచున్నది. అట్టి సుదర్శనచక్ర నాభి భక్తుల దోషములను పోగొట్టుగాక!.

వ్యాఖ్యానము: -

వాణీతి॥ వాణీవ-వాగ్దేవతేవ।చతుర్భిరంగై - ర్నేమ్యర నాభ్యక్షైః జ్వాలాతు నేమ్యాద్యంతః పాతితత్వాత్ పృథగ్భూత మంగం న భవతి। పురుష స్త్వంగినా మంగం తస్మిన్ సుదర్శనాంగాని నేమ్యాదీని చత్వార్యేవ. వాగ్దేవతాంగానితు పరా పశ్యంతీ మధ్యమా వైఖరీతి, ఏవమాకారేణ "చత్వారి వాక్పరిమితా పదానీ"తి శ్రుతిసిద్ధ ధ్వని వర్ణపద వాక్యరూపాణి. తైరంగై రవయవై స్సుమనసాం సోమ బ్రహ్మాదిదేవానాం విదుషాంచ సదసి సభాయాం ద్యోత మాన స్వరూపా । ద్యోతమానం స్వరూపం యస్యాస్సా । శ్రీరివ - శ్రీరంగనాయికేవ । మురారేః. శ్రీరంగనాయకస్య ।బాహ్వంతస్థా - కరకిసలయగర్భ సింహాసనాసీనా శ్రీరంగనాయక భుజమధ్య పీఠికామధ్య మధ్యాసీనా । అఖిల మభిమతం - అర్థిజనార్థితార్థ ప్రపంచం । స్పర్శ యంతీ ప్రాప యంతీ వితరంతీత్యర్థః । దుర్గేవ పార్వతీవ । ఉగ్రాకృతి, రుగ్రా - సంహర్త్రీ । ఆకృతి - రాకారో యస్యాస్సా యా నాభిః ।త్రిభువన జనన స్థేమ సంహారధుర్యా, భువనత్రయ జని స్థితి సంహృతి సమర్థా ప్రకాశతే। అస్యాః అయమర్థః । అంగైర్ద్యోతమాన స్వరూపేత్యనేన వాణీ ఉత్పత్తిశక్తి రిత్యవగంతవ్యా । అభిమతార్థాన్ ప్రదాయ రక్షతీత్యనేన శ్రీ స్థితిశక్తి రిత్యవ గంతవ్యా, ఉగ్రాకృతి రిత్యనేన దుర్గా సంహృతిశక్తి రిత్యవగంతవ్యా ఏవం ప్రకారేణ ప్రతినియత వ్యాపారవచ్ఛక్తి యోగాదేవ వాణీరమణస్య సృష్టికర్తృత్వమేవ। రక్షణైక నియతలక్ష్మీయోగా ల్లక్ష్మీనాయకస్య స్థితికర్తృత్వమేవ। విలయనైకస్వభావ దుర్గానాయకత్వేన హరస్య సంహృతికర్తృత్వ మేవ ।తస్మాదుత్పత్తి మాత్రకారణాద్బ్రహ్మణోఽపి, స్థిత్యైకకర్తుర్విష్ణోరపి, సంహారైకహేతోః మహేశ్వరాదపి, త్రిభువన జననస్థేమ సంహారధుర్యేతి సమధిగత జనిస్థితిసంహార రూప వ్యాపార త్రయ కర్తృ త్వేన సుదర్శననాభిరేవ అధికే త్యవగంతవ్యా। సాహేతివర్యస్య- ఆయుధ శ్రేష్ఠస్య నాభిః మర్యాదా లంఘనం -నిరుపాధిక శేషత్వ । మాత్మనాం మర్యాదా తస్యాః లంఘన - మతిక్రమణం। అహం స్వతంత్ర శేషీ త్యభిమానః తాదృశం లంఘనం క్షపయతు- నాశయతు। వేదచోదిత మర్యాదాతిక్రమణం వా క్షపయతు॥ అనేన సుదర్శననాభేః సృష్టిస్థితిసంహార దేవతాత్రయాదాధిక్యం ప్రత్యపాది॥

స్రగ్భిస్సంతానజాభి ర్మధుర మధురసస్యంద సందోహినీభిః
పాటీరైః ప్రౌఢచంద్రాతపచయసుషమాలోపనై ర్లేపనైశ్చ ।
ధూపైః కాలాగరూణామపి సురసుదృశో విస్రమర్చాసు యస్యాః
గంధం రుంధన్తి సా వ శ్చిర మసురభిదో నాభి రవ్యా దభవ్యాత్॥ 60

టీకా: –

స్రగ్భిరితి॥

సురసుదృశః = అమరవనితలు,

యస్యాః = ఏక చక్రనాభియొక్క,

విస్రం గంధం = శత్రుశరీరములను ఖండించుటచేనంటిన మాంసాదుల వల్లగల్గిన దుర్గంధమును,

అర్చాసు = పూజాసమయములయందు,

సంతానజాభిః = పారిజాతకుసుమములచే రచింప బడిన

మధుర సందోహినీభిః,

మధుర = మాధుర్యముగల,

మధురస = మకరందరసముయొక్క,

స్యంద సందోహినీభిః = విశేషముగా స్రవించుచున్నటువంటి,

స్రగ్భిః = పుష్పమాలికలచేతను,

ప్రౌఢ చంద్రా......

లోపనైః,

ప్రౌఢచంద్ర = పూర్ణచంద్రునియొక్క,

ఆతపచయ = వెన్నెలసమూహముయొక్క

సుషమా = కాంతిని,

లోపనైః = లోపింపజేయు చున్నట్టి, అనగా అతిశయించుచున్నట్టి,

పాటీరైః = చందనసంబంధమగు,

లేపనైః = పూతలచేతనున్ను,

కాలాగరూణాంధూపైరపి = కృష్ణాగరు మొదలగు పరిమళద్రవ్యములచే తయారుచేయబడిన ధూపద్రవ్యముల చేతను,

| | |
|---|---|
| **రుంధంతి** | = అడ్డగించు చున్నారో అనగా పోగొట్టు చున్నారో, |
| **సా** | = అట్టి |
| **అసురభిదః** | = రాక్షసులను భేదించునట్టి చక్రరాజము యొక్క, |
| **నాభిః** | = నాభిప్రదేశము, |
| **అభవ్యాత్** | = అమంగళములనుండి, |
| **వః** | = మిమ్ములను, |
| **అవ్యాత్** | = రక్షించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనమూర్తికి శత్రుశరీరములను ఖండించుటచేనంటిన మాంసాదుల వల్లగల్గిన దుర్గంధమును దేవతాస్త్రీలు పోగొట్టుదలచిరి. అందులకువారు చక్రరాజును పూజించునపుడు పారిజాత పుష్పమాలికలను సమర్పించిరి.,చంద్రకాంతిని ధిక్కరించు చందనాదిచర్చలనుచేసిరి. కృష్ణాగరుమున్నగు పరిమళద్రవ్యములచే తయారుచేయబడిన ధూపద్రవ్యములను సమర్పించిరి. ఇట్లు దేవతలచే పూజింపబడు చక్రరాజము భక్తులయొక్క అమంగళములను పోగొట్టి రక్షించుగాక!.

**వ్యాఖ్యానము:-**

స్రగ్భిరితి॥ సురసుదృశః -అమర రమణ్యః॥ యస్యాః-నాభ్యా । విస్రం గంధం- ఖండిత శత్రుశరీర శోణితమాంస సంబంధ సంజాత దుర్గంధం। "విస్రంస్యాదామగంధి యత్" ఇత్యమరః॥ అర్చాసు-పూజాసుక్రియమాణాసు సతిషు। సంతానజాభిః - పారిజాతప్రసూన రచితాభిః॥ మధుర మధురసస్యంద సందోహినీభిః - మధురః స్వాదుశ్చాసౌ మధురసశ్చ । తస్య సద్యః -నిష్యందః ।తస్య సందోహః -సమృద్ధి రాసాం స్రజామస్తీతి,సందోహినీభిః -బహుళ గళదమల మధురతర కుసుమరస రుచిరాభిరితియావత్ స్రగ్భిశ్చ । ప్రౌఢచంద్రాతపచయ సుషమా లోపనైః -ప్రౌఢచంద్రస్య- పూర్ణచంద్రమసః॥ ఆతపో జ్యోత్స్నా తస్య చయ- స్సమూహః। స్తస్య సుషమా నిరతిశయశోభా। తాం లుంపంతీతి లోపనాని। తైః - పార్వణచంద్ర చంద్రికారమణీయతా సంహారిభిరిత్యర్థః । పాటీరైః - పటీరం చందనం తస్య సంబంధీని । తైః-

లేపనైః రూషణైశ్చ చర్చాభిరితి యావత్ ।కాలాగరూణాం ధూపైః - కృష్ణా గరుప్రముఖానేక సుగంధి ద్రవ్యపరాగ సమ్మేళనవిరచిత కోలాహలైశ్చ। రుంధంతీ-తిరోభావయంతీ ।ఆచ్ఛాదయంతీత్యర్థః అసురభిదః-రక్షః పక్ష సంక్షయ విచక్షణస్య చక్రరాజస్య।నాభిర్వః-యుష్మాన్ । చిరమభవ్యాత్ - చిరంతనాదమంగళా జ్జననమరణాదిత్యర్థః। అవ్యాత్ - రక్షతు॥

చంచ చ్చంచరీక చంచు పుటాంచల సంచిత సౌకుమార్య సంచయైః, నిరంతర నిస్సర న్మకరంద బిందుబృంద సుందరతర సమస్మందారకుసుమ మంజరీప్రపంచైః, హిమజల మృదిత మృగమద చందనప్రముఖ దివ్యానులేపనైశ్చ సఫలత సురవర నికర చతుర ఘ్రాణ కరణై ర్ధూపైశ్చ సాధనైః,వంచిత సంచరత్కాంచన పాంచాలికాభి స్సురసుందరీభి ర్వికలిత సురరిపు నికర నిరసన సమధిగత రుధిరపటల గంధా చక్రరాజనాభి రభవ్యాదవ్యాదిత్యర్థః॥

అంహ స్సంహత్య దగ్ధ్వా ప్రతిజని జనితం ప్రౌఢసంసారవన్యా
దూరాధ్వన్యా నధన్యా న్మహతి వినతిభి ర్ధామని స్థాపయన్తీ ।
విశ్రాంతిం శాశ్వతీం యా నయతి రమయతాం చక్రరాజస్య నాభిః
సంయన్మో ముహ్యమాన త్రిదశరిపుదశా సాక్షిణీ సాఽక్షిణీ వః॥ 61

టీకా: -

| | | |
|---|---|---|
| యాపిండికా | = | ఏచక్రనాభి, |
| వినతిభిః | = | శరణాగతులచే, |
| ప్రతిజని | = | ప్రతిజన్మ యందు, |
| జనితం | = | సంపాదింపబడిన, అనగా పూర్వజన్మముల యందుచేయబడిన, |
| అంహః | = | పాపమును, |
| సంహత్య | = | ప్రోగుచేసి, |
| దగ్ధ్వా | = | భస్మముచేసి, (సుదర్శనచక్రరాజము తనను శరణుజొచ్చిన వారియొక్క మోక్షప్రతిబంధక మగు పూర్వజన్మార్జిత పాపమునంతటిని ఒక్కపర్యాయమే భస్మముజేయునని భావము. |

ప్రౌఢసంసారవన్యా దూరాధ్వన్యాన్,

| | |
|---|---|
| ప్రౌఢ | = స్థిరమైన, అనగా దాటశక్యముగాని,. |
| సంసార | = సంసారమనెడి, |
| వన్యా | = వనసమూహమునకు, |
| దూర | = చిరకాలము నుండి, |
| అధ్వన్యాన్ | = బాటసారులగు, (అనగాసంసారమనెడి ఉద్యానవనమున చిరకాలమునుండి బాగుగావిహరించుచున్నవారని భావము). |
| అధన్యాన్ | = అదృష్టవిహీనులను, శరణాగతి జేయక పూర్వమభాగ్యులైనయని యర్థము. |
| మహతి | = గొప్పదగు, |
| ధామని | = స్థానమందు, |
| స్థాపయంతీ | = నిల్పుచున్నదియై, (మహతిధామని యనుటచే నిరతిశయానందవైభవముగల పరమపదమందు అనిభావము). |
| శాశ్వతీం | = స్థిరమైన, |
| విశ్రాంతిం | = సుఖమును, (తిరిగి జన్మలేక పోవుటచేకలుగు ఆనందమును), |
| నయతి | = పొందించుచున్నదో, |
| సంయన్మోముహ్యమాన త్రిదశ రిపుదశా సాక్షిణీ, | |
| సంయత్ | = యుద్ధమందు, |
| మోముహ్యమాన | = మిక్కిలిమోహమునొందునట్టి, (అనగా స్వాధీనమైన) |
| త్రిదశరిపు | = రాక్షసులయొక్క |
| దశా | = అవస్థకు, |
| సాక్షిణీ | = సాక్షీభూతమగు, |
| సా | = ఆ, |
| చక్రరాజస్య | = చక్రముయొక్క, |
| నాభిః | = నాభిప్రదేశము, |

వః = మీయొక్క,
అక్షిణీ = నేత్రములను,
రమయతాం = సంతోషపెట్టుగాక.

**తాత్పర్యము :-**

చక్రనాభిపాపాత్ముడైనను తననుశరణువేడినచో అట్టివాడు చిరకాలము సంసార మందుండి సంపాదించినట్టియు, మోక్షమునకు ప్రతిబంధకమును అగుపూర్వ జన్మార్జిత పాపరాశినంతటిని పోగొట్టుచున్నది. పునరావృత్తిరహితమగు మోక్షమును ప్రసాదించు చున్నది. అట్టి శత్రుసంహార కారిణియగు సుదర్శననాభి మీకు ఆనందము ప్రసాదించుగాక!.

**వ్యాఖ్యానము:-**

అంహఇతి॥ యాపిండికా వినతిభి -శ్శరణాగతానుష్ఠిత శరణాగతిః। ప్రతిజని- జనుషి జనుషి। జనితం-సంపాదితం। జన్మజన్మార్జితమితియావత్। అంహోః- దురితం। సంహత్య రాశీకృత్య। దగ్ధ్వా-భస్మయిత్వా। మోక్ష ప్రతిబంధి కర్మ సంచయం భస్మీకృత్వేత్యర్థః। ప్రౌఢ సంసారవన్యా దూరాధ్వన్యాన్, ప్రౌఢో।రూఢమూలః దుస్తరతమః సంసారః। సఏవ వన్యా వన సమూహా। స్తస్య దూరం-చిరకాలం। అధ్వన్యాన్- అధ్వగాన్। చిరంతనాధ్వనీనానితి యావత్। -అధన్యా - నభాగ్యాన్। శరణాగత్యనుష్ఠానాత్పూర్వ మధన్యానిత్యర్థః।మహతి - నిరతిశయానంద వైభవే । ధామని-స్థానే । స్థాపయంతీ-అభిషేచయంతీ । శాశ్వతీం- విశ్రాంతిమ్ - అపునరావృత్తి జనితామానంద సంపత్తిం। నయతి- ప్రాపయతి। సంయన్మోముహ్యమాన త్రిదశరిపుదశా సాక్షిణీ, సంయతి - యుద్ధే। మోముహ్య మానాః -భృశం ముహ్యంతః । ప్రహరణరాజ ఇత్యర్థః తేచతే త్రిదశరిపవశ్చ సురశత్రవశ్చ। తేషాందశా-అవస్థా। తస్యా స్సాక్షా దీక్షత ఇతి సాక్షిణీ। సాచక్రరాజస్య నాభి ర్వో-యుష్మాకం । అక్షిణీ-లోచనే। రమయతాం -క్రీడయతు। ఆనందయ త్విత్యర్థః ॥ పాపీయసోఽపి పురుషస్య యాదృచ్ఛిక ప్రణామేన మోక్షప్రత్యూహం-పాపసమూహం దాహం దాహం నిర్మూలీకృత్య పరమయోగిప్రాప్యం పదంప్రాపయ్య నిరతిశయానందసాగర నిమజ్జన వివశం కృత్వా ప్రకాశమాన చక్రరాజ పిండికా యుష్మదీయ లోచనే ప్రీణయత్విత్యర్థః.

**ఇతి నాభివర్ణనమ్**

# అథ అక్షవర్ణనము

్రశుత్వా యన్నామశబ్దం ్రశుతిపథ కటుకం దేవన క్రీడనేషు
స్వర్వైరి స్వైరవత్యో భయ వివశధియః కాతరన్యస్తశారాః।
మందాక్షం యాంత్యమందం ప్రతియువతి ముఖై ర్దర్శితో(త్ర్పాస దర్పైః
అక్షం సౌదర్శనం తత్ క్షపయతు భవతా మేధమానాం ధనాయామ్॥ 62

టీకా: -

్రశుత్వేతి।

స్వర్వైరిస్వైరవత్యః = రాక్షసులయొక్క యుంపుడుకత్తెలు,
దేవనక్రీడనేషు = ద్యూత క్రీడలయందు (అనగాపాచిక లాడునపుడు),
్రశుతిపథకటుకం = చెవికిసహింపరాని,
యన్నామ శబ్దం = ఏచక్రముయొక్కధ్వనిని,
్రశుత్వా = విని,
భయవివశధియః = భయముచే పరవశమైన బుద్ధిగలవారై, అనగా అక్షక్రీడలయందు "అక్షమునిమ్ము. అక్షమును చూడుము. ఇదుగో అక్ష"మను క్రీడాసంబంధ మగు అక్షశబ్దములనువిని ఈశబ్దము సుదర్శన చక్రాక్షమును గోచరింపజేయుగా భయముచే చంచలమైన బుద్ధిగలవారైరి యని యర్థము.
కాతరన్యస్త శారాః = భయవివశతచే పోయిన బలముగలవారలై,
దర్శితో(త్ర్పాసదర్పైః = చూపింపబడిన చిరునవ్వు గర్వము గల, అనగా ఇదివరలో రాక్షసులచే తీసుకు రాబడి బందీకృతలగు దేవతాస్త్రీలు వీరియొక్క భయవివశావస్థనుజూచి తమ సంతోషమును గర్వమును వెల్లడించి రనుట.
ప్రతియువతిముఖైః = తమకుశత్రువులగు దేవతాస్త్రీల ముఖముల చేత,
అమందం = గొప్పదగు,
మందాక్షం = సిగ్గును,

| | | |
|---|---|---|
| యాంతి | = | పొందుచున్నారు. |
| సౌదర్శనం | = | సుదర్శనసంబంధమగు, |
| తత్‌అక్షం | = | ఆయక్షము, |
| భవతాం | = | మీ యొక్క |
| ఏధమానాం | = | వృద్ధిపొందుచున్న, |
| ధనాయాం | = | వాంఛను, (అనగా శబ్దాది విషయవాంఛలను), |
| క్షపయతు | = | నశింపజేయుగాక. |

**తాత్పర్యము :-**

చక్రాక్షముచే బాధనుపొందిన రాక్షసస్త్రీలకు అక్షశబ్దమే కటువుగా నుండెను. ద్యూతక్రీడల యందుకూడ అక్షశబ్దము చెవినిపడగనే భయము కలుగుచుండెను. వారి భయమును జూచి ఇదివరలో రాక్షసులకు బందీలుగానున్న దేవతాస్త్రీలు నవ్వసాగిరి. వారినవ్వును జూచిన రాక్షస స్త్రీలు సిగ్గుపడసాగిరి. ఈవిధముగా రాక్షసయువతులకు సిగ్గును కలిగించు ఆ సుదర్శన చక్రాక్షము మీయొక్క విషయవాంఛలను నశింపచేయుగాక!.

**వ్యాఖ్యానము :-**

శ్రుత్వేతి॥ స్వర్వైరి స్వైరవత్యః - నాకశత్రుస్వైరిణ్యః। దానవ సంబంధిన్యో యథేష్టవర్తిన్యో నితంబిన్యఇతి యావత్। దేవనక్రీడనేషు దేవనైఃపాశకైః స్వీకృతాని క్రీడనాని తేషు ద్యూతిక్రీడా స్విత్యర్థః॥ "దేవనాః పాశకా"శ్చే త్యమరః॥ శ్రుతిపథకటుకం శృతేః పంథాః తస్య కటుకం కర్ణపథ పరిపంథిన మితియావత్॥ యన్నామశబ్దం-యస్యాక్షస్య నామవాచక శబ్దం, అక్షశబ్ద ఇత్యర్థః తం శ్రుత్వా-ఆకర్ణ్య॥భయవివశధియః- 'అక్షమానయ, అక్షంపశ్య,అక్షమిద' మిత్యనేన ప్రకారేణోచ్చారి తాక్ష శబ్దాకర్ణనభయా ద్వివశానిర్విషయా బుద్ధిర్యాసాం తాః। కాతరన్యస్త శారాః, కాతరాత్ - వైకల్యా॥ న్న్యస్తాః-పరిత్యక్తాః శారా యాభి స్తాః। దర్శితోత్త్రాసదర్పైః తదానీం దానవీనా మక్షశబ్ద శ్రవణాత్ భయసంజాత వైవశ్య మవలోక్య ।దర్శితః-ప్రకటితః॥ ఉత్త్రాసో- మందస్మితం॥ దర్పో-గర్వశ్చ। యై స్తానితః "ఉత్త్రాసస్తుమనాక్ స్మిత" మిత్యమరః॥ ప్రతియువతిముఖైః - బందీకృత ప్రతిపక్ష రమణీముఖైః। సాధనై రమందం - అనల్పం మందాక్షం-వ్రీడాం॥ యాంతి -ప్రాప్నువంతి॥ సౌదర్శనం - సుదర్శన సంబంధి॥ తదక్షం॥ భవతాం॥ ఏధమానాం - ప్రవర్ధ మానాం। ధనాయాం -వాంఛాం। శబ్దాదివిషయవాంఛా

మిత్యర్థః "అశనా యోధన్యాధనాయా బుభుక్షా పిపాసాగర్ధే"ష్వితి అశనాయాశబ్దో బుభుక్షాయాం, ఉదన్యాశబ్ద పిపాసాయాం, ధనాయా శబ్దః కాంక్షాయాంచ, నిపతితః । క్షపయతు-నాశయతు॥

చక్రాక్ష క్షోభలక్ష్య క్షతవిబుధరిపు స్త్వైరవత్యః ప్రకామం
ద్యూతక్రీడాసు శబ్దం శ్రుతిపథకటుకం చాక్రమిత్యాకలయ్య ।
భీతా స్సంత్యక్తశారా స్సురయువతిముఖం హాసగర్భం సమీక్ష్య
వ్రీడావిద్ధా స్తదక్షం క్షపయతు భవతాం వర్ధమానాం ధనాయామ్॥ 62

వ్యస్తస్కందం విశీర్ణ ప్రసవపరికరం ప్రత్తపత్రోపమర్దం
సంయద్వర్షాసు తర్షాతుర ఖగపరిష త్పీతరక్తోదకాసు।
అక్షం రక్షస్తరూణా మశనివ దశనై రాపతన్మూర్ధ్ని మూర్ధ్ని
స్తా దస్త్రాధీశితు ర్వ స్తబకితయశసే ద్వేషిణాం ప్లోషణాయ॥ 63

టీకా:-

వ్యస్తస్కంధమితి॥

తర్షాతుర ఖగపరిషత్ పీతరక్తోదకాసు

| | |
|---|---|
| తర్షాతుర | = ఆశచే తొందరగల, |
| ఖగపరిషత్ | = పక్షిసమూహములచే, |
| పీత | = పానము జేయబడిన, |
| రక్తోదకాసు | = రక్తజలముగల, |
| సంయద్వర్షాసు | = యుద్ధమనెడివర్షములయందు, |
| రక్షస్తరూణాం | = రాక్షసులనెడివృక్షముల యొక్క |
| మూర్ధ్నిమూర్ధ్ని | = అగ్రములయందుఅనగా ప్రతిశిరస్సుల యందు, |
| అశనివత్ | = పిడుగు వలె, (వర్షాకాలమందు చెట్లమీద పడుపిడుగువలె సుదర్శనచక్రాక్షము యుద్ధమందు రాక్షసుల యొక్క శిరస్సుల యందు పడెననిభావము.) |
| వ్యస్తస్కంధం | = విరిగిపోయినకొమ్మలు కలుగు నట్లుగా |

(రాక్షసపక్షమున–తెగిన భుజములు గలుగు నట్లుగా)

| | | |
|---|---|---|
| విశీర్ణప్రసవ పరికరం | = | పడిపోయిన పుష్పఫలసమూహములు కలుగు నట్లుగా, (రాక్షసపక్షమున– బ్రద్దలై పోయిన హృదయములు కలుగునట్లుగ) |
| ప్రత్త పత్రోపమర్దం– | | |
| ప్రత్త | = | ఇవ్వబడిన, |
| పత్ర | = | ఆకుల యొక్క, |
| ఉపమర్దం | = | నాశముకలుగునట్లుగా, (రాక్షసపక్షమున నాశనమైన వాహనములు గలుగు నట్లుగా,) |
| అశనైః | = | శీఘ్రముగా, |
| ఆపతత్ | = | పడుచున్న, |
| అస్త్రాధీశితుః | = | చక్రరాజముయొక్క, |
| అక్షం | = | అక్ష ప్రదేశము, |
| వః | = | మీయొక్క, |
| స్తబకిత యశసే | = | గుత్తులుగాచేయబడిన కీర్తికొరకు, అనగా బాగుగా వ్యాపించిన కీర్తికొరకు, |
| ద్వేషిణాం | = | శత్రువులయొక్క, |
| ప్లోషణాయ | = | నాశనము కొఱకును, |
| స్తాత్ | = | అగుగాక. |

**ఈ శ్లోకమున యుద్ధమును వర్షాకాలముగాను, రాక్షసులను వృక్షములుగాను జెప్పుచున్నారు.**

**తాత్పర్యము :-**

వర్షాకాలమున చెట్లమీద పిడుగులుపడగా చెట్లకొమ్మలు విరిగి, పుష్పఫలములు రాలిపోయి ఎట్లు నశించునో, అట్లే సుదర్శనచక్రము రాక్షసులతో యుద్ధమొనరించునపుడు చక్రాక్షము రాక్షసులయొక్క శిరస్సులయందు పిడుగువలె పడి వారి శిరములను ఖండించి, భుజములను తెగనరికి, హృదయములను బ్రద్దలుగావించి, వాహనములను చూర్ణముగాచేసి నాశనముచేసెను. అట్టిచక్రాక్షము మీకు గొప్పకీర్తులను సంపాదించి మీశత్రువులను నశింపజేయుగాక!. అనగా శత్రువులను పారద్రోలి కీర్తుల నిచ్చుగాకయని భావము.

వ్యాఖ్యానము: -

వ్యస్తేతి॥ తర్షాతుర ఖగపరిష త్పీత రక్తోదకాసు, తర్షేణ- తృష్ణయా । ఆతురాః -పీడితాః । తే చ తే ఖగాః-పక్షిణశ్చ।తేషాం పరిష త్సమూహః । తయా పీతాని రక్తోదకాని శోణితజలాని యాసాం తాః। తాసు సంయద్వర్షాసు- సంయద్యుద్ధమేవ। వర్షాః వర్షణవిషయాః। తాసు। రక్షస్తరూణాం- రక్షాం స్యేవతరవో వృక్షాస్తేషాం।మూర్ధ్నిమూర్ధ్ని-శిరసి-శిరసి। అశనివ ద్దంభోళిరివ। వ్యస్తస్కంధం, వ్యస్తాః -భగ్నాః, స్కందాః- శాఖాః, స్కంధాని - భుజశిరాంసిచ యస్మిన్ తత్ । విశీర్ణ ప్రసవపరికం, విశీర్ణా -నష్టాః ప్రసవాః - పుష్పాణి చ ఫలాని చ । తేషాం పరికరా- స్సముదయా, విశీర్ణాః-విశకలితాః, ప్రసవాః - గర్భపాతాః, పరికరా - పరివారాః యస్మిన్ కర్మణి తత్ "స్యాదుత్పాతే ఫలే పుష్పే ప్రసవో గర్భమోచనే స్వర్ణే సిరాః పరికరః పర్యంక పరివారాయో" రిత్యమరః। ప్రత్తపత్రోపమర్ధం, ప్రత్తో - దత్తః పత్రాణాం - పర్ణానాం। వాహనానాం । ఉపమర్దః - వినాశోయస్మిన్ కర్మణితత్। ఏతాని త్రీణ్యపి అపానక్రియావిశేషణాని। అశనైః శీఘ్రుం అపతత్ అస్త్రాధీశితుః- ఆయుధరాజస్య। స్తబకితం- సంజాత స్తబకం । యశో యస్య తత్తస్మై । అనేక కీర్తి ప్రసూనోత్పత్తిహేతు దోహదవిశేషో ధ్వన్యతే । ద్వేషిణాం ప్లోషణాయ, ద్వేషిణాం - శత్రూణాం । ప్లోషణాయ-దాహాయ। "ద్విషద్వేషిణ దుర్హృద" ఇత్యమరః। స్తాత్ - భూయాత్ ॥

పిపాసయా పీడిత పక్షిసంఘ ప్రపీత రక్తోదక యుద్ధవృష్టౌ,
రక్షస్తరువ్రాత శిరః ప్రదేశే ష్వవ్యాహతం వజ్రమివ ప్రకృష్టమ్।
స్కంధంచ పత్రం ప్రసవంచ దాహం దాహం పతచ్చక్రవిభో స్తదక్షం
భూయాద్యశః సంచయకారణాయ ప్రత్యర్థిదాహాయ సుదర్శనస్య" ఇత్యర్థః

దీక్షాం సంగ్రామసత్రే మహతి కృతవతో దీప్తిభి స్సంహతాభిః
జిహ్వాలే సప్తజిహ్వే దనుజకులహవి ర్జుహ్వతో నేమిజుహ్వా।
13 వైకుంఠాస్త్రస్య కుండం మహదివ విలస త్పిండికా వేదిమధ్యే
దిశ్యా ద్దివ్యర్ధిదేశ్యం పద మిహ భవతా మక్షతో న్మేషమక్షమ్॥ 64

టీకా: -

దీక్షామితి॥

| | | |
|---|---|---|
| మహతి | = | సర్వోత్కృష్టమగు, |
| సంగ్రామసత్రే | = | యుద్ధమనెడి యజ్ఞమందు, |
| దీక్షాం కృతవ్రతః | = | దీక్షనుచేయుచున్నట్టి, |
| సంహతాభిః | = | సంఘీభూతములైన, |
| దీప్తిభిః | = | జ్వాలలచే, |
| జిహ్వాలే | = | నాలుకలుగల, |
| సప్తజిహ్వే | = | అగ్నియందు, |
| దనుజకులహవిః | = | రాక్షస సమూహమనెడి హవిస్సును, |
| నేమిజుహ్వా | = | చక్రముయొక్క అంచు అనెడి సృగ్విశేషముచే (అనగా హోమము జేయుపరికరముకుస్రుక్ స్రువములని పేరుగలదు.) |
| జుహ్వతః | = | ఉంచుచున్నట్టి, |
| వైకుంఠాస్త్రస్య | = | శ్రీమన్నారాయణమూర్తియొక్క దివ్యాయుధమగు చక్రరాజముయొక్క అనగా సుదర్శన చక్రమనెడి రాజు యుద్ధమనెడి యాగదీక్షనుబూని రాక్షస సమూహములనెడిహవిస్సులను అగ్నియందుం చుటచే అగ్నిబాగుగా జ్వలించుచున్నదని భావము. |
| పిండికావేదిమధ్యే | = | నాభిప్రదేశ మనెడియెత్తైనభాగముయొక్క మధ్యప్రదేశమున, |
| మహత్ | = | మిక్కిలి లోతైనట్టి, |
| కుండమివ | = | హోమకుండమువలె, |
| విలసత్ | = | ప్రకాశించుచున్నట్టియు, |
| అక్షతోన్మేషం | = | వృద్ధిపొందుచున్న కాంతిగల, |
| అక్షం | = | చక్రము యొక్క అక్ష ప్రదేశము, |
| భవతాం | = | మీకు, |

| | | |
|---|---|---|
| ఇహ | = | ఈలోకమందు, |
| దివ్యర్ధిదేశ్యం | = | స్వర్గఐశ్వర్యముతో సమానమగు, |
| పదం | = | స్థానమును, |
| దిశ్యాత్ | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

లోకమందు యజ్ఞయాగాదులు దుష్టశాంతికై జేయబడుచున్నవి. ఇచ్చట సుదర్శన చక్రమనెడి రాజు దేవతలకు సంతోషకరమైనట్టి గొప్ప యజ్ఞమును జేయబూనెను. బాగుగా ప్రజ్వలించుచున్న యగ్నిహోత్రమున చక్రముయొక్క నేమిభాగమనెడి స్రుక్కుచే రాక్షసకుల మనెడిహవిస్సును హోమము జేయుచుండెను. అట్టి సుదర్శనచక్రముయొక్క మధ్యప్రదేశమున మిక్కిలి లోతగునట్టియు, అగ్నికుండమువలె ప్రకాశించు అక్షప్రదేశము ఈలోకమున దేవేంద్ర వైభవముతో సమానమగు ఐశ్వర్యమును మీకు ప్రసాదించుగాక!.

**వ్యాఖ్యానము:-**

దీక్షామితి॥ మహతి - సర్వోత్తరే। సంగ్రామ సత్రే- అనేక సుత్యాహసమేతే యుద్ధయాగే। దీక్షాంకృతవతో - దీక్షితస్యసతః। సంహతాభిః - సంఘీభూతాభిః దీప్తిభిః-జ్వాలాభిః జిహ్వాలే జిహ్వావతి। సప్తజిహ్వే-వహ్నౌ। దనుజకులహవిః దనుజానాం - దానవానాం। కులం - వంశః। సమూహ ఇతియావత్। తదేవ హవిః - హవ్యం। నేమిజుహ్వా, నేమిః - ప్రధిరేవ, జుహూః స్రుగ్విశేషః తయా "స్రువోపభృజుహర్నాతు స్రువోభేదస్తు స్రుక్స్రువౌ" ఇత్యమరః। జుహ్వాతః ప్రక్షిపత ఇతి యావత్। వైకుంఠాస్త్రస్య - శ్రీరంగనాథ దివ్యాయుధస్య సంబంధిని। పిండికా వేదిమధ్యే నాభివేదికా మధ్యప్రదేశే। మహత్ గంభీరం కుండమివవిలసద్రమణీయం। అక్షతోన్మేషం-అక్షతః ప్రవృద్ధః। ఉన్మేషో వికాసో యస్య తత్। అక్షం భవతాం। ఇహ - అస్మిన్లోకే, దివ్యర్ధిదేశ్యం- స్వర్గసంభూత విభూతికల్పం పదం, దిశ్యాత్- దద్యాత్॥

మహత్సంయత్సత్రే సురసమితి సంతోషజనకే।
మహద్దీక్షాం సాక్షా ద్విరచితవత శ్చక్రనృపతేః॥
సమింధానే వహ్నౌ స్సముదిత శిఖాభి ర్హవిరిదం
సురారీణాం ప్రాణాభిద మరధిజుహ్వా హుతవతః॥

మహత్కుండ మివేంధానం మధ్యే నాభివితర్దికమ్
దిశ్యా దిహోక్షం భవతాం పదం స్వర్గనిభం శుభమ్॥ ఇత్యర్థః॥

తుంగా ద్దోరద్రిశృంగా ద్దనుజ విజయిన స్స్పష్ట దానోద్యమానాం
శత్రు స్తంబేరమాణాం శిరసి నిపతత(స్రస్తముక్తాస్థిపుంజే।
రక్తైరభ్యక్తమూర్తే ర్విదళనగళితై ర్వ్యక్తవీరాయితర్ధేః
హర్యక్షస్యారిభంగం జనయతు జగతా మీడితం క్రీడితం వః॥ 65

టీకా: -

తుంగాదితి॥

| | |
|---|---|
| దనుజవిజయినః | = రాక్షసులనుజయించు శ్రీరంగనాయకుల యొక్క, |
| తుంగాత్ | = ఉన్నతమైన, |
| దోరద్రిశృంగాత్ | = బాహువనెడిపర్వతశిఖరమునుండి, |
| స్పష్టదానోద్యమానాం | = స్పష్టమైన మదోదకముయొక్క ఉదయము గలిగినట్టి, |
| శత్రుస్తంబేరమాణాం | = శత్రువులనెడి యేనుగులయొక్క, (ఇచ్చట యేనుగులపక్షమున స్పష్టముగ కనబడు చున్న మద జలము గలవని యర్థము. శత్రుపక్షమున స్పష్టముగా ఇతరులను చంపుటయందు ప్రయత్నము గలవారని యర్థము,) |
| స్రస్త ముక్తాస్థి పుంజే | = జారుచున్న ముత్యములనెడి ఎముకల సమూహముగల; (గజముల శిరస్సులు జారుచున్న ముత్యములనెడి యెముకల సమూహముగలవి. శత్రువుల శిరస్సులు జారుచున్నయెముకలసమూహముగలవి.) |
| శిరసి | = శిరస్సునందు, |
| నిపతతః | = పడుచున్నట్టియు, |

**విదళనగళితైః** = బ్రద్దలగుటచే కారుచున్నట్టి,
**రక్తైః** = రక్తములచేత,
**అభ్యక్తమూర్తేః** = పూయబడిన ఆకారముగలిగినట్టియు,
**వ్యక్తవీరాయితర్ధేః** = స్పష్టమైన వీరావతారసమృద్ధిగల, (శరీర మంతయు రక్తముచే తడుపబడుటచే వీరావతారము స్పష్టముగా గాన్పించుచున్నదని యర్ధము. అట్టి వీరావతార సమృద్ధిగల)
**హర్యక్షస్య** = సుదర్శన చక్రాక్షమనెడి సింహము యొక్క, (శ్రీరంగ నాథునిసంకల్పమే యాకృతికాగలదగుటవలన హరిశబ్దమున కిచట సుదర్శనచక్రమని అర్ధము.)
**జగతాం ఈడితం** = లోకములచే స్తోత్రము జేయబడుచున్న,
**క్రీడితం** = క్రీడా వినోదము,
**వః అరిభంగం**
**జనయతు** = మీ శత్రువులకు వరాజయంమును గలుగజేయుగాక.

**తాత్పర్యము :-**

సింహము పర్వత శిఖరముపైనుండి దూకి ఏనుగు కుంభస్థలమును చీల్చి రక్తపానముచేసి ఎముకములను విరజిమ్మి రక్తసిక్తమె వీరావతారముగా కనుపించునట్లు, సుదర్శనచక్రమనెడి సింహము పర్వతశిఖరమువలె ఉన్నతమగు శ్రీరంగనాథుని భుజమునుండి శత్రుశిరస్సుల యందుపడి వారి శిరస్సులను పగులగొట్టి, ఎముకలను అంతట విరజిమ్మి శరీర మంతయు రక్తసిక్తమై వీరాతారముగా దర్శనమిచ్చును. అట్టి సుదర్శనచక్రమనెడి సింహముయొక్క యుద్ధక్రీడ మీశత్రువులను నశింప జేయుగాక.

**వ్యాఖ్యానము:-**

తుంగాదితి॥ దనుజవిజయినః-దనుజాన్విజయతీతి దనుజవిజయీ। తస్య రంగనాయకస్య, తుంగాత్-ఉన్నతాత్ । దురారోహాదిత్యర్ధః । దోరద్రి శృంగాత్- దోః బాహురేవ అద్రిః తస్య శృంగం శిఖరం అగ్రప్రదేశ ఇత్యర్ధః । తస్మాత్ స్పష్టదానోద్యమానాం, స్పష్టః - ప్రవ్యక్తః । దానస్యమద జలస్య

ఉద్యమః।యేషాం గజానాం । స్పష్టః దానే-ఖండనే। ఉద్యమః ఉద్యోగః యేషాం। శత్రుస్తంబేరమాణాం - ప్రతీపమహిప ద్విపానాం, స్రస్త ముక్తాస్థిపుంజే -ముక్తాన్యేవాస్థీని తేషాం పుంజః సమూహః ।స్రస్తో - గళితః । ముక్తాస్థిపుంజః యస్మాత్ తస్మిన్ । స్రస్తముక్తాస్థిపుంజం। గజశిరః - శత్రుశిరః । కపాల విపాటనేన గళితైః- నైరంతర్యేణ నిస్సృతైః । రక్తైః -శోణితైః । అభ్యక్తమూర్తేః - ప్రలిప్త విగ్రహస్య । వ్యక్తవీరాయితర్ధేః - రక్తసిక్త సర్వావయవత్వేన, వీరాయితా -వీరవదాచరితా । సాచాసౌ బుద్ధిః సమృద్ధిశ్చ। వ్యక్తా-వీరాయితర్ధిః యస్య సః । తస్య హర్యక్షస్య -హరిః సుదర్శనం, శ్రీరంగనాథ సంకల్పాకారకారిత్వాత్ హరి రిత్యుపచర్యతే తస్యాక్షం తస్య సింహస్యచ. "హర్యక్షః కేసరీహరి"రిత్యమరః ।జగతామీడితం-జగద్భి స్స్తూయమానం "క్తస్య చ వర్తమానే" ఇతి కర్తరిషష్ఠీ। "మతి- బుద్ధి పూజార్థేభ్య"శ్చేతి వర్తమానే క్తః । క్రీడితం-క్రీడావినోదం: ।వః -యుష్మాకం । అరిభంగం-శత్రువినాశం। జనయతు-ఉత్పాదయతు॥

తుంగాద్భుజ శైలశృంగా ద్రంగాధిపతేః ప్రకృష్టదానోద్య చ్ఛత్రుతుంగ మతంగజానాం విస్రస్త ముక్తాఫల శల్యపుంజేషు శిరస్సు నిపతతః, అరికంఠ నిర్లుంఠనజాత రక్తాభ్యక్తమూర్తేః ప్రవ్యక్త వీరాయిత సమున్నతేః, హర్యక్షస్య జగత్పూజ్యా క్రీడాయుష్మాకం శత్రోః పరాజయం జనయత్విత్యర్థః॥

**ఉన్మీలత్పద్మరాగం కటక మివ ధృతం బాహునా య న్మురారేః**
**దీప్తాన్ రశ్మీ న్దధానం నయనమివ య దుత్తారకం విష్టపస్య ।**
**చక్రేశార్కస్య యద్వా పరిధి రభిదధ ద్దైత్యహత్యా మివ ద్రాక్**
**అక్షం పక్షే పతిత్వా పరిఘటయతు వ స్తద్దధిష్ఠాం ప్రతిష్ఠామ్॥** 66

**టీకా:-**

**ఉన్మీలదితి॥**

| | |
|---|---|
| **దీప్తాన్** | = ప్రకాశించుచున్న, |
| **రశ్మీన్** | = కిరణములను, (అనగా కాంతులను,) |
| **దధానం సత్** | = ధరియించుచున్నదై, |
| **యత్** | = ఏ సుదర్శన చక్రాక్షము, |
| **మురారేః** | = శ్రీరంగనాయక స్వామియొక్క |

| | | |
|---|---|---|
| బాహునా | = | కుడిభుజముచేత, |
| ఉన్మీలత్పద్మరాగం | = | మిక్కిలి ప్రకాశించుచున్న పద్మరాగ మణులు గలిగినట్టి, |
| కటకమివ | = | హస్తాభరణమువలె, |
| ధృతం | = | ధరింపబడినదో, |
| యత్ | = | ఏ అక్షము, |
| దీప్తాన్రశ్మీన్ దధానంసత్ | = | ప్రకాశించుచున్న కిరణములను ధరించు చున్నదై, |
| ఉత్తారకం | = | తెరువబడిన కనుగ్రుడ్డుకలిగిన, (ఉత్తారయ తీత్యుత్తారకం అనగా రక్షకమైనట్టియని యర్థాంతరము,) |
| విష్టపస్య | = | లోకముయొక్క |
| నయనమివ | = | నేత్రమువలె, అపాయములేని యుపాయమో, (ఇచట చక్రాక్షమునకు తెరచిన కనుగ్రుడ్డుగల నేత్రముతో సాదృశ్యము జెప్పుటచే మంచిచూపుగల్గిన నేత్రము ఎదుటనుండు మిట్టపల్లములను ప్రమాద కర జంతువులను జూపి, వానినుండి రక్షించి గన్తవ్య స్థానమును నిరపాయముగ ఎట్లుజేర్చునో అట్లే సుదర్శనచక్రాక్షము తనను ఆశ్రయిం చినవారిని శత్రువుల నుండి రక్షించి భగవత్సన్నిధికి నిరపాయ ముగ జేర్చుచున్నదని భావము.) |
| దీప్తాన్ రశ్మీన్ దధానం యత్ | = | ప్రకాశించుచున్న కిరణముల ధరించిన యే సుదర్శనచక్రాక్షము, |

| | | |
|---|---|---|
| **దైత్యహత్యాం** | = | రాక్షసహింసను, |
| **అభిదధత్** | = | చెప్పుచున్నటు వంటి, |
| **చక్రేశార్కస్య** | = | చక్రరాజమనెడి సూర్యుని యొక్క |
| **పరిధిర్వా** | = | పరివేషమువలె నున్నదో, |
| **తత్** | = | అట్టి సుదర్శన చక్రాక్షము, |
| **పక్షే** | = | మీపక్షమునందు, |
| **పతిత్వా** | = | ఉండి, |
| **వః** | = | మీకు, |
| **ద్రఢిష్ఠాం** | = | దృష్టా దృష్టైశ్వర్యములను, |
| **ద్రాక్** | = | శీఘ్రముగా, |
| **పరిఘటయతు** | = | కలుగజేయుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శన చక్రాక్షము శ్రీరంగనాయకస్వామివారి కుడిభుజమునందు పద్మరాగ మణిఖచితమైన కరభూషణమువంటిది. లోకమునకు నేత్రమువలె నిరపాయమైన ఉపాయమై ఉత్తారకమైనది. రాక్షసులను సంహరించునట్టి సుదర్శనభానుని పరివేషమో అన్నట్లు ప్రకాశవంత మైన కిరణములుగలది. ఇట్టి సుదర్శన చక్రాక్షము మీకు సకలైశ్వర్యముల నొసంగుగాక!.

**వ్యాఖ్యానము:-**

ఉన్మీలదితి॥ దీప్తాన్ రశ్మీన్ -ప్రకాశమానాన్ కిరణాన్ । దధానం సత్ యదక్షం। మురారేః శ్రీరంగనాయకస్య। బాహునా - దక్షిణ భుజాదండేన । ఉన్మీలత్పద్మరాగం-ఉన్మీలన్తః దేదీప్యమానాః।పద్మరాగాః-శోణమణయః। యస్మిన్ తత్తత్ । శిలాంచల ప్రతీయమాన రాగాః -పాదరాగాః।పార్శ్వప్రదేశ ప్రద్యోత మానరాగాః అర్ధరాగాః ।పార్శ్వద్వయ ప్రకాశమానరాగాః పూర్ణరాగాః । పార్శ్వాపరభాగయోః దీపాంకురవత్ప్రకాశమానరాగాః ప్రరూఢరాగాః । ఏవం ప్రకారేణ చతుర్విధాః పద్మరాగమణయః । ప్రరూఢరాగ పద్మరాగ కీలితం కటకమివ ధృతం యదక్షం। దీప్తాన్ రశ్మీన్ దధానంసత్। ఉత్తారకం- ఉన్మీలత్కనీనికం। ఉత్తారయంతీ త్యుత్తారకం రక్షకం చ, విష్టపస్య- భువనస్య। నయనమివ-నేత్రమివ। నిరపాయోపాయమివ। యదక్షం దైత్యహత్యాం -రాక్షస

హింసాం । అభిదధత్ - బ్రువాణః । చక్రేశార్కస్య - చక్రప్రచండకిరణస్య । పరిధిర్వా - పరివేషఇవ "వాపికల్పోపమానయో" రిత్యమరః । తదక్షం-పక్షే పతిత్వా। యుష్మత్పక్షపాతీ భవత్-వః-యుష్మాకం, ద్రఢిష్ఠాం-ధృఢతరాం। శాశ్వతీమితియావత్। ప్రతిష్ఠాం-దృష్టాదృష్టైశ్వర్య సమృద్ధతయావస్థానం, ద్రాక్ - శీఘ్రం। పరిఘటయతు - సంయోజయతు। సంపాదయతు।

యద్రంగాధిప మాంసలాయిత భుజాభోగేన రాగాధికైః దీప్తిసత్కిరణైః ప్రస్ఫుర దరుణమణిగణఖచితకంకణమివధృతం, యద్బంధూకనిభ ప్రభా పరిచితం సద్వృత్త మత్యున్నతం లోకస్యేవ విలోచన ముత్తారకం దితిసుత నికరహనన జ్ఞాపక పరివేషమండల భానోశ్చక్రాయుధస్య తదక్షం కరుణావశా త్త్వయి ప్రతిష్ఠాం క్షిప్రం వితరత్విత్యర్థః ॥

**క్రీడ త్ప్రాక్క్రోడ దంష్ట్రాహతి దళిత హిరణ్యాక్ష వక్షః కవాట**
**ప్రాదుర్భూత ప్రభూత క్షతజ సముదితారుణ్యముద్రం సముద్రమ్।**
**ఉన్మీల త్కింశుకాభై రుపహస దమితై రంశుభి స్సంశయఘ్నం**
**అక్షం చక్రస్య దత్తా మఘశతశమనం దాశుషీం శేముషీం వః॥ 67**

*టీకా:-*

క్రీడత్....ముద్రం॥

| | | |
|---|---|---|
| క్రీడత్ | = | విహరించుచున్న, |
| ప్రాక్క్రోడ | = | అదివరాహస్వామియొక్క, |
| దంష్ట్రా | = | కోరలయొక్క, |
| ఆహతి | = | దెబ్బలచేత, |
| దళిత | = | చీల్చబడిన, |
| హిరణ్యాక్షవక్షఃకవాట | = | హిరణ్యాక్షుని తలుపుచెక్కవలె విశాలమైన వక్షస్థలమునుండి, |
| ప్రాదుర్భూత | = | పుట్టిన, |
| ప్రభూత క్షతజ | = | అధికమగు నెత్తుటిచే, |
| సముదితారుణ్యముద్రం | = | కలుగజేయబడిన యెఱుపు గుర్తుగాగల, |
| సముద్రం | = | సముద్రుని, (వేదములను దొంగిలించి |

హిరణ్యాక్షుడు సముద్రమున దాగినపుడు లీలాగృహీత వరాహరూపియగు శ్రీమహా విష్ణువు వాని వక్షఃస్థలమును చీల్చగా దాని నుండి రక్తము స్రవించి సముద్రమును ఎఱ్ఱగా చేసెనని భావము.)

**ఉన్మీలత్కింశుకాభైః** = వికసించుచున్న మోదుగపువ్వులవంటి,
**అంశుభిః** = కిరణములచేత,
**ఉపహసత్** = పరిహసించుచున్న,
**చక్రస్యాక్షం** = సుదర్శనచక్రాక్షము,
**వః** = మీకు,
**అఘశతశమనం**
**దాశుషీం** = పాప సంఘముల యొక్క శాన్తిని ప్రసాదించు నట్టి, (అనగా పాపసమూహము లను పోగొట్టునట్టి)
**సంశయఘ్నీం** = సంశయములబోగొట్టునట్టియు,
**శేముషీం** = బుద్ధిని
**దత్తాం** = ఇచ్చుగాక.

**తాత్పర్యము :-**

ఆదివరాహమూర్తి కోరలచే చీల్చబడిన హిరణాక్షుని వక్షస్థలము నుండి బయలు వెడలిన రక్తధారలచే సముద్రము యెఱ్ఱనైనది. ఇట్టి వికసించిన మోదుగపువ్వులవలె ఎఱ్ఱని కిరణములుగల సుదర్శనచక్రాక్షము మీ పాపసమూహములను బోగొట్టి సందేహముల నివారింపజేయు బుద్ధిని ప్రసాదించుగాక.

**వ్యాఖ్యానము :-**

క్రీడదితి॥ ప్రాగాద్యశ్చాసౌ క్రోడో-వరాహశ్చ , క్రీడంశ్చాసౌ ప్రాక్రోడశ్చ క్రీడత్ప్రాక్రోడ ఇతివిగ్రహః। తస్యదంష్ట్రా। తస్యాఃఆహతయః। ఘట్టనాభిః। దళితం-విదారితం, హిరణ్యాక్షస్య -హిరణ్యాక్షాభిధస్య అసురస్య, వక్షో-భుజాంతరాళమేవ కవాటం, తచ్చ తద్ధిరణ్యాక్ష వక్షఃకవాటం, తస్మాత్ప్రా దుర్భూతం-నిరర్గళవినిర్గళితం।ప్రభూతం-సాంద్రం।క్షతజం-శోణితం।తేన

సముదితం -సంజనితమారుణ్యం। తదేవ ముద్రా-చిహ్నం యస్య సః తం సముద్రం, ఉన్మీల త్కింశుకాభైః - వికసత్పలాశకుసుమసంకాశైః । అమితై రంశుభిః -కిరణైః । ఉపహస - త్పరిహస చ్చక్రస్యాక్షంకర్తృ।అఘశత శమనం,అఘానాం-పాపానాం శతానితేషాం। శమనం -నిబర్హణం। ప్రహాణమిత్యర్థః । దాశుషీం-ప్రదాత్రీం। సంశయఘ్నీం- సంశయోఽ నవధారణ జ్ఞానం। తం హరతీతి సంశయఘ్నీ ।తాం శేముషీం-మనీషాం । దత్తాం- ప్రదిశతు॥

క్రీడావరాహదంష్ట్రాగ్ర విభిన్నా సురవక్షసః విగళద్రుధిరసంసర్గ జాత శోణిత శోభితం సముద్రం, వికసత్కింశుకాభైః కిరణసంచయైః, పరిహసచ్చాక్ర మక్షం సంశయభేదినీం శేముషీం పాప సంఘాత శమనం దాశుషీం ముహుః దత్తాం యుష్మాక మిత్యర్థః॥

**మత్తానా మింద్రియాణాం కృతవిషయ మహాకానన క్రీడనానాం**
**సృష్టం చక్రేశ్వరేణ గ్రహణధిషణయా వారివద్వారణానామ్।**
**గంభీరం యంత్రగర్తం కమపి కృతధియో మన్యతే యత్ప్రదేయాత్**
**అస్థూలాం సంవిదం వ స్త్రిజగదభిమత స్థూలలక్షం తదక్షమ్॥ 68**

**టీకా: -**

| | |
|---|---|
| కృతధియః | = నిశితమగుబుద్ధిగలవారలు, |
| యదక్షం | = ఏ సుదర్శనచక్రాక్షమును, |
| కృత.......... కాననాం, | |
| కృత | = చేయబడిన, |
| విషయమహాకానన | = శబ్దాదివిషయములనెడి మహారణ్యముల యందు, |
| క్రీడనానాం | = క్రీడించుచున్నట్టియు, |
| మత్తానాం | = మదించియున్న, |
| వారణానాం | = ఏనుగులయొక్క, |
| గ్రహణధిషణయా | = పట్టుకొనవలెననెడికోరికచే, |
| చక్రేశ్వరేణ | = మహారాజు చేత, |

| | |
|---|---|
| సృష్టం | = ఏర్పాటుచేయబడిన, |
| వారివత్ | = గజబంధనసాధనమువలె, |
| కృత....క్రీడానానాం | = మహారణ్యములనుబోలు శబ్దాదివిషయము లందు చేయబడిన విహారము కల్గినట్టియు, |
| మత్తానాం | = సద్విషయ విముఖములైయున్న, |
| ఇంద్రియాణాం | = శ్రోత్రాదీంద్రియ ములయొక్క, |
| గ్రహణధిషణయా | = నియమింపనిచ్ఛచేత, |
| చక్రేశ్వరేణ | = చక్రరాజమగు సుదర్శనముచే, |
| సృష్టం | = ఏర్పాటు చేయబడిన, |
| గంభీరం | = లోతగు, |
| కిమపి | = ఒకానొక, |
| యంత్ర గర్తం | = యంత్రరూపమగు గర్తముగా (గొయ్యిగా), |
| మన్యతే | = తలంచుచున్నారో, |
| యత్ | = ఏసుదర్శన చక్రాక్షము, |
| త్రిజగత్ అభిమత స్థూలలక్షం | = మూడులోకములయందలి చేతనుల అభిమతార్థములను తనివితీర నొసంగునో, |
| తత్ అక్షం | = ఆ సుదర్శన చక్రాక్షము, |
| వః | = మీకు, |
| అస్థూలాంసంవిదం | = సూక్ష్మమగు బుద్ధివిశేషమును,(అనగా భగవంతుని ఉభయవిభూతులను సాక్షాత్క రించు కొనదగిన యదార్థ జ్ఞానమును |
| ప్రదేయాత్ | = (ఇచ్చునుగాక) ప్రసాదించును గాక! |

**తాత్పర్యము :-**

మహారాజులు ఏనుగులను పట్టుటకు విశాలమగు గోతిని జొన్న మొదలగు చేలయందు తీయించి పైన ఆకులతో కప్పియుంతురు. ఇట్టి గోతులను ఓదమందురు. ఏనుగులు ఆజొన్న మొదలగువానిని తినదలచి అచటకే తెంచి గోతిలోపడును. పిమ్మట

క్రమముగా దానిని వశపరచుకొందురు.

అట్లే శబ్దాదివిషయములకు వశ్యులై, సద్విషయ విముఖములైయున్న ఇంద్రియములను నియమింపదలచి చక్రరాజమగుసుదర్శనము లోతైన ఒకయంత్రరూపమగు గోతిని ఏర్పరచెను. ఇట్లని ఏ సుదర్శనచక్రాక్షమును బుద్ధిమంతులు యంత్రరూప గర్తముగా తలంతురో, ఏ చక్రాక్షము చేతనులందరి కోరికలను పరిపూర్ణముగా ప్రసాదించునో, అట్టి సుదర్శనచక్రముఉభయవిభూతులను సాక్షాత్కరింపచేయు యదార్థ జ్ఞానమును మీకు ప్రసాదించుగాక!.

**వ్యాఖ్యానము: -**

మత్తానామితి॥ కృతధియః=నిశిత బుద్ధయః । యదక్షం కర్మ । కృత విషయ మహాకానన క్రీడనానాం - బహుత్తరేష్వరణ్యేషు, క్రీడనాని-వినోదాః మహాకానన క్రీడాని కృతాని యైస్తేషాం ।మత్తానాం-మదధారాదూషితానాం। వారణానాం- భద్రగజానాం। గ్రహణ ధిషణయా- జిఘృక్షయా । చక్రేశ్వరేణ -మహారాజేన। సృష్టం వారివత్ "వారీతు గజ బంధన" మిత్యర్థః, కృతవిషయ మహాకానన క్రీడనానాం-శబ్దాది విషయేషుక్రీడనాని, అనంగ విషయ క్రీడనాని కృతాని విషయ క్రీడనాని యేషాంతాని ।మత్తానాం-సద్విషయవ్యావృత్తానాం ఇంద్రియాణాం గ్రహణ ధిషణయా-నియమనబుద్ధ్యా।చక్రేణ - సుదర్శన రాజేన। సృష్టం - విరచితం। గంభీరం నిమ్నం । కిమపి యంత్రగర్తం-యంత్ర కూపమితి మన్యతే । విచారయంతి। త్రిజగదభిమత స్థూలలక్షం-త్రీణిచ తాని జగంతిచ తేషామభిమతాని । అభిమతార్థాన్ విషయీకృత్య స్థూల లక్షం-వదాన్యం। "స్యుర్వదాన్యస్థూల లక్ష దానశౌండా బహుప్రద" ఇత్యమరః । తదక్షం । నః అస్థూలాం-సూక్ష్మాం । సంవిదం -బ్రహ్మస్వరూపవిషయాం ప్రమితిం । ప్రదేయాత్-దిశ్యాత్ నీరంధ్ర విపిన విహరమాణ మత్తమాతంగ గ్రహణాయ మహారాజ విరచిత వారివత్ విషయ విశృంఖల విహరణ పరాయణ కరణనికర నియమన నిరత రథపద నృపతి విరచిత యంత్రగర్తమితి శిక్షితబుద్ధిభిః నిశ్చీయమానం, త్రిభువనాభిమతార్థ ప్రదాన దీక్షిత మక్షం భవతాం ఉభయవిభూతి సాక్షాత్కరణ సమర్థాం ప్రమాంప్రదద్యా దిత్యర్థః॥

**పద్మోల్లాసప్రదం యజ్జనయతి జగతీ మేధమాన ప్రబోధాం**
**యస్య చ్ఛాయాసమానా లసతి పరిసరే రోహిణీ తారకాగ్ర్యా।**

నానాహేత్యున్నతత్వం ప్రకటయతి చ యత్ప్రాప్తకృష్ణ ప్రయాణం
త్రేధాభిన్నస్య ధామ్న స్సముదయ ఇవ తత్పాతు వశ్చాక్రమక్షమ్॥ 69

టీకా: -

**పద్మేతి॥ ఈశ్లోకమున చక్రాక్షమునకు నాల్గవపాదమందు "త్రేధా భిన్నస్య ధామ్న స్సముదయ ఇవ" అని ప్రసిద్ధమగు సూర్యచంద్రాగ్నిరూపమగు తేజస్త్రయ సాదృశ్యము జెప్పటచే క్రమముగా మూడుపాదములయందు సూర్యచంద్రాగ్నిపరముగా శ్లేషచే అర్థము చెప్పవలసియున్నది.**

| | |
|---|---|
| యత్ | = ఏ సుదర్శన చక్రాక్షము, (సూర్యుడనెడి తేజస్సు), |
| పద్మోల్లాసప్రదం- | |
| పద్మా | = శ్రీరంగ నాయికకు, |
| ఉల్లాసప్రదం | = ఆనందజనిత పారవశ్యము నొసంగునదై, (కమలములకు వికాసము నొసంగునదై) |
| జగతీం | = లోకమును, |
| ఏధమాన ప్రబోధాం | = వృద్ధిపొందుచున్న ప్రబోధముగలదానినిగా, |
| జనయతి | = కలుగజేయుచున్నదో, (సూర్యుడు ప్రకాశించుట వలన లోకమందలి సమస్త చేతనములు ప్రబోధమును పొందుచున్నవి. జ్ఞాన తేజములకు ఉత్పత్తి స్థానమగుటచే సుదర్శనచక్రాక్షము ఉదయింపగా సకల చేతనులు జ్ఞానమునుపొందు చున్నారు.) |
| యస్య | = ఏసుదర్శన చక్రాక్షము యొక్క, (చంద్రుని యొక్క), |
| పరిసరే | = సమీపమందు, |
| రోహిణీతారకాగ్ర్యా | = ఆరుణ్యముచే రోహిణీనక్షత్రముకంటె ఉత్తమమైన,లేక, |
| రోహిణీ | = అరుణమైనట్టియు, |

తారకా గ్ర్యా = ప్రణవముచే శ్రేష్ఠమైన, (అక్షమధ్యమందు ప్రణవము గలదు. ప్రణవమధ్యమున పరమపురుషుడుగలడు. కావున ప్రణవ సంబంధము కలిగి యుండుటచే శ్రేష్ఠమైన) లేక,

(తారకాగ్ర్యా = ప్రణవానంతర నమశ్శబ్దవాచ్యమగు, అనిష్టమగు అహంకార మమకారాదులను పోగొట్టి ఇష్టములగు పారతంత్ర్యాదులను లభింపజేయునది కనుకనే,)

అసమానా = సాటిలేని,

ఛాయా = కాంతి,

లసతి = ప్రకాశించుచున్నదో; చంద్రపక్షమందు,

తారకాగ్ర్యా = నక్షత్రశ్రేష్ఠమగు

ఛాయాసమానా = సూర్యునిభార్యతో సమానురాలగు,

రోహిణీ = రోహిణీ నక్షత్రము, లేక, రోహిణీ

తారకాగ్ర్యా = రోహిణీనక్షత్రమునకు ఆ ప్రదేశ మందుం డెడి,

అసమానా ఛాయా = సాటిలేని వెన్నెల,

పరిసరే = సమీపమందు,

లసతి = ప్రకాశించుచున్నదో,

యత్ = ఏ సుదర్శన చక్రాక్షము; (అగ్నినామక తేజము,)

ప్రాప్తకృష్ణ ప్రయాణం సత్ = పొందబడిన శ్రీరంగనాథుని ప్రయాణము గలదై,

నానా హేత్యున్న తత్వం = శార్ఙ్గాది భగవదాయుధముల కంటె గొప్పదనమును,

| | | |
|---|---|---|
| ప్రకటయతి | = | ప్రకటించుచున్నదో; అగ్ని పక్షమందు, పొందబడిన నల్లని ప్రయాణముగలదై అనగా అగ్ని యే ప్రదేశమందుండునో యచట యచట కాల్చుటచే నల్లగానగును. అందుచేతనే కృష్ణవర్త్మయని యగ్నికి పేరు. |
| నానాహేత్యున్నతత్వం | = | నానావిధములగుజ్వాలలచే ఔన్నత్యమును ప్రకటించుచున్నదో; |
| ఇట్లు, త్రేధాభిన్నస్య | = | ముప్విధముల భేదమును చెందియున్న, |
| ధామ్నః | = | తేజస్సుయొక్క, సముదాయ ఇవస్థితం= సముదాయము వలెనున్న, |
| తత్ చాక్రమక్షం | = | ఆ సుదర్శన చక్రాక్షము, |
| వః | = | మిమ్ములను, |
| పాతు | = | రక్షించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శన చక్రాక్షము శ్రీరంగనాయికకు ఆనందమును కలిగించును. సకల చేతనులకు జ్ఞానమును ఒసంగును. అనిష్టములైన అహంకార మమకారాదులను పోగొట్టి ఇష్టములైన పారతంత్ర్యాదుల ప్రసాదించును. సాటిలేని కాంతిగలది. భగవంతుని విడచిపెట్టని శార్ఙ్గాది ఆయుధములకంటె మిన్నయైనది. సూర్యచంద్రాగ్నుల సముదాయమువలె ప్రకాశించునది. అట్టి సుదర్శనచక్రాక్షము మిమ్ములను సంరక్షించుగాక.

**వ్యాఖ్యానము:-**

పద్మేతి॥ యదక్ష - మహస్కరాఖ్యం మహశ్చ । పద్మోల్లాసప్రదం, పద్మాయాః -శ్రీరంగ నాయికాయాః, ఉల్లాసః-ఆనందజనిత పారవశ్య, పద్మాని - కమలాని,తేషాముల్లాసో - వికాసః।తం ప్రదదాతి పద్మోల్లాసప్రదంసత్। జగతీం-లోకం। ఏధమానః-ప్రవర్ధమానః। ప్రబోధః-ప్రజ్ఞా యస్యా స్సా తాం। జనయతి -ప్రాదుర్భావయతి। సూర్యస్య ప్రకాశమానత్వాచ్చ సుదర్శనస్య జ్ఞానతేజసో రుత్పత్తిస్థానత్వాత్। ఉదయతి రథచక్రేణ సర్వే ప్రవర్ధమాన ప్రబోధానీ భవంతి। రోహిణీ తారకాగ్ర్యా -ఆరుణ్యేన రోహిణీ నక్షత్రాత్ శ్రేష్ఠా। అథవా

రోహిణీ -అరుణా "ని" "రోహిణీ వసుదేవస్య పత్న్యాం నక్షత్రశోణయో:" రితివిశ్వః ।తారకేణ-ప్రణవేన ।అగ్ర్యా - శ్రేష్ఠా అక్షమధ్యే ప్రణవః। ప్రణవమధ్యే పరఃపుమాన్। తస్మాత్ ప్రణవ సంబంధిత్వేన శ్రేష్ఠా। యద్వా తారకాగ్ర్యా- ప్రణవానంతర నమశ్శబ్దవాచ్యా। అహంకారమమకా రాద్యనిష్టజాతం నిరస్య ఇష్టం పారతంత్ర్యాదికం ప్రాపయతీత్యర్థః । అసమానా-అసమా ఛాయా- కాంతిః। పరిసరే-సమీపే। లసతి।చంద్రపక్షేతు తారకాగ్ర్యా -నక్షత్రశ్రేష్ఠా రోహిణీ చంద్రభార్యా। ఛాయాసమానా- సూర్యభార్యసదృశా।యద్వాతారకాగ్ర్యా- రోహిణీ నక్షత్రాగ్ర ప్రదేశవర్తినీ । అసమానఛాయా- నిరుపమా చంద్రికా పరిసరే। సమీపే లసతి।ని॥ ఛాయా సూర్యప్రియా కాంతిః। ప్రతిబింబ మవాతప మిత్యమరః। యదక్షం-కృశానుసంజ్ఞికం ధామచ। కృష్ణస్య ప్రయాణం- గమనం ప్రాప్తం కృష్ణప్రయాణం। యేన తత్తాదృశంసత్। నానాహేత్యున్నతత్వం- శార్ఙ్గా ద్యాయుధేభ్యః ఔన్నత్యం ।కృశానుపక్షే ప్రాప్తనీల ప్రయాణంసత్ । కృశానుర్యస్మిన్ దేశే వర్తతే సప్రదేశఃప్రదాహేన నీలోభవతి। తస్మాదేవ కృష్ణవర్త్మేత్యుచ్యతే ।నానావిధాభి ర్హేతిభిః- జ్వాలాభి రున్నతత్వంప్రకటయతి। రవేరర్చిశ్చ శస్త్రంచ, "వహ్నిర్జ్వాలాచ హేతయ"ఇత్యమరః । ఏవం త్రేధాభిన్నస్య త్రిప్రకారేణ విభిన్నస్య ధామ్న స్తేజసః । సముదాయః సముదాయ ఇవస్థితం । తచ్చాక్రమక్షం వః -యుష్మాన్। రక్షతు-పాతు॥

**శోచిర్భిః పద్మరాగ ద్రవసమ సుషమై శ్శోభమానావకాశం**
**ప్రత్యగ్రాశోకరాగ ప్రతిభట వపుషా భూషితం పూరుషేణ।**
**అంత స్స్వచ్ఛంద మగ్నోత్థిత భృగుతనయం క్షత్రియాణాం హతానాం**
**ఆరబ్ధం శోణితౌ ఘైస్సర ఇవ భవతో దివ్యహేత్యక్షమవ్యాత్॥ 70**

*టీకా :-*

| | | |
|---|---|---|
| పద్మరాగద్రవసమ సుషమైః | = | పద్మరాగమణుల యొరిపిడిచేగల్గు రసముతో సమానమైన నిరతిశయశోభగల్గినట్టి, |
| శోచిర్భిః | = | కాంతులచే, |
| శోభమానావకాశం | = | ప్రకాశించు చున్న మధ్యప్రదే శము గల్గినట్టియు, |

ప్రత్యగ్రాశోక రాగ
ప్రతిభట వపుషా = క్రొత్తగ వికసించిన అశోక పుష్పముల యారుణ్యమునకు ప్రతిస్పర్ధియగు శరీరము కల్గిన (అనగా వికసించిన అశోక పుష్పముల వంటి శరీరకాంతి గలవాడని యర్థము.)

పూరుషేణ = సుదర్శన పురుషునిచే,

భూషితం = అలంకరింప బడినట్టియు, (అధిష్ఠింపబడినట్టి యని యర్థము)

హతానాం = సంహరింప బడిన,

క్షత్రియాణాం = రాజులయొక్క,

శోణితౌఘైః = రక్తప్రవాహముల చేత,

ఆరబ్ధం = నిర్మింపబడినట్టియు,

అంతః స్వచ్ఛంద మగ్నోత్థిత
భృగుతనయం = మధ్య యందు స్వేచ్ఛగా మునిగిలేచి నిలిచి యున్న పరశురాముడుగల్గినట్టి,

సరఇవ స్థితం = సరోవరమువలెనున్న,

తత్ = అట్టి,

దివ్యహేత్యక్షం = సుదర్శన చక్రాక్షము,

భవతః = మిమ్ములను,

అవ్యాత్ = రక్షించుగాక.

**తాత్పర్యము :-**

సుదర్శనచక్రాక్షముయొక్క మధ్యప్రదేశము పద్మరాగమణుల ద్రవమువలె యెఱ్ఱని కాంతులను కలిగియుండెను. ఆచక్రాక్ష మధ్యమునందున్న సుదర్శన పురుషుడు రక్తాశోక పుష్పమువలె ఎఱ్ఱనిదేహకాంతిగలవాడై యుండెను. ఆ సన్నివేశమును ఇటుల వర్ణించుచున్నారు.

తనతండ్రియగు జమదగ్నిమహర్షిని హింసించిన కార్తవీర్యార్జునునివంటి మదోన్మత్తులగు క్షత్రియులనందరను సంహరించి వారిరక్తధారలచే నిర్మించిన సరోవరమున మునిగి లేచిన పరశురామునివలె, చక్రాక్షమధ్యమున సుదర్శనపురుషుడు ప్రకాశించు

చుండెను. అట్టి సుదర్శన చక్రాక్షము మిమ్ములను రక్షించుగాక!॥

ఇట సుదర్శనపురుషుని పరశురామునితో పోల్చుటచే భగవద్ద్వేషులగు శత్రువులను సంహరించుటయందు కొంచెమైనను కనికరములేక సమూలముగ నశింపజేయుననియు, భాగవతాపచారమును ఏమాత్రము సైరింపడనియు తెలియుచున్నది.

**వ్యాఖ్యానము :-**

శోచిర్భిరితి॥ పద్మరాగ ద్రవనమనుషమైః-పద్మరాగ ఘర్షణ సంజాతరసేన। సదృశా నిరతిశయశోభా యేషాం తాని। తైః శోచిర్భిః-ప్రభాభిః శోభమానావకాశం, శోభమానో- విరాజ మానః। అవకాశః-అంతరం। మధ్యప్రదేశో యస్యతత్। ప్రత్యగ్రాశోకరాగ ప్రతిభట వపుషా -ప్రత్యగ్రాణి-సద్యోవికసితాని। అశోకకుసుమాని తేషాం రాగః। తస్య ప్రతిభటం -ప్రతిపక్షం వపు ర్యస్యసః।తేన వికస దశోకకుసుమసంకాశ విగ్రహేణేత్యర్థః। పూరుషేణ-సుదర్శన పూరుషేణ ।భూషితం-అలంకృతం। అధిష్ఠితమిత్యర్థః తదానీ మేవ మివ స్థితం। కిమిదం హతానాం క్షత్రియాణాం రాజ్ఞాం। శోణితౌఘైః-రక్తప్రవాహైః। ఆరబ్ధం- విరచితం ।అంతః. భృగుతనయం అంతః -మధ్యే ।స్వచ్ఛందమగ్నః -మజ్జనానంతరముత్థితశ్చ। భృగుతనయో యస్మిన్ తత్ సరఇవ। తద్దివ్యహేత్యక్షం। భవతః=యుష్మాన్। అవ్యాత్=రక్షతు॥

శోణమణిద్రవసపక్ష ప్రభావ్యాప్తాంతరాళం పరివాసిత వికసదశోకకుసుమ రాగారుణతర విగ్రహేణ పురుషేణాధిష్ఠితం సత్, తదానీం ఖండితరాజ కరోదరముఖ నిరంతర నిర్యాత రుధిర ప్రవాహవిరచితంవిలాసమగ్నోత్థిత పరశురామం సరోవరమివస్థిత మక్షం యుష్మాన్ రక్షత్విత్యర్థః

**ప్రాణాదీ న్సన్నియమ్య ప్రణహిత మనసాం యోగినా మంతరంగే**
**తుంగం సంకోచ్యరూపం విరచిత దహరాకాశ కృచ్ఛ్రాసికేన।**
**ప్రాప్తం యత్పూరుషేణ స్వమహిమ సదృశం ధామ కామప్రదం వో**
**భూయా త్త ద్భూర్భువస్స్వః త్రయవరివసితం పుష్కరాక్షాయుధాక్షమ్॥ 71**

**టీకా :-**

| | | |
|---|---|---|
| **ప్రాణాదీన్** | = | ప్రాణము మొదలగువాయువులను, |
| **సన్నియమ్య** | = | యోగశాస్త్రమున చెప్ప బడినమార్గమున |

అడ్డగించి,

ప్రణిహితమనసాం = తనయందు (సుదర్శన పురుషుని యందు) ఉంచబడిన మనస్సుగల,

యోగినాం = యోగులయొక్క,

అంతరంగే = హృదయ మందు,

తుంగం = ఉన్నత మగు,

రూపం = రూపమును, (అనగా గర్భకుహరమున ఒకమూల బ్రహ్మాండములు గల దివ్యమంగళవిగ్రహమును)

సంకోచ్య = సంకోచపరచి,

విరచిత.....కృచ్ఛ్రావసికేన,

విరచిత = రచింపబడిన,

దహరాకాశ = దహరాకాశమందలి,

కృచ్ఛ్రావసికేన = నిర్బంధనివాసముగల,

పూరుషేణ = సుదర్శనపూరుషునిచే,

స్వమహిమసదృశం = తనవైభవమునకుతగినట్టి

ధామ = స్థానముగా,

యత్ = ఏసుదర్శనచక్రాక్షము,

ప్రాప్తం = పొందబడినదో, (పరమాణువునందు మేరు పర్వతము ఉండుటవలె దహరాకాశమున ఉండుటచేకల్గిన శ్రమపోవునట్లు సావకాశముగ నివసించుటకు సుదర్శన పురుషునకు యోగ్యమై నట్టియు,)

భూః భువః స్వః త్రయ

వరివసితం = భూలోక భువర్లోక స్వర్గలోకములు మూడింటిచే సేవింప బడినట్టి,

పుష్కరా క్షాయుధాక్షం= సుదర్శన చక్రాక్షము,
వః = మీకు,
కామప్రదం = కోర్కెల నొసంగునదిగా,
భూయాత్ = అగుగాక.

**తాత్పర్యము :-**

యోగులు ప్రాణాదివాయువుల నడ్డగించి సుదర్శనపురుషుని తమ హృదయ దహరా కాశమున నిలుపుకొనుచున్నారు. ఆకారణమున సుదర్శనపురుషుడు తనకు కలిగిన శ్రమను పోగొట్టు కొనుటకై చక్రాక్ష మధ్యమున నిలచెను. ఆచక్రాక్షము సుదర్శనపురుషుని వైభవమునకు తగినట్లు విశాలముగనుండి, భూలోక భువర్లోక సువర్లోకములచే సేవింపబడుచుండెను. అట్టి సుదర్శన చక్రాక్షము మీకోర్కెలను నెరవేర్చుగాక!.

**వ్యాఖ్యానము :-**

ప్రాణాదీణినితి॥ ప్రాణాదీన్-ప్రాణవాయు ప్రముఖాన్ వాయూన్। సన్నియమ్య- యోగశాస్త్రోక్త మార్గేణ నిరుధ్య। ప్రణిహితమనసాం-స్వాత్మని ప్రణిహితం చిత్తం యేషాం యోగినాం।అంతరంగే-హృదయే। తుంగం రూపం-గర్భకుహరైక దేశస్థిత నిఖిలబ్రహ్మాండజాతం దివ్యమంగళవిగ్రహం ।సంకోచ్య-అణూకృత్య । విరచిత దహరాకాశ కృచ్ఛ్రాసికేన, విరచితా - కృతా । దహరాకాశావస్థానే కృచ్ఛ్రేణ - నిర్బంధనేన । అసికా అవస్థానం । యేన సః । తేన పూరుషేణ ।స్వమహిమ సదృశం - స్వకీయ వైభవోపపన్నం। ధామ-స్థానం। యదక్షం ప్రాప్తం । పరమాణౌ మేరుగిరి స్థితిరివ దహరాకాశా వస్థానేన సంజనిత పరిశ్రమపరిహరణాయ విస్రంభావస్థానయోగ్యం చక్రాక్షమధ్యస్థాయీత్యర్థః।భూర్భువస్స్వః త్రయవరివసితం, భూలోకశ్చ, భువర్లోకశ్చ, సువర్లోకశ్చ, తేషాం త్రయం తేన వరివసితం। పుష్కరాక్షాయుధం -చక్రం । తస్యాక్షం। వః యుష్మాకం। కామప్రదం। భూయాత్॥

నిరుధ్య వశీకృత స్వాంతానాం హృదయేషు స్వకీయ విగ్రహ వైభవ సంకోచపూర్వకం సూక్ష్మతర దహరాకాశ మధ్యవర్తినా పూరుషేణ సూక్ష్మ స్థలావస్థితి జనిత క్లేశాపనోదాయా ధిష్ఠితం,నిఖిలభువన పూజితం పద్మాక్షాయుధాక్షం యుష్మదభిలషితప్రదం భూయాదిత్యర్థః.

విద్ధాన్వీ ద్రేణ ధామ్నా చరణ నఖభువా బద్ధవాసస్య మధ్యే
చక్రాధ్యక్షస్య బిభ్ర త్పరిహసిత జపాపుష్పకోశాన్ ప్రకాశాన్।
శుభ్రై రభ్రై రదభ్రై శ్శరది తత ఇతో వ్యోమ విభ్రాజమానం
ప్రాతస్త్వాదిత్యరోచి స్తతమివ భవతః పాతు రాథాంగమక్షమ్॥ 72

టీకా :-

మధ్యే = అక్షమధ్యప్రదేశమందు,
బద్ధవాసస్య = నివాసముచేయుచున్న,
చక్రాధ్యక్షస్య = సుదర్శనపురుషునియొక్క,
చరణనఖభువా = పాదనఖములనుండిపుట్టినట్టియు,
వీధ్రేణ = నిర్మలమైనట్టి,
ధామ్నా = తేజస్సుతో,
విద్ధాత్ = చేరియున్నట్టియు,
పరిహసిత
జపాపుష్పకోశాన్ = పరిహసింపబడిన దాసాని పూవుయొక్క మధ్యప్రదేశముగల్గినట్టి, (అనగా దాసాని పువ్వు యొక్క గర్భమందలి ఎఱుపునుకూడ మించినది) కోశశబ్దమువలన పుష్పగర్భమున సూర్యకిరణముల యొక్క తీవ్రత సోకకుండుటచే, వాడని దట్టమగు ఆరుణ్యము గల్గియుండుననియు, అట్టి జపాపుష్పారుణ్యమునుమించిన ఆరుణ్యము సుదర్శనచక్రాక్షప్రకాశములకు గలదనిభావము.)
ప్రకాశాన్ = కాంతులను,
బిభ్రత్ = ధరించుచున్నట్టియు,
శరది = శరత్కాలమందలి,
శుభ్రైః = తెల్ల నైన,
అదభ్రైః = బహుళములగు,
అభ్రైః = మేఘములచే,

| | | |
|---|---|---|
| ఇతస్తతః | = | నాలుగు వైపుల, |
| విద్ధం | = | కూడియున్నట్టియు; |
| ప్రాతః | = | ప్రాతఃకాలమందలి, |
| ఆదిత్యరోచిస్తతం | = | సూర్య కిరణములచే వ్యాపింపబడినట్టియు, |
| విభ్రాజమానం | = | ప్రకాశించుచున్నట్టి, |
| వ్యోమేవ స్థితం | = | ఆకాశమువలె నున్నట్టి, |
| రాథాంగమక్షం | = | సుదర్శనచక్రాక్షము, |
| భవతః | = | మిమ్ములను, |
| పాతు | = | రక్షించుగాక. |

**తాత్పర్యము :-**

చక్రాక్షముమధ్య సుదర్శనపురుషుడు నిసించును. సుదర్శనపురుషుని పాద నఖకాంతులతో ప్రకాశించుచు, మంకెనపూవును మించిన ఎఱ్ఱదనమును కలిగియున్న ఆచక్రాక్షము శరత్కాల మేఘములచే ఆవరింపబడి,బాలభానుని లేతకిరణములచే ప్రకాశించుఆకాశమువలె ప్రకాశించుచుండెను. అట్టి సుదర్శన చక్రాక్షము మిమ్ముల రక్షించుగాక!.

**వ్యాఖ్యానము :-**

విద్ధానితి॥ మధ్యే-అక్షమధ్యప్రదేశే ।బద్ధః కృతోవాసాఽవస్థానం యేనసః తస్య చక్రాధ్యక్షస్య- సుదర్శనపురుషస్య । చరణనఖభువా-చరణారవింద జాతేన । వీధ్రేణ-నిర్మలేన । "విధ్రంతు విమలార్థకం" ఇత్యమరః।ధామ్నా -తేజసా।విద్ధాన్-సమ్మితాన్।పరిహసిత జపాపుష్ప కోశాన్-అపహసిత జపాప్రసూనగర్భా తృణీకృత జపాకుసుమ గర్భరాగానిత్యర్థః। ప్రకాశాన్-రోచీంషి ।బిభ్రత్-దధత్। శుభ్రైః=ధవళైః। అదభ్రైః-బహుళైః। అభ్రైర్మేఘైః। ఇతస్తతో విద్ధం- సంపృక్తం।ప్రాత స్త్వాదిత్యరోచిస్తతః-ప్రాతఃకాలీన దివాకరకిరణవ్యాప్తం। విభ్రాజమానం-విరాజ మానం।వ్యోమేవా కాశ మివస్థితం।రాథాంగ సంబంధి అక్షం। భవతో యుష్మాన్ । పాతు రక్షతు॥

స్వకీయావస్థాన విభూషిత చక్రాక్ష మధ్యప్రదేశ పురుషస్య చరణనఖ చంద్రసాంద్ర చంద్రికా ముద్రితాన్, వికసిత జపాప్రసూన గర్భదళ

రాగసోదరాన్ కిరణాన్ దధానం, తదానీం శారదనీరదపటలపరివృతం, ఉద్వృత్త రణికిరణరంజితం, గగనమివస్థితం,ప్రకాశమానం రాథాంగావయవభూత మక్షం యుష్మాన్ రక్షత్విత్యర్థః॥

**శ్రీవాణీ వాఙ్మృడాన్యో విదధతి భజనం శక్తయో యస్యదిక్షు**
**ప్రాహవ్యూహం యదాద్యం ప్రథమ మపిగుణం భారతీ పాంచరాత్రీ।**
**ఘోరాం శాంతాంచ మూర్తిం ప్రథయతి పురుషః ప్రాక్తనః ప్రార్థనాభిః**
**భక్తానాం యస్యమధ్యే దిశతు తదనఘామక్ష మధ్యక్షతాం వః॥ 73**

*టీకా :-*

**పాంచరాత్రీభారతీ** = పాంచరాత్రాగమము,
**యదక్షం** = ఏ సుదర్శన చక్రాక్షమును,
**ఆద్యం వ్యూహం** = వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ రూపమగు వ్యూహమునుగాను,
**ప్రథమం గుణమపి** = జ్ఞానమనెడి గుణమునుగా
**ప్రాహ** = వక్కాణించెనో,
**శ్రీవాణీవాఙ్మృడాన్యః** = శ్రీ యనియు, వాణియనియు (వాక్కనియు,) మృడానియనియు పేర్లుగల,
**శక్తయః** = శక్తులు (వీరు వాసుదేవాదులయొక్క నాల్గు శక్తులు) **దిక్షు**=తూర్పు మొదలగు నాల్గు దిక్కుల యందు
**స్థితాఃసత్యః** = ఉన్నవారై,
**యస్య** = వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధరూప మగు సుదర్శన చక్రాక్షము యొక్క,
**భజనం** = సేవను,
**విదధతి** = చేయుచున్నారో? (సుదర్శన చక్రాక్షము ప్రథమ వ్యూహమగుటకు ప్రథమగుణంబగుటకు ప్రమాణమును సంస్కృత వ్యాఖ్యలో నీయబడినది)
**యస్య** = ఏ సుదర్శనచక్రాక్షముయొక్క

| | | |
|---|---|---|
| **మధ్యే** | = | మధ్యప్రదేశమందున్న, |
| **ప్రాక్తనః పురుషః** | = | పురాణ పురుషుడు, |
| **భక్తానాం** | = | భక్తులయొక్క |
| **ప్రార్థనాభిః** | = | కోర్కెలచే, |
| **ఘోరాం** | = | భయంకరమగునట్టియు, |
| **శాంతాం** | = | ప్రసన్నమైనట్టియు, |
| **మూర్తిం** | = | విగ్రహమును, |
| **ప్రథయతి** | = | ప్రకటించుచున్నాడు. (భక్తులు శత్రునిరసనమును ప్రార్థించినపుడు భయంకర రూపమును భక్తుల కోర్కెలదీర్చు నవుడు ప్రసన్న విగ్రహమును కలవాడనిభావము). |
| **తదక్షం** | = | అట్టి సుదర్శనచక్రాక్షము, |
| **వః** | = | మీకు, |
| **అనఘాం** | = | దోషరహితమైన, |
| **అధ్యక్షతాం** | = | ఆధిపత్యమును, |
| **దిశతు** | = | ప్రసాదించుగాక. |

**తాత్పర్యము :-**

పాంచరాత్రాగమము సుదర్శనచక్రాక్షమును వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ రూపముగను, జ్ఞానమనెడి గుణముగాను జెప్పుచున్నది. ఆవాసుదేవాదులశక్తులు సుదర్శన చక్రాక్షముయొక్క ప్రాచ్యాదిగా నలుదిక్కులయందు శ్రీ, వాణి, వాక్కు, మృడాని అను నామ ములతోనుండి సేవచేయుచుందురు. సుదర్శన చక్రాక్షమధ్యయందున్న పురాణ పురుషుడు శత్రువులను నశింపజేయవలసినపుడు భయంకర రూపమును భక్తుల కోర్కెలదీర్చునపుడు శాంత స్వరూపమును గైకొనుచుండును. అట్టి సుదర్శన చక్రాక్షము మీకు దోషరహితమగు యాధిపత్యము ననుగ్రహించుగాక.

**వ్యాఖ్యానము :-**

శ్రీవాణీతి॥ పాంచరాత్రీ=పంచరాత్ర సంబంధినీ। భారతీ కర్త్రీ। యదక్షం కర్మ ఆద్యం వ్యూహం - వాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధరూపం వ్యూహం। ప్రథమ మపిగుణం - జ్ఞానాఖ్యంగుణంచ। ప్రాహ। శ్రీవాణీవాఙ్మృడాన్యః - శ్రీశ్చ వాణీచ వాక్చ మృడానీచ శ్రీవాణీ వాఙ్మృడాన్యః। ఏతాః వాసుదేవాదీనాం

చతస్రః శక్తయః । దిక్షు - ప్రాచ్యాది దిశాసు । స్థితాస్సత్యః యస్య వాసుదేవ సంకర్షణ, ప్రద్యుమ్నానిరుద్ధ భూతస్యాక్షస్య । భజనం-సేవాం । విదధతి కుర్వంతి ।అక్షస్య ప్రథమవ్యూహత్వంచ ప్రథమగణత్వంచ కుత్రేత్యాశంక్యమానం ప్రతిలిఖ్యతే॥

వాసుదేవాది చక్రం చ వ్యూహం ప్రాథమికం విదుః;
ఉభయోరపి తాదాత్మ్యం బ్రహ్మ సంకల్పభావతః;
అజడం స్వాత్మ సంబోధి నిత్యం సర్వావగాహనం
జ్ఞానం నామగుణం ప్రాహుః ప్రథమం గుణచింతకాః॥
స్వరూపం బ్రహ్మణ స్తచ్చ గుణశ్చ పరికీర్తితః॥
జగత్ప్రకృతిభావాయ సా శక్తిః పరిగీయతే।
కర్తృత్వంనామ యత్తస్య స్వాతంత్ర్యం పరికీర్తితం।
ఐశ్వర్యంనామ తత్ప్రోక్తం గుణం తత్త్వార్థ చింతకైః॥
తస్యోపాదాన భావేఽపి వికార విరహేఽపి యః॥
వీర్యం నామగుణ స్సోయ మచ్యుతత్వాపరాహ్వాయం ।
సహకా ర్యనపేక్షం యత్త త్తేజ స్సముదాహృతం ।
ఏతే శక్త్యాదయః పంచ-గుణాః జ్ఞానస్య కీర్తితాః॥
జ్ఞానమేవ పరం ప్రాహుః బ్రహ్మణః పరమాత్మనః
తత్జ్ఞానం చక్ర మిత్యాహుః బ్రహ్మయాథాత్మ్య వేదినః । ఇతి॥

అహిర్బుధ్న్య సంహితాయాముక్తం। యస్యాక్షస్య మధ్యే స్థితః ప్రాక్తనః పూరుషః। భక్తానాం -సేవా ప్రవణానాం। ప్రార్థనాభి- రపేక్షాభిః ఘోరాం- భీమాం। శాంతాం- ప్రసన్నాం। మూర్తిం। ప్రథయతి- ప్రకటయతి। అస్యాయమర్థః-యదా భక్తాః శత్రు నిరసనం ప్రార్థయంతే తదా శత్రూనుద్దిశ్య ఆగ్రహవిగ్రహో భవతి । యదా ఇష్టప్రాప్తిం ప్రార్థయంతే ప్రసన్న విగ్రహో భవతి । తదక్షం వః । అనఘాం - నిర్దోషాం । అధ్యక్షతా-మాధిపత్యం। దిశతు దద్యాత్ ॥

పూర్వాది దిశాసు శ్రీవాణీవాఙ్మృడానీ సేవితం పంచరాత్ర సంబంధిన్యా వాచా ప్రథమ వ్యూహ వాసుదేవాది స్వరూపతయా వాచ్యతయా, ప్రసిద్ధయా జ్ఞాన గుణతయాచ ప్రతిపాదితం, ఆశ్రిత జనాపేక్షానుసారేణ ప్రతిపక్ష నిరసనే

ప్రస్తుతేసతి ప్రళయ కాలానలజ్వాలా కోలహల భయంకరరూప, మాశ్రిత జనోపలాలనే ప్రస్తుతేసతి తదానీం చంద్ర చందన మందార మకరందవ దనుకూలరూపం, సుదర్శనం పురుషం మధ్యదేశే దధానం, చక్రాక్షం నిరవద్యం ప్రమోద్య మాధిపత్యం దద్యాదిత్యర్థః॥

రక్షఃపక్షేణ రక్షత్క్షత మమరగణం లక్ష్యవైలక్ష్య మాజౌ
లక్ష్మీ మక్ష్మీయమాణాం బలమథన భుజే వజ్రశిక్షానపేక్షే।
నిక్షిప్య క్షిప్రమధ్యక్షయతి జగతి యద్దక్షతాం దివ్య హేతేః
అక్షామామక్షమాం తత్ క్షపయతు భవతా మక్షజి ల్లక్ష మక్షమ్॥ 74

టీకా :-

| | | |
|---|---|---|
| యదక్షం | = | ఏసుదర్శన చక్రాక్షము, |
| ఆజౌ | = | యుద్ధరంగమందు, |
| రక్షఃపక్షేణ | = | రాక్షస సైన్యముచే, |
| క్షతం | = | గాయపరుపబడి, |
| లక్ష్యవైలక్ష్యం | = | ఓటమిచేసిగ్గుచెందిన; |
| అమరగణం | = | దేవసమూహమును |
| రక్షత్ | = | కాపాడుచున్నదై, |
| వజ్రశిక్షానపక్షే | = | వజ్రాయుధ పరిభ్రమణమును కోరని, |
| బలమథనభుజే | = | మహేంద్రునిభుజమునందు, |
| అక్షీయమాణాం | = | ప్రవర్ధమానమగు, |
| లక్ష్మీం | = | సంపదను, |
| క్షిప్రం | = | శీఘ్రముగా, |
| నిక్షిప్య | = | ప్రవేశపెట్టి, |
| దక్షతాం | = | తనసామర్థ్యంబును, |
| జగతి | = | లోకమునందు, |
| అధ్యక్షయతి | = | ప్రత్యక్షము చేయుచున్నదో, |
| అక్షజిల్లక్షం | = | నిర్జితేంద్రియులగు సనకాది మహామునులధ్యాన మునకు విషయంబగు, |
| తత్ | = | అట్టి, |

| | | |
|---|---|---|
| దివ్యహేతేః అక్షం | = | సుదర్శన చక్రాక్షము, |
| భవతాం | = | మీయొక్క |
| అక్షామాం | = | క్షామములేని, |
| అక్షమాం | = | అశాంతిని, |
| క్షపయతు | = | పోగొట్టుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శన చక్రాక్షము రణరంగమున రాక్షసులచే గాయపడి పరాజయముచే సిగ్గుపడియున్న దేవతలను రక్షించెను. శత్రువులు నిశ్శేషముగా నశించుటచే ఏభయమునులేని దేవేంద్రుని భుజస్కంధములపై త్రిభువన సామ్రాజ్యలక్ష్మిని స్థిరముగానిల్పి, లోకమునకు తన అకుంఠిత శక్తిని ప్రత్యక్షముగా చూపెను. ఈసుదర్శనమూర్తిని జితేంద్రియులగు సనకాదియోగి గణములు భగవత్ప్రాప్తికై నిరంతరము ధ్యానించుచుందురు. ఇట్టి సుదర్శనచక్రాక్షము ప్రకృతి సంబంధము వలన మీకుగల్గెడి అశాంతిని పోగొట్టుగాక!.

ఐశ్వర్యమునుకోరిన దేవేంద్రునకు వాని శత్రువులను సంహరించి ఐశ్వర్యమును ప్రసాదించినట్లు భాగవతులకును సుదర్శన చక్రాక్షమే శరణ్యమని తెలియుచున్నది.

**అక్ష వర్ణనము ముగిసినది.**

**వ్యాఖ్యానము :-**

రక్షఇతి॥ యదక్షంకర్తృ । అజౌ- రణే । రక్షఃపక్షేణ-రాక్షసబలేన ।ని॥ "పక్షః పార్శ్వ గరుత్సాధ్య సహాయ బలభిత్తి"ష్విత్యమరః॥ క్షతం-నిహతం । లక్ష్య వైలక్ష్యం-పరాజయపరిజ్ఞేయం వైలక్ష్యం వ్రీడా యస్యసః । తమ మరగణం- నిర్జరనికరం। రక్షత్-గోపయత్ । వజ్రశిక్షానపేక్షే, వజ్రస్య వజ్రాయుధస్య ।శిక్షా-పరిభ్రమః ।తా మనపేక్షతఇతి తథోక్తః । తస్మిన్ బలమథన భుజే- బలాఖ్య మసురం మథ్నాతీతి బలమథనః మఘవాన్ । తస్య భుజా బాహుః తస్మిన్। అక్షీయ మాణాం- ప్రవర్ధమానాం।లక్ష్మీం - ఐశ్వరం ।క్షిప్రం నిక్షిప్య- నిధాయ।దక్షతాం -స్వకీయసామర్థ్య మఘటనా ఘటకత్వమిత్యర్థః॥ జగతి-లోకే అధ్యక్షయ త్యపరోక్షయతి । అక్షజిల్లక్షం- అక్షాణీంద్రియాణి । జయంతీ త్యక్షజితః। సనకాదయః। తేషాంలక్ష్యం-ధ్యాన విషయం।దివ్యహేతేః సుదర్శనస్య । తదక్షం । భవతా మక్షామా మకృశాం । మహత్తరామిత్యర్థః । తామక్షమామక్షాకృతిం అసహనతా మితి యావత్ । క్షపయతు-నిర్మూలయతు॥

రణక్షితౌ విపక్షేణ రాక్షసపక్షేణ పరిక్షత సంలక్షిత వైలక్ష్య సహస్రాక్షపక్ష సంరక్షణ దీక్షిత జితాక్షచింతాలక్ష్య మనపేక్షిత వజ్రశిక్షిత సురాధ్యక్షస్య భుజే అక్షయ్యాం లక్ష్మీం క్షిప్రం నిక్షిప్య స్వదక్షతాం దిక్షు ప్రత్యక్షయదక్షం భవాదృశా మక్షామా మక్షమాం పరిక్షపయ త్వితృర్థః.

**ఇత్యక్షవర్ణనమ్**

## అథ పుంస వర్ణనమ్

**జ్యోతిశ్చూడాలమౌళిః త్రినయన వదనః షోడశోత్తుంగ బాహుః**
**ప్రత్యాలీఢేన తిష్ఠన్ ప్రణవ శశధరాధార షట్కోణవర్తీ।**
**నిస్సీమేన స్వభూమ్నా నిఖిలమపి జగత్ క్షేమవత్ నిర్మిమాణః**
**భూయాత్ సౌదర్శనో వః ప్రతిభట పరుషః పూరుషః పౌరుషాయ॥ 75**

*టీకా :-*

**జ్యోతిశ్చూడాలమౌళిః** = కాంతులచే పైకికట్టబడినజడలుగల శిరస్సు కలిగినట్టియు, (శీర్షభాగమునుండి పైకి ప్రసరించు తేజఃపుంజములు పైకికట్టబడిన జడలనుపోలియున్నవని వర్ణింపబడినవి)

**త్రినయనవదనః** = మూడునేత్రములుగలముఖంబుకల్గినట్టియు,

**షోడశోత్తుంగ బాహుః** = పదునారు న్నత భుజంబులుకల్గినట్టియు,

**ప్రత్యాలీఢేన** = సమరమునకుఉద్యుక్తుడగు వీరునకు తగిన అవస్థా విశేషంబుచే,

**తిష్ఠన్** = నిలచియున్నట్టియు,

**ప్రణవ శశధరాధార షట్కోణవర్తీ** = ప్రణవమునకు చంద్రునకు ఆధారంబగు షట్కోణ చక్రంబు నవసించునట్టియు,

**నిస్సీమేన** = ఎల్లలేని,

**స్వధామ్నా** = స్వకీయవైభవంబుచే,

| | | |
|---|---|---|
| నిఖిలమపిజగత్ | = | నిఖిలబ్రహ్మాండజాతమును, |
| క్షేమవత్ | = | క్షేమముగల్గియుండునట్లుగా, |
| నిర్మిమాణః | = | చేయునట్టియు, |
| ప్రతిభటపరుషః | = | శత్రుజన భయంకరుడగు, |
| సౌదర్శనఃపురుషః | = | సుదర్శనచక్రమధ్యంబునవసించు పురుషుడు, |
| వః | = | మీకు, |
| పౌరుషాయ | = | పరాక్రమముకొరకు, |
| భూయాత్ | = | అగుగాక! (పౌరుషము నిచ్చుగాక!) |

**తాత్పర్యము :-**

సుదర్శనపురుషుడు మిక్కిలి తేజస్సుతో ప్రకాశించు శిరస్సును,మూడునేత్రములును ఉన్నతములైన పదునారు భుజములును, యుద్ధమునకు సిద్ధమగు వీరపురుషునకు తగిన పాదవిన్యాసమును కలవాడై ప్రణవశశధరాధారమైన షట్కోణమధ్యప్రదేశమున నివసించువాడు. తనయొక్క నిరవధిక వైభవమున బ్రహ్మాండములను క్షేమముగా కాపాడువాడు. శత్రువులకు తేరిపార చూడరానివాడు. అట్టి సుదర్శనపురుషుడు మీకు పౌరుషమును ప్రసాదించుగాక!॥

**వ్యాఖ్యానము :-**

జ్యోతిరితి॥ జ్యోతిశ్చూడాలమౌళిః జోతిర్భిః చూడాలః-ఊర్ధ్వాగ్రజటావాన్ మౌళి ర్యస్య సః త్రినయనవదనః-త్రీణి నయనాని యస్యతత్ త్రినయనం వదనం యస్యసః, షోడశోత్తుంగ బాహుః॥ షోడశసంఖ్యాకాః॥ ఉత్తుంగాః ఉన్నతాః బాహవోభుజా యస్యసః॥ ప్రత్యాలీఢేన కేనచి దవస్థానవిశేషేణ తిష్ఠ న్నవతిష్ఠమానః, ప్రణవశశధరాధారషట్కోణవర్తీ॥ ప్రణవశ్చ శశధరశ్చ తావా ధారౌయస్య షట్కోణచక్రస్యతత్ ప్రణవశశధరాధారం తచ్చ తత్ షట్కోణ చక్రం చ తస్మిన్ వర్తతఇతి షట్కోణవర్తీ॥ నిస్సీమేన నిరవధికేన । స్వభూమ్నా స్వవైభవేన నిఖిలమపి జగత్-సమస్త బ్రహ్మాండజాతమపి క్షేమవ ద్విద్యమానకుశలం నిర్మిమాణవః కుర్వాణః ప్రతిభటపరుషః॥ప్రతి పక్షాణాంనిష్ఠురః॥ ప్రత్యర్థిభయంకరఇత్యర్థః॥ సౌదర్శనఃపురుషః సుదర్శనమధ్యవర్తీపుమాన్॥ భవతాం పౌరుషాయ పుంస్త్వాయభూయాత్॥ పుంభావే తత్క్రియాయాంచ

పౌరుష మిత్యమరః॥

జ్వాలావిలాసచూడాలమౌళి స్త్రినయనాననః, షోడశోత్తుంగసుభగ బాహురాజి విరాజితః, అవస్థానేన రమ్యేణ ప్రత్యాలీఢాభిధానేన అవస్థిత శ్చంద్రతారాధార షట్కోణ మధ్యగః। నిస్సీమేన స్వధామ్నా త్రిలోకీం క్షేమయోగినీం కుర్వాణః। శత్రువర్గస్య భయంకర వపుః పుమాన్ సౌదర్శనః పౌరుషాయ భవతాం భవత్విత్యర్థః॥

**వాణీ పౌరాణికీ యం ప్రథయతి మహితం ప్రేక్షణం కైటభారేః**
**శక్తిర్యస్యైషు దంష్ట్రా నఖపరశు ముఖవ్యాపినీ తద్విభూత్యామ్।**
**కర్తుం యత్తత్త్వ బోధో ననిశిత మతిభి ర్నారదా ద్యైశ్చశక్యో**
**దైవీం వో మానుషీంచ క్షిపతు స విపదం దుస్తరామస్త్రరాజః॥ 76**

*టీకా :-*

| | | |
|---|---|---|
| **పౌరాణికీ వాణీ** | = | పురాణ సంబంధమగు వాక్కు,అనగా పాంచరాత్రాగమము, |
| **యం** | = | ఏ సుదర్శన పురుషుని, |
| **కైటభారేః** | = | పరవాసుదేవుడగు శ్రీరంగనాథస్వామియొక్క, |
| **మహితం** | = | ప్రసిద్ధమగుట, |
| **ప్రేక్షణం** | = | సంకల్పమునుగా, |
| **ప్రథయతి** | = | వక్కాణించుచున్నదో, |
| **యస్య** | = | ఏ సుదర్శనపూరుషునియొక్క, |
| **శక్తిః** | = | సామర్థ్యము, |
| **తద్విభూత్యాం** | = | ఆపరవాసుదేవుని విభవావ తారములయందు, |
| **ఇషు దంష్ట్రా నఖ పరశుముఖ వ్యాపినీ** | = | బాణములు, కోరలు, నఖములు, గండ్రగొడ్డలి మున్నగు ఆయుధములయందు వ్యాపించి యున్నదో, (రామావతారమున బాణముల యందు, వరాహావతారమున కోరలయందును, నృసింహావతారమున నఖముల యందును, |

పరశురామావతారమున గండ్రగొడ్డలి యందును, సుదర్శనాయుధశక్తి వ్యాపించి యుండెను)

| | | |
|---|---|---|
| య త్తత్త్వబోధః | = | ఏసుదర్శనపూరుషుని స్వరూపనిర్ణయము, |
| కర్తుం | = | చేయుటకు, |
| నిశితమతిభిః | = | మిగులసూక్ష్మబుద్ధిగల, |
| నారదాద్యైః అపి | = | నారదుడుమొదలగు మహాత్ములచే నయినను, |
| నశక్యః | = | సాధ్యముకాదో, |
| సః | = | అట్టి, |
| అస్త్రరాజః | = | అస్త్రశ్రేష్ఠమగు సుదర్శన పూరుషుడు, |
| వః | = | మీయొక్క |
| దైవీం | = | దైవకృతమగునట్టియు, |
| మానుషీం | = | మనుష్య కృతమగునట్టియు, |
| దుస్తరాం | = | దాటుటకు అశక్యమగునట్టి, |
| విపదం | = | ఆపదను, |
| క్షిపతు | = | నివారింపజేయుగాక. |

**తాత్పర్యము :-**

పాంచరాత్రాగమము సుదర్శన పురుషుని పరవాసుదేవుడగు శ్రీరంగనాథుని సంకల్పరూపముగా చెప్పుచున్నది. అట్టి సుదర్శన పురుషుని సకల చేతనులు పూజించెదరు. ఏలయన,అనాదియగు మూలప్రకృతిలో చిక్కి అసత్కల్పులైయున్న తమకు, కరణ కళేబరాదుల నొసంగి, దేవమనుష్య తిర్యక్ స్థావర రూపముగ సృష్టి యొనర్చి మహోపకారము చేసినది భగవత్సంకల్పమేగదా! భగవంతుని విభవావతారములగు రామాద్యవతారముల యందు బాణములు మున్నగుఆయుధములలో ఈసుదర్శన పురుషునిశక్తి వ్యాపించి శత్రుసంహార మొనర్చును. మరియు ఈ సుదర్శనపురుషుని స్వరూపమిట్టిదియని నిశ్చయించి తెలుసుకొనుటకు మహాత్ములగు నారదాదియోగులకును శక్యముకాదు. ఇట్టి అస్త్రరాజమగు సుదర్శనపురుషుడు, దైవమనుష్య కృతములగు మీయాపదలను నివారింపజేయుగాక.

వ్యాఖ్యానము :-

వాణీతీ। పౌరాణికీ-పురాణ సంబంధినీ। వాణీ సరస్వతీ। యం పురుషం। కైటభారేః-పరవాసుదేవస్య శ్రీరంగనాయకస్య ।మహితం అనాది ప్రకృతి విలీనా సత్కల్ప చేతనజాత సృష్టి కారణతయా, దేవ మనుష్య తిర్యక్ స్థావర రూపేణ చాతుర్విధ్యం ప్రాప్తైః చేతనజాత్తైః పూజిత ముపకార కర్తృత్వేన ఉపకార స్మృతి విషయమితి యావత్ । ప్రేక్షణం తదైక్షతే తీక్షణ సంకల్పభూతం। కథయతి- బ్రవీతి । యస్య- సుదర్శనపురుషస్య। శక్తిః తద్విభూత్యా విభవావతారజాతే। ఇషు దంష్ట్రా నఖపరశుముఖవ్యాపినీ -రఘునాయకాయుధ భూతం వరాహ భగవద్దంష్ట్రాముఖం భార్గవపరశుముఖం వ్యాప్తుం శీలమస్యాస్తీతివ్యాపినీ భవతీతి శేషః। ఇషు దంష్ట్రానఖపరశు ప్రభృత్యాయుధ జాతం వ్యాప్నోతీతివా। యద్వా యస్యశక్తిం తదాయుధ ముఖ వ్యాపినీం కథయతి। యత్తత్వ బోధః, యస్యస్వరూపవిషయ ప్రమితం। నిశిత మతిభిః సూక్ష్మబుద్ధిభిః । నారదాద్యైః నారదప్రముఖైః మహాత్మభిశ్చ కర్తుం నశక్యః। సోఽస్త్రరాజః। సః దుస్తరాం- దుర్లభాం। దైవీం- దైవకృతాం। మానుషీం- మనుష్యకృతాం। విపదం క్షిపతు నిరస్యతు। వినాశయత్విత్యర్థః ॥

వాణీచ పాంచరాత్రీ కథయతి యం వాసుదేవ సంకల్పం. విభవేషు యస్య శక్తిం రామ ప్రముఖ శస్త్ర సంశ్రయిణీం న శక్యతే బోద్ధుం యత్తత్వం నారదాద్యైశ్చ దైవీం మానుషీం వో విపదం విక్షిపతు సోఽస్త్రరాజ ఇత్యర్థః॥

**రూఢ స్తారాలవాలే రుచిరదళచయ శ్యామలై శ్శస్త్రజాలైః**
**జ్వాలాభి స్స్రప్రవాళః ప్రకటిత కుసుమో బద్ధసంఘైః స్ఫులింగైః।**
**ప్రాప్తానాం పాదమూలం ప్రకృతి మధురయా ఛాయయా తాపహృద్వో**
**దత్తా ముద్దోః ప్రకాండః ఫల మభిలషితం విష్ణు సంకల్ప వృక్షః॥ 77**

టీకా :-

**తారాలవాలే** = ప్రణవమనెడిపాదునందు,
**రూఢః** = ప్రాదుర్భవించినదియు,
15 **శ్యామలైః** = ఆకాశమువలెనల్లనైయున్న,
**శస్త్రజాలైః** = ఆయుధసముదాయముచే,

| | | |
|---|---|---|
| రుచిరదళచయః | = | అందమగుపత్రసముదాయముకల్గినదియు, |
| జ్వాలాభిః | = | ఎఱ్ఱనికాంతులచే, |
| సప్రవాళః | = | చిగురు టాకులతోకూడినదియు, |
| బద్ధసంఘైః | = | గుంపుగానున్న, |
| స్ఫులింగైః | = | అగ్నికణములచే, |
| ప్రకటిత కుసుమః | = | ప్రకటింపబడిన పుష్పములుకల్గినట్టియు, |
| ఉద్దోఃప్రకాండః | = | పైకిచాచబడిన బాహువు లనెడిస్కంధములు కల్గినట్టియు, |
| పాదమూలం | = | చరణసాన్నిధ్యమును, |
| ప్రాప్తానాం | = | పొందిన వారికి (వృక్షపక్షమున, పాదస్థానీయ మగు మొదలునుపొందినవారికి). |
| ప్రకృతిమధురయా | = | స్వభావముచేతనే రమణీయమగు, |
| ఛాయయా | = | కాంతిచేత,(నీడచేత అని అర్థము). |
| తాపహృత్ | = | సాంసారికతాపమునుపోగొట్టునదియు, (సూర్య కిరణములచేగల్గు తాపమును పోగొట్టునది) |
| విష్ణుసంకల్పవృక్షః | = | శ్రీరంగనాథుని సంకల్పవృక్షము, |
| వః | = | మీయొక్క, |
| అభిలషితం ఫలం | = | కోరిన ఫలమును, |
| దత్తాం | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

ఈశ్లోకమున శ్రీరంగనాయకుని సంకల్పరూపుడగు సుదర్శనపురుషుని కల్పవృక్షముగ చెప్పుచున్నారు. ఈ కల్పవృక్షము ఓంకారమనెడి పాదునుండి ప్రాదుర్భవించినది. ఆకాశమువలె నిగనిగలాడు నల్లనికాంతిగల పదునయిన యాయుధములను పత్రములు(ఆకులు)కలిగి యున్నది. పుంఖానుపుంఖములుగ వెడలుచున్న యగ్నికణములను పుష్పములను కలిగి యున్నది. పైకిఎత్తబడిన బాహువులను స్కంధములకూడియున్నది. తన చరణకమలములనెడి మూలముల నాశ్రయించినవారి సాంసారిక తాపముల నివారింప చేయుచున్నది. ఇట్లు విష్ణు సంకల్పరూపుడగు సుదర్శన పురుషుడనెడి కల్పవృక్షము మీకు కోరిన ఫలంబుల నొసంగుగాక.॥

వ్యాఖ్యానము :-

రూఢేతి॥ తారాలవాలే-తారఃప్రణవ ఏవ ఆలవాలం। తస్మిన్ రూఢః ప్రాదుర్భూతః, శ్యామలైః నభోనీలైః శస్త్రజాలైః కుంతకృపాణాద్యాయుధ సమూహైః రుచిరదళచయః రుచిరో రమణీయః దళానాం పర్ణానాం చయస్సమూహో యస్యసః జ్వాలాభిః అరుణ కిరణ విలాసైః సప్రవాళః సకిసలయః బద్ధసంఘైః బద్ధో నద్ధః సంఘః సమూహో యైస్తైః స్ఫులింగైః పుంఖాను పుంఖనిస్సరద్భిః కృశానను కణైః ప్రకటిత కుసుమః వ్యక్తీకృత పరిసూన ఉద్దోః ప్రకాండః ఉద్గతాని దోఃష్వేవ ప్రకాండాః స్కంధాః యస్యసః పాదమూలం చరణారవింద సకాశం ప్రాప్తానాం వృక్షస్య పాదస్థానీయం మూలం ప్రాప్తానాం ప్రకృతి మధురయా స్వభావ రమణీయయా ఛాయయా కాంత్యాం అనాతపేనచ॥ "ఛాయా సూర్యప్రియాకాంతిః ప్రతిబింబమనాతపః" ఇతి అమరః। తాపహృత్- సాంసారిక తాపం సూర్యకిరణజం తాపంచ హరతీతి తాపహృత్ విష్ణు సంకల్పవృక్షః- విష్ణోః శ్రీరంగనాయకస్య సంకల్పభూతః కల్పవృక్షో వః యుష్మాకం అభిలషితం ఫలం దత్తామ్॥

ప్రణవాలవాలదేశే సంజాతః, శ్యామైః ఖడ్గాద్యాయుధజాతైః పత్రిశః షోడశభిః కోణదీప్తి సముదాయైః పరికలిత పల్లవశ్రీః ప్రకటిత కుసుమ స్ఫులింగనికర, ఉద్దామదోః ప్రకాండః ప్రాప్తానాం పాదమూలం సంతాప ప్రపంచహారీ స్వీయచ్ఛాయా ప్రభాతః సద్యస్సంకల్పవృక్షః శ్రీరంగేశస్య కరుణయోత్పన్నః అభిలషితం ఫలమమృతం దత్తాం భవతామిత్యర్థః।

**ధామ్నా మైరంమదానాం నిచయమివ చిరస్థాయినాం ద్వాదశానాం**
**మార్తాండానాం సమూఢం మహఇవ బహుళాం రత్నభాసామివర్ధిమ్।**
**అర్చిః సంఘాత మేకీకృతమివ శిఖినాం బాడబాగ్రేసరాణాం**
**శంకన్తే యస్య రూపం సభవతు భవతాం తేజసే చక్రరాజః॥ 78**

టీకా :-

| | | |
|---|---|---|
| **యస్య** | = | ఏసుదర్శనపురుషునియొక్క, |
| **రూపం** | = | విగ్రహము, |
| **చిరస్థాయినాం** | = | చిరకాలము ఉండునట్టి, |
| **ఐరంమదానాం** | = | మెఱపులసంబంధమగు, |

| | | |
|---|---|---|
| ధామ్నాం | = | కాంతులయొక్క, |
| నిచయ మివ | = | సమూహమువలె, |
| ద్వాదశానాం | = | పండ్రెండుగురగు, |
| మార్తాండానాం | = | సూర్యులయొక్క, |
| సమూఢం | = | సమూహముగా చేయబడిన, |
| మహఇవ | = | తేజస్సువలెను, |
| రత్నభాసాం | = | పద్మరాగాది రత్నకాంతులయొక్క, |
| బహుళాం | = | అధికమగు, |
| ఋద్ధిమివ | = | సంపదవలె, |
| బాడబాగ్రేసరాణాం | = | బడబాగ్నిమొదలగు, |
| శిఖినాం | = | అగ్నులయొక్క |
| ఏకీకృతం | = | ఒకటిగాచేయబడిన, |
| అర్చి స్సంఘాతమివ | = | జ్వాలలసమూహమువలె, |
| శంకంతే | = | తలంచుచున్నారో, |
| సః | = | ఆ |
| చక్రరాజః | = | సుదర్శనము, |
| భవతాం | = | మీయొక్క, |
| తేజసే | = | పరాక్రమము కొఱకు, |
| భవతు | = | అగుగాక! |

**తాత్పర్యము :-**

సుదర్శనపురుషని రూపమునందలి తేజస్సును చూచినవారు ఆ తేజస్సును మెఱుపు తీగల సమూహమనియు, ఒక్కసారిగా ఉదయించిన ద్వాదశాదిత్యుల తేజోరాశియనియు, పద్మరాగాదిరత్నకాంతుల సముదాయమనియు, బడబాగ్ని మొదలగు అగ్నులయొక్క జ్వాలా సమూహము అనియు తలంచుచున్నారు. అట్టి తేజోరూపుడగు సుదర్శనపురుషుడు మీకు సకలలోకములందును వ్యాపించునట్టి తేజస్సును అనుగ్రహించుగాక.

**వ్యాఖ్యానము :-**

ధామ్నామితి॥ యస్య సుదర్శన పురుషస్య। రూపం విగ్రహః। చిరస్థాయినాం చిరకాలం తిష్ఠంతీతి చిరస్థాయినః తేషాం। స్థిరాణా మిత్యర్థః

ఐరం మదానాం ఇరంమదాస్తటితః తేషాంసంబంధీని ఐరంమదాని। తేషాంధామ్నాం తేజసాం। నిచయం సమూహమివ। ద్వాదశనాం ద్వాదశ సంఖ్యానియమితానాం। మార్తాండానాం ప్రచండకిరణానాం। సమూఢం సమూహీకృతం। మహస్తేజఇవ। రత్నభాసాం పద్మరాగమణిప్రభాసమూహానాం। బహుళాం మహత్తరాం సమృద్ధి మివ।బాడబాగ్రేసరాణాం బడబానలాద పృధికద్యుతీనాం। శిఖినాం జ్వాలాకరాళవహ్నినాం। ఏకీకృతమైక్యతం ప్రాపిత మర్చిస్సంఘాతం తేజోరాశిమివ। శంకంతే వికల్పయంతి। సశస్త్రరాజః భవతాం। తేజసే సకల జగద్వ్యాప్తప్రకాశాయ। భవతు॥

స్థిరతర విద్యుల్లతికా తేజః పటల విలాసమివ దీప్తం, లయకాలజాత భాస్కరపటల మహసాం ప్రపంచమివనవ్యం, సంఘృష్ట పద్మరాగప్రకర వినిర్యాత దీప్తిసంఘమివ, ఉద్దీప్త బడబానల పటల సముద్ధూత దీప్తిజాతమివ, ఆశంకంతే యస్యరూపం స వోభవతు తేజసే సుదర్శనపురుషఇత్యర్థః ॥

**ఉగ్రం పశ్యాక్షముద్య ద్భ్రుకుటిసమకుటం కుండలి స్పష్టదంష్ట్రం**
**చండాస్త్రై ర్బాహుదండై ర్లస దనల సమక్షౌమ లక్ష్యోరు కాండమ్।**
**ప్రత్యాలీఢస్థపాదం ప్రథయతు భవతాం పాలనవ్యగ్రమగ్రే**
**చక్రేశోఽకాలకాలేరిత భట వికాటాటోప లోపాయరూపమ్॥ 79**

*టీకా :-*

| | | |
|---|---|---|
| **చక్రేశః** | = | సుదర్శన పురుషుడు, |
| **ఉగ్రంపశ్యాక్షం** | = | మెఱుపుగొలుపునట్లుచూచెడి నేత్రములు కలిగినట్టియు, |
| **ఉద్యత్ భ్రుకుటి** | = | పైకితెలియు కనుబొమముడికలిగినట్టియు, |
| **సమకుటం** | = | కిరీటముతోకూడినట్టియు, |
| **కుండలి** | = | కర్ణాభరణముల కూడినట్టియు, |
| **స్పష్టదంష్ట్రం** | = | తెలియబడు కోరలుగలదియు, |
| **చండాస్త్రైః** | = | శత్రువుల సంహరించుటయందు పటిష్ఠములగు ఆయుధములుగల, |
| **బాహుదండైః** | = | భుజాదండములతో, |
| **లసత్** | = | ప్రకాశించుచున్నట్టియు, |

| | | |
|---|---|---|
| విపది | = | ఆపదయందు (మరణ సమయమున), |
| వః | = | మమ్ములను, |
| సపది | = | వెంటనే, |
| త్రాయన్తాం | = | రక్షించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శన చక్రముయొక్క ఆకులు యుద్ధమునుచేయదలచిన రాక్షస సమూహమునకు అశుభసూచకములైన కొఱివి కట్టెలవంటివి. యుక్తాయుక్తజ్ఞానమును నశింపజేయు అజ్ఞానాంధ కారమును తొలగించుటయందు దీపకళికలవంటివి. ముల్లోకములనెడి భవనమును భరించు రత్నస్తంభములవంటివి. అట్టి ఆ అరములు ఆపదలయందు మిమ్ము రక్షించుగాక.

**వ్యాఖ్యానము :-**

ఉత్పాతేతి – ఆహవప్రార్థినీనామ్ – ఆహవం యుద్ధం ప్రార్థయన్త ఇత్యాహవ ప్రార్థిన్యః తాసాం, యుద్ధమహోత్సుకానా మిత్యర్థః. అసురపరిషదాం దైత్యబృందానామ్, ఉత్పాతాలాత కల్పాని దైత్యనాశ కాలోద్భూతోల్మకతుల్యాని అధ్వానధ్వావ బోధక్షపణచణతమః క్షేపదీపోప మాని అధ్వాచానధ్వాచ అధ్వానధ్వానౌ తయోరవబోధః। అయం మార్గోఽయమమార్గ ఇతి మార్గామార్గ విషయ జ్ఞానం తస్య క్షపణచణం నిరసన సమర్థం। తచ్చతత్ తమశ్చ। తస్య క్షేపః –ప్రధ్వంసః।తస్మిన్ దీపైరుపమానం సాదృశ్యం యేషాం తాని। తమః క్షేపదోషోపమానీతి పాఠే–తిమిర నిరాసదేన ఉషఃకాలేన ఉపమా యేషాం తాని త్రైలోక్యాగార భారోద్వహన సహమణిస్తంభ సమ్పత్సఖాని, త్రైలోక్యమేవాగారం– మందిరం। తస్య భారో–గౌరవం। తస్యో ద్వహనమ్ ఉత్క్షిప్య భరణం। తత్ సహన్త ఇతి సహాః। తేచ తే మణిస్తంభాశ్చ। తేషాం సంపత్స మృద్ధిః।తస్యాః సఖాని। సౌదర్శనాని–సుదర్శన సంబంధీని। అరాణి వః। అంతిమాయాం– చరమాయాం। విపది– ఏతస్యా విపదః। అధికా విపన్నాస్తీత్యన్తి మవిపత్ నిరతిశయాపదితి యావత్। అథవా మరణదశాయాం సపది సద్యః ।త్రాయన్తాం రక్షన్తు ॥

యుద్ధసిద్ధాన్త సన్నద్ధాసుర ప్రత్యాయకాలాతకల్పాని మార్గామార్గ విజ్ఞాననిరసన చతుర తిమిరపటల విఘటన పటుచటుల ప్రదీప ప్రతిమాని

తత్। సమకుటం మకుటయుక్తం। కుండలి కుండలే అస్యస్త ఇతి కుండలి। యద్వా కుండల స్పృష్ట దంష్ట్రం కుండలాఖ్యాం స్పృష్టే దంష్ట్రేయస్యతత్ । చండాస్త్రైః చండాని శత్రుషండఖండ మండితాని । అస్త్రాణ్యాయుధాని ఏషాంతైః । బాహుదండైః।లసద్రమణీయం। అనలసమ క్షౌమ లక్ష్యోరు కాండం-అనలసమ మగ్ని జ్వాలావర్ణంచ। తత్క్షౌమంచ తేన। లక్ష్యౌ ప్రత్యక్ష ప్రతీతి విషయౌ। ఊరుకాండౌ। యస్యతత్ । ప్రత్యాలీఢస్థపాదం-ప్రత్యాలీఢగత్యా తిష్ఠతఇతి ప్రత్యాలీఢస్థౌ పాదౌయస్యతత్।పాలనవ్యగ్రం జగద్రక్షణే ససంభ్రమం।రూపం స్వకీయ మాకారం। అకాల కాలేరిత భట వికటాటోప లోపాయ-అకాలే అనవసరే ।కాలేన యమేన ।ఈరితాః ప్రేరితాశ్చ। తే భటాశ్చ తేషాం।వికటాటోపః ఉద్భట వ్యాపారకోలాహలః ।తస్యలోపో నాశః ।తస్మై భవతా।మగ్రే పురస్తాత్। ప్రథయతు వ్యక్తయతు॥

ఉగ్రవిలోకన లోచన ముద్య ద్దంష్ట్రాగ్ర ముద్గత భ్రుకుటిల ముల్ల సత్కుండలాఢ్యం చండాస్త్రోద్భాసి బాహుదండం చ జ్వాలా సరమ్య క్షౌమ స్పృష్టోరుకాండ సౌభాగ్యమున్నత మకుట ముదారం ప్రత్యాలీఢస్థ పాదజల జాతం జగతి రక్షావ్యగ్రం విగ్రహమాత్మీయ మమర వర సేవ్యం చాక్రః పుమాన్ అకాల కాలేరిత భృత్య కార్యనాశాయ ప్రత్యక్షయతు పురస్తాత్ యుష్మాకం వ్యక్తం సర్వవస్తూనామిత్యర్థః॥

**చక్రం కుంతం కృపాణం పరశు హుతవహౌ వంకుశం దండశక్తీ**
**శంఖం కోదండపాశౌ హలముసల గదా వజ్ర శూలాంశ్చ హేతీన్।**
**దోర్భిః స వ్యాపసవ్యైః దధ దతులబల స్తంభితారాతిదర్పైః**
**వ్యూహస్తేజోఽభిమానీ నరకవిజయినో జృంభతాం సంపదే వః॥ 80**

*టీకా :-*

| | | |
|---|---|---|
| **చక్రం** | = | చక్రాయుధమును, |
| **కుంతం** | = | కుంతాయుధమును, |
| **కృపాణం** | = | ఖడ్గమును, |
| **పరశు హుతవహౌ** | = | గండ్రగొడ్డలిని, వైశ్వానరాస్త్రమును, |
| **అంకుశం** | = | అంకుశమును, |

| | | |
|---|---|---|
| దండశక్తీ | = | దండాయుధశక్త్యాయుధములను, |
| శంఖం | = | శంఖమును, |
| కోదండపాశౌ | = | ధనస్సును, పాశమును, |
| హల ముసలగదా వజ్రశూలాంశ్చ | | |
| హేతీన్ | = | నాగలి,రోకలి,గద,వజ్రముశూలము అనెడిపేర్లు గల ఆయుధములను, |
| అతులబల | | |
| స్తంభితారాతిదర్పైః | = | సాటిలేనిబలముచే నశింపజేయబడిన శత్రువులగర్వముగలవియగు, |
| సవ్యాపసవ్యైఃదోర్భిః | = | కుడియెడమభుజములచే, |
| దధత్ | = | ధరించుచున్న, |
| నరకవిజయినః | = | నరకాసురుని సంహరించిన శ్రీరంగనాయక స్వామి యొక్క, |
| తేజోభిమానీ | = | తేజస్సంతయునాయందియేయని అభిమానించునట్టి, |
| వ్యూహః | = | వ్యూహావతారమగు సుదర్శన పురుషుడు, |
| వః | = | మీయొక్క |
| సంపదే | = | సంపదకొఱకు, |
| జృంభతాం | = | ప్రకాశించుగాక. |

**తాత్పర్యము :-**

కుడిఎడమబాహువులయందు చక్రము కుంతము కృపాణము మున్నగు ఆయుధములను ధరించి, సాటిలేని బలముచే శత్రువుల గర్వమునణచునట్టివాడును శ్రీరంగనాథుని తేజోభిమానియై వ్యూహావతారుడైన సుదర్శనపురుషుడు మీకు సంపదల నిచ్చుగాక.

**వ్యాఖ్యానము :-**

చక్రమితి॥ చక్ర కుంత కృపాణ కుఠార కృశాన్వంకుశ దండశక్తి శంఖకోదండ పాశ ముసల గదావజ్ర శూలాభిధానా న్యాయుధాని। అతుల

బల స్తంభితారాతి దర్పైః -అతులం- నిస్సీమం। బలంశక్తిః । తేన స్తంభితో। వినాశితః అరాతి దర్పః ప్రత్యర్థిపరాక్రమః। యైస్తాని తైః సవ్యాప సవ్యాని దక్షిణానిఅపసవ్యానినామాని। తైర్దోర్భిః భుజైః ।దధత్ బిభ్రత్ ।నరక విజయినః నరకాసుర సంహర్తుః శ్రీరంగనాయకస్య । తేజోభిమానీ కృత్స్నం తేజో మదీయమితి యోఽభి మనుతే స తేజోభిమానీ। వ్యూహః అవతార విశేషః। వః యుష్మాకం। సంపదే ఐశ్వర్యాయ స్ఫురతు.

**పీతం కేశే రిపో రప్యసృజి రథపదే సంశ్రితేఽప్యుత్కటాక్షం**
**చంద్రాధఃకారి యంత్రే వపుషి చ దలనే మండలే చ స్వరాంకమ్।**
**హస్తే వక్షే చ హేతి స్తబకిత మసమం లోచనే మోచనే చ**
**స్తా దస్తోకాయ ధామ్నే సురవర పరిషత్ సేవితం దైవతం వః॥ 81**

టీకా :-

| | | |
|---|---|---|
| కేశే | = | శిరోజవిషయమున, |
| రిపోః | = | శత్రువులయొక్క, |
| అప్యసృజి | = | రక్త విషయమునను, |
| పీతం | = | ఇట(శిరోజపక్షమందు పచ్చనివర్ణము గలవాడనియూ, (శత్రువుల నెత్తుటి విషయమున, పానము చేసినవాడనియు, శ్లేషచే గ్రహింప వలయును. పచ్చని శిరోజములుగలవాడనియు, శత్రుశోణితము పానముచేసిన వాడనియు అర్థము.) శత్రుశోణితమును పానము చేయుట అనగా, శత్రువుల చీల్చి చెండాడి వారి నెత్తుటిచే తడిసిన శరీరము గలవాడనిగ్రహింపదగును. |
| రథపదే | = | చక్ర విషయమునను, |
| సంశ్రితేఽపి | = | ఆశ్రయించిన వానియందును, |
| ఉత్కటాక్షం | = | (చక్రపక్ష మందు) భయంకరమగు ఇరుసుగల వాడనియు, ఆశ్రిత పక్షమందు ఉదారములగు కరుణాకటాక్షములు గలవాడనియు అర్థము. |

| | | |
|---|---|---|
| యంత్రే | = | యంత్రవిషయ మునను, |
| వపుషి చ | = | శరీర విషయమునను, |
| చంద్రాధః కారిః | = | చంద్రుని క్రిందుపరచునట్టియు, యంత్ర విషయమున, ముందు చంద్రమండలమును లిఖించి, దాని మధ్య ప్రణవమును లిఖించి, తన్మధ్యమున పురుషుని ప్రతిష్ఠింప చేయుదురు. కావున చంద్రుని క్రిందుపరచు చున్నదనియు, శరీర సౌందర్యముచే చంద్రుని మించినవాడ నియు, లేక తనకాంతిచే చంద్రుని తేజోవిహీను నొనరించునదనియు నర్థము. |
| దళనే | = | శత్రుసంహారవిషయమునను, |
| మండలే చ | = | సుదర్శనబింబ విషయమునను, |
| స్వరాంకం | = | (శత్రు సంహార విషయమున) విజయా హ్లాదము వలన కలిగినధ్వని చిహ్నముగా గలవాడనియు, సుదర్శనబింబవిషయమున, ప్రణవముగా గలవాడనియు అర్థము. |
| హస్తే | = | హస్త విషయమునను, |
| వక్త్రేచ | = | ముఖ విషయమునను, |
| హేతిస్తబకితం | = | హస్త విషయముననాయుధ సముదాయము గలవాడనియు, ముఖవిషయమున అగ్నిజ్వాలల సముదాయముగల వాడనియు అర్థము, |
| లోచనే | = | నేత్ర విషయమునను, |
| మోచనేచ | = | శత్రువుల నిగ్రహించుటకై తన్ను ప్రవర్తింప చేయుటయందును, |
| అసమం | = | నేత్ర విషయమున, బేసి నేత్రములుకలవాడు, అనగా మూడు నేత్రములు గలవాడనియు, శత్రు నిగ్రహార్థము తన్ను ప్రవర్తింపజేసుకొను విషయమున సాటిలేని వాడనియు నర్థము. |

| | | |
|---|---|---|
| సురవరపరిషత్సేవితం | = | బ్రహ్మాది సురశ్రేష్ఠుల సముదాయముచే సేవింపబడునట్టి, |
| దైవతం | = | సుదర్శన పురుషుడు, |
| వః | = | మీకు, |
| అస్తోకాయధామ్నే | = | అధికమగు తేజస్సుకొరకు, |
| స్తాత్ | = | అగుగాక, (అనగా మీకధికమగు తేజస్సు నిచ్చుగాకయని అర్థము.) |

**తాత్పర్యము :-**

సుదర్శనపురుషుడు పచ్చని శిరోజములు కలిగినవాడు. శత్రువులజీల్చి చెండాడి వారి రక్తముచే తడిసినశరీరము కలవాడు. తన చక్రమున భయంకరమగు ఇరుసు కల్గినవాడు. ఆశ్రయించిన వారియందు ఉదారములగు కరుణాకటాక్షముల చూపువాడు. చంద్రుని క్రింది పరచుయంత్రము కల్గినవాడు. చంద్రునిమించిన మేనిసొగసు కల్గివాడు. శత్రువుల సంహరించి విజయాహ్లాదధ్వని చేయువాడు. బింబమున ప్రణవము చిహ్నముగా కల్గినవాడు. హస్తముల యందు ముందుచెప్పిన చక్ర కుంతాద్యాయుధ సముదాయమును ధరించినవాడు. మంటలు వెడలుగ్రక్కు మోముగలవాడు. మూడునేత్రములుగలవాడు. శత్రుసంహారమున సాటిలేని వాడు. బ్రహ్మాది సురవరులచే సేవింపబడువాడు. అట్టి సుదర్శన పురుషుడు మీకు అధికమగు తేజస్సును ఇచ్చుగాక!

**వ్యాఖ్యానము :-**

పీతమితి॥ కేశే రిపోరప్యసృజి॥ చికుర విషయే శత్రుశోణిత విషయేవ పీతం పీతవర్ణం కృతపానంచ పీతా గావో । భుక్తా బ్రాహ్మణా ఇతివత్ । రథపదే సంశ్రితేఽపి చక్రే సమాశ్రిత విషయే చ॥ ఉత్కటాక్షం-ఉత్కట మతీవ భీమమక్షం యస్య తత్ । ఉన్నతాః ఉదారాః । కరుణా కటాక్షా యస్య తత్ । యంత్రే వపుషి చ సౌదర్శనేయంత్రే నిగ్రహేచ । చంద్రాధఃకారి చంద్రమధః కరోతి చంద్రాధఃకారి॥ ప్రథమం చంద్రమండలం విలిఖ్య తన్మధ్యే ప్రణవం విరచయ్య తదుపరి పురుషం ప్రతిష్ఠాప్యత ఇతి చంద్రాధఃకారిత్వం॥ మనోహరతయాచ స్వకీయప్రభయా చంద్రం నిస్తేజస్కం కరోతీతి చంద్రాధః కారి॥ దళనే మండలేచ శత్రునిరసనే సుదర్శనబింబే చ॥ స్మరాంకం స్వరః

విజయాహ్లాద జనిత నిర్ఘోషః ।అంకం చిహ్నం యస్య తత్। స్వరం ప్రణవః। అంకం చిహ్నం ఆధారో యస్యతత్ ।హస్తే వక్త్రేచ పాణౌ ఆననేచ। హేతి స్తబకితం హేతిభిః శస్త్రైః స్తబకితం సంజాత స్తబకం। హేతిభిః వహ్నిజ్వాలాభిః స్తబకితం "రవేరర్చిశ్చ శస్త్రంచ వహ్ని జ్వాలాచ హేతయః" ఇత్యమరః। లోచనే మోచనేచ । నేత్రే శత్రు నిరసనాయ। స్వమోచనే చ అసమం విషమం అయుగ్మ మిత్యర్థః ।అసదృశంచ సురవర పరిషత్సేవితం- సురవరాః బ్రహ్మాదయః తేషాం పరిషత్సమూహః । తయా సేవితం దైవతం సుదర్శనపురుషః । వో యుష్మాకం। అస్తోకాయ అనల్పాయ । ధామ్నే తేజసే స్తాత్ భూయాత్॥

పీతకేశః, పీతశత్రుశోణిత శ్చోదార చక్రాక్ష ఉత్కరుణా కటాక్షామృత ధారా సంప్లావిత సమాశ్రితజనః, అధరీకృత చంద్ర యంత్రః , స్వకీయ విగ్రహప్రభా పటల వివర్ణిత చంద్రమండలః, స్వకీయ ఘోరతర ఘోషలాంఛిత శత్రువిదళనః, ప్రణవాంక మండలః ప్రహరణ మండిత భుజమండలః। కృశాను జ్వాలావళీ విరాసోలాలిత ముఖః, విషమలోచన శ్శత్రు నిరసనార్థం నిస్సమానః , సురవరనికర పరచిత పదసరసీరుహః, సుదర్శన పురుషో భవతాం నిరతిశయ తేజసే భూయాదిత్యర్థః॥

**చిత్రాకారై స్స్వచారై ర్మితసకలజగ జ్జాగరూక ప్రతాపో**
**మంత్రం తంత్రానురూపం మనసి కలయతో మానయన్నాత్మగుహ్యాన్।**
**పంచాంగ స్ఫూర్తి నిర్వర్తిత రిపువిజయోధామ షణ్ణాం గుణానాం**
**లక్ష్మీం రాజాసనస్థో వితరతు భవతాం పూరుష శ్చక్రవర్తీ॥ 82**

*టీకా :-*

**చిత్రాకారైః** = నానావిధరూపములుగల; (అనగా నురుమాడుట, బూడిదజేయుట, చీల్చి వేయుట, త్రెగ వేయుట మున్నగు పెక్కురూపములుగల,)

**స్వచారైః** = తన సంచారములచే,

**మిత... ప్రతాపః,**

**మిత** = కొలవబడిన,

**సకలజగత్** = సమస్తభువనములయందును,

| | | |
|---|---|---|
| జాగరూక | = | మేల్కొన్న, |
| ప్రతాపః | = | పరాక్రమముకల్గినట్టియు, |
| మంత్రం | = | సుదర్శమంత్రమును, |
| తంత్రానురూపం | = | ప్రయోగసిద్ధాంతానుసారముగా, |
| మనసి | = | హృదయమునందు, |
| కలయతః | = | జపించునట్టి, |
| ఆత్మగుహ్యాన్ | = | తనభక్తులను, |
| మానయన్ | = | గౌరవించునట్టియు, |

పంచాంగ....రిపువిజయః,

| | | |
|---|---|---|
| పంచాంగ | = | పంచాంగన్యాసముయొక్క, |
| స్ఫూర్తి | = | అనుష్ఠానముచే, |
| నిర్వర్తిత | = | కలుగజేయబడిన, |
| రిపువిజయః | = | శత్రు విజయముగల, (సుదర్శన షడక్షరీ మంత్రముచే, రిపువిజయమును పొంద నుద్దేశించినపుడు పంచాంగన్యాసము చేయ వలయుననియు, శత్రుసంహారమును ఉద్దేశించి నపుడు షడంగన్యాసముచేయవలయుననియు మంత్రానుసంధానక్రమము), |
| షణ్ణాంగుణానాం | = | జ్ఞాన,శక్తి,బల,ఐశ్వర్య,వీర్య,తేజస్సులనెడి షడ్గుణములకు, |
| ధామ | = | స్థాన భూతుడైనట్టియు, |
| రాజాసనస్థః | = | చంద్రమండలమనెడి ఆసనమున వసించునట్టి, |
| చక్రవర్తీ | = | చక్ర మధ్యముననున్న, |
| పురుషః | = | పురుషుడు |
| భవతాం | = | మీకు, |
| లక్ష్మీం | = | సంపదను, |
| వితరతు | = | ఇచ్చుగాక. (ఇట శ్లేషచేత సార్వభౌమ వృత్తాంతము స్ఫురించుచున్నది. ఎట్లనగా) |

చిత్రాకారైః = నానావిధరూపములుగల,
స్వచారైః = తనగూఢచారులచే, (రాజానశ్చారచక్షుషః అన్నట్లు వివిధ దేశములయందలి వృత్తాంతములు తెలుసుకొనుటకు తన గూఢచారులను వివిధరూపములగు మారువేషములతో రాజులు పంపుట ప్రసిద్ధము) మిత సకల జగత్= కొలువబడిన సమస్తలోకములయందును,
జాగరూక = ప్రకాశించుచున్న,
ప్రతాపః = పరాక్రమము కల్గినట్టియు,
మంత్రం = రహస్యమును,
తంత్రానురూపం = స్వబలానురూపముగ,
మనసి = మనస్సునందు,
కలయతః = ఆలోచించునట్టి,
ఆత్మగుహ్యాన్ = స్వకీయపురుషులను,
మానయన్ = గౌరవించు నట్టియు,
పంచాంగస్ఫూర్తి నిర్వర్తితరిపు
విజయః = పంచాంగమువలన, (పనుల నారంభించుటయందు ఉపాయము, పురుష ద్రవ్య సంపద, విఘ్నముల నివారించుకొనుట, దేశకాల విభాగము,కార్యసిద్ధి అనునవి) వీనిచే సంపాదింపబడిన శత్రువిజయము కల్గినట్టియు,
షణ్ణాం గుణానాం = సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైదీభావము, సమాశ్రయము అనెడి షడ్గుణములకు,
ధామ = స్థానభూతుడగునట్టియు,
రాజాసనస్థః = సింహాసనము నధిష్ఠించి యున్న,
పూరుషః చక్రవర్తీ = చక్రమధ్యవర్తియగుపురుషుడు,
భవతాం = మీకు,

**లక్ష్మీం** = సంపదను,
**వితరతు** = ఒసంగుగాక.

ఇట శ్లేషచే సిద్ధించు అప్రకృతసార్వభౌమ వృత్తాంతమునకు ప్రకృత సుదర్శనపురుష వృత్తాంతమునకు సాదృశ్యము సిద్ధించగా, సుదర్శన పురుషునకు సార్వభౌమసాదృశ్యము లభించును. సమస్త భూమండలమును ఏకచ్ఛత్రముగా పాలించు చక్రవర్తి తనను అర్థించిన వారికి సకలసంపదలను ప్రసాదించునట్లు సర్వలోకములకు ప్రభువగు సుదర్శనపురుషుని ఆశ్రయించిన వారికి ఐహికసంపద ఆముష్మిక మోక్షసంపద లభించునని వ్యంగ్యము.

**తాత్పర్యము :-**

రాక్షసులపై విజయయాత్రలకు పోవు సమయమున నిక్షేపణ, భస్మీకరణాది రూపములైన తన సంచారములచే ముల్లోకములయందు ప్రకాశించు ప్రతాపము కల్గినవాడు సుదర్శన మూర్తి. తనమంత్రమును ప్రయోగసిద్ధాంతసారముగ మనస్సులో జపించువారికి శత్రు జయమును ప్రసాదించువాడు. చంద్రమండలమును ఆసనముగ చేసుకొనియున్నవాడు. అట్టి సుదర్శనపురుషుడు మీకు సమస్త సంపదల నొసంగుగాక.

**వ్యాఖ్యానము :-**

చిత్రాకారైరితి॥ చిత్రాం-నిష్పేషణ భస్మీకరణ ఖండనలుంఠన కుట్టనాది భేదేన నానాప్రకారాః ఆకారాః రూపాణి యేషు తైః॥ స్వచారైః స్వస్వపరిభ్రమణైః మితసకల జగత్ పరిచ్ఛిన్న నిఖిల భువనః॥ జాగరూక ప్రతాపః నిస్తంద్ర ప్రతాపః ప్రతాపో యస్యసః॥ మంత్రం సౌదర్శనం మనుం। తంత్రానురూపం ప్రయోగసిద్ధాంతానురూపం। మనసి హృదయే। కలయతో అవర్తయతః॥ ఆత్మగుహ్యాన్ ఆత్మ స్వవిషయే రహస్యాన్। మంత్రం యత్నేన గోపయే దిత్యుక్తత్వాత్ ఆత్మభక్తా నిత్యర్థః॥ మానయన్ సంభావయన్ ఉపలాలయన్నిత్యర్థః పంచాంగ స్ఫూర్తి నిర్వర్తిత రిపువిజయః- పంచాంగస్య న్యాసస్య॥ స్ఫూర్త్యా నిర్వర్తితో నిష్పాదితః॥ రిపువిజయే ప్రస్తుతే సతి పంచాంగ న్యాసః కర్తవ్యః॥ రిపు సంహారే కర్తవ్యేసతి షడంగన్యాసకర్తవ్యః॥ ఇతి మంత్రానుసంధాన క్రమః యద్వా- పంచాంగాని నేమ్యర నా భ్యక్షాణి నేమ్యాద్యంతర్భూత జ్వాలాపృథ గంగత్వేనోపచర్యతే। తేషాం స్ఫూర్త్యా నిర్వర్తితః॥ రిపువిజయో యేన సః॥ షణ్ణాం గుణానాం- జ్ఞానశక్తి బలైశ్వర్య వీర్యతేజసాం। ధామస్థానం। రాజానసస్థః

చంద్రమండల మాసనీకృత్య స్థితః। చక్రమధ్యవర్తీ పురుషః। భవతాం లక్ష్మీం వితరత్విత్యర్థః॥

చిత్రాకారైః కాహళికాది రూపభేదేన నానాప్రకార రూపైః। స్వచారైః స్వస్యగూఢ పురుషైః। మిత సకలజగజ్జాగరూక ప్రతాపః-ప్రమిత సకల భువనే ప్రస్ఫురత్ప్రతాపః। మంత్రం గుప్తవాదం। వేదే భేదే గుప్తపదే మంత్ర॥ ఇత్యమరః। తత్రానురూపం బలానుగుణం "తంత్రం ప్రధానే సిద్ధాంతే తంతువాయే పరిచ్ఛదః" ఇత్యమరః। మనసి కలయతః విచారయతః। ఆత్మగృహ్యాన్ స్వకీయ పురుషాన్ మానయన్। పంచాంగస్ఫూర్తిః నిర్వర్తిత రిపువిజయః-కర్మణామారంభోపాయః పురుష ద్రవ్య సంపత్ వినిపాత ప్రతికారః దేశకాలవిభాగః కార్యసిద్ధిశ్చేతి పంచాంగాని। తేషాం స్ఫూర్త్యా నిష్పాదితః। శత్రువిజయో యస్యసః। షణ్ణాంగుణానాం సంధినిగ్రహ యానాసనద్వైధీభావ సమాశ్రయాణాం। ధామస్థానం। రాజాసనస్థః సింహాసనస్థః భవతాం లక్ష్మీం వితరతు॥

నానాప్రకార ప్రచారై స్ఫురత్ప్రతాపాగ్నిర్మంత్రం తంత్రానుగతిం చింత యతో మానయన్ స్వీయాన్ పంచాంగ విభవ నిర్వర్తితరిపు విజయశ్చ షడ్గుణావాస రాజాసనాధిరూఢో వితరతు లక్ష్మీం సచక్రవర్తీత్యర్థః॥

**అక్షావృత్తాభ్రమలా న్యర వివర లుఠచ్చంద్ర చండ ద్యుతీని**
**జ్వాలా జాలావలీఢ స్ఫుట దుడుపటలీ పాండు దిఙ్మండలాని।**
**చక్రాంతాక్రాంత చక్రాచల చలిత మహీచక్రవాళార్తశేషాణి**
**అస్త్రగ్రామాగ్రిమస్య ప్రదదతు భవతాం ప్రార్థితం ప్రస్థితాని ॥ 83**

*టీకా :-*

**అక్షావృత్తాభ్రమాలాని**= ఇరుసునందు సుడితిరుగుచున్న మేఘపంక్తులు కల్గినట్టియు,

**అర వివర లుఠ చ్చంద్ర**
**చండద్యుతీని** = ఆకుల రంధ్రములయందు దొరలుచున్న చంద్రసూర్యులు కల్గినట్టియు.

**జ్వాలావలీఢ స్ఫుటదుడుపటలీ**
**పాండుదిఙ్మండలాని**= కాంతిపుంజములచే తాకబడి పగులుచున్న

నక్షత్రసమూహములా యనునట్లు తెల్లనయిన దిఙ్మండలము కలిగిన ట్టియు,

**చక్రాంతాక్రాంత......శేషాణి,**

| | | |
|---|---|---|
| **చక్రాంత** | = | సుదర్శనచక్రముయొక్క అంచుచే, |
| **ఆక్రాంత** | = | వ్యాపింపబడిన, |
| **చక్రాచల** | = | లోకాలోకపర్వతముగలిగినవికనుకనే, |
| **చలిత** | = | మిక్కిలి కదలుచున్న, |
| **మహీచక్రవాళ** | = | భూమండలముచే, |
| **ఆర్త** | = | పీడింపబడిన, |
| **శేషాణి** | = | ఆదిశేషుడు కలిగినట్టి, |
| **అస్త్రగ్రామాగ్రిమస్య** | = | అస్త్రశ్రేష్ఠమగు సుదర్శనచక్రముయొక్క, |
| **ప్రస్థితాని** | = | ప్రయాణములు, |
| **భవతాం** | = | మీకు, |
| **ప్రార్థితం** | = | అభిలషితార్థమును, |
| **ప్రదదతు** | = | ఇచ్చుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనపురుషుడు మేఘమండల సమీపమునకు వెళ్ళినపుడు మేఘములు ఇరుసునందు తగుల్కొని గిరగిరతిరుగుచుండును. చంద్రసూర్యమండల సమీపమునకు వెళ్ళునపుడు సూర్యచంద్రులు సుదర్శనచక్రముయొక్క ఆకులరంధ్రములయందు దొరలుచున్నట్లుండును. సుదర్శనజ్వాలలు తాకినంతమాత్రముననే నక్షత్రములు పగిలినట్లు తెల్లని కాంతులు దిక్కుల వ్యాపించుచుండును. సుదర్శనముయొక్క అంచులు భూమికాధార భూతమగు చక్రవాళ పర్వతమునందు వ్యాపించినంతనే చక్రవాళ పర్వతముతోడ భూమండలమంతయు కదులు చుండును. ఆభూమిని మోయలేక ఆదిశేషుడు శ్రమ చెందుచుండును. సుదర్శన పురుషుడు భూమ్యాకాశములయందు అప్రతిహతమగు గమనముగలవాడు. సాటిలేని ప్రభావము గలవాడు అట్టి సుదర్శనసంచారములు మీకోరికలను నెరవేర్చుగాక!.

16

**వ్యాఖ్యానము :-**

అక్షేతి॥ అక్షావృత్తా భ్రమాలాని-అక్షేఆవృత్తాః పౌనఃపున్యేన కృతావర్తనా

అభ్రమాలా మేఘపంక్తిర్యేషాం తాని। అరవివరలుఠచ్చంద్రచండద్యుతీని- అరాణాం వివరే లుఠంతౌ దివాకర నిశాకరౌయేషాంతాని। జ్వాలా జాలావలీఢస్ఫుటదుడుపటలీ పాండు దిఙ్మండలాని-జ్వాలానాం జాలాని సమూహాః తైరవలీఢా ఆస్వాదితాస్స్పృష్టేత్యర్థః! అతఏవ స్ఫుటంతీ విశీర్యంతీ। ఉడుపటలీ నక్షత్రసమూహః।తయా పాండుధవళం దిఙ్మండలంయేషాంతాని। అస్త్రగ్రామాగ్రి మస్య -అస్త్ర సమూహశ్రేష్ఠస్య। ప్రస్థితాని ప్రయాణాని।భవతాం ప్రార్థితమభిలషితార్థం। ప్రదదతు వితరతు॥

అక్షాధ్వాధ్వనీవ దండాయమాన మేఘపరంపరారమణీయాని అరవివర పరివర్తమాన చంద్ర సూర్యాణి జాజ్జ్వల్యమాన జ్వాలావిలాస సంస్పర్శ సంచూర్ణిత నక్షత్రక్షోదవల్లక్షిత దిశా మండలాని చక్రనేమి విక్రమాక్రాంత చక్రవాళాచల ప్రచలిత భూచక్ర నిష్పీడిత శేషఫణా మండలాని శస్త్రరాజ ప్రస్థితాని భవతాం ప్రార్థితార్థం ప్రదదత్విత్యర్థః॥

**శూలం త్యక్తాత్మశీలం సృణిరణుకఘృణిః పట్టిస స్పష్టసాదః**
**శక్తి శ్శాలీనశక్తిః కులిశ మకుశలం కుంఠధారః కుఠారః।**
**దండశ్చండత్వ శూన్యో భవతి తను ధనుర్యత్పురస్తా త్స వః స్తాత్**
**గ్రస్తాశేషాస్త్రగర్వో రథచరణపతిః కర్మణే శార్మణాయ॥ 84**

**టీకా :-**

| | | |
|---|---|---|
| **యత్పురస్తాత్** | = | ఏసుదర్శన పురుషునిముందు, |
| **శూలం** | = | శూలాయుధము, |
| **త్యక్తాత్మశీలం** | = | విడువబడిన శత్రుసంహారరూపమగు తన స్వభావముగల్గియున్నదో, |
| **సృణిః** | = | అంకుశము, |
| **అణుక ఘృణిః** | = | నశించినకిరణములుగలదో, |
| **పట్టిసః** | = | పట్టసాయుధము, |
| **స్పష్టసాదః** | = | ప్రత్యక్షమగు పగులుట కలిగినదో, |
| **శక్తిః** | = | శక్త్యాయుధము, |
| **శాలీనశక్తిః** | = | ఉపయోగపడని సామర్థ్యముకలదో, |

| | | |
|---|---|---|
| కులిశం | = | కులిశాయుధము, |
| అకుశలం | = | నేర్పు చెడినదగునో, |
| కుఠారః | = | గండ్రగొడ్డలి, |
| కుంఠధారః | = | మొక్కవోయిన పదును గలదగునో, |
| దండః | = | దండాయుధము, |
| చండత్వశూన్యః | = | క్రౌర్యము లేనిదగునో, |
| ధనుః | = | ధనుస్సు, |
| తను | = | క్షీణించినదిగా; |
| భవతి | = | అగుచున్నదో, |
| గ్రస్తాశేషాస్త్రగర్వః, | | |
| గ్రస్త | = | తొలగింపబడిన, |
| అశేషాస్త్ర | = | సమస్తాయుధములయొక్క, |
| గర్వః | = | అహంకారముగల, |
| సః | = | అట్టి, |
| రథచరణపతిః | = | సుదర్శనచక్రాధిపతి, |
| వః | = | మీయొక్క, |
| శార్మణాయ | = | బ్రహ్మానందసాధనమగు, |
| కర్మణే | = | కర్మ కొరకు, |
| స్తాత్ | = | అగుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనపురుషుని యెదుట శూలమువున్నగు ఆయుధములన్నియు తమతమ శక్తిని పోగొట్టుకొని శత్రుసంహారమును చేయలేక గర్వమువిడచియుండును. ఈతని ఎదుట ఏ అస్త్రములును నిలువజాలవు. అట్టి సుదర్శనపురుషుడు మీకు బ్రహ్మా నందము నొసంగుగాక.

**వ్యాఖ్యానము :-**

శూలమితి॥ యత్పురస్తాత్, యస్య పురుషస్య। పురస్తాత్ - పురతః । శూలం త్యక్త్వాత్మశీలం శత్రు సంహార నైపుణ్య రూప స్వభావో యేన తత్,।

సృణిరంకుశం। అణుకాః నష్టాః, ఘృణయః కిరణాః యస్యసః। అణుక ఘృణిః పట్టిశః ఆయుధ విశేషః। స్పష్టసాదః -స్పష్టం ప్రత్యక్షం సాదః విశరణం యస్య సః "స్యాదధృష్టేతు శాలీన" ఇత్యమరః, కులిశం వజ్ర మకుశలమ చతురం। కుఠారః పరశుః। కుంఠధారః- కుంఠా అనిశితా ధారా యస్యసః। దండః యమాయుధం చండత్వశూన్యః- చండత్వేన క్రౌర్యేణ। శూన్యః వినాకృతః। ధను శ్చాపః । తను క్షీణంభవతి। గ్రస్తాశేషాస్త్రగర్వః-గళిత సర్వప్రహరణాహంకారః। స రథ చరణపతిః- సుదర్శనాధిపతిః వః శర్మణో బ్రహ్మానందస్య సాధనం। శార్మణం తస్మై శార్మణాయ కర్మణే। స్తాత్ భూయాత్॥

శూలం విముక్త శీలం, వజ్రం తేజఃపరంపరాహీనం శక్తి ర్విలీనశక్తిః పట్టసాయుధం భీత మంకుశ మంశువిహీనం పరశుః పరుషత్వధర్మనిర్ముక్తః దండః ఖండితగర్వః చాప స్తనుతామవాప యస్యాగ్రత స్స వ స్స్యాత్ ఖండిత సర్వాస్త్ర గర్వసంపత్తిః రథచరణ నాయకోఽయం శర్మణే నిత్యమిత్యర్థః ॥

**క్షుణ్ణాజానేయ బృందం క్షుభిత రథగణం సన్నసాన్నాహ్యయూథం**
**క్ష్వేళాసంరంభ హేలాకలకల విగళత్పూర్వ గీర్వాణగర్వమ్ ।**
**కుర్వాణస్సాంపరాయం రథచరణపతి స్స్వయసీం వః ప్రశస్తిం**
**దుగ్ధాం దుగ్ధాబ్ధి భాసం భయవివశ శునాసీర నాసీరవర్తీ ॥ 85**

*టీకా :-*

**భయవివశ...నాసీరవర్తీ,**

**భయ** = భయముచే,

**వివశ** = మైమరచియున్న,

**శునాసీర** = దేవేంద్రుని యొక్క,

**నాసీరవర్తీ** = సేనాముఖమున నున్నవాడై, ('పురుహూత! భయపడకుము, నే నొక్కడనే సకల రాక్షససైన్యముల భస్మము జేయగలన అని ధైర్యము పలుకుచు సేనకుముందు నడచు నని యర్థము.)

**క్షుణ్ణ-బృందం,**

**క్షుణ్ణ** = పొడిచేయబడిన,

ఆజానేయబృందం = ఉత్తమాశ్వముల సముదాయము కల్గునట్లుగను,
క్షుభితరథగణం = కలత పెట్టబడిన అనగా తుత్తుమురుగ చేయబడిన రథసమూహము కల్గునట్లుగను,
క్ష్వేళాసంరంభ = సింహనాదార్భటులచేతను,
హేలాకలకల = రథములచే రథములనువిరచుట, గుఱ్ఱములచే గుఱ్ఱముల చంపుట, సైనికులచే సైనికులను మర్దించుట, మదపుటేనుగులచే మదపుటేనుగుల నీల్గించుటమున్నగు;
సన్న సాన్నహ్యాయూథం=సమరవిహారకోలాహలములచేతను,
విగళత్ = తొలగిన,
పూర్వగీర్వాణ గర్వం= రాక్షసులయొక్క గర్వముకల్గునట్లుగను,
సాంపరాయం = యుద్ధమును,
కుర్వాణః = చేయువాడగు,
రథచరణపతిః = సుదర్శన పురుషుడు,
వః = మీకు,
స్థేయసీం = స్థిరతరమగు,
దుగ్ధాబ్ధిభాసం = పాలసముద్రపు కాంతిబోలు కాంతిగల,
ప్రశస్తిం = కీర్తిని,
దుగ్ధాం = నిండించుగాక!.

**తాత్పర్యము :-**

దేవేంద్రుడు రాక్షసుల ధాటికి ఓర్వలేక భయముతో మైమరచియుండెను. అంతట సుదర్శనపురుషుడు దేవేంద్రునకు ముందునిలచి ఆ రాక్షసుల గుఱ్ఱములనుచంపి, రథములను నుగ్గునుగ్గుగావించి, యుద్ధగజములను చెండాడి, విజయోత్సాహముతో సింహనాదమును చేసెను. రక్కసుల గర్వమును అణచి దేవేంద్రునకు విజయమును చేకూర్చెను. అట్టి సుదర్శన మూర్తి మీకు శాశ్వతమును, నిర్మలమును, అగు కీర్తిని ప్రసాదించుగాక!.।।

**వ్యాఖ్యానము :-**

క్షుణ్ణేతి॥ ద్రుత సభయ శునాసీర నాసీరవర్తీ, భయేన వివశః ఆత్మానం పరానప్యజానాన ఇత్యర్థః॥సచాసౌ పురందరశ్చ తస్య నాసీరవర్తీ అగ్రయాయీ। హే పురుహూత! భయం మాగాః అహమేకఏవ సర్వానసురాన్ భస్మీకరిష్యామీతి వదన్ యుద్ధసన్నద్ధః పురతఏవ ధావతీత్యర్థః॥పాఠాంతరేతు-భయేన సహిత స్సభయః సచాసౌ శునాసీరశ్చ ద్రుతః పలాయితశ్చాసౌ సభయ శునాసీరశ్చ తస్య పురోవర్తీ, క్షుణ్ణాజానేయ బృందం। అజానేయానాం ఉత్తమాశ్వానాం। బృందం సమూహః॥ క్షుణ్ణమా జానేయ బృందం యస్మిన్ కర్మణి తత్। "అజానేయాః కులీనాశ్వా" ఇత్యమరః॥ క్షుభిత రథగణం- క్షుభితః క్షోదం ప్రాపితః ఝర్ఝురీకృత ఇత్యర్థః॥ తాదృశ స్యందన సమూహో యస్మిన్ కర్మణితత్। సన్న సాన్నాహ్యాయూథం।సమూహో యస్మిన్ కర్మణి తత్ "సాన్నాహ్యాః స్సమరోచిత" ఇత్యమరః॥ క్ష్వేళా సంరక్షణ। హేలాకలకల విగళత్పూర్వ గీర్వాణగర్వం- క్ష్వేళాః జయనిమిత్తకోల్లాసజనిత సింహనాదాః॥ తాసాం సంరంభాః సంభ్రమాశ్చ। హేలాః రథేన రథ భంజనం, హయేన హయతాడనం, భటేన భటమారణం, గజేన గజతాడన మిత్యేవమాదికాః క్రీడాః॥ తాసాం కలకలాః కోలాహలాశ్చ। తై ర్వినిర్గళత్ నిర్గచ్ఛత్। పూర్వ గీర్వాణానాం దైతేయానాం। గర్వోఽహంకారో యస్మిన్ కర్మణి తత్ । సాంపరాయం యుద్ధం కుర్వాణః॥ రథచరణపతిః సుదర్శనః॥ వః స్థేయసీం స్థిరతరాం। దుగ్ధాబ్ధిభాసం దుగ్ధాబ్ధేః పయః పయోధేః॥ భా ఇవ భాః యస్యాస్సా తాదృశీం। కీర్తిం ప్రశస్తిం। దుగ్ధాం పూరయతు ప్రచురయతు॥

చూర్ణకృతోత్తమాశ్వ రథగజనికురుంబం, సింహనాద విజృంభణైః హేలాకోలాహలైశ్చ చర్వితం పూర్వగీర్వాణగర్వం సాంపరాయం కుర్వాణః పురందర భయసంహార రథచరణపతి ర్భవతాం పయఃపారావార కల్లోలసల్లాపినీ మాచంద్రస్థాయినీం కీర్తిం ప్రచురయత్విత్యర్థః॥85

**ద్రుహ్యద్దోశ్శాలి మాలి ప్రహరణ రభసోత్తానితే వైనతేయే**
**విద్రాతి ద్రాక్ప్రయుక్తః ప్రధనభువి పరావర్తమానేన భర్త్రా।**
**నిర్జిత్య ప్రత్యనీకం నిరవధిక చరద్దాస్తి కాశ్వీయరథ్యం**
**పథ్యం విశ్వస్య దాశ్వాన్ ప్రథయతు భవతో హేతిరింద్రానుజస్య॥ 86**

టీకా :-

ద్రుహ్యాదితి॥

ద్రుహ్యత్-ఉత్తానితే,

| | | |
|---|---|---|
| ద్రుహ్యత్ | = | శత్రువులను మర్దింప సమర్ధములగు, |
| దోః | = | భుజములతో, |
| శాలి | = | ప్రకాశించుచున్న, |
| మాలి | = | మాలియనెడి రాక్షసునియొక్క |
| ప్రహరణ రభస | = | గదాతాడనముల వేగముచే, |
| ఉత్తానితే | = | విముఖుడుగా చేయబడిన, |
| వైనతేయే | = | గరుత్మంతుడు, |
| ద్రాక్ | = | శీఘ్రముగా, |
| విద్రాతిసతి | = | పరుగిడువాడగుచుండగా, |
| ప్రధనభువి | = | యుద్ధభూమియందు, |
| పరావర్తమానేన | = | శత్రువున కభిముఖముగా మరలినట్టి, |
| భర్త్రా | = | ప్రభువగు నారాయణునిచే, |
| ప్రయుక్తః | = | ప్రయోగింపబడినదై, |

నిరవధిక...రథ్యం,

| | | |
|---|---|---|
| నిరవధిక | = | ఎల్లలేనట్టియు, |
| చరత్ | = | సంచరించుచున్న, |
| హాస్తిక | = | ఏనుగులగుంపును, |
| ఆశ్వీయ | = | గుఱ్ఱములదండును, |
| రథ్యం | = | రథసమూహమును కల్గినట్టి, |
| ప్రత్యనీకం | = | శత్రుసైన్యమును, |
| నిర్జిత్య | = | జయించి, |
| విశ్వస్య | = | ప్రపంచమునకు, |
| పథ్యం | = | మేలును, |
| ధాశ్వాన్ | = | ఇచ్చునట్టి, |
| ఇంద్రానుజస్య | = | ఉపేంద్రునియొక్క |

హేతిః = ఆయుధము,
భవతః = మిమ్ములను,
ప్రథయతు = ప్రసిద్ధి నొందించుగాక.

**తాత్పర్యమువ :-**

శత్రుసంహార సమర్థములైన భుజములుగల మాలియనెడి రాక్షసునియొక్క గదా ప్రహారములచే గరుత్మంతుడు సంగ్రామవిముఖుడై పరుగిడుచుండగా, ఆమాలికి ఎదురు నిలచిన శ్రీమన్నారాయణుడు సుదర్శనచక్రమును ప్రయోగించెను. ఆసుదర్శనమూర్తి శత్రు సైన్యమును గెల్చి, ముల్లోకములకు మేలు చేకూర్చెను. అట్టి సుదర్శనాయుధము మీకు కీర్తి నొసంగుగాక!॥

**వ్యాఖ్యానము :-**

ద్రుహ్యతి॥ ద్రుహ్యద్దోశ్శాలి మాలి ప్రహరణ రభసోత్తానితే, ద్రుహ్యతి-శత్రు నిరసన సమర్థే తేచ తే దోషీ చ భుజౌ తాభ్యాం। శాలతఇతి శాలీ రమణీయ స్సచాసౌ మాలీచ, అథవా ద్రుహ్యంశ్చాసౌ దోశ్శాలి మాలీచ తస్య ప్రహరణాని గదాతాడనాని తేషాం రభసోరయః తేన ఉత్తానితే విముఖీకృతే□□। వైనతేయే। ద్రాక్ శీఘ్రం। విద్రాతి పలాయమానే ప్రధావతిసతి। ప్రధన భూః యుద్ధభూమౌ। పరావర్తమానేన ప్రతిపక్షాభిముఖంప్రతి నివర్తమానేన। భర్త్రా ప్రయుక్తః నిరవధిక చరద్ధాస్తికాశ్వీయరథ్యం- హాస్తికం-గజబృందం ఆశ్వీయం-హయబృందం చ। నిరవధికా అవిద్యమానసీమా నిస్సంఖ్యా శ్చరంత్యో వర్తమానాః। హాస్తికాశ్వీయ్య రథ్యాః యస్య తత్ । ప్రత్యనీకం ప్రత్యర్థి సైన్యం। నిర్జిత్య। విశ్వస్య త్రిలోక్యాః। పథ్యం-హితం। దాశ్వాన్ సాహ్యాన్। "మీడ్వాంశ్చేతి" నిపాతనా ద్ధాశ్వాన్ శబ్దస్సాధుః। ఇంద్రానుజ స్యోపేంద్రస్య। హేతిరాయుధః। భవతో యుష్మాన్। ప్రథయతు ప్రఖ్యాపయతు॥

ప్రత్యర్థి మారణ కాలదండ భుజదండమండిత మాలినామధేయ రాక్షస గదాప్రహార పరాఙ్ముఖీకృతే వైనతేయే ప్రధావతిసతి, భయవిహ్వలం గరుడ మనివార్యైన గరుత్మ న్మాంసలాంస పీవరపీఠ మధ్యాసనేనైవ ప్రతిపక్షాభిముఖం ప్రతి నివర్తమానేన స్వామినా ప్రయుక్త స్సన్, రథగజహయ భయసమాకీర్ణం శత్రుసైన్యం చ భస్మీకృత్య విశ్వహితం కుర్వాణః, శక్రానుజ హేతిః యుష్మాన్ ప్రఖ్యాపయ త్విత్యర్థః॥

నందిన్యానంద శూన్యే గళతి గణపతౌ వ్యాకులే బాహులేయే
చండే చండత్వకుంఠే ప్రమథ పరిషది ప్రాప్తవత్యాం ప్రమాదమ్।
విచ్ఛిద్యాజౌ బలిష్ఠం బలిజ భుజవనం యోదదా వాదిభిక్షోః
భిక్షాం తత్ప్రాణ రూపాం స భవదకుశలం కృష్ణ హేతిః క్షిణోతు ॥ 87

టీకా :-

| | | |
|---|---|---|
| ఆజౌ | = | యుద్ధమునందు, |
| నందిని | = | నందీశ్వరుడు, |
| ఆనందశూన్యే | = | సంతోషము లేనివాడగు చుండగా, ఎల్లప్పుడును ఆనందించు నంది సుదర్శనాయుధభయంబున నిత్యదుఃఖితుడయ్యె నని అర్థము. |
| గణపతౌ | = | గజాననుడు, |
| గళతిసతి | = | తొలగించు చున్న వాడగుచుండగా, |
| బాహు లేయే | = | కుమారస్వామి, |
| వ్యాకులే | = | కలతచెందిన వాడగుచుండగా, |
| చండే | = | చండుడను పేరుగల ప్రమథుడు, |
| చండత్వకుంఠే | = | చండత్వమును కోల్పోయిన వాడగుచుండగా, |
| ప్రమథపరిషది | = | ప్రమథగణము, |
| ప్రమాదం | = | ఆపదను, |
| ప్రాప్తవత్యాం | = | పొందినదగుచుండగా, |
| బలిష్ఠం | = | మిక్కిలి బలమైన; |
| బలిజ భుజవనం | = | బాణాసురుని భుజములనియెడి అరణ్యమును, |
| విచ్ఛిద్య | = | ఛేదించి, |
| ఆదిభిక్షోః | = | మొదటి భిక్షువగు శంకరునకు, |
| తాత్ప్రాణరూపాం | = | బాణాసురుని ప్రాణరూపమగు, |
| భిక్షాం | = | భిక్షను, |
| యః కృష్ణహేతిః | = | ఏ విష్ణ్వాయుధ మగు సుదర్శనము, |
| దదౌ | = | ఇచ్చెనో, |
| సః | = | ఆ సుదర్శనాయుధము, |

**భవత్ అకుశలం** = మీయొక్క అమంగళమును,
**క్షిణోతు** = నశింపజేయుగాక.

**తాత్పర్యము :-**

బాణాసురయుద్ధమందు శంకరుడు తన భక్తుడగు బాణాసురుని రక్షింప సపరివారుడై యేతెంచెను. ఆ యుద్ధమున, శంకరునకు ఇష్టుడును నిత్యము ఆనందించు వాడగుటచే నందియని పేరుగాంచిన నందీశ్వరుడు సుదర్శన భగవానుని కరాళజ్వాలలకు తాళలేక పరాఙ్ముఖుడై పరాజయ పరాభవముతో నిత్యదుఃఖితుడయ్యెను. తోరంపుబొజ్జతో అడుగువేయుటకును శక్తిలేక ఆ వినాయకుడు పరుగిడుచుండెను. శక్తిధరుడగు కుమారస్వామి శక్తిహీనుడయ్యెను. చండుడను ప్రమథుడు చండత్వము గోల్పోయెను. ఈవిధముగా సుదర్శనము శివపరివారమును ఆపదలపాలుచేసి బాణాసురుని సహస్రబాహువులనెడి కాఅడవిని ఛేదించెను. ఆదిభిక్షువగు శంకరుడు బాణాసురుని ప్రాణముల నిల్పుమని తన్నా శ్రయింపగా వాని ప్రాణములను భిక్షగా నొసంగెను. అట్టి సుదర్శనాయుధము మీ అశుభంబులను పోగొట్టుగాక!

**వ్యాఖ్యానము :-**

నందినీతి॥ఆజౌయుద్ధే। నందిని నందీతి శంకరప్రియభూతః కశ్చనప్రమథః। తస్మి న్నానంద శూన్యే ఆనందరహితేసతి। సదాసుఖితోఽపి నందీ సుదర్శన భయాన్నిత్యదుఃఖీ బభూవేత్యర్థః గణపతౌ గజాననే గళతిసతి।బాహులేయే-స్కందే। వ్యాకులే ఇతికర్తవ్యతా మూఢేసతి। చండే చండనామధేయే। ప్రమథే చండత్వకుంఠే। భయ ముకుళితేసతి। ప్రమథపరిషది రుద్రభక్తసమూహే।ప్రమాద మేవంప్రకారేణ విలోడనం ప్రాప్తవత్యాంసత్యాం। బలిష్ఠం బలవత్తరం బలిజ భుజవనం బాణాసుర బాహుకాననం। విచ్ఛిద్య లూత్వా విపాట్యేతి యావత్। ఆది భిక్షోః భిక్షుకాణా। మాద్యస్య కాపాలికస్య శివస్య। తత్ప్రాణరూపాం బాణాసుర ప్రాణరూపాం భిక్షాం। యః కృష్ణహేతిః దదౌ వితతార । సః కృష్ణహేతి। ర్భవద కుశలం భావత్క మమంగళం। క్షిణోతు నాశయతు॥

అమందానందమందిరం నందినం కందళితదుఃఖవిహ్వలం విధాయ, తుందిల మేకదంతం పలాయనపరాయణం కృత్వా, శక్త్యాయుధం షణ్ముఖం శక్తివియుక్తం విరచయ్య, ప్రచండపరాక్రమం చండం భయముండితం

నిర్మాయ, సర్వత్రస్తేషు ప్రమథేషు పలాయితేషు సత్సు బాణాసుర బాహాటవీం ప్రహార ప్రహారం ప్రహస్య బాణప్రాణరక్షార్థం శరణాగతాయ శంకరాయ తత్ర్పాణ రూపాం భిక్షాం ప్రదదానః సుదర్శనపూరుషో భవతా మమంగళజాతం నిరస్యత్విత్యర్థః॥

రక్తౌఘాభ్యక్త ముక్తాఫల లులిత లసద్వీచివృద్ధౌ మహాబ్ధౌ
సంధ్యా సంబంధ తారాజలధర శబలాకాశ నీకాశకాంతౌ ।
గంభీరారంభ మంభశ్చర మసురకులం వేదవిఘ్నం వినిఘ్నన్
నిర్విఘ్నం వః ప్రసూతాం వ్యపగతవిపదం సంపదం చక్రరాజః॥ 88

*టీకా :-*

రక్తౌఘ..వీచివృద్ధౌ,

| | | |
|---|---|---|
| రక్తౌఘ | = | నెత్తుటిప్రవాహముచే, |
| అభ్యక్త | = | తడిసిన, |
| ముక్తాఫల | = | ముత్తియములతో, |
| లులిత | = | చలించి, |
| లసత్ | = | ప్రకాశించుచున్న, |
| వీచివృద్ధౌ | = | తరంగసమృద్ధి గలది కనుకనే, |

సంధ్యాసంబంధ..కాంతౌ,

| | | |
|---|---|---|
| సంధ్యా సంబంధ | = | సంధ్యాకాలసంబంధముగల, |
| తారా | = | నక్షత్రముల చేతను, |
| జలధర | = | మేఘముల చేతను, |
| శబల | = | చిత్రవర్ణముగల, |
| ఆకాశనీకాశ | = | ఆకాశముతోసమానమగు, |
| కాంతౌ | = | కాంతిగల, |
| మహాబ్ధౌ | = | మహాసముద్రము నందు, |
| అంభ శ్చరం | = | జలచరాకారము గల్గినట్టియు, |
| గంభీరారంభం | = | గంభీరమగు ప్రయత్నముగల, |
| వేదవిఘ్నం | = | వేదములకు విఘ్నరూపమగు (వేదముల |

| | | |
|---|---|---|
| | | నపహరించిన) |
| **అసుర కులమ్** | = | రాక్షస సమూహమును, |
| **నిర్విఘ్నం** | = | విఘ్నములేకుండునట్లు, |
| **వినిఘ్నన్** | = | చంపినట్టి, |
| **చక్రరాజః** | = | సుదర్శన పురుషుడు, |
| **వ్యపగత విపదమ్** | = | పోగొట్టబడిన ఆపదలుగల, |
| **సంపదమ్** | = | సంపదను, |
| **వః** | = | మీకు, |
| **ప్రసూతామ్** | = | ప్రసాదించుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనమూర్తి సముద్రములో దాగియున్న రాక్షసులను సంహరించెను. ఆసమయమున వారి శరీరములనుండి ప్రవహించిన నెత్తుటివరదచే సముద్రమందలి ముత్యములును, తరంగములును తడిసి ఎఱ్ఱబారినవి. అపుడు ఆసముద్రము సంధ్యాకాలమున ఎఱ్ఱబారిన నక్షత్రములతోను, మేఘములతోను; పలువర్ణములతో ప్రకాశించు ఆకాశమువలె నుండెను. అట్టి సముద్రములో వేదములను అపహరించి జలచరాకారమున దాగియున్న రాక్షసులను నిశ్శేషముగా సంహరించిన సుదర్శనమూర్తి మీకు పరబ్రహ్మానందమును ప్రసాదించుగాక!॥

**వ్యాఖ్యానము :-**

రక్తౌఘేతి॥ రక్తౌఘాభ్యక్త ముక్తాఫల లులిత లసద్వీచివృద్ధిః-చలత్తరంగ సమృద్ధి ర్యస్యసః సంధ్యాసంబంధ.....కాంతౌ। సంధ్యాసమ్బన్ధా స్తారాః నక్షత్రాణి జలధరా-మేఘాశ్చ తైః। శబలః శ్వైత్యశోణిమ్నోః సాంకర్యేణ। సంధ్యావర్ణ శ్శబలతా సచాసావాకాశశ్చ తేన। నీకాశా సంకాశా। కాన్తి ర్యస్యసః తస్మిన్మహాబ్ధౌ, రక్తౌఘాభ్యక్త ముక్తాఫల తరఙ్గ పరమ్పరా సంవలిత స్సాగరః। సంధ్యారాగ రంజిత తారాగణ మేఘరేఖా పరమ్పరా సమంచిత వియత్తల సంకాశః ప్రకాశత ఇత్యర్థః। అంభశ్చర మంభసిచరతీ త్యంభశ్చరం। జలచరాకారితం భూత్వా। అతఏవ గంభీరా -రమ్యం-కార్యాను మేయోద్యోగం। వేదవిఘ్నం- వేదాయత్తం। అసురకులం- దానవ నికురుంబం। నిర్విఘ్నం-

నిష్ప్రుత్వ్యూహం యథాభవతితథా। వినిఘ్నన్-నిర్మూలయన్। చక్రరాజః సుదర్శనపురుషః। వ్యపగతవిపదం-నిరస్తసమస్త విపత్పరంపరాం।సంపదం ప్రసూతాం, ప్రస్నుతాం॥

విదళిత విపక్షవిగ్రహనిర్యద్రుధిర ధారాభ్యక్త ముక్తాఫలతుంగ తరంగ సుషమాముషీ మహాబ్ధౌ జలచరాకారేణ విహరమాణం ప్రహారానుమేయ ప్రహారవ్యాపారం శ్రుతిగణ పరిహరణ ధురీణం అసురకులంనిర్విఘ్నం వినిఘ్నన్ చక్రరాజో నిరస్తసమస్తదుఃఖం బ్రహ్మస్వరూపా -నుభవజనితానందం దుగ్ధామిత్యర్థః॥

కాశీ విప్లోష చైద్యక్షపణ ధరణిజధ్వంస సూర్యాపిధాన-
గ్రాహద్వేధాత్వ మాలిత్రుటన ముఖకథా వస్తు సత్కీర్తిగాథాః।
గీయన్తే కిన్నరీభిః కనకగిరిగుహాగేహినీభి ర్యదీయాః
దేయాద్దైతేయవైరీ స సకలభువన శ్లాఘనీయాం శ్రియం వః॥ 89

టీకా :-

| | | |
|---|---|---|
| యదీయాః | = | ఏ సుదర్శన పురుషుని సంబంధములగు, |
| కాశీ విప్లోష......కీర్తిగాథాః, | | |
| కాశీవిప్లోష | = | కాశీ పట్టణమును గాల్చుటయు, |
| చైద్యక్షపణ | = | శిశుపాలుని సంహరిం చుటయు, |
| ధరణిజధ్వంస | = | నరకాసురునిసంహరించుటయు, |
| సూర్యాపిధాన | = | సైంధవవధార్థమై సూర్యు నాచ్ఛాదించుటయు, |
| గ్రాహద్వేధాత్వ | = | మొసలిని ఖండిం చుటయు, |
| మాలిత్రుటన | = | మాలియనెడి రాక్షసుని త్రుంచుటయు, |
| ముఖ | = | మొదలు గాగల, |
| కథా | = | వీరకృత్యములు, |
| వస్తు | = | అర్థముగాగల, |
| కీర్తిగాథాః | = | యశోగీతములను, |
| కనకగిరిగుహా గేహినీభిః | = | మేరుపర్వతగుహలో నివసించెడి, |

| | | |
|---|---|---|
| కిన్నరీభిః | = | కిన్నరాంగనలచే, |
| గీయన్తే | = | గానము చేయబడుచున్నవో, |
| సః | = | అట్టి, |
| దైతేయవైరీ | = | రాక్షసులకు శత్రువగు సుదర్శనపురుషుడు, |
| సకలభువన శ్లాఘనీయాం | = | సకలలోకములచే కొనియాడదగిన, |
| శ్రియం | = | సంపదను, |
| వః | = | మీకు, |
| దేయాత్ | = | ప్రసాదించుగాక. |

**తాత్పర్యము :-**

మేరుపర్వతగుహలయందు నివసించు కిన్నరాంగనలు సుదర్శన పురుషుని యొక్క వీర కృత్యములైన కాశీపట్టణమును కాల్చుట, శిశుపాలుని నరకాసురుని సంహరించుట, సైంధవ వధార్థమై సూర్యుని, కప్పివేయుట, గజేంద్రరక్షణకై మొసలిని ఖండించుట,మాలియను రాక్షసుని మట్టుపెట్టుట మొదలగువానిని గానము చేయు చున్నారు. అట్టి వీరకృత్యములుగల సుదర్శనపురుషుడు మీకు సర్వలోక శ్లాఘ్యమగు సంపదలను ఇచ్చుగాక!

**వ్యాఖ్యానము :-**

కాశీతి॥ కాశ్యాః విప్లోషః। చైద్యక్షపణం-శిశుపాల శిరఃఖండనం। ధరణిజ ధ్వంసః-నరకాసుర నిరసనం। సూర్యాపిధానం-సైంధవ వధార్థం దివాకరాచ్ఛాదనం। గ్రాహద్వేధాత్వం -నక్రశరీర విపాటనం। మాలిత్రుటన మాలినామక రాక్షసభంజనం। ముఖమాదిర్యాసాంతాః। యదీయాః యస్య-సుదర్శనపురుషస్య సంబంధిన్యః। కీర్తిగాథాః-కీర్తివిషయగీతయః। కనకగిరిగుహా గేహినీభిః తాభిః కిన్నరస్త్రీభిః। బహుధాగీయన్తే-ఆలప్యన్తే। దైతేయవైరీ-దితిసుత శత్రుః సుదర్శన పురుషఃసకలభువనశ్లాఘనీయాం-సమస్తజగత్పూజ్యాం । శ్రియం-సంపదం। దేయాత్-ప్రదద్యాత్ ॥

అమరగిరిగుహా గృహసంచారిణీభిః వంచిత సంచరత్కాంచనపాంచాలికా ప్రపంచాభిః కిన్నరవిలాసినీభిః సోల్లాసం గీయమాన కాశీదాహ, శిశుపాలశిరః

ఖండన, నరకాసురనిరసన, వాసరపతిపిధాన, గ్రాహనిగ్రహ, మాలినిర్మూలనాద్య నేకాపదాన గర్భకీర్తి విషయి ప్రబన్ధః సుదర్శన పురుష స్సకలభువనశ్లాఘ్య మైశ్వర్యం భవతాం దద్యాదిత్యర్థః॥

**నానావర్ణా న్వివృణ్వన్ విరచిత భువనానుగ్రహో న్విగ్రహోన్యః**
**చక్రేష్వష్టాసు మృష్టాసురవర తరుణీ కంఠ కస్తూరికేషు।**
**ఆతారా ద్వర్ణమాలావదిషు వసతి యః పూరుషో వ స్స వధ్యాత్**
**వృద్ధ్యై రుద్ధూత సత్త్వైరుపహిత మబహిర్ధ్వాన్త మధ్వాన్తవర్తీ ॥ 90**

**టీకా :-**

**యః పురుషః** = ఏ సుదర్శన పురుషుడు,
**మృష్టా-కంఠ కస్తూరి కేషు,**
**మృష్ట** = తుడువబడిన,
**అసురవర** = హిరణ్యాక్ష ప్రముఖ రాక్షస శ్రేష్ఠులయొక్క,
**తరుణీ** = పట్టపు రాణులయొక్క కంఠ = కంఠముల యందు, (వాసనకొరకుగాని, అలంకారము కొఱకుగాని పూయబడియున్న,)
**కస్తూరికేషు** = కస్తూరి కల్గినట్టియు,
**ఆతారాత్** = ఓంకారము మొదలుకొని,
**వర్ణమాలావధిషు** = అక్షరపంక్తివరకు కల్గినట్టియు, (ఈవిశేషణము లకు అష్టవిధ చక్రములు విశేష్యములు. ఆ యెనిమిది చక్రములలో మొదటిచక్రము ప్రణవము మంత్రముగాగలది. ఎనిమిదవ చక్రము అక్షరపంక్తి మంత్రముగా కలిగియు న్నది. లేక ప్రతి చక్రములోపల ఓంకారము చేతను, బయట అక్షరపంక్తిచేతను వేష్టితమై యున్నది. అహిర్బుధ్న్యసంహితలో చెప్పబడి యున్న అష్టవిధచక్రములు ఉండవలసిన క్రమము సంస్కృతవ్యాఖ్యలో చూచుకొనునది.)

| | | |
|---|---|---|
| అష్టాసు | = | ఎనిమిదివిధములగు, |
| చక్రేషు | = | చక్రములయందును, (బ్రహ్మ,విష్ణు, నారాయణ, వాసుదేవ, అజిత, నారసింహ,సుదర్శన మాతృకానామధేయములు గల ఎనిమిది చక్రములయందును,) పైచక్రముల యందలి పురుషవర్ణానుగ్రహ భేదవాచకములగు పద్యములను సంస్కృతవ్యాఖ్యలోతిలకించునది. |
| నానావర్ణాన్ | = | పలువిధములగు నీలపీతాది వర్ణములు కల్గినట్టియు, |

విరచితభువ నానుగ్రహాన్,

| | | |
|---|---|---|
| విరచిత | = | చేయబడిన, |
| భువనానుగ్రహాన్ | = | లోకాను గ్రహముగల, (లోకోపకారముగల) |
| విగ్రహాన్ | = | మూర్తి భేదములను, |
| వివృణ్వాన్ | = | ప్రకాశింప చేయుచు, |
| వసతి | = | నివసించుచున్నాడో, |
| యః పురుషః | = | ఏసుదర్శనపురుషుడు, |
| అధ్వాన్తవర్తీ | = | వాఙ్మనోమార్గముల నతిక్రమించియున్నాడో, లేక అజ్ఞాన గంధములేని నిర్మలమగు యోగి హృదయ కమలములయందువసించుచున్నాడో, |
| సః | = | అట్టి సుదర్శనపురుషుడు, |
| వః | = | మీకు, |
| ఉద్ధూత సత్త్వైః | = | నశింపజేయబడిన సత్వగుణములుగల, |
| వృద్ధైః | = | చెడుత్రోవలచే, (వైదికేతర మార్గములచే) |
| ఉపహిత | = | కలుగ జేయబడిన, |
| అబహిఃధ్వాన్తం | = | అజ్ఞానాంధకారమును, |
| వధ్యాత్ | = | నశింపజేయుగాక. |

**తాత్పర్యము :-**

సుదర్శనపురుషుడు హిరణ్యాక్షుడు మొదలగు దానవవీరులయొక్క పట్టపురాణులు కంఠసీమలయందు ఆలంకారముగా నుంచుకొన్న కస్తూరిని పోగొట్టినట్టివాడు. (దానవవీరులు చక్రాయుధముచే మరణించుటచే వారి ప్రియురాండ్రు వైధవ్యసూచకముగ కస్తూరికాది చర్చలను మానివేసిరని భావము) ప్రణవముమొదలు వర్ణమాలాంతముకల అష్టవిధ చక్రముల యందు లోకోపకారకములైన నీలపీతాది వర్ణములతో ప్రకాశించు మూర్తిభేదములు కలిగిన వాడు. నిర్మలములగు యోగుల హృదయకమలములను అధిష్ఠించియుండువాడు. అట్టి సుదర్శన పురుషుడు సత్వగుణవినాశకమైనట్టి వైదికేతరము లగు చెడుమార్గములను అనుసరించుట వలన మీహృదయములందు ఆవరించియున్న అజ్ఞానాంధకారమును నశింపజేయుగాక!

**వ్యాఖ్యానము :-**

నానావర్ణానితి॥ యః పూరుషః। మృష్టాఽసురవరతరుణీకంఠ కస్తూరికేషు- అసుర వరాణాం =హిరణ్యాక్ష ప్రముఖాసురశ్రేష్ఠానాం। తరుణ్యోమహిష్యః తాసాం। కంఠాః తేషు। వాసనార్థం అలంకారార్థంవా అనులిప్తా కస్తూరి కామదః। మృష్టా=మార్జితో। అసురతరుణి కంఠకస్తూరికా యైస్తాని। తేషు ఆతారా ద్వర్ణమాలావధిషు,తారః-ప్రణవః తమారభ్య। ఆతారాత్ వర్ణమాలా- అక్షరపంక్తిః మాతృకేత్యర్థః । సా అవధి ర్మర్యాదా యేషాం తాని। తేషు ఏతేష్వష్టసు చక్రేషు ప్రథమచక్రం ప్రణవమంత్రకం, అష్టమచక్రం మాతృకామంత్రకం, అథవా ప్రతిచక్రం అంతస్తారా వేష్టితం బహిర్మాతృకా వేష్టితం చ తస్మాదష్టాని చక్రాణ్యాతారాత్ వర్ణమాలావధీని। అష్టానా మప్యహిర్బుధ్న్య సంహితోక్తావస్థాపక్రమః కించిత్కథ్యతే.

పంచారం ప్రణవమంత్రకం బ్రహ్మ సంజ్ఞికం చక్రం ప్రథమచక్రం. అక్షీకృత ద్వితీయచక్రం షడరం. నారాయణచక్రం తృతీయచక్రం. అక్షీకృత చతుర్థచక్రం ద్వాదశారం. అజితచక్రం పంచమచక్రం. షోడశారం నారసింహచక్రం షష్ఠచక్రం. శతారం సుదర్శనచక్రం సప్తమంచక్రం సహస్రారం మాతృకాచక్రం అష్టమచక్రం. అనేన ప్రకారేణాఽవస్థితే ష్వష్టసుచక్రేషు। నానావర్ణాః
17 అనేకప్రకారాః నీలపీతాదివర్ణాః। యేషాం విగ్రహాణాం తాన్ । విరచితభువన కర్మనానుగ్రహో యేషాం తాన్। నిగ్రహాన్-విశదయన్। వసతి-తిష్ఠతి। చక్రవిన్యాస క్రమవాచకాని అహిర్బుధ్న్య సంహితోక్త పద్యాని గ్రంథవిస్తరభయా

దత్ర న లిఖితాని. తత్రైవ ద్రష్టవ్యాని। అల్పత్వా దష్టచక్రస్థిత పురుషవర్ణానుగ్రహ భేదవాచకాని పద్యాని లిఖ్యన్తే॥

సోమసూర్య దహన ప్రభోజ్జ్వలం చక్రమేత దుదితం మహామునే,।
వాఙ్మయం సకలమంత్ర సమ్మితం శబ్దశబ్ద్య మఖిలం యదుద్గతం॥

బ్రహ్మచక్రముదికం యధాకరే కేవలం సకలధీప్రదంమునే।
విష్ణుచక్రముదితం యదద్భుతం వ్యాపికాంతి మతివిక్రమ ప్రదమ్॥

యత్తృతీయ ముదితం మహాద్భుతం చక్రముజ్వల యశోఽర్థదం తత్।
యత్తు చక్రముదితం తురీయకం మోక్షదం మునిగణోదితం మునే॥

పంచమం విజయదాయినం హితం షష్ఠ ముగ్రగదమృత్యునాశనమ్
బ్రహ్మవర్చస విధాయి సప్తమం సంపదర్థ విజయార్థ మష్టమమ్॥

ఏకైకశాల్పశ ఇదం గదితం ఫలంతే
చక్రాష్టకే సకలయోగి మునీంద్రవంద్యే।
వర్షాయుతై ర్బహుభిర ప్యఖిలాత్మకస్య
శక్యానవిస్తృతి రముష్య మయాభిధాతుమ్॥

యంత్రాక్షర ప్రథితభావ విభేదపూర్వం
మంత్రీ యజేత విదివన్మమదేవతాస్తాః।
ఆకారశక్తి పరివార విభూషణాస్త్ర
వీర్య ప్రభావవిషయైశ్చ విచింతయేత్తాః॥

ఆర్యం నిరంజన మశేష జగత్ప్రసూతి
త్రాణప్రమాద నియమోద్యదనుగ్రహస్థమ్।
సంపూర్ణ శక్త్యురు తరంగ మహార్ణవాభం
ధ్యాయే ద్ధరిం ప్రణవగోచర మాదిచక్రే॥

శ్వేత ప్రసన్న వదనం కమలాయతాక్షం
పీతాంబరం పృథులవక్షస మాత్మయోనిమ్।
యేనోరు దీర్ఘ భుజబృంద ధృతారిసంఘం
కౌమోదకీ సరసిజం ఖలు విష్ణుచక్రే॥

శ్యామం కిరీటిన ముదార చతుర్భుజస్థ
కౌమోదకీ కమలవారిజవర్యచక్రం।

నారాయణం నయనవందన మాదిదేవం
ధ్యాయేచ్ఛ్రియా సహ తృతీయ పదస్థచక్రే॥
కుందేందుగౌర మరవింద దళాయతాక్షం
శుద్ధాక్షమాల మమలోద్ధత బోధముద్రమ్।
బాహుద్వయే విధృత చక్ర విశుద్ధశంఖం
తంవాసుదేవ మవధేహి తురీయచక్రే॥

శంఖంచ పంకజ గదాంకుశ పాశ శార్ఙ్గ
సౌనందనం దధత మష్టభి రుగ్రహస్తైః
తార్క్ష్యస్థితిం రజతశైలనిభం పురాణం
సంచింతయే రజితచక్రగదం పుమాంసమ్॥

క్రూరోగ్రవక్త్ర నఖకోటి నికృత్తదైత్య
వక్షఃస్థలోచ్ఛలిత శోణిత దిగ్ధదేహమ్।
ఘోరప్రకార నయనత్రయ దుర్నిరీక్ష్యం
షష్టే విచింతయ మునే నరసింహమీశమ్॥

సోమాగ్నిసూర్య కిరణోద్గమ పుంజకుంజ
మధ్యస్థితం భువనకారణ మప్రమేయమ్।
శ్రీశం సదా విమల పంకజ శంఖహస్తౌ
స్మేర ప్రసన్న వదనా కమలాయతాక్షీ॥
ధ్యేయాస్య చక్ర భువనోపరిమాతృకాఖ్యా॥

యఃపూరుషః అధ్వాన్తవర్తీ అధ్వనో-మార్గస్య। అంతోఽవసానః తత్రవర్తివాఙ్మానసయో రవిషయ ఇత్యర్థః। అథవా నవిద్యతే ధ్వాంతం తిమిరం అజ్ఞానం యేషాంతే అధ్వాన్తాః। తేషు వర్తత ఇత్యధ్వాన్తవర్తీ ।యోగివర విమలహృదయకమల మధ్యాసీన ఇత్యర్థః। సఃతాదృశః పురుషః సుదర్శన భగవాన్। వో-యుష్మాకం। ఉద్ధూతసత్త్వైః -ఉద్ధూతాని-ప్రకంపితాని ప్రాపితనరకానీతి యావత్ । సత్త్వాని-జంతుసమూహాః యైస్తైః "ద్రవ్యేషు వ్యవసాయేషు సత్త్వమస్త్రీతు జంతు" ష్వి త్యమరః। ।అథవా ఉద్ధూతసత్త్వైః - వినాశిత సత్త్వగుణైః। వృత్తైః-కుమార్గైః। అవైదికమార్గై రితియావత్। ఉపహితం-వినిహితం- సంపాదితమితి యావత్। అబహిర్ధ్వాన్త-మాన్తరం దృష్టాదృష్ట హానికర మజ్ఞాన మిత్యర్థః। వధ్యాత్ -వినాశయతు।

ద్వాత్రింశత్ షోడశాష్ట ప్రభృతి పృథుభుజస్ఫూర్తిభి ర్మూర్తిభేదైః
కాలాద్యే చక్రషట్కేప్రకటిత విభవః పంచకృత్యానురూపమ్।
అర్థానా మర్థితానా మహరహరఖిలం నిర్విలంబై ర్విలంబైః
కుర్వాణో భక్తవర్గం కుశలినమవతా దాయుధగ్రామణీర్వః ॥ 91

టీకా :-

ద్వాత్రింశదితి.ద్వా త్రింశత్...స్ఫూర్తిభిః,

| | | |
|---|---|---|
| ద్వాత్రింశత్ | = | ముప్పది రెండును, |
| షోడశ | = | పదునారును, |
| అష్ట | = | ఎనిమిదియు, |
| ప్రభృతి | = | మొదలగు, |
| పృథు | = | బలసిపొడవైన, |
| భుజ | = | భుజముల యొక్క |
| స్ఫూర్తిభిః | = | విజృంభణములుగల, |
| మూర్తిభేదైః | = | విగ్రహ విశేషములచే, |
| కాలాద్యే | = | కాల చక్రము మొదలుగా, |
| చక్రషట్కే | = | ఆరు చక్రములయందును, (మూడు నాభులు గలిగి నేమి షట్కముతోను అరపంచకముతో గూడిన కాలచక్రము మొదటిది, మూడు అరములుగలది పురుషచక్రము, ముప్పది అరములుగలది ప్రకృతిచక్రము, పదకొండు అరములు గలది మహశ్చక్రము, పదునెనిమిది అరములుగలది అహంకార చక్రము, ఇరువదినాలుగు అరములు గలిగి పురుషనేమికము అగునది జగచ్చక్రము. ఇట్లు కాల, పురుష ప్రకృతి,మహదహంకార జగత్సంజ్ఞికములగు చక్రముల యారింటను, కాలచక్రమధ్యము నందున్న పురుషుడు ముప్పదిరెండు భుజములు గలవాడు. పురుషచక్రమధ్య మునందున్న |

పురుషుడు పదునారు భుజములు గలవాడు. ప్రకృతిచక్రమునందుండు పురుషుడు యెనిమిది భుజములుగలవాడు. మహశ్చక్ర మధ్యము నలంకరించియున్న పురుషుడు ఆరుభుజములు గలవాడు, అహంకారచక్ర మధ్యముననుండెడి పురుషుడు యిరువది నాలుగుభుజములు గలవాడు. జగచ్చక్ర మధ్యముననుండెడి పురుషుడువేయి భుజములు గలవాడు).

పంచకృత్యాను రూపం = ఐదు విధములగు ఉత్పత్తి స్థితి, సంహార నిగ్రహానుగ్రహములనెడి కృత్యములకు తగునట్లుగా,

ప్రకటితవిభవః = ప్రసిద్ధమగుప్రభావముగలిగినట్టియు,

అర్థితానాం = ప్రార్థింపబడిన,

అర్థానాం = పురుషార్థముల యొక్క

నిర్విలంబైః = ఆలస్యములేని,

విలంబైః = వితరణలచేత (ఇచ్చుటలచే),

అఖిలం = సమస్తమైన,

భక్తవర్గం = భక్తులసముదాయమును,

అహరహః = ప్రతిదిన మందును,

కుశలినం = క్షేమముగలిగియుండునట్లుగా,

కుర్వాణః = చేయుచుండునట్టి,

ఆయుధగ్రామణీః = అస్త్రరాజ మగు సుదర్శనాయుధము,

వః = మిమ్ములను,

అవతాత్ = రక్షించుగాక.

తాత్పర్యము :-

చక్రపురుషుడు కాల, పురుష, ప్రకృతి, మహత్, అహంకార, జగత్ అను చక్రములయందు నివసించును. ఈ ఆరింటిలోను క్రమముగా ముప్పది రెండు, పదునారు, యెనిమిది, ఆరు యిరువదినాలుగు, వేయి సంఖ్యగల బలసిన భుజదండములుగల మూర్తి భేదములతో నివసించుచు, జగంబులను సృష్టించుట, రక్షించుట, సంహరించుట, నిగ్రహించుట, అనుగ్ర హించుట యనెడి పనులచే తన మహిమను వెల్లడించును. భక్తగణములకోర్కెను ఆలసింపక అమితముగా ప్రసాదించి రక్షించును. అట్టి సుదర్శనాయుధము మిమ్ములను రక్షించుగాక॥

| **చక్రము** | **అరలు** | **భుజములు** |
|---|---|---|
| కాల | అరపంచకము | ముప్పదిరెండు |
| పురుష | అరత్రయము | పదునారు |
| ప్రకృతి | ముప్పది | ఎనిమిది |
| మహత్ | పదకొండు | ఆరు |
| అహంకార | పదునెనిమిది | ఇరువదినాలుగు |
| జగత్ | ఇరువదినాలుగు | వేయి |

వ్యాఖ్యానము :-

ద్వాత్రింశదితి॥ ద్వాత్రింశద్భుజాశ్చ షోడశభూజాశ్చ, అష్టభుజాశ్చ ద్వాత్రింశత్ షోడశాష్టభుజాః ప్రభృతయో యేషాం భుజనాం తే। పృథవో-మహాన్తో మాంసలా దీర్ఘాశ్చ తే। భుజాః -బాహవశ్చ। ద్వాత్రింశత్ షోడశాష్ట ప్రభృతయశ్చ తే। పృథుభుజాశ్చ తేషాం స్ఫూర్తయః విజృంభణాని। యేషాం మూర్తిభేదానాం తే తైర్మూర్తిభేదైః-విగ్రహవిశేషైః । కాలాద్యే నాభిత్రయయుక్త నేమిషట్క, విరాజిత మరపంచకాంచితం కాలచక్రమాద్యం యేషాం చక్రాణాం తత్తస్మిన్। చక్రషట్కే, త్ర్యరం పురుష చక్రం, త్రింశదరం ప్రకృతి చక్రం, ఏకాదశారం మహశ్చక్రం, అష్టాదశార మహంకారచక్రం, చతుర్వింశత్యరం పురుషనేమికం జగచ్చక్రం, కాలపురుష ప్రకృతి మహదహంకార జగత్సంజ్ఞి కానాం చక్రాణాం షట్కం తస్మిన్, కాలచక్ర మధ్యస్థితః పురుషో ద్వాత్రింశద్భుజః, పురుషచక్ర మధ్యవర్తీ పుమాన్ షోడశభుజః, ప్రకృతిచక్ర మధ్యస్థిత పురుషః చతుర్వింశతిభుజః, విశ్వచక్ర

మధ్యవర్తీ పురుషః సహస్రభుజః, ఆయుధ విగ్రహ వర్ణభేదప్రతిపాదకాని పద్యాని గ్రన్థవి స్తర భయాన్న లిఖ్యన్తే- అల్పత్వా చ్చక్రషట్కవాచకాని పద్యానిలిఖన్తే.

శ్లో॥ తతశ్చక్రమయం సర్వం జగత్స్థావర జంగమమ్।
చక్రాత్మాన మనాద్యన్తం కాలం ప్రథమతశ్శృణు॥
త్రిణాభియుక్తం షణ్ణేమి పంచారం చక్రమవ్యయమ్।
సంవత్సరమయం యత్తత్ కాలచక్ర మితిస్మృతమ్ ॥
తద్వశే వర్తతే విశ్వం చేతనాఽచేతనాత్మకమ్।
పరివర్తయతే విశ్వం తదేతత్తచ్చ రూపధృత్॥
త్రిరరం పౌరుషం చక్రం పురుషోయేన ధార్యతే।
చక్రం త్రింశదరం ప్రోక్తం శక్తిస్సాయేన ధార్యతే॥
చక్రమేకాదశారంతు బుద్ధిస్సా యేన ధార్యతే
అష్టారం తన్మహాచక్రం అహంకారస్య ధారకమ్॥
అవ్యక్తాది విశేషాంత తత్వరూపై రరైర్వృతమ్।
చతుర్వింశతి సంఖ్యాతైః పురుషాత్మక నేమియత్॥
జగచ్చక్రమితి ఖ్యాతం తచ్చ ప్రేరయతే స్వయమ్।
ఏతత్స్వరూపకాలాది చక్రషట్కే ప్రకీర్తితమ్॥

పంచకృత్యాన్యనురూపం పంచచ తాని కృత్యాని ఉత్పత్తి స్థితి సంహార, నిగ్రహానుగ్రహ రూపాణి తేషా మనురూపం యథా భవతి తథా ప్రకటిత విభవః ప్రసిద్ధ మహిమా ప్రఖ్యాత పరాక్రమ ఇత్యర్థః। పంచకృత్యలక్షణ మహిర్బుధ్న్య సంహితాయా ముక్తం హి॥

అరాణి పంచకృత్యాని శక్తి స్తస్యాః ప్రకల్పయేత్।
తిరోభావం సృజం చైవ స్థితి సంహృత్యనుగ్రహాత్॥ ఇతి కాలచక్రషట్క మిదం వా భవతు

షడరం కాలచక్రంతత్ సకాలో యేన ధార్యతే।
ఏకాతైజస మాఖ్యాత మాద్యం చతురరం మునే॥
పంచారం పార్థివం చక్రం పృథివీయేన ధార్యతే ।

షడరం కాలచక్రంచ ఏకద్వి త్రి చతుః పంచారాణి ఆకాశవాయ్వాది పంచ చక్రాణిచ సంభూయ కాలం చక్రషట్కం తస్మిన్ పంచకృత్యానురూపం ప్రకటితవిభవః। అర్థితానా మర్థానాం పురుషార్థానాం। నిర్విలంబైః అనావృత కాలక్షేపైః। విలంబైః ప్రదానైః। లంబ ఆశ్రంసన ఇత్యేతస్యధాతోః నిపూర్వత్వేనౌచిత్యాత్ ప్రదానార్థతా, అఖిలం భక్తవర్గ మాశ్రితజన సమూహ మహరహః ప్రతిదినం । కుశలినం క్షేమవంతం కుర్వాణః। నిరతిశయ నిత్యానందయుక్తం కుర్వాణ ఇత్యర్థః। ఆయుధ గ్రామణీరస్త్రేశ్వరః। వో-యుష్మాన్। అవతాత్-రక్షతు। అనేన సకల జగదుత్పత్తి స్థితిసంహారానిష్ట నిరసనేష్టప్రాపణ సామర్థ్యం ప్రతిపాద్యతే॥

కోణైరర్ణై స్సరోజైరపి కపిశగుణైః షడ్భి రుద్భిన్నశోభే
శ్రీవాణీ పూర్వికాభి ర్దధతి వికసత శ్శక్తిభిః కేశవాదీన్।
తారాన్తే భూపురాదౌ రథచరణగదా శార్ఙ్గఖడ్గాంకితాశే
యంత్రే తంత్రోదితే వః స్ఫురతు కృతపదం లక్ష్మ లక్ష్మీసఖస్య॥ 92

**"కోణైః"అను నీపద్యము మొదలు "గాయత్ర్యర్ణారచక్రే" అనుపద్యము వరకుగల నాలుగు పద్యములచే సుదర్శన యంత్రవిశేషము చెప్పబడుచున్నది.**

*టీకా: -*

షడ్భిః = ఆరగు,
కపిశగుణైః = పింగళవర్ణముగల,
కోణైః = కోణముల చేతను,
అర్ణైః = అక్షరముల చేతను,
సరోజైః = పద్మములచేతను,
ఉద్భిన్నశోభే = అభివ్యక్తమగు సౌందర్యముగల, ఈయంత్ర మధ్యముననుండెడి సుదర్శన పురుషుడు రక్తవర్ణము, రక్తాంబరములు, రక్తకేశములు గలిగి, రక్తనయనుడైయుండుటచే కోణ, అర్ణ, సరోజషట్కము కపిశగుణము కలిగియున్నది. మరియు ఈయంత్రము కుంకుమాగరు ధాతు

చందనరసములచే కల్పింపదగి యున్నది. ఆకారణముచేకూడా కోణషట్కము కపిశవర్ణము కలిగియున్నది. మరియు మంత్రవాచ్య సుదర్శనపురుషుడు అగ్నిరూపుడగుటచేత ద్వాచక్రవర్ణములును వర్ణాధారమగు కోణములును, కోణసంబంధులగు పద్మములును, కపిశగుణము కలిగియుండుట యుక్తము.

**శ్రీవాణీ పూర్వికాభిః** = శ్రీ,వాణీ, మొదలుగాగల, ఇచ్చట పూర్వ శబ్దముచే వాఙ్మృడానులను గ్రహింపవలెను.

**శక్తిభిః** = శక్తులచేత,

**వికసతః** = ఆనందపరవశులైయున్న,

**కేశవాదీన్** = కేశవాదిద్వాదశమూర్తులను,

**దధతి** = ధరించియున్నట్టియు, కేశవాదులనుద్దేశించి సమష్టిభూత మగు కేశవాది చతుస్త్రికమునకు సమిష్టి భూతవాసుదేవాది సంబంధినులగు సమిష్టి భూత శ్రీవాణీవాఙ్మృడానులును, వ్యష్టిభూత కేశవనారాయణమాధవులకు వాసుదేవశక్తి వ్యష్టిభూతు లగు మూవురు లక్ష్ములును ప్రత్యేకముగాశక్తులు. సంకర్షణ వ్యష్టిభూత గోవిందవిష్ణు మధుసూదనులకు సంకర్షణశక్తియగు వాణికి వ్యష్టిభూతములగు ముగ్గురువాణులు ప్రత్యేకముగా శక్తులు. ప్రద్యుమ్ననకు వ్యష్టిభూతులగు త్రివిక్రమ వామన శ్రీధరులకు ప్రద్యుమ్నశక్తియగు వాక్కునకు వ్యష్టిభూతము లగు మూడు వాక్కులు ప్రత్యేకము శక్తులు. అనిరుద్ధవ్యష్టిభూతులగు హృషీకేశ, పద్మనాభ, దామోదరులకు అనిరుద్ధ

శక్తిభూత మృదానికి వ్యష్టిభూతులగు మూవురు మృడానులు ప్రత్యేకముగా శక్తులు. ఈ ప్రకార ముగా శ్రీవాణీవాఙ్మృడానులతో చేరియున్న కేశవాదులను ధరించుచున్నట్టియు,

**తారాంతే** = ప్రణవము యెల్లగా కలిగినట్టియు,

**భూపురాదౌ** = చతుష్కోణము మొదలుగా కలిగినట్టియు, లేక సాధకులు మొదట భూపురమును ఆశ్రయించి పిమ్మట సర్వలక్షణోపేతమగు వాసవ మండల మును పొంది క్రమముగా షట్కోణబీజములను సేవించి షడక్షరములను ప్రవేశించి సుధాకర బింబమునుపూజించి సుదర్శన గర్భమగు ఓంకారమును ఆరాధించుచున్నారు. ఆకారణమున యీయంత్రమునకు భూపురము ఆద్యమనియు, తారాంతమనియు తెలుప బడినది.

**గదాశార్ఙ్గ ఖడ్గాంకితాశే** =చక్రము కౌమోదకియనెడిగద, చాపవిశేష మగు శార్ఙ్గము,నందకమనెడి ఖడ్గము వీనిచే చిహ్నితములగు ప్రాచ్యాది దిక్కులు కలిగి నట్టియు,

**తంత్రోదితే** = సుదర్శనశాస్త్రమందుతెలుపబడియున్న,

**యంత్రే** = యంత్రము నందు,

**కృతపదం** = నివాసమేర్పఱచుకొనియున్న,

**లక్ష్మీసఖస్య** = శ్రీరంగనాయకుని యొక్క

**లక్ష్మ** = అసాధారణచిహ్నము (సుదర్శనము)

**వః** = మీకు,

**స్ఫురతు** = సన్నిధానమై యుండుగాక.

**తాత్పర్యము :-**

ఎఱ్ఱనికాంతులుగల ఆరుకోణములచేతను, అక్షరములచేతను, పద్మముల చేతను, సౌందర్యముతో విరాజిల్లునట్టియు, శ్రీ, వాణి, వాక్కు, మృడానియనెడి శక్తులచే ఆనందపరవశులై యున్న కేశవాదిద్వాదశమూర్తులను ధరించియున్నట్టియు, భూబింబము మొదలుగను, ఓంకారముయెల్లగను కలిగినట్టియు, చక్రగదా శార్ఙ్గఖడ్గము లతో చిహ్నితములగు ప్రాచ్యాది దిశలుకలిగినట్టియు, సుదర్శన శాస్త్రప్రతిపాదితమగు యంత్రమునందు వసించునట్టి శ్రీరంగ నాథుని అసాధారణ చిహ్నమగు సుదర్శనపురుషుడు మీకు సన్నిహితుడై యుండుగాక.

**వ్యాఖ్యానము:-**

కోణైరిత్యేతత్పద్యమారభ్య గాయత్ర్యర్ణారచక్ర, ఇత్యేతదవధిక చతుశ్శ్లోకైః సుదర్శన యంత్రవిశేషః కథ్యతే॥

కోణైరితి॥ షడ్భిః షట్సంఖ్యాతైః। కపిశగుణైః పింగళవర్ణైః। కోణై రర్ణై రక్షరైః స్సరోజైః పద్మైరపి। ఉద్భిన్న శోభే=అభివ్యక్త సౌందర్యే। ఏతద్యంత్రమధ్య స్థితస్య సుదర్శనపురుషస్య రక్తాంబరత్వేన రక్తకేశత్వేన రక్తనయనత్వేన చ కోణార్ణ సరోజషట్కం కపిశగుణం భవతి. కించ ఏతద్యంత్రం కుంకుమాగరు ధాతు చందన రసకల్ప్యం. తస్మాదపి కోణషట్కం కపిశగుణంభవతి. కించ మంత్రవాచ్య సుదర్శనస్య అగ్నిరూపత్వేన తద్వాచక వర్ణానాంచ వర్ణాధారత్వేన కోణానాంచ కోణసంబంధిత్వేన సరోజానాంచ కపిశగుణత్వం యుక్తం. శ్రీవాణీ పూర్వికాభిః -శ్రీశ్చవాణీచ । పూర్వశబ్దగ్రాహ్యౌ వాఙ్మృడానీ....ణ యావచ్ఛక్తీనాం పూర్వే శ్రీవాణీ పూర్వస్థితాభిః శక్తి విలసంతః ఆనందవశాన్ అథవా శక్తిభి రుపలక్షితాన్ (:) వికసతః ఆశ్రితజన రక్షణోత్సుకాన్। కేశవాదీన్ కేశవాదిద్వాదశమూర్తీః। దధతి। కేశవాద్యుద్దేశేన సమష్టిభూత శ్రీ వాణీ వాఙ్మృడాన్యః శక్తయః। వాసుదేవస్య వ్యష్టిభూత కేశవ నారాయణ మాధవానాం వాసుదేవశక్తి వ్యష్టిభూతా స్తిస్రః శ్రియః ప్రత్యేకం శక్తయః। సంకర్షణ వ్యష్టిభూత గోవిన్ద విష్ణు మధుసూదనానాం సంకర్షణశక్తిభూత వాణీవ్యష్టయ స్తి స్రోవాణ్యః ప్రత్యేకం శక్తయః। అనిరుద్ధ వ్యష్టిభూత హృషీకేశ పద్మనాభ దామోదరాణాం అనిరుద్ధ శక్తిభూతమృడానీ వ్యష్టయ స్తిస్రోమృడాన్యః ప్రత్యేకం శక్తయః। ఏవం ప్రకారేణ శ్రీవాణీవాఙ్మృడానీయుక్తాన్ కేశవాదీన్ దధతి।తారాన్తే,తారః=ప్రణవః

,అంతః=చరమసీమా యస్య యంత్రస్య తత్తస్మిన్ । భూపురం= చతుష్కోణం భూబింబమాది ర్వా హ్యావధిర్యస్య యన్త్రస్య తత్తస్మిన్ ।అథవా సాధకాః ప్రథమం భూపురమధిశ్రిత్య పశ్చాత్సర్వ లక్షణోపేతం వాసవమండలమధిగమ్య తదనన్తరం షట్కోణబీజాని క్రమేణసంసేవ్య తతః షడక్షరాణి ప్రవిశ్య పశ్చాత్తద్గత మంత్రాక్షరా ననుసంధాయ తత స్సుధాకరబింబం సంపూజ్య తదనన్తరం సుదర్శనగర్భం తార మారాధయన్తి। తస్మాదస్య యన్త్రస్య భూపుర మాద్య తారాన్తం తత్తస్మిన్।రథచరణగదాశార్ఙ్గఖడ్గాంకితాశే -రథచరణం= చక్రం, గదాకౌమోదకీ శార్ఙ్గం చాపవిశేషః ఖడ్గమసిః నందకమితి యావత్, తై రంకితా ఆశా=ప్రాచ్యాదిదిశో యస్య యన్త్రస్య తత్తస్మిన్ తంత్రోదితే= సుదర్శన శాస్త్ర ప్రతిపాది యన్త్రే కృతపదం విరచితస్థానం లక్ష్మీసఖస్య= శ్రీరంగ నాయకస్య, లక్ష్మఅసాధారణచిహ్నః(సుదర్శనః), వః యుష్మాకం, స్ఫురతు= సన్నిధత్తామ్॥

**దంష్ట్రాకాంత్యా కడారే కపటకిటితనోః కైటభారే రధస్తాత్**
**ఊర్ధ్వం హాసేన విద్ధే నరహరివపుషో మండలే వాసవీయే।**
**ప్రాక్ ప్రత్యక్సాంధ్యసాంద్ర చ్ఛవిభర భరితే వ్యోమ్ని విద్యోతమానో**
**దైతే యోత్పాతశంసీ రవిరివ రహయ త్వస్త్రరాజో రుజం వః॥ 93**

***టీకా: -***

| | |
|---|---|
| **అధస్తాత్** | = ముందుశ్లోకమున తెలుపబడిన యంత్రము యొక్క అధోభాగమునందు, (భూ ప్రదేశము నందని అర్థము) |
| **కపటకిటితనోః** | = కపటవరాహమూర్తియగు, |
| **కైటభారేః** | = శ్రీరంగ నాథునియొక్క |
| **దంష్ట్రాకాంత్యా** | = దంతకాంతిచే, |
| **కడారే** | = కపిలవర్ణముకలిగినట్టియు, |
| **ఊర్ధ్వం** | = యంత్రముయొక్కపైభాగమగు ఆకాశమునందు, |
| **నరహరివపుషః** | = నరసింహవిగ్రహుడగు శ్రీరంగనాయకస్వామి యొక్క |

హాసేన = నవ్వుతో,
విద్ధే = కూడియున్నట్టియు,(తెల్లనైన)
వాసవీయే = దేవేంద్రుని సంబంధమగు,
మండలే = మండలమునందు,
(స్థితస్సన్ = ఉన్నవాడై)
ప్రాక్ప్రత్య క్సాంధ్య....భరితే,
ప్రాక్ ప్రత్యక్ = తూర్పు పడమటి దిక్కులయందు,
సాంధ్య = సంధ్యాకాల సంబంధమగు,
సాంద్రచ్ఛవి = నిబిడమగుకాంతియొక్క,
భర = అతిశయముతో,
భరితే = నిండి నట్టి,
వ్యోమ్ని = ఆకాశమునందు,
దైతేయోత్పాతశంసీ = రాక్షస వినాశమునుసూచించునట్టి,
రవిరివ = సూర్యునివలె,
ద్యోతమానః = ప్రకాశించుచున్నట్టి,
అస్త్రరాజః = అస్త్రశ్రేష్టమగు సుదర్శన పురుషుడు,
వః = మీయొక్క,
రుజం = దృష్టాదృష్ట ప్రతిబంధక పీడను,
రహయతు = పోగొట్టుగాక

**తాత్పర్యము :-**

యంత్రమున కధోభాగమునందున్న ఆదివరాహమూర్తియొక్క దంతకాంతిచే పిశంగ వర్ణముగలిగి, ఊర్ధ్వభాగమునందున్న నరసింహమూర్తియొక్క హాసరోచులచే తెల్లనైన వాసవ మండలమునందున్నవాడై,తూర్పు పడమటిదిక్కులయందున్న సంధ్యారాగముచే ప్రకాశించు యాకాశము నందుండిరాక్షసవినాశనమును సూచించెడి సూర్యుడో అనునట్లు ప్రకాశించు సుదర్శనపురుషుడు మీప్రతిబంధక వ్యథలను పోగొట్టుగాక.

వ్యాఖ్యానము: -

దంష్ట్రేతి॥ అధస్తా త్పూర్వశ్లోకోక్త యంత్రస్యాధోభాగే భూప్రదేశ ఇత్యర్థః॥ కపటకిటితనోః=కుహనావరాహమూర్తేః, కైటభారేః=శ్రీరంగనాయకస్య॥ దంష్ట్రాకాంత్యా= దంతదీప్త్యా కడారే= కపిలవర్ణే, ఊర్ధ్వమాకాశే॥ నరహరి వపుషో= నరసింహవిగ్రహస్య శ్రీరంగనాథస్య॥ హాసేన విద్ధే ధవళే వాసవీయే= మాహేంద్రేమండలే॥ విద్ధే యన్త్రే స్థితస్సన్॥ తదానీం ప్రాక్ప్రత్యక్సాన్ధ్య సాంద్ర చ్ఛవిభరభరితే, ప్రాక్చప్రత్యక్చ ప్రాక్ప్రత్యంతౌ । తయోస్సాంధ్యేవసంధ్య యోస్సంబంధినీ ప్రాక్ప్రత్యక్సాంధ్య సాంద్రానిబిడా చాసౌ ఛవిః=కాన్తిశ్చ॥ సాంధ్యా చౌసౌ సాంద్రచ్ఛవిశ్చ తస్యాః భరః=అతిశయః॥ తేన భరితే=పూరితే॥ వ్యోమ్ని= ఆకాశే॥ దైతేయోత్పాతశంసీ, దైతేయానాం= దితిసుతానాం॥ ఉత్పాతః ప్రణాశః తం శంసితుం శీలమస్యాస్తీతి దైతేయోత్పాతశంసీ॥ రవిరివ ద్యోతమానః ప్రకాశమానోஉస్త్ర రాజో । వః రుజం=దృష్టాదృష్ట ప్రతిబంధక వ్యథాం॥ రహయతు హరతు॥

అస్యయన్త్రస్య అహిర్బుధ్న్య సంహితోక్త విన్యాసక్రమః కించిత్కథ్యతే-

సజ్జితపదే చంద్రమండలం విలిఖ్య తన్మధ్యే ప్రణవం విధాయ తదుత్తరే రక్తవర్ణం పింగళాక్షం పిశంగ కేశం ధృతపాశాంకుశం పద్మముసల చాప శంఖ గదాచక్ర భుజాష్ట విరాజితం, సుదర్శనపురుషం ప్రతిష్ఠాప్య, తచ్చరణ తరుణాంబుజసమీపే సాధకనామధేయం విలిఖ్య సుదర్శన భగవదలంకృత సుధాకరబింబస్యాంతే షడరచక్ర ముద్ధృత్య తస్య ప్రాచ్యాది షట్కోణేషు షడక్షరసుదర్శన, మనుషడక్షరాణి క్రమేణ కలయ్య , కోణాంతరాళేషు బిందుకం వర్మచ పదే విలిఖ్య, దశాంతరాళేష్వంతస్థానాలిఖ్య, చతుర్దళా త్ప్రథమపద్మా ద్బహిష్షోడశకేసర మష్టదళం ద్వితీయషట్కం విన్యస్య కేసరేషు షోడశస్వరాన్ విలిఖ్య అష్టదళేషు సుదర్శనాష్టాక్షరం నారాయణాష్టాక్షరం నిక్షిప్య, తస్మాదష్ట దళాంతే ద్వితీయ పద్మాద్బహి ర్ద్వాత్రింశత్ కేసరం షోడశదళం తృతీయ సరోజం సమాలిఖ్య, కకారాదిసకారాన్తాని ద్వాత్రింశదక్షరాణి కేసరేషు క్రమేణ నిధాయ, షోడశదళేషు జితంత ఇతిషోడశార్ణం వైష్ణవమంత్ర మారచయ్య, తస్మాత్షోడశ దళాత్ తృతీయపద్మాద్బహిః ద్వాత్రింశత్కేసరం ద్వాత్రింశద్దళం

చతుర్థసరోజం విన్యస్య, ద్వాత్రింశత్కేసరేషు అనుష్టుభం నారసింహమంత్రం విలిఖ్య, తస్మాద్ద్వాత్రింశద్దళా చ్చతుర్థ పద్మాద్బహిః చతుష్షష్టిదళం పంచమంపద్మం ప్రతిపాద్య, తద్దళేషు పాతాళ నారసింహమంత్రం విలిఖ్య , తస్మాచ్చతుష్షష్టిదళా త్పంచమపద్మా ద్బహిరష్టదళ సరోజం విన్యస్య, తద్దళే ష్వష్టాక్షర నారసింహమంత్రం విలిఖ్య, తద్బాహ్యే వజ్రాయుధాలంకృతం వాసవ మండలం విన్యస్య, తన్మండలస్య చతుర్షుకోణే ష్వంతః స్థానాలిఖ్య, కోణాభ్యంత రాళేషు పునస్తద్బీజం విన్యస్య, తద్వాసవమండలం పరితః ప్రాతిలోమ్యేన సర్వాన్ విలిఖ్య, తదుపరి కకారాది సకారన్తం ప్రాతిలోమ్యేన ద్వాత్రింశద్వర్ణ విన్యాసంకృత్యా, తదుపరి సాధకనామలోలితం క్షమిత్యాద్యంత యంగం పరితః కృత్వా, తదుపరి పాశేన తదనన్తర మంకుశేన చ వేష్టయిత్వా। తద్బాహ్యే సంప్రపీతం చతుష్కోణం భూపురం కృత్వా, భూపురప్రాంతే శ్రీవాణ్యాది శక్తియుక్తాః కేశవాది మూర్తీర్విన్యస్య, "కేశవాయనమః సాధకం రక్షర"క్షేత్యాది ద్వాదశనామ మంత్రానుద్ధృత్య, తదనన్తరం క్షమితి ప్రాచ్యాది చతుర్దిక్షు ప్రాదక్షిణ్యేన విన్యస్య ఈశాన్యాదికోణేషు ప్రాతిలోమ్యేన విలిఖ్య, తదనన్తరం పాశేనచాంకుశేనచ వేష్టయిత్వా, సర్వమేతత్ప్రాణ ప్రతిష్ఠా మంత్రం వేష్టితం కృత్వా, అయంప్రాణ ప్రతిష్ఠామంత్రః –

**ఓం హ్రీం హ్రూం యరలవశషసహోం హ్రీం అముష్య ప్రాణ ఇహప్రాణాః అముష్య ఓంవః ఇహ స్థితః అముష్య సర్వేంద్రియాణి పృథివ్యప్తేజో వాయ్వాకాశ శబ్ద స్పర్శ రూప రస గంధ చక్షు స్త్వక్ఛ్రోత్ర జిహ్వా ఘ్రాణ వాక్పాణి పాద పాయూపస్థ మనోబుద్ధ్యహంకార చిదానంద నిసర్గానంద సత్వరజస్తమోభి ర్వా ఇహైవాగత్య చిరం తిష్ఠంతు స్వాహా ।**

ప్రతిష్ఠితస్య యన్త్రస్య ప్రాగాది చతుర్దిక్షు యన్త్రపాలకం శంఖచక్రాభయ ముద్రిత చతుర్బాహుధరం విష్ణుం దక్షిణస్యాం, శంఖచక్ర శార్ఙ్గాభయలాంఛిత చతుర్బాహుధరం విష్ణుం ప్రతీచ్యాం, ఆగ్నేయాదికోణేషు శంఖచక్రాభయ ముద్రిత చతుర్బాహుధరం హృషీకేశం నైఋత్యాంకోణే శంఖచక్రహలా భయలాంఛిత చతుర్బాహుధరం హృషీకేశం, ఈశాన్యకోణే శంఖచక్ర శూలాభయలాంఛిత చతుర్బాహుధరం హృషీకేశం, వికోణాష్టప్రాదక్షిణ్యేన,

శంఖచక్ర దండాభయ, శంఖచక్రకుంతాభయ, శంఖచక్రశక్త్యభయ, శంఖ చక్రాంకుశాభయ, శంఖచక్రవజ్రా భయ,శంఖచక్రపరశక్త్యభయ, శంఖచక్రశత ముఖానలాభయముద్రిత చతుర్బాహుధర జనార్దనాష్టకం చ తత్తత్పరి వారాంశ్చ విన్యస్య, శంఖచక్రధరం వారాహరూపిణం సర్వేశ్వరం యన్త్రస్యాధో భాగేస్థితిం సంస్మృత్య, యన్త్రస్యోర్ధ్వే నారసింహం సంస్మృత్య, ప్రాగ్భాగే జ్వాలామధ్య స్థితం చక్రం, దక్షిణభాగే జ్వాలాగణం, పశ్చిమభాగే జ్వాలాంత స్థంచ శార్ఙ్గంచ, ఉదగ్భాగే జ్వాలాలంకృతం ఖడ్గంచ సంస్మృత్య, ఏవం ప్రకారేణ యన్త్రే పరిపూర్ణేసతి, ఏతద్యన్త్రం సమ్యగభ్యర్చ్య సాధకాస్సుఖినోభవన్తి. ఉక్తార్థే పాంచరాత్రీం సరస్వతీం సంవాదయామః॥

విస్తరేణాస్య యన్త్రస్య సంస్థానం లక్షణం తథా।
శ్రోతుమిచ్ఛామి భగవన్ తన్మమాచక్ష్వ పృచ్ఛతః॥ 1

అహిర్బుధ్న్యః ॥

విస్తరేణ ప్రవక్ష్యామి స్వరూపం లక్షణం తథా।
అస్య మన్త్రస్య దేవర్షే! తస్మై కథయత శ్రుణు॥ 2

రాజతే నాతివర్ణేన లోహైర్వా శిలయాఽథవా।
యథాధికారం యన్త్రస్య కుర్యాదర్చాంతు సాధకః॥ 3

కుంకుమాగరుకర్పూర ధాతుచందనజై రసైః।
సువర్ణసూచ్యాం యదివా యన్త్రం తత్కారయే త్పదే॥ 4

చంద్రమండలమధ్యే తు తారం కుర్యా త్సమాహితః।
తస్య మధ్యే లిఖే ద్దేవం రక్తవర్ణం సుదర్శనమ్॥ 5

పిఙ్గాక్షం పిఙ్గకేశాఢ్యం రక్తాంబరధరం విభుమ్।
యుక్తః షోడశభిర్హస్తై రష్టభిర్వా మహాద్యుతిః ॥ 6

పాశాంకుశాబ్జముసల ధనుశ్శంఖ గదాఽసిభిః।
భీషణై రాయుధవరై రుపేతం జయినాం వరమ్॥ 7

తం విష్ణోః పరమం రూపం నిత్యం తేజసవిగ్రహమ్।
దంష్ట్రానిష్ఠ్యూత సప్తార్చిర్జ్వాలా పల్లవితాననమ్॥ 8

భూషణై ర్భూషితం చిత్రై ర్భీషణం రోమహర్షణమ్।
స్వతేజసా జగత్సర్వం పూరయంతం మహాబలమ్॥ 9

నిర్భిద్యమాన దైతేయ శోణితాశన లంపటమ్।
ఉద్యత్త్రద్యోతనశతప్రఖ్యం విఖ్యాత పౌరుషమ్॥ 10

మనస్త్వేన సతతం సంశ్రితం వేగవత్తయా।
నారాయణకరాంభోజ సేవారస విరాజితమ్॥ 11

